ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
2-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 91, పేజీలు : 10+6 వెల : 6.50

కర్ణాటక ఓటర్లకు బిజెపి హామీల కుమ్మరింత
ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్‌ను హతమార్చాం: ఎర్డోగన్ 13లో

# పూర్తి అదుపులో కోవిడ్

**• 'ఫ్యామిలీ డాక్టర్' పకడ్బందీగా అమలు • విద్యార్థులకు అదనంగా 2,100 ఎంబిబిఎస్ సీట్లు • ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత రానివ్వం • వైద్య ఆరోగ్య రంగంపై సిఎం జగన్ సమీక్ష**



**విజయవాడ,మే1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కోవిడ్ పూర్తిస్థాయిలో అదుపులో ఉందని, వ్యాధి ప్రబల కుండా పకడ్బందిగా నియంత్రణ చర్యలను ఒక కార్యచరణతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచే 2100 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా విద్యార్థులకు అందు బాటులోకి రానున్నాయని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖపై తన మజిలీ కార్యాలయంలో సోమవారం సిఎం జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కోవిడ్ వ్యాధిగ్రస్తులను రాష్ట్రంలో లేకుండా చేయాలనే నిర్ణయంతో పనిచేస్తుందన్నారు. ఎప్పటి కప్పుడు కోవిడ్ ప్రభావిత పరిస్థితులపై సమీక్షను నిర్వహిస్తూ పరిస్థితిని అదుపు చేస్తున్నామన్నారు. గత వారంరోజుల గణింకాలను పరిశీలిస్తే దేశ వ్యాప్తంగా నమోదైనకేసుల్లో రాష్ట్రం23వ స్థానంలో ఉందన్నారు. క్షేత్రస్థాయి నుంచి బోధానస్పత్రుల వరకు అన్ని ఆస్పత్రుల్లో కోవిడ్ పరీక్షలు, నియం త్రణ మందులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని విభాగాల్లో తగినంత సిబ్బంది ఉండాలన్నారు. సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేరనే మాట రాకూడదన్నారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిట్ చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు, మందులు కుడా సరిపడా ఉండాలన్నారు. వీటిపై ఆస్పత్రి యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.
ప్రతి సమీక్షా సమావేశంలో సిబ్బంది ఎంత మంది ఉన్నారు, ఎన్ని ఖాళీలు ఉన్నాయన్న అంశంపై అధికారులు తనకు వివరాలు సమర్పించాలంటూ ఆదేశించారు. ఫ్యామిలి డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. గ్రామాల సందర్శనలో వైద్యులు ఎస్‌ఒపి కచ్చితంగా అమలు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మంలో భాగంగా ఏప్రిల్ 6వ తేది నుంచి 28వ తేదివరకు 20,25,903 మందికి సేవలు వైద్యులు అందించారన్నారు. 10,032 గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు అందించారని తెలిపారు. దేశంలోనే వైద్యరంగంలో అత్యంత సంచలనాత్మ కంగా కుటుంబ వైద్యవ్యవస్థ (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్)ను అమలులోకి తీసుకుని వచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందని సిఎం వైఎస్ జగన్ అన్నారు. వెల్లడించారు. నిర్దేశిత గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి 4గంటల వరకు ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారన్నారు.
ఆయా కుటుంబాలకు సంబంధించిన ఆరోగ్య సమా చారం ఫ్యామిలీ డాక్టర్‌దగ్గర ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం కచ్చిమైన ప్రణాళికతో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు. క్రమం తప్ప కుండా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు. కంటి వెలుగు ద్వారా పేజ్-1లో 60, 393 పాఠశాలల్లో 66,17,613 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహి ≫2



## ఇద్దరూ కోరుకుంటే వెంటనే విడాకులు

**6 నెలలు వేచి చూడాల్సిన అవసరం లేదన్న రాజ్యాంగ ధర్మాసనం**

**న్యూఢిల్లీ, మే 1:** విడాకుల అంశంపై సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం సంచలన తీర్పు వెల్లడించింది. భార్యాభర్తలు కలిసి జీవించలేని పరిస్థితిలో వారికి వెంటనే విడాకులు ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పరస్పర అంగీకారంతో దంపతులు విడిపోవాలనుకుంటే అందుకు 6 నెలలు ఆగా ల్సిన అవసరం లేదని పేర్కొంది. కొన్ని షరతు లతో ఈ ఆరు నెలల నిబంధనను సుప్రీంకోర్టు సడలించింది.
దంపతుల మధ్య వివాహబంధం కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమైతే..ఆ కారణం కింద వారికి విడాకులు మంజూరు చేయడం ఈ కోర్టుకు సాధ్యమే. అధికరణం 142 కింద విస్తృత అధికా రాలను ఉపయోగించుకొని సుప్రీంకోర్టు వారికి విడాకులు మంజూరు చేయొచ్చు. భార్యాభర్తలు పరస్పరం విడిపోవాలనుకుంటే.. అందుకోసం ఆరు నెలలు ఆగాల్సిన అవసరంలేదు. కొన్ని షరతులతో తప్పనిసరి నిరీక్షణ గడువును ఎత్తే యొచ్చు అని రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.
కుటుంబ న్యాయస్థానాలకు రిఫర్ చేయకుండానే సుప్రీంకోర్టు నేరుగా విడాకులు మంజూరు చేసే అంశంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. 2016 జూన్ 29న ఈ పిటిషన్లను ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ ≫2

## మొదటి తారీఖునే వైఎస్సార్ పెన్షన్

**డిప్యూటీ సిఎం ముత్యాల నాయుడు**



**విజయవాడ, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో వైఎస్సాఆర్ పెన్షన్ కానుకలను ఎట్టి పరిస్థితుల్లో నెల మొదటి రోజున అందజేస్తామని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధిశాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలి పారు. పెన్షన్ కానుకల పంపిణీకి సెలవుదినాలతో పనిలేదన్నారు. మేడే బ్యాంకు సెలవు అయినప్పటికి నెల మొదటి రోజు నాటికి 90శాతం మందికి పెన్షనులు అందించామన్నారు. 63.33లక్షల మంది పెన్షనర్లుకు 1747.48 కోట్లు విడుదల చేసా మన్నారు. పంపిణీ కార్యక్రమం తెల్లవారు జామున ఆరంభమైందన్నారు. ఏపి వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా మధ్యాహ్నం 1.30 గంటలవరకు 67.25 శాతం పెన్షన్ల పంపిణీ జరిగింది. 42 లక్షల మందికి రూ.1174.80కోట్లు పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుంచే వాలం టీర్లు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. మే కూడా పెన్షన్లు అందించారని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఈ రోజు 60 లక్షల 80 వేల మందికి పెన్షన్ల పంపిణీ జరిగిందన్నారు. కొన్ని దూర ప్రాంతాల్లో స్వల్పంగా అందకపోవచ్చుని, స్వల్ప మొత్తం అందకపోతే తప్పుడు ప్రచారం చేయకూడ దన్నారు. ఈ రాత్రి తొమ్మిది, పదిగంటలైన వాలం టీర్లు పెన్షన్లు ఇస్తానికి సైతం వాలంటీరు సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఒకకచ్చితమైన ప్రణాళి కతో పెన్షన్ పథకాన్ని అందిస్తుంది. నెలలో మొదటి రోజు వచ్చిందంటే ఆ రోజు తమకు గ్యారెంటీగా ఫించను అందుతుందన్న నమ్మకం పెన్షన్‌దారుల్లో ఉంద న్నారు. సిఎం జగన్ అవ్వతాతలతో పాటు దివ్యాం గులు, ఒంటరి మహిళలు, వితంతులు, దీర్ఘకాలిక అనారోగ్యవంతులకు పెన్షన్ సదుపా యాన్ని కల్పించారన్నారు. వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి లబ్దిదారులకు నెలకు రూ.3000ల పెన్షన్ అందిస్తా మన్నారు.



## ఎపిలో అంతా కుల రాజకీయాలే

**పోలవరం కట్టేది కెసిఆరే: తెలంగాణ మంత్రి మల్లారెడ్డి**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 1 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, కాపు అంటూ కుల రాజకీయాలు చేయడమే తప్ప ప్రజలపట్ల, వారి సమస్యలపై సోయేలేదని, రానున్న రోజుల్లో ఏపి ప్రజలను పట్టించుకొనేది బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ మాత్రమేనని, పోలవరం కట్టేది, విశాఖ ఉక్కును కాపాడేది దమ్ము ఆయనకే ఉందని ఈరోజు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో జరిగిన మే డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలం గాణ కార్మిక ఉపాధికల్పనా నైపుణ్యాభివృద్ధి శాఖలమంత్రి చామకూర మల్లా రెడ్డి... కెసిఆర్‌ఆశయాలు, పట్టుదల, ≫2

## నార్వే వర్సిటీతో ఐఐఐటి ఎంఒయు

**పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం**




సోమవారం కర్నూలులో నార్వే అగ్ధర్ వర్సిటీతో ఐఐఐటి ఎంఒయు కుదుర్చుకున్న దృశ్యం

**కర్నూలు కలెక్టరేట్,మే 1,ప్రభాతవార్త:** పరస్పరం ఉమ్మడి ఉమ్మడి పరిశోధన, విద్యార్థులకు రెండేళ్ల అంతర్జాతీయ విద్యతో కూడిన మాస్టర్ డిగ్రీ అందించటమే ధ్యేయంగా నార్వే అగ్ధర్ విశ్వ విద్యా లయంతో తమ సంస్థ ఒప్పందం చేసుకుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ సంచాలకులు ఆచార్య సోమయాజులు తెలిపారు. దీర్ఘకాలిక వాణిజ్యేతర ప్రాతిపదికన జ్ఞా నాన్ని వ్యాప్తి చేస్తూ, పరిశోధన, అభివృద్ధి, విద్య, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం వంటివి ఈ ఒప్పందంలో ముఖ్య ఉద్దేశాలన్నారు. సోమవారం కర్నూలులోని ఐఐఐటి డిఎం ఆవరణ లోని సంచాలకుల నూతనచాంబర్‌లో నార్వే అగ్ధర్ విశ్వ విద్యాలయంతో ఈమేరకు అవగాహన ఒప్పందం జరిగింది. ఒప్పంద పత్రాలను మార్చు కున్న అనంతరం ఆచార్య సోమయాజులు మీడియాతో మాట్లాడుతూ వివిధ రంగాలలో పరస్పర అసక్తులను గుర్తించి, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడంలో ఉన్నత విద్యా సంస్థల పాత్ర యొక్క ప్రాముఖ్యతను పెంపొం దించటం వంటివి ఈ ఒప్పంద కార్యక్రమంలో కీలకంగా ఉన్నాయన్నారు.
ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ, మ్యాన్యు ఫాక్చరింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్ రంగాలలో ఇకపై ఈ రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయని తెలిపారు. కర్నూలు ఐఐఐటి డిఎంలో చదివే విద్యార్థులకు ఎక్రైజ్ కార్యక్రమంలో భాగంగా నర్వేలో చదువుకునే అవకాశం ≫2

## తుని రైలు దగ్ధం కేసు కొట్టివేసిన రైల్వే కోర్టు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** తుని రైలు దగ్ధం ఘటనలో విజయవాడ రైల్వే కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ కేసును కొట్టివేస్తున్నట్లు తెలిపింది. సోమవారం మధ్యాహ్నం రైల్వేకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ఈ కేసు విచారణకు సంబంధించి ముగ్గురు రైల్వే ఉన్నతాది కారులు సరిగ్గా వ్యవహరించలేదని అసహనం వ్యక్త ం చేసింది. అత్యంత సున్నితమైన ఈ అంశంలో అధికారులు ఐదేళ్లపాటు కాలాన్ని ఎందుకు సాగదీ శారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారణ చేపట్టిన బాధ్యులైన ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకో వాలని ఆదేశించింది. అయిదేళ్లకు పూర్వం తుని సమీపంలో కాపులను బీసీల్లో చేర్చాలనే అంశంపై సభ జరుగుతున్న సమయంలో అనూ హ్యంగా కొందరు రైల్వే స్టేషన్‌పై దాడి ≫2

## పిఎస్సీ సభ్యురాలిగా డాక్టర్ బిఎస్ సెలీనా



**విజయవాడ, మే1, ప్రభాత వార్త ప్రతినిధి:** ఎపి పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యురా లిగా గుంటూరుకు చెందిన డాక్టర్ జీఎస్ సెలీనాను గవ ర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమించారు. ముఖ్యమంత్రి జగన్ సిఫార్సు మేరకు జస్టిస్ అబ్దుల్ నజీర్ సెలీనా నియామక ఉత్తర్వులు జారీ చేసారు. డాక్టర్ సెలీనా గుంటూరు ఎసి కాలేజీ పూర్వపు ప్రిన్సిపాల్ టి.చంద్రపాల్ కుమార్తె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా పనిచేస్తూ ప్రస్తుతం రాష్ట్ర ఉన్నత విద్యామండలి అకడమిక్ విభాగంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తు న్నారు. ఇంగ్లీషులో డాక్టరేట్ డిగ్రీ కలిగి ఉన్నారు. ఆంగ్ల సాహిత్యంపైన ఇతర సామాజిక అంశాలపై డాక్టర్ సెలీనాకు మంచి గుర్తింపు ఉంది. విద్యా మండలి అకడమిక్ విభాగంలోను ఆమె పనితీరుకు మంచి గుర్తింపు ఉంది. ఆమె సేవలను గుర్తించిన సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ≫2

## మరో 14 మొబైల్ యాప్‌లపై నిషేధం



**న్యూఢిల్లీ, మే 1:** ఉగ్రవాదుల సమాచార వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్‌లోని ఉగ్రవాదులకు పాక్ నుంచి వారి బాస్‌లు కోడెడ్ సందేశాలు పంపుతున్న 14 మొబైల్ యాప్స్‌ను కేంద్రం బ్లాక్ చేసింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు కాశ్మీర్‌లో క్షేత్రస్థాయిలో పనిచేసే తమ కార్యకర్తలు, ఆపరేటివ్‌లకు సూచనలు, సందేశాలుపంపేందుకు వీటిని వినియోగి స్తున్నట్లు తేలింది. జాతీయ భద్రతకు ముప్పుగా మారిన మొబైల్ అప్లికేషన్లపై కేంద్రం కొన్నేళ్లుగా చర్యలు తీసుకుంటోంది. కేంద్రం తాజాగా బ్లాక్ చేసిన వాటిలో క్రిప్‌వైజర్, ఎనిగ్మా, సేఫ్‌వైజ్, వికర్‌మి, బ్రియార్, బీఛాట్, నాండ్ బాక్స్, కొనియాన్, ఐఎంఒ, ఎలిమెంట్, సెకండ్‌లైన్, జంగీ, త్రిమా ఉన్నాయి. దేశంలోని ఇంటెలిజెన్స్ ఏజెన్సీల సిఫారసులమేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాప్స్ భారత చట్టాలను ఉల్లంఘించడంతోపాటు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయి. 'కాశ్మీర్‌లోని క్షేత్రస్థాయి ఉగ్రవాదుల కదలికలు, వారి సమాచార మాధ్యమాలపై ఏజెన్సీలు దృష్టిపెట్టాయి. కొన్ని యాప్‌లకు దేశీయంగా ఒక్క ప్రతినిధి కూడా లేని విషయం బయటపడింది. ఇలాంటి వాటిలో జరిగే కార్యకలాపాలు గుర్తించడం చాలా కష్టం అని ఓ అధికారి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం దాదాపు 250 చైనా యాప్‌లను నిషేధించింది. దేశ సార్వభౌమాధికారం, సమగ్రతను కాపాడేందుకు వాటిపై నిషేధం విధించినట్లు కేంద్రం అప్పట్లో తెలిపింది. వాటిలో టిక్‌టాక్, షేరిట్, వీఛాట్, హెలోలాంటి పాపులర్ మొబైల్ అప్లికేషన్లున్నాయి.

## చికోటి ప్రవీణ్ థాయ్‌లో అరెస్టు



**పోలీసుల అదుపులో మరో 83 మంది గ్యాంబ్లర్లు**

**పట్టుబడిన వారిలో పలువురు ప్రముఖులున్నట్లు సమాచారం**

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఏడాది క్రితం గోవాతో పాటు పలువిదేశాల్లో క్యాసినోలు నిర్వ హించి తెలుగు రాష్ట్రాల ప్రముఖులను తీసుకువెళ్లిన అభియోగాలపై ఐటి, ఇడి విచారణ ఎదుర్కొన్న హైదరాబాద్ వాసి చీకోటి ప్రవీణ్ సహా పలువురు ప్రముఖులు దక్షిణాసియా దేశమైన థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తూ దొరికి పోయిన ఉదంతం సంచలనం రేపింది. గత ఏప్రిల్ నెల 27వ తేదీన వీరంతా థాయ్‌లాండ్‌లోని బాంగ్ లామంగ్ ఆసియా పటాయా హోటల్‌లో కొన్ని గదులను, ఒక పెద్ద హాల్‌ను అద్దెకు తీసుకుని వరుసగా నాలు గైదు రోజులుగా గ్యాంబ్లింగ్ కొనసాగిస్తున్నట్లు అందిన సమాచారంపై అక్కడి పోలీసులు దాడులు చేసి వీరందరిని అరెస్టు చేసినట్లు తెలిసింది. పోలీసుల దాడుల సమయంలో చీకోటిప్రవీణ్ సహా మిగతా గ్యాంబ్లర్లంతా అక్కడే గ్యాంబ్లింగ్ ఆడుతు న్నట్లుగా తేలింది. పోలీసుల దాడులనుంచి తప్పిం చుకు నేందుకు వీరు ప్రయత్నించగా వీలుకాలేదని సమాచారం. ఈ దాడుల్లో మొత్తం 93 మంది పట్టుబడగా ఇందులో 83 మంది భారతీయులేనని తెలిసిది. మిగతా వారు విదేశీయులు. వీరిలో 30 మందికిపైగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారుగా తేలింది.
నిందితుల నుంచి కోటీ 60 లక్షల రూపాయల భారతీయ కరెన్సీతో పాటు 20 కోట్ల గ్యాంబ్లింగ్ చిప్స్, 92 సెల్‌ఫోన్లు, ఎనిమిది సిసిటివిలను పోలీ సులు జప్తు చేశారు. ఈ హోటల్‌లో వంద కోట్ల రూపాయల మేరకు గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలోతేలింది. అక్కడ గ్యాంబ్లింగ్‌కు అవసరం అయిన పరికరాలను భారత్ నుంచి తెచ్చినట్లు తేలింది. పట్టుబడ్డ నిందితులను అరెస్టు చేసిన థాయ్‌లాండ్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేసి విచారణ చేబట్టారు. నగరంలోని సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్ గత ఏడాది క్యాసినో నిర్వహణకు సంబంధించి ఐటి విచారణను ఎదుర్కోవడం తెలిసిందే. గోవాతో పాటు శ్రీలంక, నేపాల్ సహా పలు దేశాల్లో క్యాసినోలను నిర్వహిం చడంలో చీకోటి పేరుగడించగా ≫2




## అంతరాష్ట్ర సైబర్ నేరగాడు అరెస్ట్

**కడప క్రైం, మే 1, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ పేరిట ఫేక్ కాల్ సెంటర్‌తో అమాయకులను మోగిస్తున్న అంతర్ రాష్ట్ర సైబర్ నేరగాడిని కడప టుటౌన్, సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. సోమ వారం ఎస్పీ విలేకరుల సమావేశంలో ఈ సైబర్ క్రైం నేరగాడి వివరాలను వెల్లడించారు. కడప నగరానికి చెందిన ఓ బాధితుడి నుంచి రూ.24 లక్షలు విడతలవారీగా వసూలు చేయ డంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఢిల్లీకి ≫2

## బిసిలను అణగదొక్కుతున్న జగన్

**- యనమల రామకృష్ణుడు**

**మంగళగిరి, మే 1, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి తాటాకు చప్పుళ్లకు తెలుగుదేశం పార్టీ భయపడదని, అక్రమ కేసులు, అరెస్టులకు భయపడి ప్రజాసమస్యలపై వెనక్కు తగ్గదని టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని కుటుంబసభ్యులు అరెస్టులు అక్రమమని టిడిపి పోలీట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఆదిరెడ్డి అప్పారావు, వాసు చిట్ ఫండ్ కంపెనీ నిర్వహిం చడం జగన్‌దృష్టిలో నేరమా? వాళ్లేమీ జగన్మో హన్‌రెడ్డిలా సూట్‌కేసు కంపెనీలు పెట్టి వేలకోట్లు దోచుకోలేదే? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏం తప్పుచేశారని వారిని అరెస్టుచేశారు? సిఐడిని అడ్డు పెట్టుకొని ఎంతమందిని అరెస్టు చేస్తారు? వైఎ స్సార్సీ ప్రభుత్వాన్ని నిలదీశాలు మొన్నటిఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదిరెడ్డి భవాని టిడిపికి ఓటు వేయ కుండా అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నిం చారని అది విఫలం కావడంలో కక్ష పెట్టుకున్నారని ఆరోపించారు. దీనికి తోడు రాజమండ్రిలో జరగ నున్న మహానాడు నిర్వహణలో ఆదిరెడ్డి కుటుంబం చురుగ్గా పాల్గొనకూడదని ≫2





సోమవారం న్యూఢిల్లీలో రెజర్ల నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నేత నవజోత్ సింగ్ సిద్ధూ తదితరులు

# ఐఐఐటి ఎంఓయు

≫ లభిస్తుందన్నారు. ఎంటెక్ రెండు సంవత్సరాలలో ఏదేని ఒక ఏడాది నార్వేలో మరో ఏడాది కర్నూలు ఐఐఐటి డిఎంలో విద్యాభ్యాసం చేస్తారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్ ఆటోమేషన్ విభాగాలలో 2023-24 విద్యాసంవత్సరానికిగాను ఎంటెక్ కోర్సును ప్రారంభిస్తున్నామని తెలిపారు. అగ్ధర్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ జోరున్ మెనా స్కోప్టెలాండ్ గిస్లెఫాస్ మాట్లాడుతూ ఒప్పందం ఫలితంగా కేవలం విద్యార్థులే కాక శాస్త్రవేత్తలు,అధ్యాపకులు పరస్పర మార్పిడి సాధ్యమవుతుందన్నారు. ఐఐఐటి డిఎం రిజిస్ట్రార్ క్యాతారి గురుమూర్తి మాట్లాడుతూ ఈ అవగాహన వలన విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా నార్వే విశ్వవిద్యాలయం నుండి అంతర్జాతీయ గుర్తింపుకలిగిన ట్రాన్స్ స్క్రిప్ట్ పొంద గలుగు తారన్నారు.

ఇక్కడ చదివే విద్యార్థులకు పూర్తిగా ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంటుం దని, కేవలం వసతి, ఆహారం కోసం మాత్రమే వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. నార్వే విశ్వ విద్యాలయంతో ప్రస్తుతం ఐదేళ్ల ఒప్పందం చేసుకు న్నామని గురుమూర్తి తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రొఫెసర్ క్రిష్ణమోహన్,నార్వే అగ్ధర్ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య లింగారెడ్డి,రిజిస్టర్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారంపై వారం రోజుల్లో పరిష్కారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పరిహారం లభించని వైనంపై వారం,పది రోజుల్లో విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం చెగ్యాం గ్రామానికి చెందిన నిర్వాసితులు సోమవారం సచివాలయంలో ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్‌తో చర్చించి వారి విషయంపై పూర్తి వివరాలను మంత్రి తెలుసుకున్నారు. భూసేకరణ చట్టం ప్రకారం భూమి హక్కు పట్టాలు ఇచ్చినప్పటికీ... ఇళ్ల నిర్మాణానికి నిధులు రాలేదని నిర్వాసితులు తెలిపారు. సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప తమకు న్యాయం జరగలేదని వాపోయారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, చెగ్యాం బాధితుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# పూర్తి అదుపులో కొవిడ్

≫ చారు. వీరిలో 1,58,227 మంది విద్యార్థులకు కళ్ల అద్దాలు ఇచ్చారు.310మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఫేజ్ మూడులో భాగంగా అవ్వతాతలకు కంట వెలుగు కార్యక్రమాన్ని 60 ఏళ్ళు దాటిన 24,65,300మందికి అమలు చేసారు.వారిలో 8లక్షల మందికి కళ్ళద్దాలు అందించారు.మరో 4,70,034 మందికి కంటిశుక్లాలు తొలిగించారు. ఇప్పుడు మిగిలిన వారికి కంటి వెలుగును అమలు చేస్తున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విషయంలో అసలు నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. దీనిపై ఒక కార్యచరణ అమలు చేయాలన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈక్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. 1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియామకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచారమన్నారు.దీర్ఘకాలిక సెలవుల సమయంలో సేవలకు అంతరాయం లేకుండా ఉండేందుకు అదనపు నియామకాలు కుడా చేసామని సీఎం తెలిపారు.

విలేజి క్లినిక్‌ల్లో ఉండే మందులు పెంచామన్నారు.విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రతిక్లినిక్ ఒక ఏఎన్ఎం.వారితో పాటు సీహెచ్‌వో,మూడు నుంచి నలుగురు ఆశావర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు. విలేజీ క్లినిక్‌ల్లో ఇప్పటి వరకు 67 రకాల మందులను ఇస్తున్నామని,వాటి సంఖ్యను 104కు పెంచామని తెలిపారు. ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధుల నియంత్రణకు చర్యలు పూర్తయ్యాయన్నారు.ఇందుకు రూ.700కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు.ఫలాస నిర్మిస్తున్న కిడ్నీ రిసెర్చ్ సెంటర్,200 పడకల ఆస్పత్రికి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. పాలకొండ కుడా మరో కిడ్నీ సమస్యల పరిష్కారానికి రూ.265 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్లు స్థాయి వరకు కుడా ట్యాబులు/సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు. ఇందులో ఆరోగ్యశాఖకు సంబంధించిన అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్,ఆరోగ్యశ్రీ సహ వివిధ కార్యక్రమాలకు సంబంధించి యాప్‌లో ఉంచాలన్నారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో జరిగిన ఏమైనా తప్పులుంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ రోగులకు 108 అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు.ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. రాష్ట్రంలో వైద్యవిద్యను పటిష్ఠం చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా ఈ విద్యాస ంవత్సరం(2023-4)నుంచి పలు వైద్యకళాశాలలు అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్రంలో వైద్యవిద్యలో కొత్తగా 2100మందికి ఎంబీబీఎస్‌లో సీట్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇప్పుడు వున్న కళాశాల ద్వారా 2185 మంది విద్యార్దులకు మెడికల్ సీట్లు లభిస్తున్నాయన్నారు.కొత్త వైద్య కళాశాల వలన రెట్టింపుకుపైగా సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.

కొత్త విద్యాసంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్టణం, నంద్యాల కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఐదుకాలేజీల ద్వారా 750సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.మరి కొన్ని వైద్యకళాశాలలు ఈ విద్యాసంవత్సరమే అందుబాటులోకి వస్తాయన్నారు.రక్తహీనత సమస్య ఉన్న యువతులు.బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్‌లెట్లు ఇస్తామన్నారు.విద్యార్దుల్లో రక్తహీనత సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మెడికల్ పీజీ సీట్లు కుడా గణనీయంగా పెరుగుతాయన్నారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్,ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎస్ హరీందిర ప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ ఎండీ డీ.మురళీధర్‌రెడ్డి, ఏపీవీవీపీ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డైరెక్టర్ మెడికల్ ఏడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ వి.రామిరెడ్డి, డైరెక్టర్(టెక్నికల్),నాడు,నేడు అధికారి ఆర్ మనోహర్‌రెడ్డి.ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ డాక్టర్ బి.చంద్రశేఖరరెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



కార్మిక దినోత్సవమైనా.. సోమవారం నోయిడాలోని ఇటుక బట్టీలలో పని చేస్తున్న కూలీలు

# రైల్వే కోర్టు

≫చేసి, ఆగివున్న రైలును దగ్ధం చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది.ఈ కేసులో 41 మందిని రైల్వే పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఏ1 నిందితునిగా ముద్రగడ పద్మనాభం, ఏ2గా ఆకుల రామకృష్ణ, ఏ3 ఎపి మంత్రి దాడిశెట్టి రాజా కుడా నిందితులుగా ఉన్నారు.తుని అల్లర్లపై కేసులను ఎపి ప్రభుత్వం కొట్టేసిన రైలు దగ్ధం కేసును రైల్వే పోలీసులు కొనసాగించారు.ఈ కేసు సుదీర్ఘ విచారణలో అవసరమైన సాక్ష్యాలను,నిందితులపై అభియోగించిన నేరాన్ని బలపర్చే రుజువులు పోలీసులు కోర్టుకు సమర్పించలేదు.అంతే కాకుండా ఘటనపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీకుడా సరైన అంశాలను ఆధారాలతో ఇవ్వడంలో విఫలమైందని విజయవాడ రైల్వే కోర్టు అభిప్రాయపడింది.అధికారులు ఈకేసులో అయిదేళ్ల కాలపరిమితి తీసుకున్నా, ఘటనపై సమగ్ర నివేదికను ఇవ్వలేక పోయిందని రైల్వే కోర్టు అభిప్రాయపడింది.రాష్ట్ర వ్యాప్తంగా తుని రైలు,రైల్వే స్టేషన్‌పై దాడి ఘటన పెనుసంచలనం సృష్టించింది.

## డాక్టర్ బిఎస్ సెలీనా

≫ సర్వీస్ కమీషన్ సభ్యురాలిగా నియమించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా సిఎం జగన్ ఆమె నియామకానికి సంబంధించి గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ప్రతిపాదనను పంపించారు.ఈ ప్రతిపాదనను పరిశీలించిన మీదట ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యురాలిగా సెలీనాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.త నను కమిషన్ సభ్యురాలిగా నియమించినందుకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.తన పట్ల మంచి నమ్మకంతో అప్పగించిన బాధ్యతను విధాన నిర్ణయాలకు అనుగుణంగా నిర్వహిస్తానని తెలిపారు.తన నియామకానికి కృషి చేసిన శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్,ప్రభుత్వ విప్ చేర్ల జగ్గిరెడ్డిలకు డాక్టర్ సెలీనా కృతజ్ఞతలు తెలిపారు.

## థాయ్‌లో అరెస్టు

≫ ఇదే క్రమంలో అతన్ని ఐటి, ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు. అప్పట్లో చీకోటితో సన్నిహితంగా వున్న పలువురు రాజకీయ నాయకులను కూడా విచారించడం సంచలనం రేపింది. అయితే క్యాసినోల నిర్వహణలో ఎలాంటి గోల్‌మాల్ లేదని ఆయా దేశాల్లో అంతా చట్టబద్దంగానే ఇది వుందని చీకోటి తెలపడం గమనార్హం. అప్పటి ఘటనలపై ఐటి విచారణ ఇంకాసాగుతుండగానే తాజాగా థాయ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహస్తూ దొరికిపోయిన వారిలో చీకోటి వుండడం సంచలనం రేపింది.

## 4,5,6 తేదీల్లో చంద్రబాబు తిరుపతి పర్యటన ఖరారు

**మంగళగిరి, మే 1, ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మే నెల 4,5,6 తేదీల్లో తిరపతి జిల్లాలో పర్యటన ఖరారైనట్లు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.వర్షాల కారణంగా తిరుపతి జిల్లాలో 2,3,4తేదీల్లో జరగాల్సిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన రెండు రోజులు వాయిదా పడింది. మంగళవారం నుంచి 3 రోజులపాటు జరగాల్సిన చంద్రబాబు నాయుడు పర్యటన వర్షాల కారణంగా మేనెల 4,5,6 తేదీల్లో పర్యటించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.మే 4న సూళ్ళూరుపేట,5వ తేది గూడూరు,6వ తేది వెంకటగిరి నియోజకవర్గాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొంటారని ప్రకటించారు.

### వారం - వర్జ్యం

2-5-2023 మంగళవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి

ద్వాదశి రా.09-44; ఉత్తర సా.06-25

వర్జ్యం తె.03-20 ల 04-02

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. శుభ కార్యాలకు అనుకూల సమయం.

**వృషభం:** విద్యార్థులకు పరీక్షా సమయం. రుణాలు లభిస్తాయి.

**మిథునం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు. విదేశీ వస్తువులు కొనుగోలు.

**సింహం:** వ్యాపారులకు సమస్యలు అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**తుల:** ఆకస్మిక ధన ప్రాప్తి. మిత్రులతో స్వల్ప విభేదాలకు ఆస్కారం. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులుంటాయి.

**ధనుస్సు:** దూర దేశ ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరకాల కోరిక తీరుతుంది.

**కుంభం:** ముఖ్యమైన పనులు పూర్తి ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**మీనం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/05/23

| DAY - SINGAM SERIES Dr No:185 | DAY - KUIL SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 859374 | 1st Prize Rs.100000/- 164453 |
| 2nd Prize Rs.7000/- 23830 | 2nd Prize Rs.7000/- 80590 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05680 25940 27947 41007 59163 | 09948 16472 28513 34969 67029 |
| 61863 70740 85942 88903 94281 | 77707 81479 92485 94198 97183 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0043 0324 0965 2230 3664 4007 4051 | 1003 1363 1432 1954 3719 4048 4049 |
| 6121 7236 9590 | 4159 6051 7076 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0181 0466 0806 1160 3281 3350 6615 | 0588 1620 2450 3524 5042 6412 9214 |
| 8244 8377 8615 | 9327 9921 9970 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0200 1952 4214 5528 6680 7944 9053 | 0171 2130 3245 5456 6648 8381 9561 |
| 0289 1990 4258 5608 6718 7982 9151 | 0244 2150 3250 5494 6697 8410 9569 |
| 0306 2075 4301 5649 6811 8051 9453 | 0431 2297 3310 5609 7141 8425 9588 |
| 0417 2204 4430 5767 6852 8123 9472 | 0448 2335 3447 5662 7277 8481 9650 |
| 0443 2435 4452 5784 6924 8260 9540 | 0635 2372 3537 5850 7539 8576 9665 |
| 0828 2690 4512 5799 6928 8281 9553 | 0998 2420 4095 6067 7581 8671 9689 |
| 0890 2867 4521 5910 6999 8321 9627 | 1032 2424 4335 6090 7786 9081 9732 |
| 0957 3199 4608 5924 7035 8341 9674 | 1178 2471 4345 6131 7797 9097 9745 |
| 1197 3407 4649 5982 7086 8391 9700 | 1249 2491 4459 6147 7799 9221 9772 |
| 1360 3512 4712 6269 7109 8417 9730 | 1268 2626 4556 6166 7879 9273 9853 |
| 1368 3719 4874 6370 7167 8628 | 1471 2639 4576 6501 7975 9284 |
| 1379 3723 5111 6417 7485 8729 | 1646 2681 4668 6502 8041 9285 |
| 1403 3895 5122 6488 7554 8746 | 1709 2698 5049 6507 8156 9371 |
| 1575 3936 5157 6519 7640 8906 | 1924 2730 5243 6529 8362 9389 |
| 1673 4070 5206 6610 7752 9026 | 1975 2839 5383 6555 8375 9394 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/05/23

| DAY - ROSA SERIES Dr No:185 | DAY - DEAR SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 488684 | 1st Prize Rs.100000/- 782209 |
| 2nd Prize Rs.7000/- 71422 | 2nd Prize Rs.7000/- 58870 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01306 52139 59893 63801 67148 | 00853 02102 14657 36531 37838 |
| 78199 84499 84801 94500 94967 | 43564 54886 57925 83992 94911 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2268 3380 3813 4475 5470 6716 7752 | 0665 2153 3466 3504 5150 5442 5490 |
| 8433 9037 9127 | 7536 9137 9258 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1801 2396 2651 3493 4245 5086 6515 | 0483 1389 5211 6040 6148 7416 7769 |
| 8095 8208 9058 | 7994 8659 9670 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 2237 3859 5121 5931 7509 9448 | 0017 1282 2754 4965 5662 7248 8598 |
| 0327 2281 4092 5170 6094 7534 9453 | 0069 1300 2840 4987 5728 7331 8836 |
| 0519 2306 4157 5186 6207 7611 9464 | 0096 1330 2995 5003 5911 7351 8850 |
| 0554 2541 4170 5255 6221 7748 9471 | 0105 1794 3201 5025 5972 7414 8852 |
| 0610 2552 4181 5329 6460 7831 9553 | 0149 1857 3280 5056 5988 7556 8945 |
| 0944 2620 4456 5339 6654 7902 9563 | 0184 1862 3517 5095 6024 7568 9132 |
| 1027 2812 4550 5447 6685 8210 9598 | 0285 1872 3568 5105 6198 7707 9213 |
| 1275 2855 4759 5464 6780 8332 9808 | 0533 1885 3660 5138 6208 7789 9330 |
| 1503 2861 4769 5487 7058 8462 9947 | 0698 1944 3782 5158 6264 7985 9709 |
| 1562 3173 4779 5697 7111 8803 9949 | 0962 2091 3926 5432 6462 7990 9778 |
| 1563 3184 4938 5794 7123 8914 | 1018 2179 4554 5454 6482 8083 |
| 1838 3373 4977 5811 7379 8933 | 1021 2201 4611 5476 6616 8258 |
| 1862 3403 5097 5815 7391 9144 | 1150 2353 4647 5586 6745 8423 |
| 2006 3687 5115 5916 7400 9170 | 1189 2652 4736 5621 6997 8481 |
| 2121 3771 5118 5919 7500 9412 | 1224 2706 4883 5651 7126 8546 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/05/23

| DAY - THANGAM SERIES Dr No:185 | DAY - VAIRAM SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.100000/- 464668 | 1st Prize Rs.50000/- 132672 |
| 2nd Prize Rs.7000/- 71715 | 2nd Prize Rs.7000/- 50101 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03352 09675 09792 13400 14398 | 05646 33216 49391 53271 55904 |
| 15100 44843 47463 79724 91205 | 57256 62797 79520 90789 97137 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0613 0828 1214 1787 2526 3536 4262 | 0096 0641 1975 3784 3980 4240 6644 |
| 4726 6409 9643 | 7725 8973 9399 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0279 1255 2023 2138 5300 6043 6059 | 2772 4595 4775 4798 6969 7232 7278 |
| 6484 8386 9436 | 7656 8420 8507 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1325 3224 4312 5991 7985 9012 | 0030 1643 3643 4560 5725 7765 9014 |
| 0028 1534 3294 4595 6145 7991 9340 | 0237 1775 3655 4568 5727 8182 9052 |
| 0072 1564 3375 4617 6232 8027 9519 | 0267 1789 3677 4569 5846 8189 9214 |
| 0189 1577 3444 4727 6359 8187 9685 | 0306 2062 3701 4588 6135 8248 9271 |
| 0198 1734 3447 4822 6383 8188 9721 | 0310 2422 3753 4694 6195 8375 9404 |
| 0204 2039 3637 4877 6518 8207 9801 | 0392 2500 3754 4822 6275 8502 9743 |
| 0272 2140 3690 5330 6634 8446 9871 | 0428 2692 3836 4835 6377 8530 9831 |
| 0312 2228 3778 5446 6996 8470 9921 | 0439 2724 3862 5288 6450 8638 9898 |
| 0327 2485 3806 5489 7005 8488 9976 | 0650 3026 3879 5290 6483 8650 9935 |
| 0405 2548 3874 5692 7109 8619 9979 | 0928 3041 4066 5325 6486 8694 9987 |
| 0498 2714 4055 5770 7143 8690 | 1133 3136 4180 5391 6555 8849 |
| 0837 2908 4119 5884 7150 8736 | 1134 3170 4365 5545 6680 8857 |
| 0864 2913 4185 5904 7263 8746 | 1158 3360 4446 5587 7274 8867 |
| 1067 3005 4211 5932 7290 8878 | 1564 3597 4520 5682 7581 8929 |
| 1078 3205 4239 5963 7587 8938 | 1576 3603 4557 5692 7736 8950 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:185 | DAY - MANI SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 349978 | 1st Prize Rs.50000/- 447768 |
| 2nd Prize Rs.7000/- 73832 | 2nd Prize Rs.7000/- 35151 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10905 15254 37183 48422 50647 | 04736 14918 15395 20211 29770 |
| 61018 61074 62035 65633 89084 | 30870 40576 67783 70737 80834 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1671 3475 3702 4404 4593 5089 7732 | 0505 1105 1508 2542 2970 4265 5983 |
| 8808 9333 9771 | 8133 9144 9541 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1278 2041 2117 2623 2910 6301 6888 | 1099 2764 4758 5400 5598 6059 6960 |
| 8052 9010 9487 | 8347 9168 9960 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1139 2619 4109 5237 7160 8918 | 0172 1413 3010 4649 5883 7497 9208 |
| 0010 1279 2889 4251 5348 7238 9057 | 0204 1774 3056 4717 5925 7759 9363 |
| 0110 1312 3076 4271 5582 7281 9082 | 0212 1873 3122 4819 5990 7787 9376 |
| 0164 1349 3081 4573 5894 8006 9157 | 0235 1878 3167 4876 6105 7893 9381 |
| 0187 1492 3140 4729 5937 8009 9259 | 0290 1890 3186 5022 6121 8049 9444 |
| 0191 1539 3158 4774 6001 8019 9348 | 0377 2083 3220 5033 6441 8082 9821 |
| 0231 1581 3200 4792 6191 8097 9555 | 0493 2111 3302 5154 6658 8120 9855 |
| 0340 1601 3235 4824 6214 8160 9617 | 0548 2165 3667 5221 6824 8201 9891 |
| 0463 1774 3259 4883 6387 8246 9791 | 0806 2269 3770 5225 6895 8266 9944 |
| 0549 1856 3360 4944 6433 8327 9807 | 0906 2278 4003 5232 6949 8424 9974 |
| 0590 2056 3466 4957 6728 8366 | 0927 2482 4033 5245 6976 8477 |
| 0742 2084 3565 5045 6835 8445 | 1102 2552 4468 5338 7135 8600 |
| 0776 2112 3596 5078 6894 8457 | 1154 2627 4515 5473 7209 8625 |
| 0852 2211 3621 5086 6951 8536 | 1181 2822 4554 5768 7409 8792 |
| 0980 2605 3845 5136 7145 8666 | 1316 2867 4623 5776 7453 9186 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/05/23

| DAY - KUMARAN SERIES Dr No:185 | DAY - VISHNU SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173348 | 1st Prize Rs.50000/- 647205 |
| 2nd Prize Rs.7000/- 57463 | 2nd Prize Rs.7000/- 42308 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12799 23027 25110 31097 32113 | 14938 27483 34339 40905 46019 |
| 38813 41141 62007 86743 97291 | 52406 59358 61064 75262 87097 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1942 5185 6200 7520 8096 8564 8652 | 2073 2525 4570 5652 6092 6830 7160 |
| 8688 9122 9936 | 7758 8010 9701 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1199 1985 2824 3749 4104 4817 5842 | 2428 3169 4242 4450 5556 5709 7581 |
| 8304 9158 9967 | 8117 8638 9457 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0283 2873 4202 5481 6504 7809 9009 | 0096 1969 3579 4773 6546 7868 9178 |
| 0462 2875 4250 5600 6548 7821 9013 | 0186 1971 3594 4806 6944 7934 9196 |
| 0685 2931 4306 5605 6715 7861 9126 | 0434 2024 3632 4932 6949 8116 9238 |
| 0735 3069 4365 5911 6821 7874 9403 | 0542 2388 3670 5009 7111 8190 9397 |
| 0752 3172 4388 5916 6946 7909 9463 | 0632 2511 3900 5079 7134 8297 9436 |
| 1319 3307 4515 6084 7012 8012 9582 | 0844 2554 3998 5135 7203 8308 9444 |
| 1517 3330 4772 6085 7024 8022 9787 | 0961 2724 4029 5197 7223 8360 9503 |
| 1709 3332 4847 6130 7036 8129 9828 | 0985 2739 4031 5229 7421 8375 9687 |
| 1855 3559 5028 6135 7073 8208 9957 | 1041 2894 4034 5369 7479 8415 9905 |
| 1866 3632 5121 6165 7124 8238 9963 | 1174 2925 4326 5421 7508 8458 9954 |
| 2161 3798 5169 6183 7145 8248 | 1254 3042 4440 5448 7520 8792 |
| 2214 3831 5296 6255 7599 8249 | 1281 3136 4474 5533 7539 8797 |
| 2359 3927 5343 6339 7732 8349 | 1326 3267 4524 5947 7543 8875 |
| 2637 4057 5416 6375 7740 8411 | 1406 3334 4568 6155 7661 9006 |
| 2857 4119 5437 6492 7807 8838 | 1802 3407 4732 6412 7717 9041 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/05/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:185 | DAY - LION SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 139229 | 1st Prize Rs.50000/- 638816 |
| 2nd Prize Rs.7000/- 41602 | 2nd Prize Rs.7000/- 73157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17700 28108 28824 39442 41224 | 16632 27121 38236 38987 49331 |
| 52136 63743 74524 85413 96534 | 51950 62408 73540 84545 95680 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0757 0982 1090 4295 7652 8426 8749 | 2058 3630 3965 4238 6474 6596 7514 |
| 9036 9269 9827 | 7730 8621 9003 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0055 2295 3312 3380 3660 4666 4770 | 0535 0599 2125 3024 3763 5376 6825 |
| 6147 7167 8894 | 6949 7358 7515 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1529 2474 4186 5834 7354 8856 | 0000 1520 3122 4519 5974 7403 8748 |
| 0073 1566 2524 4250 6022 7413 8955 | 0054 1593 3443 4565 5987 7457 8776 |
| 0094 1633 2534 4404 6046 7430 9039 | 0245 1615 3500 4781 6254 7598 8783 |
| 0126 1635 2591 4484 6307 7441 9184 | 0541 1812 3583 4824 6430 7613 8989 |
| 0245 1789 2625 4493 6336 7824 9320 | 0612 1902 3728 4934 6653 7656 9260 |
| 0295 1835 2779 4630 6550 7846 9465 | 0711 2287 3921 5381 6665 7895 9332 |
| 0316 1880 2850 4681 6572 7850 9514 | 0790 2490 4007 5536 6673 7969 9336 |
| 0504 1935 3186 4739 6784 7929 9579 | 0808 2558 4022 5564 6747 7970 9682 |
| 0613 1954 3431 4782 6804 7956 9851 | 0854 2560 4098 5622 6789 8079 9697 |
| 0619 2049 3625 4912 6848 8212 9984 | 0950 2599 4126 5703 6858 8143 9963 |
| 0777 2052 3642 5050 7267 8406 | 1021 2634 4323 5741 6932 8154 |
| 0883 2132 3800 5209 7284 8647 | 1035 2654 4353 5776 6995 8298 |
| 1024 2304 3864 5333 7304 8722 | 1112 2865 4365 5867 7000 8470 |
| 1338 2332 4004 5424 7314 8723 | 1240 3049 4386 5889 7009 8649 |
| 1340 2407 4171 5500 7331 8838 | 1476 3070 4396 5897 7020 8705 |

# అణగదొక్కుతున్న జగన్

≫ కుట్రచేస్తున్నారని ఆరోపించారు.తండ్రి వైఎస్సార్ లాగానే జగన్ రెడ్డి కూడా బిసిలను అణగదొక్కుతున్నాడు.బిసిలపై దౌర్జన్యకాండకు పాల్పడుతున్నారని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ బిసిలను నేతలుగా తయారుచేస్తే జగన్‌రెడ్డి వారికి రాజకీయ అవకాశాలు దూరం చేస్తున్నాడని ఆరోపించారు.బీసీలంటే జగన్‌రెడ్డికి ఎందుకంత చిన్నచూపు? బిసిలు నేతలుగా ఎదగకూడదా? బిసిలు వ్యాపారం చేసుకోకూడదా? అని ప్రశ్నించారు.వైస్ జగన్ బీసీల రిజర్వేషన్లలో కోత పెట్టారు. బిసిల ఇళ్ళు ద్వంశం చేశారు.వారి భూములు బలవంతంగా లాక్కున్నారు.అక్రమ అరెస్టులతో వేధిస్తున్నారని విమర్శించారు.ఆదిరెడ్డి భవాని కుటుంబ సభ్యుల అరెస్టుకు జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని యనమల రామకృష్ణుడు హెచ్చరించారు.

# వెంటనే విడాకులు

≫చేసింది. యేళ్లపాటు విచారణ జరిపిన రాజ్యాంగ ధర్మాసనం గతేడాది సెప్టెంబర్‌లో తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం దానిని వెల్లడించింది.

1955 హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13బి ప్రకారం పర స్పర అంగీకారంతో విడిపోవాలనుకున్నాసరే వెంటనే విడాకులు మంజూరు చేయకుండా కనీసం 6 నెలలు వేచి చూడాలన్న నిబంధన విధించారు. ఆ ఆరునెలల సమయంలో విడిపోవాలనుకున్న దంపతులు ఓవేళ మనసు మార్చుకొని కలిసి జీవించేందుకు నిర్ణయించుకునేందుకు వీలుకల్పించాలనే ఉద్దేశంతో ఆ నిబంధన విధించారు.

# ఎపిలో అంతా కుల రాజకీయాలే

≫ స్ఫూర్తితోనే చరిత్రలో కలకాలం నిలిచిపోయేలా తెలంగాణలో కాళేశ్వరం, యాదాద్రి, డా. బి.ఆర్.అంబేద్కర్ నూతన సచివాలయం లాంటి చారిత్రాత్మక కట్టడాలను నిర్మించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రమేర్పడక ముందు ఇక్కడ నుండి కార్మికులు బతుకుతెరువు కోసం వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాలకు వలస పోయేవారని, కానీ నేడు రాష్ట్రం అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించి దేశంలోనే నంబరు వన్‌గా తీర్చిదిద్దడంతో దేశవిదేశాల నుండి ఎన్నో పెట్టుబడులు, పరిశ్రమలు, మల్టీనేషనల్ కంపెనీలు రాష్ట్రానికి తరలిరావడంతో కార్మికులు, ప్రతిభావంతులు మన రాష్ట్రంవైపే చూస్తూ వలస వస్తున్నారన్నారు. కార్మిక పక్షపాతి అయిన కెసిఆర్ కార్మికుల కోసం ఎన్నో కారక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్నివిధాల కాపాడుతున్నారని ఆయా వివరాలను సవివరంగా తెలుపుతూ కెసిఆరే తమ నాయకుడుగా పలు రాష్ట్రాల ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని పబ్లిక్ సెక్టార్లను అమ్మివేస్తూ, పెట్రోలు, డీజిల్‌తోపాటు గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి ఆదానీవంటి కార్పొరేట్ వ్యక్తులు శక్తులకు దేశసంపదను దోచిపెటుడుతున్నారని దుయ్యబడుతూ కార్మికుల ఉసూరు ఆయనకు తగులకమానదని ఎద్దేవా చేశారు. గత మూడు సంవత్సరాలు కొవిడ్-19 మహమ్మారి కారణంగా ఎంతోమంది కార్మికులు ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారిని అన్నివిధాల తప్పక ఆదుకొంటుందని భరోసానిస్తూ కార్మికశాఖలో 18వేల కోట్లున్నాయని, కార్మికుల కోసం కార్మిక భవనాలతోపాటు వారి పిల్లలకు పాఠశాలలు, ఆస్పత్రులు ప్రత్యేకంగా నిర్మించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్, క్రీడాశాల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు మంచిరోజులు వస్తున్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన తెలంగాణ సచివాలయంలో అడుగిడుతూనే సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న క్రమబద్దీకరణ ఫైల్‌పై తొలి సంతకం చేసి 40 విభాగాలలో 5544మంది కాంట్రాక్టు ఉద్యోగల కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన వివరించారు.

# సైబర్ నేరగాడు అరెస్ట్

≫చెందిన ఫ్లెక్సీ సిటీ గ్లోబల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుతో నకిలీ కాల్ సెంటర్ నడుపుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ క్రిమినల్ మెహ్కాన్ చౌహాన్(37) అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి ల్యాప్‌టాప్, ఆల్‌ఇన్‌వన్ కంప్యూటర్ సిస్టం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాల్ సెంటర్ ద్వారా పెద్దఎత్తున మోసాలకు పాల్పడినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందన్నారు. 60 మొబైల్ నెంబర్లతో మోసాలకు పాల్పడ్డ నిందితుడు 9 మొబైల్ ఫోన్ నంబర్లపై బాధితులు ఇప్పటికే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ ఇన్సూరెన్స్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. అంతర్ రాష్ట్ర సైబర్ క్రిమినల్ అరెస్టులో కీలక పాత్ర పోషించిన అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, కడప డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్, కడప టుటౌన్ సీఐ సయ్యద హాసం, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, టుటౌన్ ఎస్సై జయరాములు, సైబర్ క్రైం సబ్ ఇన్‌స్పెక్టర్ మధుమల్లేశ్వరరెడ్డి, సిబ్బందిని అభినందించినట్లు ఆయన తెలిపారు.

2-05Pg3exHMNWJQE :Layout 1 5/2/23 12:54 AM Page 1



# ఉరుములు మెరుపులతో దద్దరిల్లిన శ్రీకాళహస్తి

## విద్యుత్ సరఫరాకు అంతరాయం, రాకపోకలకు ఆటంకం

**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల్లో రెండు రోజులుగా అకాల వర్షాలు జన జీవనాన్ని స్థంభింపజేస్తున్నాయి. ఉదయం నుంచిమధ్యాహ్నం వరకు ఎండలు ముచ్చెమటలు పట్టిస్తుండగా భయభ్రాంతుల్ని చేస్తుండగా మధ్యాహ్నం నుంచి వర్షం అతాల కుతలం చేస్తుంది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఉరుములు మెరుపులతో పిడుగు పాటుతో జనం భయభ్రాంతులౌతున్నారు. ఇక శ్రీకాళహస్తి- చెన్నై మార్గంలో రాష్ట్ర రహదారిపై చెట్లునేలకొరగటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక చినుకు పడితే చాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుంది. ఓ వైపు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన జనానికి బస చేయటానికి గదులు ప్రశ్నార్థకం కాగా ఎక్కడ తలదాచు కోవాలన్నది ప్రశ్నార్థకంగా మారింది.

ఆకాల వర్షం: రైతులకుకష్టం: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోనూ, పరిసరాల్లో సోమవారం మధ్యాహ్నం నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు విద్యుత్ సంఫరాకు అంతరాయం కల్గింది. అసలే ఉబ్బ దీస్తుంటే విద్యుత్ సరఫరాను



నిలిపివేయటంతో జనం తల్లడిల్లారు. నెల రోజులుగా శ్రీకాళహస్తిలోనూ పరిసరాల్లో ఎండలు దడపుట్టిస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం వరకు ఎండలతో విపరీతమైన పెగ చోటు చేసుకుంది.శ్రీకాళహస్తి పట్టణంలో మాత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. అయితే ఉరుములు మెరుపులతో జనం భయభ్రాంతులయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాల యానికి వచ్చిన జనం వర్షంతో నిలవనీడ లేక తల్లడిల్లారు. ఆదివారం కూడా మధ్యాహ్నం నుంచి పిడుగులతోకూడిన వర్షంతో గందరగోళంగా మారింది. ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు వచ్చిన జనం వర్షంలో తడుస్తూనే పూజల క్యూలైన్లలో కనబడ్డారు. పసిపిల్లలు, వృద్ధుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తి పరి సర ప్రాంతాలు వ్యవసాయక ప్రధాన గ్రామాలు. చుట్టుపక్కల గ్రామాల్లో రైతులు పండించిన పంటలు ఒబ్బిడి జరిగాయి. అయితే నిల్వ చేసుకునేసదుపాయం లేకపోవటంతో కొన్ని గ్రామాల్లో రోడ్ల మీద, మరి కొన్ని గ్రామాల్లో పంట పొలాల్లోనే ధాన్యం నిల్వ చేసారు. వర్షంతో పట్టలు అందుబాటులో లేక సతమత మయ్యారు. ఇక చుట్టు పక్కల గల మామిడి తోటల్లో పం డిన మామిడి పంట నేల రాలింది. దాంతో మామిడి వ్యాపారులు నష్ట పోయారు. పట్టణంలో వర్షంతో రోడ్ల న్ని జలమయమయ్యాయి. వర్షంతో ఇళ్ళ బయట చల్లబడింది కానీ ఇళ్ళలో సెగ లేపేసింది. దాంతో ఉక్కపోతతో సతమతమయ్యారు.

# ఏడుకొండలవాడే సంపన్నదేవుడు!



- వరుసగా నాలుగవ నెలలోనూ

రూ.110కోట్లు దాటిన హుండీ ఆదాయం

**పి.పద్మనాభమ్, తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందువుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుడే అత్యంత సంపన్న వంత మైన దేవుడుగా కీర్తింపబ దుతున్నాడు. అందుకు తగ్గట్లు నెలనెలా దేశ విదేశాల్లోని భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కాను కల రూపంలో హుండీకి సమర్పి స్తున్న ఆదాయం కూడా అంతకంతకూ రెట్టింపవుతోంది. తాజాగా ఏప్రిల్‌నెలకు సంబంధించి కానుకల రూపంలో వెంకన్న హుండీకి 115.18కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. 2023 నూతన సంవత్సరంలో వరుసగా జనవరి నెలనుంచి దేవదేవుని హుండీ ఆదాయం గమనిస్తే జనవరిలో 123.07కోట్లు రూపాయలు రాబడి చేకూరింది. ఫిబ్రవరిలో 114.29కోట్లురూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. స్వామివారి హుండీ కానుకల ద్వారా లభించే ఆదాయాన్ని బట్టి తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్ కూడా ప్రవేశపెడతారు. ఇలా 2023-24 సంవత్సరానికి గాను 4,411కోట్ల రూపాయల అంచనాతో పద్దును ఆమోదించిన విషయం విదితమే. ఇందులో హుండీ ద్వారానే 1,600కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరుతుందని లెక్కలేశారు. ఇవన్నీ గమనిస్తూ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కోటీశ్వరుడుగానే గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022 సంవత్సరంలో మార్చినెలలో కరోనా వైరస్ పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 130-140కోట్లరూపాయలవరకు చేకూరిన విషయం విదితమే. 2023వ సంవత్సరంలో వరుసగా గత నాలుగునెలలుగా నెలవారీ హుండీ ఆదాయం కూడా 110-120కోట్ల రూపాయల మధ్యనే ఉంది. దేశవిదేశాల్లోని భక్తులు ఇష్టదైవమ్ ఆపదమొక్కులవాడి దర్శనమ్ చేసుకుని తమ మొక్కులుతీర్చుకునేందుకు తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. ఏప్రిల్‌నెలలో 10వతేదీ హుండీ ద్వారా 5.16కోట్లు రూపా యలు, 17వతేదీ 5.14 కోట్లు రూపాయలు, 11న 4.48కోట్లు, 9న 4.86కోట్లు,4వతేదీ 4.56కోట్లు, 2వతేదీ 4.40కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 4కోట్ల రూపాయలలోపు ఆదాయం చేకూరడంతో 115.18కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఇక రానున్న మూడునెలలు వేసవి సెలవులు, భక్తుల రద్దీ విపరీతంగా పెరగనుండటంతో వడ్డీకాసుల వెంకన్నకు రానున్న నెలలు కూడా కీలకమే. ఇదిలా వుండగా ఏప్రిల్ నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య సరాసరి 20.65లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ 2వతేదీ 82,398 మంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 9న 86,129మందికి, 8న 85,8450 మందికి, 30వతేదీ 82,582మంది భక్తులకు, ఆ తరువాత 81,305మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. భక్తుల సంఖ్య పెరగడంతో బాటు హుండీ ఆదాయం కూడా అంచనాలకు తగ్గడంలేదు.

# సునామీలా శివభక్తులు, వందల సంఖ్యలో అభిషేకాలు

## చైర్మన్ ఇఒ స్వీయ పర్యవేక్షణ - దళారులను కట్టడి చేసిన పాలకులు

**శ్రీకాళహస్తి,మే 1 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపధ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది.సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 310 మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు.ఈ నేపధ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 6వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు సమీక్షించుకున్నారు. విమర్శలు,ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.ఈ నేపధ్యంలో సోమవారం పొద్దుపొడవక ముందే ఇద్దరు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు.ఇక ఇఓ సుమారు 8గంటల పాటు కంచుగడప వద్ద నిల్చొని క్రమబద్ధీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చొనో దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు.ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.



కంచుగడప వద్ద ఇఓ, క్యూలైన్లను పరిశీలిస్తున్న చైర్మెన్

# పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై చెప్పులతో దాడి

## - గడపగడపకు కార్యక్రమంలో ఉద్రిక్తత - అసమ్మతి నేతలు అరెస్టు

**సోమందేపల్లి, మే 01 ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టన గడపగడప కార్యక్రమం సోమందేపల్లిమండలంలో అబాసుపాలైంది. ప్రభుత్వ పనితీరు, కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్దిని ప్రజలకు చేరువ చేయడంలో నాయకుల అవగాహన రాహిత్యంతో అబాసుపాలైంది. సాక్షాత్తు మాజీరాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రస్తుత పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై అసమ్మతి నేతల తీరు వైసీపీ పార్టీకి తీరని రీతిలో నష్టం దాపురించేలా సోమందేపల్లి మండలంలో జరిగిన సంఘటన ప్రత్యక్ష ఉదాహరణ.. వివరాలలోకి వెళితే.. గడపగడప కార్యక్రమం సోమవారం మండలంలోని చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లి, ఈదులబళ్లాపురం పంచాయితీ రేణుకానగర్‌లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఉదయం 8 : 30 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై పెనుకొండ, హిందూపురం రహదారిలో రేణుకాగనర్ సమీపంలో వెళ్తుండగా వైసీపీ అసమ్మతి వర్గ నాయకుడు ఈదులబళ్లాపురం సర్పంచు కుమారుడు నాగభూషణరెడ్డి, వందలాది మంది తన అనుచరులతో కలిసి శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకోవడం, కారుపై దాడి చేయడం, చెప్పుల వర్షం కురిపించడం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే డౌన్‌డౌన్ చేతకాని ఎమ్మెల్యే, దద్దమ్మ వంటి పరుశ పదజాలంతోనే కాక బాషకు అందని రీతిలో తిట్ల పురానం కురిపిస్తూ కాన్వాయ్‌ను అటకాయించారు. మా గ్రామంలో అడుగు పెట్టడానికి వీల్లేదని, వెనక్కి తిరిగి వెళ్లాలని పెద్ద ఎత్తున మహిళలతో కలిసి గిడవలకు దిగారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్ల గడుస్తున్న సందర్భంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మా గ్రామానికి రావడం ఎంత వరకు సబబు అంటూ గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం తారు రోడ్డు లేదని, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యతో కేవలం 20 ఇళ్లు ఉన్న చిన్న గ్రామం కుదేలైపోతోందని నిలదీశారు. ఏమి చేయని ఎమ్మెల్యే మాకెందుకు అంటూ పెద్దఎత్తున నిరసన తెలియజేస్తూ కాన్వాయ్‌కి అడ్డంగా పడుకునాన్నారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు ఏమి చేయలేని స్థితిలో ప్రేక్షక పాత్ర వహిస్తూ చేతులెత్తేశారు. ఈ సందర్బంలో అసమ్మతి నేతలప్రతిఘటనను అతికష్టం మీద అధిగమిస్తూ చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లిలో జరిగే గడపగడప కార్యక్రమానికి ఎమ్మెల్యే తరలి వెళ్లారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న పరిస్థితుల్లో పెనుకొండ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో రేణుకానగర్ వాసులకు నచ్చజెబుతూ పరిస్థితి సర్దుమనిగేలా చేయడం ఎమ్మెల్యే కార్యక్రమం యదావిధిగా కొనసాగించడానికి ప్రజలను సమాయత్తం చేయడం జరిగింది పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న గడపగడప కార్యక్రమాన్ని అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనంపై చెప్పుల వర్షం కురిపించిన అసమ్మతి నేత నాగభూషణ రెడ్డిని పెనుకొండ సిఐ కరుణాకర్‌రెడ్డి, కియా ఎస్ఐ వెంకటరమణలు ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్టు చేసి సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స తమ అభిమాన నేత శంకరన్నను అవమానించిన నాగభూషణ్‌రెడ్డి తదితరులపై సోమందేపల్లి మండల నాయకులు జడ్పిటిసి డిసి అశోక్, ఎంపిపి వెంకట రత్నం, సోమందేపల్లి ఉపసర్పంచు వేణులు ఆగ్రహం వెల్లబుచ్చుతూ వందలాదిమంది అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాగభూషణ్‌రెడ్డిపై తిరుగుబాటు చేశారు. ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తిని కుర్చిలో కూర్చోపెట్టి రాచమర్యాదలు చేస్తారా అంటూ పోలీసులపై మండి పడ్డారు.



శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకుంటున్న మహిళలు, గ్రామస్తులు

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ ఎం.దీపిక

**విజయనగరం, మే1 (ప్రభాత వార్త) :** జిల్లాలని భోగాపురం మండలం సవరవిల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానశ్రయ నిర్మాణ పనులకు శంఖు స్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సుమారు 2,100 మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి భద్రత దృష్ట్యా అన్ని భద్రతా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తును వివిధ కేటగిరిలుగా విభజించి, భద్రత ఏర్పాట్లు చేసామని, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని బాధ్యులుగా నియమించామన్నారు. ముఖ్యమంత్రి బందోబస్తు నిమిత్తం విజయనగరం జిల్లాతో పాటు పార్వతీపురం మన్యం, ఎ.ఎస్.ఆర్, అనకాపల్లి జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బందిని కూడా వినియోగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. హెలి ప్యాడ్, పార్కింగు, కాన్వాయ్, సభాస్థలం, సి.ఎం.ఆర్.ఎక్స్పో, శిలా ఫలాకాల వద్ద బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే సంపూర్ణ అవగాహన కల్పించి, దిశా నిర్ధేశం చేసామన్నారు. అంతేకాకుండా, వాహనాల రాకపోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ప్రజల వాహనాలకు వేరు వేరుగా పార్కింగు చేసుకొనే విధంగా పార్కింగు స్థలాలు ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, బందోబస్తు నిమిత్తం ముగ్గురు అదనపు ఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 48 మంది ఇన్స్‌పెక్టర్లు/ఆర్ఐలు, 136 మంది ఎస్ఐలు/ఆర్.ఎస్.ఐలు, 467మంది ఎఎస్ఐ/హెచ్‌సిలు, 692 మంది కానిస్టేబుళ్లు, 182 మంది మహిళా పోలీసులు, 211మంది హోంగార్డులను, 93 మంది ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులను, 134 మంది ఎస్టీఎఫ్ పోలీసులతో సుమారు 2,100 మందిని వినియోస్తున్నామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ పలుసార్లు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లును ఇతర పోలీసు అధికారులతో సమీక్షించారు. జిల్లా ఎస్పీ వెంట విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, భోగాపురం సిఐ విజయనాథ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# వేసవి సెలవుల మొదట్లోనే ఏడుకొండలు కిటకిట

## సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల, మే1 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు మొదలైన తొలిరోజే సోమవారం కలియుగవైకుంఠం తిరుమల భక్త జనసంద్రంగా మారింది. వారాంతపు రోజులు శని, ఆదివారాలు సోమవారం మే డే సెలవు రావడంతో వెంకన్న దర్శనానికి దేశంలోని అనేక ప్రాంతాలనుంచి భక్తులు భారీగా చేరుకున్నారు. సాధారణ సర్వదర్శనం (టోకెన్ లేని భక్తులు) వైకుంఠమ్ 2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆళ్వారుట్యాంకు వరకు లైన్లు చేరాయి. సోమవారం ఉదయానికి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు ఐదుగంటలు సమయం పడుతుంది.సోమవారం సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా వెంకన్న దర్శనానంతరం తిరుగుప్రయాణ మయ్యే భక్తులు కూడా బస్సుల కోసం నిరీక్షించారు. వచ్చిన బస్సుల్లో వచ్చినట్లే భక్తులు ఎగబడేందుకు పరుగులుతీశారు. సోమవారం మధ్యాహ్నం తిరుమలలో జోరు వాన కురిసింది. ఉదయం నుంచి మేఘావృతమై చల్లటిగాలులు వీయడంతో మద్యాహ్నం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది.

# రాష్ట్రమంతటా ఘనంగా మేడే వేడుకలు

## కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం(మేడే) సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో కర్షకులు,శ్రామికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్ రాజ్‌భవన్ నుంచి ఒక ప్రకటన ద్వారా విడుదల చేసిన తన సందేశంలో అంతర్జాతీయంగా కార్మికులు జరుపుకునే ఉత్సవం మేడే చారిత్రమ్మక స్పూర్తి అన్నారు హక్కుల కోసం,సమన్యాయం కోసం జరిగిన ఉద్యమన్నారు. ఈ స్పూర్తితో కార్మికులు ఐక్యంగా శ్రమిం చాలన్నారు. ఉత్పాదకరంగంలో ఫలితాలు సాధించాలన్నారు.ట్వీటర్ వేదికగా సీఎం జగన్ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.తన సందేశంలో శ్రామిక శక్తిని మించిన ఆస్తిలేదన్నారు.శ్రామికులు భాగస్వామ్యం లేని చోట అభివృద్ధి ఉండదని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోధాలను అభివృద్ధి మెట్లుగా మలిచే కార్మిక శక్తికి వందన మన్నారు.కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.తమ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వమన్నారు.వారి ప్రయోజనం కోసం అనేక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చింది.రాష్ట్ర అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర అన్నారు.అన్ని రంగాల కారి ్మకులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వరంగ కార్మికులు ప్రభుత్వం అవసరమై డిమాండ్లను పరిష్కరిస్తుందన్నారు.

మేడే సందర్భంగా కార్మి కులకు విపక్షనేత నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. మేడే సందర్భంగా సీసీఎం, సీపీఐ. సీపీ ఐఎం ఎల్ తదితర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు,వాటి అనుబంధ కార్మిక సంఘాలు విజయవాడ, విశాఖ, గుంటూరు. ఒంగోలు, రాజమండ్రి. గుంటూరు.కర్నూలు,కడప,తిరుపతి నగరాల్లో ఘనంగా ఉత్సవాలను నిర్వహించాయి.ఆయా నగరాలు,పట్టణా కూడళ్ళలో అరుణ పతాకాలను ఎగురవేసారు.

# ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు సాధించాకే శంకుస్థాపన

## జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం (భోగాపురం), మే1 (ప్రభాత వార్త) :** భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికేందుకు జిల్లా ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈ ప్రాంత వాసులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాజెక్టుకు మే 3న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగసభలో పాల్గొనేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.పి. దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లతో కలసి భోగాపురం మండలం సవరవిల్లి వద్ద సోమవారం ఏర్పాట్లు పరిశీలించారు. ఉత్తరాంధ్ర వాసులుగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం పట్ల తాము ఎంతో ఆనందంగా వున్నట్లు పేర్కొన్నారు. రూ.4,500 కోట్లతో భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేయడంతో సహా, రూ.194 కోట్లతో తారకరామ తీర్థసాగరం పెండింగ్ పనులకు, మత్స్యకార చిరకాల వాంఛ అయిన ఫిషింగ్ జెట్టీ పూసపాటిరేగ మండలం చింతపల్లిలో నిర్మాణానికి రూ.23.74 కోట్లతో సీఎం శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల తరహాలో కాకుండా భోగాపురం ఎయిర్‌పోర్టు భూసేకరణకు సంబంధించి కోర్టుల్లో వున్న వివాదాలన్నీ పరిష్కరించి, అవసరమైన అన్ని అనుమతులూ సాధించాకే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ శంకుస్థాపన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జిల్లాలోని భోగాపురం మండలంలో జరిపే పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. సవరవిల్లి వద్ద సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంతమంది వచ్చినా సరిపడే రీతిలో బహిరంగసభ వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, రవాణా, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం సభావేదిక జాతీయ రహదారిని ఆనుకొని వున్న కారణంగా ఈ కార్యక్రమం వల్ల జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా నాతవలస నుంచి రాజాపులోవ వరకు 200 మంది పోలీసు సిబ్బందితో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మూవింగ్ పార్టీలను ఏర్పాటు చేస్తామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, జి.ఎం.ఆర్.సంస్థ సిఇఓ మన్మోయ్, ప్రాజెక్టు హెడ్ రామరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చికాగో కార్మికోద్యమ స్పూర్తితో 'పదండి ముందుకు పోదాం'

## గుంతకల్లు రైల్వేలో ఘనంగా మేడే

**గుంతకల్లు రైల్వే, మే 01 ప్రభాతవార్త** రైల్వే కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చికాగో కార్మికోద్యమ పోరాట స్పూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో మే డే కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రైల్వే డీజిల్ షేడ్, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పోరాడితే పోయేది ఏమీ లేదు.. బానిస సంకెళ్ల తప్ప అన్న కారల్ మార్క్స్ నినాదంతో ప్రతి కార్మికుడు తన న్యాయమైన డిమాండ్ సాధనకై యాజమాన్యానికి వ్యతిరేకంగా కదం తొక్కుతూ ముందుకు సాగాలన్నారు. రైల్వేలో ప్రైవేటీకరణను నిరసిస్తూ, నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని, రైల్వేలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న గ్రూప్-డి ఖాళీలను రైల్వే యాజమాన్యం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యాక్ట్ అప్రెంటిసులను గ్రూప్-డి సబ్‌ఇన్‌స్టిట్యూట్‌లుగా నియమించుకుని రైల్వే రోలింగ్ స్టాక్‌లో వారి నైపుణ్యం వృథా కాకుండా వినియోగించు కోవలాన్నారు. 1928, 1932, 1968, 1974 రైల్వేలో జరిగిన సమ్మెలో అసువులు బాసిన కార్మికుల స్పూర్తితో రైల్వేను రక్షించుకోవాలన్నారు. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో ఏడాదిన్నర పాటు స్తంభింప చేసిన కరువు భత్యాన్ని తక్షణం విడుదల చేయాలని, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చికాగో కార్మికోద్యమ పోరాట స్పూర్తితో కదం తొక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లోకో మోటివ్ షెడ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ డిఎంఈ మంగాచార్యులు, రైల్వే ఆసుపత్రి డిఎంఐ డాక్టర్ మురళీ మోహన్, లోకో మోటివ్ షెడ్ ఎడిఇఇ జైనూల్ ఆబిదీన్, ఎడిఎంఇలు, నవీన్‌కుమార్, చక్రధర్‌లు రైల్వే కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయడం విశేషం. కార్యక్రమాల్లో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, సహాయ కార్యదర్శిలు యస్.మస్తాన్ వలి, కెఎండి గౌస్, జనరల్ ఫోర్ మెన్ యస్.ఎం.బాషాలతోపాటు డీజిల్ షెడ్ మే డే కమిటీకి చెందిన పలువురు సభ్యులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఆయా బ్రాంచిలకు చెందిన యూనియన్ ప్రతినిధులు, నాయకులు, వివిధ కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మే డే సందర్భంగా రక్తదానం చేస్తున్న రైల్వే కార్మికులు



# పరిశుభ్ర తిరుమల స్పూర్తిగా నెలలో ఒకరోజు స్వచ్ఛంద శ్రమదానం !

## మీడియాతో కలసి రోడ్లు ఊడ్చిన టిటిడి అధికారులు

తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి: జాతిపిత మహాత్మాగాంధీ "స్వచ్ఛత"కు ఆదర్శంగా నిలిచారని, స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిశుభ్ర తిరుమల స్పూర్తిగా తీసుకుని ఇక నుంచి ప్రతి ఉద్యోగి సుందర తిరుమలకు నెలలో ఒకరోజు శ్రమదానం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి అంకితభావంతో సేవచేయడం మనముందున్న బాధ్యత అన్నారు. తిరుమలలో పారిశుధ్యం విధులు చేపట్టిన సులభ్ సంస్థ కార్మికులు సమ్మెకు దిగడంతో స్వచ్ఛంద పారిశుధ్యం పనుల్లో రెండవరోజు సోమవారం ఉదయం మూడుగంటలపాటు తిరుమల మీడియాప్రతినిధులతో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, ఎస్‌ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి కొండపై ఆలయం పరిసరాలతోబాటు అతిధిగృహాలు, కాటేజీ ప్రాంతాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్లు, శంఖుమిట్టకాటేజీ పరిసరాలు, ఎస్ఎంజిహెచ్, టిబిసి, ఎస్ఎంసి జనరేటర్ ప్రాంతాల్లో రోడ్లను ఊడ్చి పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రంగా తిరుమల విరాజిల్లుతోందని, ఇక్కడ పరిశుభ్రతకు, స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఇంకా రానున్న రోజుల్లో నెలలో ఒకరోజు "సుందర తిరుమల-శుద్ధ తిరుమల"ఆచరించేలా కార్యాచరణ రూపొందించామన్నారు. తిరుమల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో మనకు మనమే ఆదర్శంగా ఉండాలన్నారు. ఇందుకు తిరుమలలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధికారులు, పోలీసుశాఖ, పర్యాటకశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగాలు, మీడియా ప్రతినిధులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొందామని కోరారు. ఒకపై ప్రతినెలా శ్రమదానం కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఆపదసమయంలో భక్తుల సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చేయిచేయి కలిపి పరిస్థితిని చక్కదిద్దిన టిటిడి అధికారులు, సిబ్బంది, శ్రీవారిసేవకులు, మీడియాసిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# గరుడవాహనంపై కల్యాణవేదికకు గోవిందుడు - కన్నులపండువగా పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగాఆవిర్భవించిన తొలినాళ్ళలో భూలోకంలోకి వచ్చి నారాయణపురంలోని పద్మావతిదేవిని వివాహంచేసుకున్న ఘట్టాన్ని తలపిస్తూ మూడురోజులు తిరుమలలో నిర్వహించిన పద్మావతి పరిణయోత్సవాలు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు సాయంత్రం గజరాజరక్షకుడు గోవిందుడు గరుడవాహనాన్ని అధిరోహించి నారాయణగిరి ఉద్యానవనాల్లోని కల్యాణవేదికకు మంగళవాయిద్యాల నడుమ ఉభయదేవేరులతో కలసి వేంచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేసి ఎదుర్కోలు, పూలబంతుల ఆటలు, కల్యాణఘట్టం, ఆస్థానం, ప్రసాద నివేదన చేశారు. అనంతరం స్వామివారు శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయానికి చేరుకున్నారు.ప్రతి ఏటా తిరుమలలో పద్మావతి పరిణయోత్సవాలను వైశాఖమాసంలో నవమి,దశమి, ఏకాదశి ఘడియల్లో ముగిసేలాగా తిరుమల తిరుపతి దేవస్థానం కన్నులపండువగా జరిపిస్తుంది. మూడురోజులు వైభవంగా జరిపిస్తారు. అంతకుముందు ఊంజల్‌మండపంలో ఉభయదేవేరులతో మలయప్ప వయ్యారంగా ఊగి భక్తులను కటాక్షించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



2-5Pg4 :Layout 1 5/2/23 12:54 AM Page 1



వార్త


పరిపాలనను అతి కొద్ది మంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతులలోను ఉంచరాద.

- చార్లెస్ ఇ. హ్యూస్

## అమలు చేయలేని చట్టాలెందుకు?


మానవ జాతిని పట్టిపీడిస్తున్న ధూమపానం, మద్యపానాలను పారద్రోలే విషయంలో పాలకులు ఆరాటమే కానీ పోరాటం త్రికరణశుద్ధిగా లేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలతో దేశవ్యాప్తంగా ఎన్ని కోట్ల కుటుంబాలు చితికిపోతున్నాయో, రోగగ్రస్తులై మంచానికే పరిమితమై కృంగి కృశించి ఎందరో మరణిస్తున్నారు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని మరికొంతకాలం మోసం చేయొచ్చు. కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసి వేధించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. అలాగే ఎన్నో వ్యయప్రయాసాలకు ఒర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వారి ఆదరాభిమానాలు పొంది, వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే, సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నది? తెలుగు రాష్ట్రాల వరకు తీసుకున్నా, మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండవచ్చు. కానీ సారా దొరకని గ్రామం లేదు. చీప్ లిక్కర్ పేరుతో రంగులు కలిపిన సారా అమ్ముకుంటూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుకుంటున్నారు. మద్యం పానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే రెండోది పిశాచి. ఇందులో మరోవాదనకు తావులేదు. మద్యపానాన్ని ఆదాయ దృష్ట్యా నియంత్రించలేకపోతున్నారు. ధూమపానం విషయంలో పాలకులు విఫలమవుతున్నారే మోననిపిస్తున్నది. ఊపిరి తిత్తులకేన్సర్, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువై ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా నూటయాభై కోట్ల మందికిపైగా ధూమ పానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబం ధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికం. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. ఇటీవల కాలంలో పదిహేనేళ్లలోపు వయసున్న పిల్లలు కూడా దీనికి అలవాటుపడడం ఆందో ళన కలిగించే అంశం. బీడీ, సిగిరెట్లు తాగేవారి కంటే వారు వదిలే పొగను పీల్చే పక్కనున్నవారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నదని వైద్యనిపుణులే చెబు తున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకుపైగా ప్రమాదకర విష వాయువులున్నాయని అవి అనేకరోగాలకు కారణాలవుతున్నాయి. అయితే బీడీపరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకుతెరువు ఇస్తుందనేది కాదనలేని నిజం. అడవుల్లో ఉన్నలక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీరపరిశ్రమగా వర్థిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతోవారంతా ఏకమై ఎదురుతిరగడం, వాటికి రాజకీయఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. ఇక బహిరంగప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ పొగాకు ఉత్పత్తుల చట్టం2003 ప్రకారం ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే బహిరంగ ప్రదేశాల్లో ఏమేమి వస్తాయో వివరించడంలో చట్టంలో లోపాలు చోటుచేసుకున్నాయి. అన్నింటికంటే ప్రభుత్వ నోటీసులో బహిరంగ ప్రదేశాల్లో రోడ్లులేకపోవడం పెద్దలోపం కొట్టొచ్చినట్టు కన్పించింది. దీనికితోడు జరిమానాలు విధించే విధంగా చట్టానికిరూపకల్పన చేశారు. అవి చెల్లించకపోతే ఎవరు ఎలాచర్యలు తీసుకుంటారో స్పష్టతలేదు. ఆ డబ్బు ఎక్కడ జమచేయాలో తెలియని పరిస్థితి. అయితే ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యంకాదని అప్పుడే బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలు తేల్చిచెప్పాయి. ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు గడువును అప్పట్లో పొడిగించుకున్నాయి. చట్టం అయితేచేశారు కానీ అమలుచేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకు పైగా దేశంలో పొగాకువ్యాపారం జరుగుతుందనిఅంచనా. ఇప్పటికీ వేలాది మంది రైతులు పొగాకుపై ఆధారపడి ఉన్నారు. ఒకనాడు పొగాకు సాగును అనేక ప్రోత్సాహాలిచ్చి ప్రభుత్వమే చేయూతనందించింది. పొగాకు రైతుల తోపాటు మరెంతోమంది కూలీలు దానిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉంది. వారికి ముందుగాప్రత్యామ్నాయం చూపించాలి. అవేవీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధిఉంటే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపిపొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను వినియోగాన్ని భూటాన్‌దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణసాధ్యంకానీ, అమలు చేయలేని చట్టాలుచేస్తే నవ్వులపాలుకాక తప్పదు.

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెట్రాండ్ రస్సెల్

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహం లింకన్

## ప్రజావాక్కు



### నకిలీ బురద నిజమేనా?

రాష్ట్ర శాసనసభ స్పీకర్‌డిగ్రీ సర్టిఫికెట్‌తోసహా ఇతర సర్టిఫికెట్లు నకిలీవని సమాచార హక్కుచట్టం ద్వారా వాస్తవాలు రాబట్టినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు, మీడియా ముందుకు వచ్చారు. అదే విషయం సోషల్ మీడియాలో విస్తృతంగా ట్రోల్ అవుతోంది. గతంలో ఎన్నడూ ఒకశాసనసభ స్పీకర్‌పై ఇలాంటి ఆరోపణలు రాలేదు. స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైనది. పవిత్రమైనది. దీనిపై రాష్ట్ర గవర్నర్ విచారించి తగు చట్టబద్ధమైన చర్యలు తీసుకుని స్పీకర్ స్థానం, గౌరవం కాపాడాలి. తప్పు ఎవరు చేసినా శిక్షార్హులే?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బెట్టింగ్ మాయలో యువత

వేసవి సెలవుల్లో ఐపిఎల్‌తో దేశమంతా క్రికెట్లో ఊగడం అలవాటే. కానీ ఫాంటసీ ఆప్‌ల రూపంలో బెట్టింగ్ భూతానికి యువత బానిస అవుతుంది. సాక్షాత్ క్రికెట్‌ను నడిపే బిసిసిఐయే ఫాంటసీ ఆప్ డ్రీమ్ 11ను స్పాన్సర్‌గా ఎన్నుకోవడం, విచ్చలవిడిగా మితిమీరిన అడ్వర్టయిజ్‌మెంట్స్‌తో యువత తెలియకుండానే వాటి మాయలో పడిపోతున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఫాంటసీ ఆప్‌లు నిషేధించినప్పటికీ ప్రాక్సీ సెట్టింగ్స్ ఉపయోగించి ఆర్థికంగానే కాక మానసికంగా క్షోభపడుతున్నారు. కొంత మంది యువవత ఈ ఆప్‌ల బారిన పడి అప్పులు చేసి, అవి తీర్చలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. చివరకు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే దేశ యువత పెడదారినపడి కుటుంబానికి, సమాజానికిభారంఅయ్యే రోజులు ఎంతో దూరంలో లేవు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ఫాంటసీ ఆప్స్, బెట్టింగ్‌లను కట్టడి చేయాలి

-దిడ్డి శ్రీకాంత్, జమ్మికుంట

### మంత్రిగారికి ఎన్నికల భయమా?

రాష్ట్రమంత్రి ధర్మానప్రసాదరావు ప్రతి సందర్భంలో అదీ అధికార కార్యక్రమాల్లో కూడా ఓట్లేయాలంటూ ప్రజలను బెదిరించడం పరిపాటి అయింది. ఎప్పుడో సంవత్సరం తర్వాత జరిగే ఎన్నికలకు మంత్రిగారు ఎందుకు అంత కంగారు పడుతున్నారు? సమావేశాలు పెట్టి గేట్లు వేస్తారు. ఎవరైనా గేటు తీస్తే వారిమీద ప్రతాపం చూపిస్తారు! వలంటీర్లను బెదిరిస్తారు. నేతలకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా? లెన్నికలు అంటే మంత్రిగారికి భయమా? మంత్రులే ఇలా వుంటే పాలన ఎలా ఉంటుందో?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నూతన సచివాలయం

తెలంగాణ రాష్ట్రానికి అన్ని హంగులతో నూతన సచివాలయం నిర్మించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అభినందనలు. అదే సందర్భంలో అన్నింటిలో వెనుకబడుతున్న ఆంధ్రప్రదేశ్‌కు అక్కడినేతల నిర్వాకంతో రాజధాని కూడా లేని దుస్థితి నెలకొంది. ఈ దుస్థితికి కేంద్ర పెద్దల బాధ్యతారాహిత్యం కూడా ఒక కారణంగా చెప్పాలి. గతంలో అమరావతి రాజధానిగా ప్రధాని శంకుస్థాపన కార్యక్రమానికి అతిథిగా వచ్చిన కేసిఆర్ అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలని ఆశీర్వదించారు. రాజకీయాలు ఎలాఉన్నా బిఆర్‌ఎస్‌పార్టీ అధినేతగా కెసిఆర్‌అమరావతే రాజధానిగా కొనసాగాలన్న తమ పార్టీ విధానాన్ని ప్రకటించి ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్నన చూరగొనాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యాశాఖపై వింత ప్రయోగాలు

విద్యాశాఖపై ప్రభుత్వాలు వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రయోగాలు కూడా కొన్ని ఉండడం బాధాకరం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాథమిక పాఠశాలలో ప్రజలందరూ కోరుకుంటున్న ఎల్‌కెజి, యూకెజిలతో కూడిన ఇంగ్లీష్‌మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఎందుకు నెలకొల్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వపాఠశాలలకు పాఠ్యాంశాల్లో, పాఠ్యపుస్తకాల్లో వ్యత్యాసం ఎందుకు కనిపిస్తూ ఉంది? విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో వైయుక్తిక బేధాలు ఉంటాయనే విషయం ఎందుకు మరిచిపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలను ఎందుకు ఇమిటేట్ చేయమంటూ ఉన్నారు. మారుతున్న కాలంతో మనమూ మారాలి. విద్యార్థిని విద్యార్థులు అనునిత్యం స్మార్ట్‌ఫోన్లో ఉపాధ్యాయులతో కాంటాక్ట్ అయ్యేలాంటి చర్యలు చేపట్టాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### వేతనాలు పెంచాలి

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులుగా సేవలందిస్తున్న సపాయి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే వారు పనులు చేసే క్రమంలో విష పురుగులు కరువొచ్చు లేదా ఏదైనా ప్రమాదం జరగవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని వారికి జీవిత బీమా అందచేయాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. పారిశుధ్య పనులు చేయాలంటేనే చాలా మంది వెనుకాడుతారు. ఆ పనిచేవారికి మాత్రం ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాష్ట్ర విభజన సమస్యలకు పరిష్కారమెప్పుడు?

**విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీల కంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది. దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి.**



కొలనుకొండ శివాజి

రెండువేల పంతొమ్మిది ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు హోదాను పక్కన బడేశాయి. కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడంతో మరలావైసిపి, టిడిపిహోదా ప్రస్తావన ఎత్తుకున్నాయి. దీంతో హోదా వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోణంలో చూడటం లేదు. విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీలకంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది. దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి. 2014లో సిఎంగా ఎన్నికైన చంద్రబాబునాయుడైతే ఏకంగా స్వర్గానికి మెట్టుగా వర్ణించారు. వైసిపి కూడా బిజెపికి వంతపాడింది. కొంతకాలం తరువాత హోదా కాదు ప్యాకేజీ అన్నారు. దీంతో వైసిపి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి ఆందోళనబాట పట్టింది. కేంద్రం హోదా ఇవ్వడం సాధ్యం కాదని ప్రకటించింది. టిడిపి ఆందోళన బాటపట్టింది. ఈ రెండు పార్టీలూ హోదా విషయంలో బిజెపి ఆడమన్నట్లు ఆడాయి. మినహా రాష్ట్రప్రజల అవసరాలు, ఆర్థికస్థితిగతులపై ఒక నిర్ణయాత్మక వ్యవహారం ఏదీ నడపలేదు. రాష్ట్రం ఆర్థికంగా నష్టపోవడంలోనూ, ఇబ్బందిపడటంలోనూ బిజెపికి కీలకపాత్ర ఉందనడంలో ఏమాత్రం సందేహంలేదు. పూర్తిగా రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు బిజెపి ప్రభుత్వానికి ప్రధాని మోడీకి పట్టలేదు. ఏ ఎండకాగొడుగు అన్నట్లు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రాష్ట్రప్రజలను నిలువునా మోసం చేసింది. 2014 మార్చిలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఎపికి ప్రత్యేక హోదా ప్రతిపత్తి ఇవ్వాలని తీర్మానించారు. హోదా అమలు అసాధ్యం కాదని తేల్చేశారు. 2016 సెప్టెంబర్ 8వ తేదీన అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ యుపిఏ ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీలను ఎన్‌డిఏ నెరవేరుస్తుందని ప్రకటించారు. హోదావల్ల ఎంత ఆర్థిక లబ్ధి కలుగుతుందో అంతకు సమానమైన ప్రత్యేక ఆర్థికసాయం ఇవ్వాలని నిర్ణయించినట్లూ తెలిపారు. 2017 మార్చిలో బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ప్రకటించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం అడ్డుపుల్ల వేసింది. 2014 మే ఒకటోతేదీన జరిగిన కేబినెట్లో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు ఆథారిటీని ఏర్పాటు చేశారు. అప్పటి వరకూ జరిగిన ఖర్చును రాష్ట్ర వాటాగా పరిగణించి అప్పటినుండి కేంద్రం నిధులు వెచ్చిస్తుందని పేర్కొన్నారు. 2020-2011 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రాజెక్టువ్యయం 16010కోట్ల రూపాయలుగా ప్రకటించారు. ప్రాజెక్టు వ్యయం ఆయకట్టు అభివృద్ధి, ముంపు బాధితులకు మెరుగైన పరిహారం, తదితరాలన్నీ 203 భూసేకరణ చట్టం ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతాయని నిర్ణయించారు. 2014 లెక్కల ప్రకారం సవరించిన అంచనాలూ పిపిఏకు పంపాలని కేబినెట్లో తీర్మానించారు. దీని ఆధారంగా సుమారు రూ.54 వేల కోట్లకు ప్రాజెక్టు వ్యయం పెరిగింది. అందులో రూ.34వేల కోట్లు పునరావాసం,



పునర్నిర్మాణం కోసమేనని అంచనా వేశారు. 2017 మార్చి 15వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్రం నిధులు ఇవ్వదని నిర్ణయించారు. నాలుగేళ్లకూ కలిపి నాబార్డు నుంచి 23,814 కోట్లు తీసుకునేందుకూ అనుమతిచ్చారు. ఇక్కడే కేంద్రం మెలికి పెట్టింది. అప్పటివరకూ జరిగిన ఇరిగేషన్ కాంపోనెంట్‌ను మాత్రమే కేంద్రం భరిస్తుందని తెలిపింది. పునారావాసం, పునర్నిర్మాణం తమ పరిధిలోలేదని, అది రాష్ట్రం పరిధిలోదేనని చెప్పకనే చెప్పేసింది. ఒకవైపు ముంపునకు గురవుతాయని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన కేంద్రం ఆ ఏడుమండలాల్లో ఎంత మంది ఉన్నారు. ఎంత భూమి ఉంది. ఆర్‌అండ్‌ఆర్‌కు ఎంత ఖర్చవుతుంది అనే అంశాలు తెలియకుండా ఉండదు. అయినా పునరావాసం బాధ్యతనుండి తప్పుకుంది. ఈ ప్రాజెక్టులో అతిపెద్ద ఖర్చుఆర్‌అండ్‌ఆర్. దీన్ని అప్పటి టిడిపిగానీ, ఇప్పటి వైసిపిగానీ ప్రశ్నించడం లేదు. జూన్ వస్తే వర్షాల సీజన్ మొదలవుతుంది. పునరావాసం పూర్తి చేయకపోతే వందలాదిమంది మరలా వరద ముంపుబారిన పడాల్సివస్తుంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి కొత్త రైల్వేజోన్ రావాల్సి ఉంది. పునర్విభజన చట్టం 2014 షెడ్యూలు 13, మౌలిక వసతులు(8)లో రైల్వేజోన్ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. ఐదేళ్ల అనంతరం 2019 ఫిబ్రవరి 27వ తేదీన విశాఖ కేంద్రం సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. కీలకమైన వాల్తేర్ డివిజన్‌ను విడదీసి రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ పెడుతున్నట్లు ప్రకటించారు. నూతన జోన్లో గుంతకల్లు గుంటూరు, విజయవాడ డివిజన్లు మాత్రమే ఉంటాయని వెల్లడించారు. వాల్తేరు డివిజన్లో విశాఖపట్నం మాత్రమే ఉంటుంది. అంతకు మించి ఒక్క అడుగూ ముందుకు పడలేదు. విభజన చట్టంలో పేర్కొన్నఅత్యంత కీలకమైన వాటిల్లో గ్రీన్‌ఫీల్డ్ క్రూడ్ ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమిక్ కాంప్లెక్స్ విభజన చట్టంలో షెడ్యూలు 13లో మౌలిక వసతుల్లో (4)స్పష్టంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక క్రాకర్ యూనిట్ పెట్టాలని నిర్ణయించారు. ఎథెన్, నాఫ్తా, ప్రోఫేస్ గ్యాస్ నిల్వలను ఉపయోగించి దీన్ని నెలకొల్పాలని నిర్ణయించారు. గ్యాస్‌ను రసాయనిక ప్రక్రియలో విభజించి పెట్రో కెమికల్ ఉత్పత్తుల్లా వేర్వేరు అవసరాలకు ఉపయోగిస్తారు. ఇటువంటి వాటిని ప్రపంచవ్యాప్తంగా క్రాకర్ యూనిట్‌గా పిలుస్తున్నారు. రాష్ట్రంలో రూ.32 వేలకోట్లతో ఏడాదికి మిలియన్ మెట్రిక్ టన్నుల కెపాసిటీతో క్రాకర్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, కంపెనీలు, ఉపాధి కల్పనా యూనిట్లు అన్నీ కూడా హక్కుగా రావాల్సిఉంది. కేంద్రంలో ఉన్న బిజెపి మాత్రం వాటిని రాజకీయ, వ్యాపార కోణంలో చూస్తూ ఇస్తే ఇస్తాం, లేకపోతే లేదు అనిప్రకటిస్తోంది. దీనిపై ఎవరూ ప్రశ్నించడం లేదు. రాష్ట్రానికి రావాల్సిన చట్టపరమైన హక్కులను సాధించుకోవడం పక్కనబెట్టి వైసిపి, టిడిపి బిజెపితో రాజకీయ డ్రామాలాడుతున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో సుమారు 16వేల కోట్ల రూపాయల ఆర్థికలోటు ఉందనిలెక్క తేల్చి యేడాదికికొంత చొప్పున తీరుస్తామని కేంద్ర పాలకులు ప్రకటించారు. ఆచరణలో 2014 నుండి ఇప్పటివరకూ సుమారు నాలుగువేల కోట్లు మించి రాలేదు. రుణమాఫీలు, పెన్షన్లు, విద్యుత్ సంస్థల్లో ఆర్థిక వ్యత్యాసాల సర్దుబాట్లు ఇవన్నీకూడా లోటుకాదనీ ప్రకటించారు. రాజ్‌భవన్, హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణాలకు రూ.ఐదువేల కోట్లు కావాలని కోరితే గుంటూరుకు రూ.500 కోట్లు, విజయవాడకు రూ. 500కోట్లు, అమరావతికి రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ పద్ధతిలో నిధులు ఇస్తామని చట్టంలో పేర్కొన్నారు. వీటి కింద ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలు, రాయలసీమలో నాలుగు జిల్లాలకు కలిపిజిల్లాకు రూ.50కోట్లు చొప్పునయేడాదికి రూ.350 కోట్లు ఇస్తామని వెల్లడించారు. ఇది చట్టంలో పేర్కొన్నఅంశం ఆచరణలో రూ. 1050కోట్లు ఇచ్చారు. అనంతరం హోదా స్థానంలో ప్యాకేజీ ప్రకటించారు. ఇప్పటికీ రాష్ట్రానికి జీవనాడిగా పేర్కొంటున్న పోలవరానికి సంబంధించి సుమారు రూ.3000 కోట్లు కేంద్రం నుండిరావాల్సి ఉంది. అవి పునరావాసం కింద పెట్టినవని, అందువల్ల తాము ఇవ్వలేమనీ కేంద్రం చెబుతోంది. కేంద్రం మంజూరు చేసిన 17 ప్రధాన విద్యాసంస్థలకు సుమారు రూ.9000 కోట్లు రావాల్సి ఉండగా రూ.500కోట్లకు మించి ఇచ్చింది లేదు. కీలకమైన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.1500 కోట్లుఅవసరం ఉందని అంచనా వేస్తే మూడోవంతు కూడా ఇవ్వలేదు. ఉపాధి కల్పనా సంస్థఊసేలేదు. కడప ఉక్కుకర్మాగారం తమ పార్టీ నిర్ణయమని చెప్పిన బిజెపి అనంతరం తప్పుకుంది. దుగరాజపట్నంపోర్టు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఆచరణలో సాధ్యంకాదని తెలిపారు. రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారం కావాలంటే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాల్సి ఉంది. ●

(రచయిత: ఎఐసిసి సభ్యులు)

# పర్యావరణ సమతౌల్యం పెంపొందించాలి

ముఖేష్ వీరంటి

దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో జనావాసం పెరిగిపోవడంతో నివాసయోగ్యం కోసం అనేక ఆహ్లాదకర మొక్కలు, చెట్లు నరుకుతూ ఆకాశ నిర్మాణాలు చేపడుతున్నారు. భూతాపం పెరిగిపోవడంతో అన్ని దేశాలు గగ్గోలుపెడుతున్నాయి. భూతాపాన్ని నిలువరించి పర్యావరణ సమతౌల్యం పెంపొందించడానికి అనేక చట్టాలు చేశారు. ఈ ప్రపంచ జీవవైవిధ్య సదస్సులో ఐక్యరాజ్యసమితి సమావేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. గత దశాబ్దకాలంలో భారత్‌లో పలు అడవులు, చిత్తడి నేలలు అంతరించిపోతున్నాయి. ఉత్తరాఖండ్ వరదలు, కేరళ తుఫాన్లు, జన ఆస్తి నష్టం చవిచూశాం. దీన్ని పరిశీలించిన పర్యావరణ శాస్త్ర వేత్తలు దేశంలోని చాలా రాష్ట్రాలను హెచ్చరించడం జరిగింది. పలు రాష్ట్రాలు ఆగమేఘాల మీద హరితహారం, పచ్చదనం కోసం మొక్కలు నాటడం, గ్రీన్ చాలెంజ్ చేయడం జరిగింది. ఇది ఒక శుభ పరిణామమే కానీ వేగంగా ఫలితాలు రావాలనే సంకల్పంతో ప్రజలకు తద్వారా జీవ వైవిధ్యానికి ఉపయోగపడే మొక్కలు పెంచడం లేదు. దాని స్థానంలో జీవ వైవిధ్యాన్ని తుంచే మొక్కలు కోనోకార్పస్ లాంటి విషం వేదజల్లే మొక్కలు విరివిగా పెంచుతున్నారు. వీటివల్ల అనేక అనారోగ్య సమస్యలు పొంచి ఉన్నాయని అంతేకాకుండా మానవాళి వినాశనం హేతు మొక్కలుగా వీటికి పేరు అని, ఇవి రాష్ట్రంలో అనేక నగరాల్లో పెరుగుతున్నాయి. శరవేగంగా అభివృద్ధిలోకి వెళుతూ హరితహారం, గ్రీన్‌ఛాలెంజ్‌లతో ఎదుగుతున్న తెలంగాణలో ప్రతి మున్సిపల్ నగరాల్లో ఈ మొక్కలు దర్శనం ఇస్తున్నాయి. శంఖు రూపంలో పచ్చగా, అందంగా ఆకర్షణీయంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు లేదా చెట్లు రహదారుల వెంబడి డివైడర్లలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. నగరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధదేశాలు గుబురుగా పెరిగే ఈచెట్లను ఆదరించాయి. భారత్, పాకిస్థాన్, అరబ్, మధ్యప్రాచ్యదేశాల్లో వేడితాపాన్ని తగ్గించడం కోసం ఈమొక్కలను రహదారులు, గార్డెనింగ్, కమ్యూనిటీ అవెన్యూ ప్లాంటేషన్లలో భాగంగా విస్తృతంగా పెంచారు. కోనోకార్పస్ పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతోందని వృక్ష పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇవి వేర్లను చాలా లోతుగా దూరంగా వ్యాపింపచేయడంతో భూగర్భజలాలు అంతరించిపోతున్నాయి. అంతేకాకుండా అతి తక్కువస్థాయిలో కార్బన్ డైఆక్సైడ్ పీల్చుకుంటాయి. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యంతో ఉన్నవారు ఈచెట్లగాలి తీసుకున్నా శ్వాసకోశ వ్యాధులు అధికంగావచ్చే ప్రమాదం పొంచిఉంది. ఈ కారణంగా కోనోకార్పస్ మొక్కలపట్ల వ్యతిరేకత ప్రారంభమైనది. కోనోకార్పస్ అమెరికాఖండాల్లోని తీరప్రాంతానికి చెందిన మొక్క. ఇది ప్రధానంగా ఉత్తర అమెరికాలోని ఫ్లోరిడా సముద్ర తీర ప్రాంతంలో పెరిగే మాంగ్రూస్ జాతిమొక్క. వేగంగా, ఎత్తుగా, పచ్చగా పెరుగుతుంది. అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఎడారినుంచి వచ్చే దుమ్ము, ఇసుక తుఫాన్లకువేగంగా వీచేవేడి గాలులకు అడ్డుగోడగా పనిచేస్తుందని మొదట్లో ఈ మొక్కలను విస్తృతంగా నాటారు. ఏపుగా ఒక కోన్‌షేప్‌లో పెరుగుతుంది కాబట్టి ఆప్రాంతాలను సందర్శించిన నర్సరీల నిర్వాహకులు, ప్లాంటేషన్ ఎక్స్‌పర్ట్ దీన్ని భారత దేశానికి తీసుకు వచ్చారు. ఇక్కడ ముఖ్యంగా మున్సిపాలిటీలు, అరబ్ ఏరియాల్లో నాటారు. మనప్రాంతానికి చెందిన మొక్కకాదు కాబట్టి ఇది పర్యావరణ సంబంధ దుష్ప్రభావాలను కలిగిస్తుంది. అంతేకాకుండా శ్వాససంబంధ వ్యాధులు, అనేకరకాల ఎలర్జీలకు కోనోకార్పస్ కారణం అవుతుందని ప్రొఫెసర్లు తెలిపారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితవనం నర్సరీల్లో కోనోకార్పస్‌ను పెంచవద్దని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. వీటిస్థానంలో వేప, గానుగ, ఇతర పూల మొక్కలను పెంచాలని చెప్పారు. ●

# అన్నదాతలను ఆదుకోవాలి

మేకిరి దామోదర్

ప్రకృతి కన్నెర్ర చేసినా, పాలకులు ఉదాసీనత ప్రదర్శించినా నేలతల్లిని, శ్రమను నమ్ముకొని అన్నదాతలు కుటుంబ సమేతంగా రాత్రింబవళ్లు ఆరుగాలం కష్టపడి పంట పండించి భారత జాతికి పట్టెడు అన్నం పెడుతున్నారు. నేడు పంట చేతికి వచ్చే వేళ, అకాల వర్షాలు, వడగండ్ల బీభత్సం మూలంగా రెక్కల కష్టం కళ్లముందే చూస్తుండగానే కొట్టుకుపోతుందని కన్నీరు మున్నీ రై రోధిస్తున్నారు. ఇలా రైతుల పరిస్థితి హృదయ విదారకరంగా మారడంతో వీరు దయనీయస్థితిని అనుభవిస్తున్నారు. దీనికితోడు గత మార్చినెలలో 16నుంచి 21వ తేదీవరకు వడగళ్ల వానలు పెద్దఎత్తున పడ్డాయి. ఆ వేళ ఆయా జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించి, ఎకరానికి పదివేల రూపాయల సాయం ప్రకటించారు. వారి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ నాడు 1,30,968 మంది రైతులు, 151,645 ఎకరాల విస్తీర్ణంలో పంటను కోల్పోయినట్లు నివేధించారు. రూ.151 కోట్ల విడుదలకు నిర్ణయం తీసుకుంది. ఈ సాయం బాధితులకు పంపిణీ చేయకముందే, మళ్లీ భారీగా వడగళ్ల బీభత్సం సృష్టించడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలా అకాల వర్షాలు వరుసగా కురుస్తూ ప్రకృతి సృష్టించే బీభత్సం అన్నదాతల బతుకులపై దెబ్బ మీద దెబ్బ తీయడంతో మూల్గేనక్కపై తాటిపండులా యే యేడాదికి ఆయేడాది దుర్భరంగా మారడం బాధాకరం. ఈ బీభత్సం వల్ల విరిగిన చెట్ల వలన దారి పొడవునా ఇబ్బందులు, విద్యుత్ స్తంభాలు విరిగి పడడం వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అంతేకాదు భారీవర్షం వలన కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో అరకొర వసతుల మూలంగా నీటి ప్రవాహంలో పండించిన ధాన్యం కొట్టుకపోవడం జరిగింది. పిడుగులు పడటంతో మనుషులు, పశువులు చనిపోయారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 27 జిల్లాల్లో విడవకుండా నాలుగు రోజులు ఊహించనిరీతిలో అకాల భారీ వర్షాల విపత్తు నుండి రైతుల పంట ఉత్పత్తులకు రక్షణ కల్పించడం కష్టంగా మారింది. ప్రాథమిక అంచనాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 27 జిల్లాల్లో సుమారు 2,36,184 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో అత్యధికంగా 1.60 లక్షల ఎకరాల్లో వరిపైర్లకు నష్టం వాటిలినట్లు వ్యవసాయశాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ అకాల వడగళ్ల వర్షబీభత్సంతో దెబ్బ తిన్న పంటలు వరి, మిరప, అరటి, మొక్కజొన్న, కూరగాయలు, పెసలు, జొన్న, పొద్దుతిరుగుడు లాంటి పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే మామిడి, నిమ్మ, బొప్పాయి తదితర పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఇదే క్రమంలో పంట నష్టం అత్యధికంగా జరిగిన జిల్లాలు జగిత్యాల, సూర్యాపేట, కరీంనగర్, జనగాం,



పెద్దపల్లి, హనుమకొండ, సిద్ధిపేట, మహబూబ్‌బాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధికంగా, మిగతా జిల్లాల్లో కూడా ఇదే మేర పంటనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇలా ప్రాథమికంగా తేలడంతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ యాసంగి సీజన్లోనే అకాల వర్షాలతో రైతులు పంటనష్టం పోవడం రెండోసారి కావడంతో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం సాయం అందించాలి. కమిటీలు, సర్వేలు, నివేదికల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలి. పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి. ఈ నష్టపరిహారం అన్నదాతల కష్టానికి, నష్టానికి పూర్తిస్థాయి లబ్ధి చేకూర్చనప్పటికీ, వారికి కష్టకాలంలో కొంతమేరకు అండగా మేమున్నామనే ధైర్యం ఇచ్చినట్లుగా ఉంటుందని ప్రభుత్వాలు భావించాలి. రైతులు నష్టపోయారు అంటే? ఆ ప్రభావం అన్ని వ్యవస్థలపై, అన్ని వర్గాలపై పడుతుందనేది కాదనలేని నిజం. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రతి యేటా ఇలా అన్నదాతలు శ్రమకోర్చి పండించిన పంటను అకాలవర్షాలు నట్టేట ముంచడంతో అప్పులు తీర్చుకోలేక, ఆర్థికభారం మోయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న దారుణాలు చూస్తున్నాం. ఈ రైతు ఆత్మహత్యలను ఇన్నాళ్ల స్వాతంత్ర్య పాలనలో కూడా ఆపలేమా? దీనికి పాలకుల విధానాల లోపం లేదా ఏదిఏమైనా ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యలతో వీరిని ఆదుకోవాల్సిన విధానాలను ప్రభుత్వాలు మెరుగుపరుచుకోవాలి. వారికి భరోసా కల్పించాలి. ఇలా ప్రకృతి విపత్తుల నుండి అన్నదాతలను ఆదుకోవడానికి ఉద్దేశించిన పంటల బీమా పథకం ఏ దశలోనూ రైతాంగానికి బీమా ఇవ్వలేని పరిస్థితులను ప్రభుత్వం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల్లో ప్రకృతి బీభత్సాల మూలంగా పంట నష్టపోయిన వారికి బీమా రూపంలో తక్షణ సాయం అందిస్తున్న విధానాలను అమలు చేయాలి. పంటల బీమా, మద్దతుధర లాంటికీలక అంశాలపై స్వామినాథన్ మేలిమి సిఫారసులకు ఇకనైనా కార్యరూపం దాల్చాలి. అన్న దాతలు ఏ దశలోనూ నష్టపోకుండా జాతీయ రక్షణ చట్టాన్ని కేంద్రం రూపొందించాలి. పంట నష్టం అంచనాలకు ఉండే పరిమితులైన 33శాతం దెబ్బతింటేనే పరిహారం, నెలల వ్యవధిలోరెండు సార్లు పంటనష్టానికి గురైతే ఒక్కసారి మాత్రమే పరిహారమిచ్చేలా ఉన్న నిబంధనలు సవరించాలి. అన్నదాత భద్రతే ఈ దేశ ఆహార భద్రత అనేలా పాలనసాగాలి. నేడు మనరాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన అన్నదాతలు ఆందోళన చెందవద్దు. ప్రభుత్వంఅండగా ఉంటుందనే ప్రకటనలతో ఓదార్చడం కాకుండా వెంటనే క్షేత్రస్థాయిలో నష్టం జరిగి వడగండ్ల వరుస బీభత్సాలను అంచనా వేసి అన్నదాతలు అందరికీ తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికా రుల వైఫల్యం లేకుండా పారదర్శకంగా నష్టపోయిన ప్రతి అన్న దాతకు నష్టపరిహారం అందించేలా యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టాలి. అన్నదాతలకు భరోసా కల్పించి పాలకులు వారి రుణం తీర్చుకోవాలి. అన్నదాతల భద్రత అంటే అది మన భద్రత అని భావించాలి. ●



న్యూ ఫొటో లుక్: అషూరెడ్డి

# బాలకృష్ణ సినిమాతోనే మోక్షజ్ఞ అరంగేట్రం

'నందమూరి' నట వారసుడు మోక్షజ్ఞ. ఎంట్రీ కోసం అభిమానులో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే విదేశాల్లో నటన పై కోర్సులు చేస్తున్నారట ఆయన.. కాగా మోక్షజ్ఞ తొలి చిత్రానికి ముహూర్తం కుదిరిందని టాక్.. ఈచిత్రానికి బోయపాటి శ్రీను దర్శకుడు అంటున్నారు.. ఈచిత్రంలో మోక్షజ్ఞ మెయిర్ లీడ్ కాద.. త్వరలో బాలయ్య తో బోయపాటి శ్రీను చేయబోయే సినిమా నవంబర్ నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.. అఖండ2గా రాబోతున్న ఈచిత్రంలో మోక్షజ్ఞకు కూడ స్పెషల్ రోల్ రాశారని తెలిసింది. బోయపాటితో అయితేనే మోక్షజ్ఞ ఎంట్రీ ఓ రేంజ్‌లో ఉంటుందని బాలకృష్ణ భావిస్తున్నారని తెలిసింది.. అదే జరిగితే ఫ్యాన్స్‌కు పండగే ఇది.. మరో వైపు బాలయ్య సినిమాతోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఉంటే బాగుంటుందని నందమూరి ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తంచేస్తూ ఆనందంలోఉన్నారు.



# 'భోళాశంకర్' వింటేజ్ మాస్ లుక్

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, అనిల్ సుంకర మెగా మాసివ్ మూవీ భోళాశంకర్. నుంచి చిరంజీవి వింటేజ్ లుక్ పోస్టర్లను తాజాగా విడుదల చేశారు... మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో హై అక్టేన్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను పూర్తిచేశారు. దీంతో 80శాతం షూటింగ్ పూర్తయింది... మేడే సందర్భంగా చిరంజీవి వింటేజ్ మాస్ లుక్‌లో కన్పించే మూడు కొత్త పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మెగాస్టార్ గ్రే కలర్ యూనిఫాంలో టాక్సీడ్రైవర్‌గా కన్పిస్తున్నారు.. ఓ పోస్టర్‌లో టీ




టైమ్‌ని ఆస్వాదిస్తూ కన్పించారు. చార్మింగ్ స్టైల్‌తో యంగ్ అండ్ డైనమిక్‌గా కన్పిస్తున్నారు మెగాస్టార్.. చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్, వెన్నెల కిశోర్ ఇతరులతో కూడిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్న ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ కోల్‌కతాలో ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత చిరంజీవి తమన్నాపై ఓ పాటను చిత్రీకరించేందుకు యూరప్ వెళ్లనున్నారు.. మహతి స్వరసాగతర్ రాకింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. యూరప్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొంత టాకీ పార్ట్ క్లైమాక్స్ షూట్, భారీ సెట్ సాంగ్ చిత్రీకరిస్తారు. దీంతో జూన్ నెలాఖరుకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు యాక్షన్ సమపాళ్లలో ఉండనున్నాయి..తమన్నా హీరోయిన్‌గా, కీర్తిసురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తున్నారు.. సుశాంత్ ఈసినిమాలో లవర్‌బాయ్ పాత్రలో కన్పించనున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'మోసగాళ్లకు మోసగాడు' రీరిలీజ్

సూపర్‌స్టార్ కృష్ణ జయంతి పురస్కరించుకుని మే 31న అభిమానుల కోరిక మేరకు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని మళ్లీ విడుదల చేస్తున్నామని ప్రముఖనిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు తెలిపారు.. పద్మాలయ సంస్థకు పునాది మోసగాళ్లకు మోసగాడు.. చిత్రం... ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీసినప్పటికీ మాకుఎప్పటికీ గుర్తుండిపోయేలా చిత్రం అన్నారు. అభిమానుల కోరిక మేకరకు కృష్ణగారి జయంతిని పురస్కరించుకుని మే 31న ఈచిత్రాన్ని అన్ని హంగులతో 4కేలో మళ్లీ విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈమేరకు సోమ వారం మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ఆ రోజుల్లో ఈసినిమాను తీయటానికి మాకు స్ఫూర్తి ఎన్టీఆర్‌గారే అన్నారు. అయన ఎన్‌ఎటి ద్వారా ఎన్నో విజయవంతంమై చిత్రాలు తీశారన్నారు. మనం కూడ సంస్థను




స్థాపించి చిత్రాలు తీయాలనే కోరికతో స్థాపించబడ్డ సంస్థ పద్మాలయ అన్నారు. మోసగాళ్లకు మోసగాడు తర్వాత పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు, పాడిపంటలు, చిత్రాలు జూబ్లీలు ఆడాయన్నారు. కృష్ణగారి జయంతి సందర్భంగా మే31న మోసగాళ్లకు మోసగాడు చిత్రాన్ని ఎంచుకోవటానికి కారణం కృష్ణగారి అభిమానులు అన్నారు. మళ్లీ థియేటర్‌లో విడుదల చేయమని కోరారని తెలిపారు.. అభిమానుల కోరిక మేరకు కృష్ణగారికి ఘనమైన నివాళిగా ఈచిత్రాన్ని మళ్లీ విడుదల చేయనున్నామని తెలిపారు.. అదే విధంగా కృష్ణగారు నటించిన అల్లూరి సీతారామరాజు విడుదలై నేటికి 49 ఏళ్లు పూర్తయిందన్నారు. వచ్చే ఏడాది 50 ఏళ్లు పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

# 'రామబాణం' గ్యారెంటీ హిట్: గోపీచంద్

లక్ష్యం, లౌక్యం వంటి హిట్ సినిమాల తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. గోపీచంద్ మాట్లాడుతూ, ఇంత మంచి కథను అందించిన భూపతిరాజాగారికి ధన్యవాదాలు అన్నారు. కమర్షియల్ ఫార్మాట్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషన్ ఉంటే ఎంత బాగుంటుందో ఈ కథ అంత బాగుంటుందన్నారు. ఈ కథను వాసు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. మా గత చిత్ర లక్ష్యం, లౌక్యం మాదిరిగానే ఎంటం ˜టైన్‌మెంట్, ఎమోషన్స్ ఉంటాయన్నారు. డింపుల్ హయతి బాగా చేసిందని, ఆమెకు మంచి




భవిష్యత్ ఉంటుందన్నారు. ఖుష్బుగారితో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా మే5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. అందరినీ కచ్చితంగా అలరిస్తుందని అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఈసంస్థ నిర్మాతలు, హీరో ఎపుడూ పాజిటివ్‌గా ఉంటారని అన్నారు. భూపతిరాజాగారు మంచి కథను అందించారన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మరో మంచి విజయం దక్కాలని కోరుకుం టున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ డింపుల్ హయతి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, రచయిత, నిర్మాత కోన వెంకట్, దర్శకుడు మారుతి, దర్శకుడు సంపత్‌నంది, నటుడు ఆలీ, సప్తగిరి, భూపతిరాజా, స్క్రీన్ ప్లే రచయిత అబ్బూరి రవి, రచయిత మధు, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి, గీత రచయిత భాస్కరభట్ల మాట్లాడారు.

# 'బలగం' సంగీత దర్శకుడికి ఫాల్కే పురస్కారం



సూపర్‌డూపర్ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సినిమా బలగం.. బంధాలు, బంధుత్వాల గురించి మనసులను తాకి మరీ చెప్పిన చిత్రమిది.. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు.. హర్షిత్‌రెడ్డి, హన్షిత ఫ్యాషన్‌తో నిర్మించారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈసినిమాను సమర్పిం చారు. కుటుంబ కథాచిత్రంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.. తెలంగాణ ఆత్మ, తెలంగాణ సంస్కృతి, తెలంగాణలో బంధాలు, బంధుత్వాలు, విలువలు మట్టివాసనను చెప్పిన బలగం చిత్రాన్ని ఎన్నో అవార్డులు వచ్చాయి.. తాజాగా 13వ దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ సినిమా పేరు మార్మోగుతోంది.. బలగం సంగీత దర్శకుడు భీమ్స్‌సిసిరోలియోకు ఉత్తమ సంగీత దర్శకుడిగా ఈవేదిక మీద అవార్డు దక్కింది. టీమ్‌తోపాటు నిర్మాత హర్షిత్‌రెడ్డి కూడ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. దాదాపు 780పైగా సినిమాలు ఈపోటీలో పాల్గొన్నాయి. 81 దేశాల నుంచి సంగీత దర్శఉకలు పోటీపడ్డారు.బలగం సంగీత దర్శకుడు బీమ్స్‌ను వరించింది.. ప్రియదర్శి పులికొండ హీరోగా నటించారు.. కావ్య కల్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది..

# 'విమానం'లో అనసూయ లుక్

విలక్షణ నటుడు దర్శక, రచయిత సముద్రఖని ప్రధాన పాత్రలో వస్తున్న చిత్రం 'విమానం'.. అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా భార్య లేకపోయినా కొడుకుని అల్లారు ముద్దుగా పెంచే తండ్రి వీరయ్య పాత్రలో సముద్రఖని నటిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధం ఆ కుమారుడి విమానం ఎక్కాలన్న కోరిక చుట్టూ సినిమా సాగుతుంది.. ఈచిత్రంలో అనసూయ భరధ్వాజ్ పాత్ర ప్రత్యేకంగా ఉండబోతున్నట్టు తెలిసింది. తాజాగా విమానం చిత్రం మేకర్స్ మేడే సందర్భంగా అనసూయ భరద్వాజ్ లుక్‌తోకూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో అనసూయ చీర ధరించి కన్పించింది.. ఈ లుక్‌న చూస్తుంటే ఆమెపాత్ర ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రం జూనన 9న విడుదల కాబోతోందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



# రాజ్‌తరుణ్ 'పురుషోత్తముడు'

రాజ్‌తరుణ్ హీరోగా శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థ 'పురుషోత్తముడు' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మేడే రోజున ఘనంగా ప్రారంభించారు.. రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి రామ్ భీమన దర్శకత్వం వహిస్తున్నారు. ముంబైకు చెందిన హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, స్వామినాయుడు, రాజా రవీంద్ర, సూర్యకిరణ్, చేతన్ చీను, దాసరి కిరణ్‌కమార్, మధు మాదాసు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దర్శకుడు రామ్ భీమన మాట్లాడుతూ, కోవిడ్ తర్వాత సమయం తీసుకుని మంచి స్పాన్ ఉన్న




కథను రాసుకున్నానని తెలిపారు. ఆకతాయి చిత్రం తర్వాత చేస్తున్న సినిమా మంచి కథ కుదిరిందన్నారు. ముంబైలో సెటిల్ అయిన తెలుగువారైన నిర్మాత రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నేను చెప్పిన కథను విని మన మూలాలను మర్చిపోకుండా కథను అంగీకరించా రన్నారు.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, రాజమండ్రి, కేరళలో ఓ పాటను విదేశాల్లో తీయబోతున్నామని తెలిపారు జూన్ 1 నుంచి రెగ్యులర్ సూటింగ్ జరుగుతుందని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, దర్శకుడు కథ చెప్పగానే కొత్తగా అన్పించిందన్నారు. చక్కటి ఫ్యామిలీ డ్రామా, అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు గోపీసుందర్, నిర్మాత రమేష్ తేజావత్, మరో నిర్మాత ప్రకాష్ తేజావత్, హీరోయిన్ హాసిని, సినిమాటోగ్రాఫర్ పిజి విందా మాట్లాడారు.

# 'మామా మశ్చీంద్ర' ఫస్ట్ సింగిల్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్ర. లో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హార్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు మంచి స్పందన వచ్చింది.. తాజా గా మొదటి సింగిల్ 'గాలుల్లోన...' లిరికల్ వీడియోను మే 4న విడుదల చేయను న్నారు. చైతన్ భరద్వాజ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తు న్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సుధీర్‌బాబు, దుర్గా, డిజే గెటప్స్‌లో కన్పించారు.. మిర్నాలిని రవి డీజే వైపుచూస్తూ ఉండగా, ఈషారెబ్బా చేతిలో బర్గర్ పట్టుకున్న దుర్గాతో సెల్ఫీ తీసుకుంటుంది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.



# శరవేగంగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' పనులు

గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ మరో మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం చేతులు కలిపారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఈ చిత్ర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంబమైంది.. పది రోజులపాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు మొదటి షెడ్యూల్‌కు సంబంధించిన ఎడిటింగ్ పనులు కూడ ఇప్పటికే మొదలయ్యాయి. తాజాగా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడ మొదలవ్వటం విశేషం..పవన్, హరీశ్‌శంకర్ కలయిలో గబ్బర్‌సింగ్ ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే.. కాగా ఉస్తాద్ భగత్‌సింగ్ మ్యూజిక్ సిట్టింగ్స్ మొదలయ్యాయని తెలుపుతూ మేకర్స్ తాజాగా ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో దేవిశ్రీ, హరీశ్‌శంకర్ ఎంతో హుషారుగా కన్పించారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామి మేకర్స్ తెలిపారు.



# 'సెల్ఫిష్' కోసం కొత్తగా ప్రయత్నిస్తున్నాం: దిల్‌రాజు

యంగ్ హీరో ఆశిష్, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్‌తో రాబోతున్నారు. పోస్టర్‌లో ఆశిష్ మాస్ క్యారెక్టర్, నిర్లక్ష్య ధోరణి వైఖరిని మనం ఇప్పటికే చూశాం.. సోమవారం ఫస్ట్‌సింగిల్‌ను లాంచ్ చేశారు. ఇది హీరో పాత్ర తాలూకా మరోకోణం చూపుతుంది.. ఇది సెల్ఫిష్ దిల్ కా ఫస్ట్ బీట్ ,..దిల్ ఖుష్ అనే పాటలో హీరోయిన్ పాత్ర పోషించిన ఇవానాని ఆరాధించే హీరో ఆనం దాన్ని




ప్రజెంట్ చేస్తుంది. పాటను తెలుగు, హిందీ పదాల అందమైన అల్లికతో రామజోగయ్య శాస్త్రి రాశారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరూ కష్టపడి మంచి సాంగ్ చేశారన్నారు.కొత్తదనంతో తీసిన చిత్రాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయన్నారు.కొత్తదనం లేకపోతే చూడటానికి ప్రేక్షకులు రెడీగా లేరన్నారు..ఆశిష్, విశాల్ కాశీ, రామజోగయ్యశాస్త్రి మాట్లాడారు. హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రానికి అశోక్ బండ్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

# లవ్, సైకలాజికల్ థ్రిల్లర్ 'అన్వేషి'

ఓ యువకుడు డిటెక్టివ్ అవ్వాలనుకుంటాడు. అదే సమయంలో ప్రేమలో పడతాడు.. నచ్చిన అమ్మా యితో సంతోషంగా ఉంటాడు. అయితే అనుకోకుండా అతని జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది..మా కథకు ఉన్న సంబంధం ఏంటినేది తెలియాలంటే అన్వేషి సినిమా చూడాల్సిందే అంటున్నారు నిర్మాత టి.గణపతిరెడ్డి.. విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరో యిన్లుగా రూపొందుతున్న లవ్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్ అన్వేషి... రుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. టీజర్ సోమవారంప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు.



# సిఐటియు ఆధ్వర్యంలో నక్కపల్లిలో మేడే



నక్కపల్లి, మే 1 ప్రభాతవార్త

సిఐటియు ఆధ్వర్యంలో నక్కపల్లిలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి జాతీయరహదారిప్రక్కన గల ఆటోస్టాండ్, చేవలమార్కెట్ వద్ద ఉపమాక ఆర్చి ఆటోస్టాండ్, రాజయ్యపేట గ్రామంలో ఆటోస్టాండు వద్ద సిఐటియు జెండాలు ఎగురవేసి ప్రపంచకార్మికదినోత్సవం మే డే సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ అలాగే కార్మికచట్టాలను కాపాడుకుందాం అని పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఎపిరైతుసంఘం అనకాపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి ఎం అప్పలరాజు మాట్లాడుతూ ఎందరో త్యాగాలు రక్తతర్పణం ఫలితంగా వచ్చిన 44 కార్మికచట్టాలను కేంద్రబిజెపి ప్రభుత్వం కార్పోరేట్ ప్రయోనాలను కాపాడటం కొరకు రద్దుచేసి 4లేబర్ కోడ్‌లుగా మార్చివేసి కోట్లాదిమంది కార్మికులకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నారని తెలిపారు. ఇంకా అనేక విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామకృష్ణ, దేవుళ్ళు, నాగేశ్వరరావు, గిరి, నాగు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుల త్యాగఫలితమే మే డే

నక్కపల్లి, మే 1 ప్రభాతవార్త



కార్మికహక్కులు కాపాడుకొనేందుకు కార్మిక పోరాటమే శరణ్యమని ఎఐటియుసి రాష్ట్రసమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు అన్నారు. మేడే సంధర్భంగా నక్కపల్లిలో బస్‌స్టాండ్ వద్ద ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ ఈప్రాంతంలో పిట్లచినఅప్పారావు, వెలగాబాబూరావు, ముత్తాతంబయ్య, తదితర పోరాటయోదులు పోరాటఫలితమే కార్మికహక్కులు ఆశయసాధనలో అంతా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు పిట్లపోతురాజు, గుత్తిర్తిరాజు, అల్లాడరాము, ముఠాజట్టు మేస్త్రినడిగట్ల గోవిందు, నూకరాజు, రిక్షాసంఘం అధ్యక్షులు మాసా బుచ్చియ్య, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదోపిడీకి వ్యతిరేకంగా కార్మికలోకం

## కథం తొక్కిన రోజు మే డే

## రాష్ట్రకమిటీ సభ్యులు మజ్జూరి నారాయణరావు



పాయకరావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త

బానిస బతుకులకు చరమగీతం పలికి శ్రమదోపిడీకి వ్యతిరేకంగా కార్మికలోకం కథం త్రొక్కిన రోజు మే డేఅని భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు మజ్జూరి నారాయణరావు అన్నారు. మే డే సందర్భంగా పాయకరావుపేట, తుని జంటపట్టణాల పరిధి కార్మికుల ఐక్యతతో కార్మికభవనం వద్ద సోమవారం జెండా ఆవిష్కరించారు. మే డే వర్ధిల్లాలంటూ మజ్జూరి నేతృత్వంలో కార్మికులు నినదించారు. ఈ సందర్భంగా కార్మికనాయకులు మజ్జూరినారాయణరావు మాట్లాడారు. రోజుకు 18 నుంచి 20 గంటల పనితో కార్మికుల బతుకులు తెల్లారిపోయేవని అయితే రక్తం దారపోసి 8 గంటలపనిహక్కులు సాధించుకున్న రోజు మేడేగా తెలిపారు. పెట్టుబడుదారుల కభంధహస్తాల నుంచి కార్మికులకు స్వేచ్ఛకలిగించి ప్రపంచకార్మికశక్తిని ఏకం చేసిన మేడేదినోత్సవం జరుపుకుంటున్నట్లు మజ్జూరి నారాయణరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూండ్రపుచంటి, మేకల సత్తిబాబు, చందాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో వైవి సుబ్బారెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

నక్కపల్లి, మే 1, ప్రభాతవార్త



టీటీడి చైర్మన్, వైకాపా రీజియన్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్సార్ కార్యాలయంలో వైకాపా శ్రేణులు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, వీసం అచ్చిరాజు (రాజు), దేవవరపు సత్తియ్య, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, ముద్దా శ్రీను, కొల్నాటి నానాజీ, పలివెలవీధి రాజు (డ్రైవర్), ట్రైలర్ బుజ్జి, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, అమలకంటి అప్పారావు, కర్రిబాబ్జీ, సురేష్ (వార్డు సభ్యులు), తదితరులు పాల్గొన్నారు.

# వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుక



నక్కపల్లి, మే 1 ప్రభాతవార్త

ఉత్తరా ంధ్రా వైకాపా రీజియన్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం ఆధ్వర్యంలో వైకాపా కార్యకర్తలు కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. నక్కపల్లి కొత్తపేటలో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో వైకాపా నాయకులు అల్లాడ రమణబాబు, తంగెళ్ల హనుమంతు, వల్లూరు బాబ్జీ, శ్రీను, తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గొలుగొండ మే 1, ప్రభాతవార్త



2009-10 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమెమళనం సోమవారం జోగంపేట హైస్కూల్లో ఏర్పాటు చేసారు. ఇదే పాఠశాలలో ఒకే తరగతిలో కలసి చదివిన 10 విద్యార్థులు నేడు ఇక్కడే 13ఏళ్ళ తరువాత కలసి తమ జ్ఞాపకాలను నెమరవేసు కున్నారు. వివిద ప్రాంతాల్లో తమ జీవన వినవిధానంలో ఏంచుకున్న పనుల్లో ఉన్న వీరంటా ఒక్క సారిగా కలవడంలో అమితానందంతో ఆత్మీయ పలకరింపుకు అవదులు లేవు. ఇప్పటిలో చేసిన అల్లర్లు గుర్తి చేసుకుంటూ ఇన్నేళ్ళ ఏలా..ఏంమేరకు విధ్య పూర్తి చేసారో ఒకరి ఒకరు తెలియజేస్తు గడిపారు. అలాగే అప్పటిలో విధ్యాను అందించిన ఉపాధ్యాయులను పిలిచి సమావేశంలో గౌరవించారు. ప్రస్తుత స్దితి గతులను తెలుసుకోని అర్ధికంగా వెనుకబడిన స్నేహితులకు స్నేహస్తం అందించాలని ఏకాభిప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గోన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న పాడేరు ఎఎస్పీ కె.ధీరజ్



పాడేరు, మే 1,ప్రభాతవార్త

పాడేరు ఎఎస్పీ గా కె,ధీరజ్ బాధ్యతలు చేపట్టే ముందు ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని ఎఎస్పీ ధీరజ్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎఎస్పీ ధీరజ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యశర్మ అందజేసారు.ఎఎస్పీగా తొలిసారి అమ్మవారిని దర్శించుకున్న ధీరజ్ దంపతులకు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు తదితరులు సత్కరించారు.

# సారిపల్లివానిపాలెం వద్ద ఉత్తరాంధ్ర వైకాపా నేత వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుక

నక్కపల్లి, మే1 ప్రభాతవార్త



పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబూ రావు ఆధ్వర్యంలో వైకాపా ఉత్తరాంధ్ర రీజియన్ కో-ఆర్డినేటర్ టీటీడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం జాతీయ రహదారి వద్ద వైకాపా సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. ఉత్తరాంధ్రలో వైవి సుబ్బారెడ్డి లాంటి ప్రోత్సహించే నాయకులు అందరికి మార్గదర్శియని శీరం నర్సింహమూర్తి, జనపరెడ్డి శేషారత్నం, సూరకాసుల గోవిందులు అన్నారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి, అల్లు రమణి, బచ్చలరాజు, ఎరిపల్లి నగేష్, వెలగా బాబ్జీ, మామిడి సత్తిబాబు, మేరుగు కొర్లయ్య, ఎరిపల్లి ముసలయ్య, తాతారావు,వంకా కృష్ణ, నల్లల రామకృష్ణ, గొర్ల బాబూరావు, పంపన బోయిన శ్రీను, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, మైలపల్లి దేవుడు, బాబ్జీ (ఆటో) గొర్ల నాగ అప్పలరాజు, ఎంపిటిసి కో ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# విధుల్లో అలక్ష్యం వహిస్తే సహించేది లేదు

## :జివిఎంసి కమిషనరు వర్మ



గోపాలపట్నం, మే 1, ప్రభాతవార్త

విధుల పట్ల అలక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, తగిన చర్యలు చేపడతామని జివిఎంసి కమీషనర్ సీఎం.సాయికాంత్ వర్మ హెచ్చరించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం ఆయన 3వ జోన్ పరిది 19 వార్డులోని లాసెన్స్‌బే కాలనీలో సందర్శించారు. ఎంవిపి రైతుబజారు వద్ద ఫుట్‌పాత్‌ను ఆక్రమించి దుకాణదారులు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడాన్ని గమనించిన ఆయన తక్షణమే వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవన వ్యర్థాలను తొలగించండి నగరంలో అనేక ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలు వుంటున్నాయని, వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని కమీషనరు ఆదేశించారు. వార్డులలో చెత్తతో పాటు భవన వ్యర్థాలు కూడా పేరుకుపోతున్నాయని, సచివాలయ శానిటరీ కార్యదర్శులు భాధ్యత వహించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. క్లాప్ వాహనాల ద్వారా చెత్త తరలింపు ప్రక్రియ చేపడుతున్నా వ్యర్థాలు గుట్టలుగుట్టలుగా పేరుకుపోవడం బట్టి నిర్లక్ష్యధోరణి స్పష్టమవుతందన్నారు. అనంతరం ఐటి సెజ్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన రోడ్డు స్వీపింగ్ సరిగా చేపట్టడం లేదని, ప్రధాన రహదారులతో పాటు వీధి రోడ్లను కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుధ్య సిబ్బంది బాధ్యత వహించాలని ఆదేశించారు. అలాగే రహదారులకు ఇరుపక్కల ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. కమీషనరుతో పాటు జోనల్ కమీషనర్ విజయలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పర్యటనలో పాల్గొన్నారు.

# స్పందనకు 28 వినతులు



గోపాలపట్నం, మే 1, ప్రభాతవార్త

మహా విశాఖ నగరపాలకసంస్థకు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 28 వినతులు అందాయి. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. రెండవ జోన్‌కు సంబంధించి 5, మూడవ జోన్‌కు 3, నాల్గవ జోన్‌కు 2, ఐదవ జోన్‌కు 6, ఎనిమిదవ జోన్‌కు 4, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 3 వినతులు వచ్చినట్టు తెలిపారు. వీటిలో రెవెన్యూకు సంబంధించి 3, ప్రజారోగ్యానికి చెందినవి 2, టౌన్ ప్లానింగ్‌కు 18, ఇంజనీరింగ్ విభాగానికి చెందినవి 5 ఫిర్యాదులు అందాయి. వాటిని పరిశీలించిన కమీషనరు సాయి కాంత్ వర్మ 3 రోజులలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదులు, పరిష్కారాలతో కూడిన నివేదికలను పొందుపరచాలని సూచించారు. దీని వల్ల వినతులు ఎంతమేర పరిష్కరింపబడుతున్నాయన్న దానిపై స్పష్టత వుంటుందన్నారు. స్పందనలో అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవరెడ్డి, ఎఫ్ఎఅండ్ఎఓ. మల్లికాంబ, ఛీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్‌కుమార్, కార్యదర్శి పి.నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర నేత అయ్యన్నను కలిసిన రాష్ట్ర మహిళా నేత అనిత

నక్కపల్లి, మే 1 ప్రభాతవార్త



టీడీపీ రాష్ట్ర నాయకులు, పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, సీనియర్ పార్టీ నాయకులు చింతకాయల అయ్యన్న పాత్రుడును సోమవారం నర్సీపట్నంలోని ఆయన ఇంటి వద్ద రాష్ట్ర టీడీపీ మహిళ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. అనిత కలిసిన సందర్భంలో పాయకరావుపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపైన, ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమాలపైనే మాట్లాడారు. గెలుపు మనదే బాగా కష్టపడాలని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అనితకు సూచించారు.

# ఘనంగా శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఊరేగింపు

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



పాడేరు, మే 1,ప్రభాతవార్త

పాడేరు శ్రీగోవిందసమేత పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ అమ్మవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ఉత్సవ కమిటీ,విశ్వబ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు నవరగోవిందరావు,అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ,కార్యదర్శి దిగుమర్తి సంతోష్, ప్రధానకార్యదర్శి శ్రీశైలపు నానాజీ, అప్పలభత్తుల సురేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సుండ్రుపుట్టు వద్ద ఉన్న శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో ఉదయం వీరబ్రహ్మేంద్ర -గోవిందమాంబ అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంతరంగా వైభవంగా నిర్వహించారు.మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమరాధ కార్యక్రమం నిర్వహించగా సుమారు రెండు వేల మంది పట్టణ ప్రజలు హాజరై స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.సోమవారం సాయంత్రం కోలాటాలు,వివిద అమ్మవార్ల వేషదారణలో కళాకారులు నృత్యాలు,భారీ మందుగు గుండు సామాగ్రి కాల్చుతూ వందలాది మంది మహిళలతో అమ్మవారికి సారెతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయం వద్ద నుంచి



మెయిన్ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్,సినిమాలు మీదుగా కాంప్లెక్సు వద్ద ఉన్న శ్రీ కలకదుర్గా ఆలయం వరకూ ఉత్సవ మూర్తుల విగ్రహాలను భారీగా ఊరేగించారు.ఈ ఊరేగింపుకు మహిళలు, అధిక సంఖ్యలో విశ్వ బ్రహ్మణ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం,అన్నదాన కార్యక్రమం, సారె ఊరేగింపు ఆలయ ధర్మకర్తలు నవర గోవిందరావు,నవర వెంకటరమణ, విశ్వ బ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు సున్నం సత్యనారాయణ,దిమిలి అప్పారావు,విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ, ప్రధానకార్యదర్శి శ్రీశైలపు నానిజీ, శ్రీశైలపు ప్రసాద్, దిమిలి నూకరాజు, కడియం శివ, శ్రీశైలపు శ్రీను, నవరవరహాలబాబు, దిగుమర్తి సంతోష్, అప్పలభక్తుల సురేష్, పెదపూడిరాజు, పుష్ప, కనకరాజు, పెదపాటి ఆచారి, సున్నం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 515వ రోజుకు చేరిన మత్స్యకారుల దీక్షలు

నక్కపల్లి, మే 1 ప్రభాతవార్త



వ్యర్థ జలాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు స్థానిక ఔషధ పరిశ్రమ నెలకొల్పే పైపు లైన్లు ప్రతిపాదనను నిరసిస్తూ రాజయ్యపేట వద్ద చేపట్టిన దీక్షలు 515 రోజులకు సోమవారం నాటికి చేరింది. ఎన్ని సంవత్సరాలైనా విజయం సాధించేవరకు పోరాటం కనసాగుతుందని జాతీయ మత్స్యకార సంఘం నియోజకవర్గం కన్వీనర్ పిక్కి కోదండరావు ఆందోళన కారులతో పాటు మోకాళ్లపై ఉండి నిరసన తెలియజేశారు. ఈ శాంతియుత ధర్నాలో పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

# భారతమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దంపతులు

పాడేరు,మే 1,ప్రభాతవార్త



పాడేరు పట్టణం సుండ్రుపుట్టు వద్ద ఉన్న శ్రీ భరతమాత అమ్మవారిని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,తన భర్త ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు సోమవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భారతమాత అమ్మవారికి పాలాభిషేకం,పూలాభిషేకం,కుంకుమ అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఐకేపీలో లోకో యాప్‌పై ఒక్కరోజు శిక్షణ



గొలుగొండ మే 1, ప్రభాతవార్త

మండలంలో ఉన్న ద్వాక్రా సంఘాల వివరాలను నూతనంగా రూపోందించిన లోకో యాప్‌లో ఏలా నమెదు చేయాల్లో మండల సమాఖ్య కారా ్యలయంలో ఒక్కరోజు శిక్షణ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో విఓఏల ద్వారా సంఘాల వివరాలు ఏవిదంగా నమెదు చేయాల్లో వివరిస్తు విఓలకు, సిసిలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎపిఎం మంగ తెలిపారు. ఈ శిక్షణతో సంఘాల నిర్వహణ, సభ్యుల వివరాలు పోందు పరిచే విదానం అమలు ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ సిసిలు,ఎస్ ఎన్ మేనేజర్లు, అర్ఐజిపి సిసిలు, సిసిలు, యమ్ఎస్ఏ , విఓఏలు హాజరైనట్లు తెలిపారు.

# తిమ్మాపురం విషాదంలో అడ్డురోడ్డు

## గుండెపోటుతో మటన్ కొట్టు మీరా మృతి ... పలువురు సంతాపం



నక్కపల్లి, మే 1, ప్రభాతవార్త

అందరికి తలలో నాలుకగా ఉండే మటన్ కొట్టు మీరా గుండెపోటుతో సోమవారం తెల్లవారు జాయిన్ మృతి చెందిన విషయం తన గ్రామమైన ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు తిమ్మాపురంలో విషాద ఛాయలు అలముకున్నాయి. షేక్ నాగూరు మీరా మృతి చెందారు అనే విషయం తెలిసిన వెంటనే ఒక్కసారిగా తిమ్మాపురం, ముస్లింపెద్దలు, పలురాజకీయ పార్టీల నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. షేక్ నాగూరు మీరా సుమారు 45సం.ల నుంచి మటన్ వ్యాపారం ప్రారంభించి ఆ వ్యాపారంలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ ఆ కుటుంబాలకు ఏ కష్టమొచ్చినా, ఏ శుభకార్యమైనా వారికి నేనున్నానంటూ ముందుండి నడిపించే మీరా చనిపోయారని తెలియగానే చుట్టు ప్రక్కల గ్రామాల వారు కన్నీరు మున్నీరై విలపించారు. మా దేవుడు లేడంటూ మమ్మల్ని ఎవ్వరూ చూస్తారంటూ గుండెలు బాదుకొని కన్నీరు పెట్టారు. అటుసాటి మటన్ కార్మికులే కాకుండా ఇటు కుటుంబంలో కూడా అన్ని తానై నడిపించే వ్యక్తి, అందరితో రాత్రి వరకు కలిసి ఉండి ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో కుటుంబ సభ్యులు, భార్య, బిడ్డలను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. 45 సం.లుగా అటు రాజకీయాల్లోను, ఇటు ముస్లిం సంఘం కార్యకలాపాల్లోనే కాకుండా మటన్ వ్యాపారంలో పాయకరావుపేట నియోజకవర్గంలోనే ఆయన పేరు తెలియని వారు ఉండరు. అటువంటిది గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలియడంతో ముస్లిం గ్రామాల్లో విషాదం నెలకొంది. కడుపు నిండా అన్నం పెట్టే మా దేవుడు లేడు రేపటి నుంచి ఎవ్వరు పెడతారంటు మృతదేహం వద్ద పలువురు వ్యాపారులు రోధించారు. నాగూరు మీరాకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు వారిలో కుమారుడు తప్ప అందరికి వివాహాలు చేశారు. ముస్లిం పెద్దల ప్రార్థనల అనంతరం తిమ్మాపురం నుంచి శ్మశానవాటిక వరకు అంతిమయాత్ర వందలాది మంది అభిమానులు, స్నేహితులు, ముస్లిం పెద్దలు, కుటుంబ సభ్యులు నిర్వహించారు. మంచి వ్యక్తిని కోల్పోయాము -పలువురు సంతాపం ఏ కార్యక్రమానికైనా నేనున్నానంటూ నిలబడే నాగూరు మీరా (మటన్ మీరా) లాంటి వ్యక్తి మా మధ్య లేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నామంటూ పలువురు వారి సంతాపంలో తెలిపారు. ఇటు గ్రామానికి, అటు కొన్ని కుటుంబాలకు తీరని లోటని టీడీపీ రాష్ట్ర యువ నాయకులు గుర్రం రామకృష్ణ మృతదేహం వద్ద నివాళ్లు అర్పిస్తూ కన్నీరు పర ్యంత మయ్యారు. మాజీ సర్పంచ్ వంగలపూడి గోవిందు, మాజీ ఎంపీపీ వి.వినోద్‌రాజు, నవీన్‌రాజు సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఎంబి షాపింగ్ మాల్ నాగేశ్వరరావు, కర్రి చందు, వైకాపా నాయకులు బోలిశెట్టి గోవిందు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, అద్దేపల్లి నూకినాయుడులతో పాటు పలువురు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పదిమందికి సహకారిగా ఉండే నాగూరు మీరా మృతి తీరనిలోటని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజులతో పాటు పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ సభ్యులు దవరసింగి రాంబాబు, కొరాడ చంద్రరావు, సేనాపతి, లోవరాజు, హోమ్ సత్యనారాయణ, బి.సత్యనారాయణ (భూమి)లు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన సిఐ అప్పలరాజు

పాయకరావుపేట, మే 1 ప్రభాతవార్త



దళితనాయకులు మల్లవరపు వీరభద్రరావు 58వ జయంతి పురస్కరించుకుని స్థానిక ఇందిరాకోలనీలో మల్లవరపు మోమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు న్యాయవాది మల్లవరపు ప్రదీప్‌కుమార్ సమక్షంలో షటిల్‌టోర్నమెంటును సిఐ అప్పలరాజు, ఇండేన్‌గ్యాస్‌డీలర్,వైసిపినాయకులు గారా ఉషశ్రీప్రసాద్, మార్కెట్‌యార్డుచైర్మన్ గూటూరుశ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కుందూరు రానా చేతులమీదుగా ప్రారంభించారు. ఈ టోర్నమెంటులో నర్సీపట్నం, కోటఉరట్ల, నక్కపల్లి, పాయకరావుపేట, తుని పట్టణాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమప్రతిభను కనపరిచారు. ఈపోటీల్లో మొదటిబహుమతి తుని పట్టణానికి చెందిన అనిల్‌టీం కైవసం చేసుకుని రూ5000 నగదు బహుమతిని మార్కెట్‌యార్డుచైర్మన్ గూటూరుశ్రీనివాసరావు అందచేసారు. రెండవబహుమతిగా పాయకరావుపేటకు చెందిన నానిటీం రూ2500 నగదుబహుమతిగా జిల్లాప్రచారవింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా అందచేసారు. ఈకార్యక్రమంలో భాగంగా స్థానిక చిత్రమందిర్ ధియేటర్ సెంటర్ వద్ద దివంగత మల్లవరపు వీరభద్రరావు అభిమానుల ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి అభిమానులకు పంపిణీచేసారు. నగదుబహుమతులను అందచేసిన గూటూరుశ్రీనివాసరావు, దగ్గుపల్లిసాయిబాబాలకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో దళితనాయకులు సలికేఅచ్చిరాజు, గంపలచినరాజు, ఇందుగుపల్లిరమణ, తుమ్మలపల్లిపండు, వార్డుసభ్యులు తుమ్మలపల్లిసతీష్‌కుమార్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి వాళ్ళనే మళ్ళీ టిడిపిలో చేర్చుకుని అనిత చీప్ ట్రిక్సుప్లే చేస్తున్నారు



## వైసిపి నేతల ఆరోపణ

పాయకరావుపేట, మే 1 ప్రభాతవార్త

టిడిపి వాళ్ళనే టిడిపిలో చేర్చుకుని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత రాష్ట్రంలో సరికొత్త రాజకీయానికి తెరలేపి చీప్‌ట్రిక్సు ప్లేచేస్తున్నారని వైసిపి నాయకులు జెడ్పీటిసి లంక సూరిబాబు, మండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, జిల్లాపబ్లిక్‌వింగ్అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ గూటూరుశ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం జిల్లాపరిషత్ గెస్టుహౌస్ వద్ద విలేఖరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గతరోజు ఆదివారం చక్కానగర్‌లో జరిగిన టిడిపి సమావేశంలో తెలుగుదేశం పార్టీలో కొంతమంది చేరినట్లు మాజీ ఎమ్మెల్యే అనిత కండువాలు కప్పడంపట్ల తీవ్రంగా విమర్శించారు. చౌదరి అనే వ్యక్తి గతకొన్నేళ్ళుగా టిడిపిలోనే ఉంటున్నారని ఆయన ఇటీవల ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వఆసుపత్రి వద్ద టిడిపి నాయకులు చేసిన ఒకకార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన టిడిపి నాయకులతో కలిసి పాల్గొన్న పోటోలను చూపించారు. అదేవిధంగా సతీష్ అనే వ్యక్తి ప్రక్క నియోజకవర్గంలో ఒక టిడిపి నాయకుడని ఈ ఇద్దరు నాయకుల సమక్షంలో టిడిపిలో అనేకమంది చేరినట్లు అనిత చీప్ ట్రిక్సుప్లేచేసి తెలుగుదేశం పార్టీకి బూస్టింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. అనితకు టికెట్ రాదని తెలిసి ఇలాంటి తప్పుడు జాయినింగ్‌లతో టిడిపి అధిష్టానం మెప్పు పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో టిడిపి హయాంలో కంటే ఎక్కువ అభివృద్ధి చేసామని చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జిల్లాపరిషత్ అతిధిగృహం నిర్మాణం మీహయాంలోనే జరిగిందని అయితే అతిధిగృహంనకు సంభందించిన బిల్లు మీరు రూ60 లక్షలు ఇస్తే మాప్రభుత్వం వచ్చిన తర్వాత 70లక్షలు ఇవ్వడం జరిగిందని మీకంటే పదిలక్షలు ఎక్కువగా జిల్లాపరిషత్ అతిధిగృహానికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు జగతాశ్రీను, ఇసరపుతాతారావు, కేశనకుర్తిసత్తిబాబు, దోమాడ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అమర్ నాధ్‌ను కలిసిన పరవాడ డిఎస్పీ

పరవాడ,మే1, ప్రభాతవార్త



డిఎస్పీగా భాద్యతలు స్వీకరించిన కేవి సత్యనారాయణ రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్ నాధ్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు.మిందిలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన డిఎస్పీ సత్యనారాయణ అమర్నాధ్‌తో వివిధ అంశాలపై చర్చించారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా మే డే వేడుకలు

## -పలు పరిశ్రమల వద్ద కార్మిక సంఘాల జెండాల అవిష్కరణ



పరవాడ, మే1, ప్రభాతవార్త

శ్రమ జీవి కష్టానికి గుర్తింపు నిచ్చేందుకే ప్రతి ఏడాది మేడేను కార్మికులు జరుపుకుంటున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలో అన్ని పరిశ్రమల వద్ద కార్మిక సంఘాల ఆద్వర్యంలో మేడే వేడుకలు జరుపుకున్నారు. కార్మిక దినోత్సవ జెండా ఆవిష్కరించి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసారు. మండలంలో సిఐటియు., ఏఐటియుసి, టియన్‌టియుసి తదితరల కార్మిక సంఘాల నాయకులు ఆద్వర్యంలో కార్యాక్రమాలను నిర్వహించారు.

# మే డే సందర్బంగా టియన్‌టియుసి బైక్ ర్యాలీ

పరవాడ,మే1, ప్రభాతవార్త



కార్మిక హక్కుల కోసం పోరాడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాజి మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. సోమవారం మేడే సందర్బంగా టియన్‌టియుసి ఆద్వర్యంలో భారీ భైక్ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలిని మాజి మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తెలుగుదేశం నాయకులతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజి మండలపరిషత్ అద్యక్షులు రాష్ట్ర టియన్‌టియుసి ఉపాద్యక్షులు మాసవరపు అప్పలనాయుడు,అనకాపల్లి పార్లమెంటుటియన్‌టియుసి అద్యక్షులు రొంగలి గోపాల కృష్ణ,మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు వియ్యపు చిన్నా,నాయకులు బొండా సన్నిదేముళ్లు, గొర్లి శ్రీనువాస్ ,కనకారావు, అక్కునాయుడు,మేడిశెట్టి బాలాజి,పైల ప్రసాద్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి ఆధ్వర్యంలో ఘనంగా టిటిడి చైర్మన్ జన్మదిన వేడుకలు

భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త

టిటిడి చైర్మన్ మూడు జిల్లాల కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అవంతి కేకు కటింగ్ చేసి కేకు కంటే మధురంగా సుబ్బారెడ్డి రాజకీయ ప్రయాణ జీవితం ఉండాలని శుభాకాంక్షలు తెలిపుతూ అభిమానులు మద్య సందడి చేసారు. అనంతరం సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా మనం సంతోషంగా ఉండటం కంటే పది మంది పేదల కళ్ళలో సంతోషం వెతకాలి అదే నిజమైన ఆనందం అని పేద మహిళలకు అవంతి చేతులు మీదుగా చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు అణగ తొక్కుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

పాడేరు, మే1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొటిక సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు డి.బిమలమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రపంచ కార్మికుల దినోత్సవ మేడే, ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పనిదినం కావాలని చెప్పి అనేక మంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తే అనేకమంది కార్మికులను పొట్టన పెట్టుకున్న బెదరక చెదరక అనేకమంది కార్మికులు ప్రాణాలు ప్రాణంగా పెట్టి ఎనిమిది గంటల పని దినం సాధిం చుకున్న ఘనత ప్రపంచ కార్మికులదని అనేకమంది ప్రాణాలు ఫణంగా పెట్టి సాధించుకున్నా కార్మిక చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనగ తొక్కుతూ ప్రభుత్వ రంగ సంస్థలంతా కూడా ప్రైవేటుపరం చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీని రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని సాగనంపితే తప్ప కార్మిక చట్టాలు ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ నీరుగారిస్తున్నారని అదేవిధంగా గిరిజన ప్రాం తంలో గిరిజనులను నిర్వాసితులు చేయడం కోసం హైడ్రోపవర్ ప్రాజెక్టును తీసుకురావడం జరిగిందని బాక్సైట్ స్ఫూర్తితో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ తిప్పికొడతామని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బోయవాల్మీకుల తీర్మానం తక్షణమే రద్దు చేయాలని, గిరిజన ప్రాంతంలో వందకు వందశాతం గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన మారుమూల ప్రాంతాలకు తాగునీరు సాగునీరు రోడ్డు విద్యుత్తు సౌకర్యం నోచుకోలేని అనేక గ్రామాలు ఉన్నాయని వాటి సమస్యలు తక్షణమే పరిష్క రించాలని లేని పక్షంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజనులు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలం భిస్తోందని దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తుందన్నారు. కార్మిక వర్గం అనేక ఉద్యమాలు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఆనాడు చికాగోలో 8గం.ల పని దినం కోసం కార్మికులు పోరాటం నడిపి సాధించుకున్న హక్కును నేడు మన దేశంలో మోడీ ప్రభుత్వం 12గం.ల పనిదినాలకు పెంచి యాజమాన్యాలకు అనుగుణంగా చట్టాలను చేస్తుందని, కాబట్టి కార్మిక వర్గం చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడటం కోసం మరిన్ని సమరసిర పోరాటానికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సింహాచలం జిల్లా సమితి సభ్యులు సింహాద్రి, లక్ష్మణరావు, చంటిబాబు లక్ష్మణ్, కే.రవిప్రసాద్, ఏం.చంటిబాబు కే వెంకటరావు కే సంతోష్ కుమార్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

### రూ.12 కోట్ల 25 లక్షల బిల్లులు లబ్ధిదారుల ఖాతాలకు జమ -మే, జూన్ నెలలకు 5 వేల ఇళ్ల నిర్మాణం లక్ష్యం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే1, ప్రభాతవార్త



గృహ నిర్మాణపు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయపు మినీ సమావేశ మందిరంలో పాడేరు, రంపచోడవంద, చింతూరు డివిజన్ల పరిధిలోని గృహ నిర్మాణశాఖ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లాలో జరుగుతున్న గృహనిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గృహ నిర్మాణాలకు చిల్లులు జమ చేస్తోందన్నారు. జిల్లాలో వివిధ దశలలో నిర్మాణం జరిగిన గృహాలకు రూ.12 కోట్ల 25 బిల్లును ప్రభుత్వం గతవారం జమ వేసిందని పేర్కొన్నారు. మరో రూ.35 కోట్ల బిల్లులు అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులతో సమావేశాలు పెట్టి గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. నవివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు లక్ష్యాలు నిర్దేశించి ఏకాలంలో గృహ నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు 17,149 ఇళ్లు మంజూరయ్యాయని 15,105 మంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మాణాలు ప్రారంభించారని చెప్పారు. వెలుగు ఎంపిలతో సమావేశాలు నిర్వహించి బ్యాంకు అధికారులతో మాట్లాడి ఎస్‌హెచ్‌జి నుండి రూ.35 వేలు రుణాలు అందించి గృహ నిర్మాణాలకు ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. ఇళ్లు మంజూరై నిర్మాణాలు ప్రారంభించక పోవడంపై ఆరా తీసారు. ప్రభుత్వం గృహ నిర్మాణాలకు బిల్లులు వెల్లిస్తోందని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశం గృహ నిర్మాణశాఖ ఇన్‌ఛార్జి పిడి బి.బాబు, రంపచోడవరం ఇఇ నాగేశ్వరరావు, డి ఇఇలు సింహాచలం, అరకు వ్యాలీ డిఇ మోహన రావు, ఎటపాక డిఇ మూర్తి, 22 మండలాల ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

### పాడేరు జిల్లా ఆస్పత్రిని వరల్డ్ బ్యాంక్

## ప్రాజెక్ట్ ఆపరేషన్ ఆఫీసర్ టాస్క్ టీం ఆకస్మిక తనిఖీ

పాడేరు,మే1,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని టాస్క్ టీం లీడర్ ఫర్ వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్ట్ ఆపరేషన్ ఆఫీసర్ అమిత్ నాగరాజు బత్తుల, వరల్డ్ బ్యాంకు టెక్నికల్ కన్సల్టెన్సీ లక్ష్మీ శ్రీధర, అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. జిల్లా ఆస్పత్రిలో జరుగుతున్న సికిల్ సెల్ ఎనీమియా ల్యాబ్‌ను ఎస్ఎన్‌సియు వార్డును మెటర్నటీ వార్డును ఆస్పత్రిలో గల డ్రగ్ స్టోర్ రూమ్‌ను తనిఖీలు చేశారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కొరకు తగు సూచనలు సలహాలు ఈ బృంద సభ్యులు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు, కె.కృష్ణారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్, శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్

పాడేరు, మే1, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అందులో భాగంగా నెల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరికీ తెలిసే విధంగా సంక్షేమ క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ నెలలో వాలంటీర్లకు వందనం, వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎంకిసాన్, వైఎస్ ఆర్ ఉచిత పంటల బీమా, జగనన్న విద్యా దీవెన, వైఎస్ఆర్ కళ్యాణమస్తు/షాదీ తోఫా, వైఎస్ఆర్ మత్స్య కార భరోసా పథకాలు ద్వారా అర్హులందరికీ లబ్ధిచేకూర్చనున్నారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రతి నెలలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు జరిగి 45 నెలలో డిబిటి, నాన్ డిబిటి పద్ధతిలో వివిధ పథకాల ద్వారా రూ.2,96,148.09 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ నెలలో ఏ సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరస్తున్నామన్న విషయం సంక్షేమ క్యాలెండర్ ద్వారా ముందుగానే ప్రకటించి మరీ లబ్ధి చేకూర్చడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.అంబేద్కర్ వి.గోవింద రాజులు, డివిజనల్ పిఆర్ఓ పి.రాములు, సహాయ సమాచార ఇంజనీర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వార్షిక వెంకటేశ్వర్లు కళ్యాణం

### తరలి వచ్చిన భక్తులు.... భారీగా అన్న సమారాధన ....

నక్కపల్లి, మే1 ప్రభాతవార్త



మండలంలోని వేంపాడులో చరిత్ర కలిగిన వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ గ్రామ పెద్దలు ఏర్పాటు చేశారు. ఈ వార్షిక కళ్యాణం సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తెల్లవారుజామున నుంచే చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారి వేదురు స్నాపన మహోత్సవాన్ని హస్తుల వైభవంగా నిర్వహించారు స్వామివారిని పురవీధుల్లో కోలాటాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కళ్యాణాన్ని భక్తులు కన్నులారా చూసి ఆనందపడుతున్నారు. ఈ మేరకు ఆలయావరణంలో వేలాది మందికి అన్న సమారాధన ఏర్పాటు చేయగా, భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మీడియా అక్రిడిటేషన్లకు 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోండి

### జర్నలిస్టులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచన

పాడేరు మే 1, ప్రభాతవార్త

వివిధ ప్రసార మాధ్యమాల్లో పని చేస్తున్న జర్నలిస్టులు మీడియా అక్రిడిటేషన్ల కొరకు ఈ నెల 10వ తేదీ లోగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో సూచించారు. ఈనెల ఒకటవ తేదీ సోమవారం నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 2023-24 రెండు సంవత్సరాల కాల పరిమితికి పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరుకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్, న్యూస్ ఏజెన్సీ జర్నలిస్టులు, జి.ఓ నంబర్ 38లోని నిభందనలను పాటిస్తూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చునని కలక్టర్ వివరించారు. జర్నలిస్టులు సమాచారశాఖ ఆన్లైన్ వెబ్ సైట్ హెటిటిపి://డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.ఐపిఆర్.జిఓవి.ఇన్‌నందు వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. సదరు జి.ఓ.38 ప్రకారం జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, అవసరమైన ఇతర డాక్యుమెంట్లు (వయస్సు, విద్యార్హత, సంస్థ జారీ చేసిన తాజా ఐడి కార్డు, అనుభవం రుజువు పత్రాలు, క్రిమినల్ కేసులపై జర్నలిస్ట్ స్వీయ ప్రకటన తదితరాలు) పిడిఎఫ్ ఫార్మేట్ లో అప్ లోడ్ చేయాలన్నారు. అదేవిధంగా, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, దరఖాస్తుదారు సంతకం కూడా ఆన్ లైన్ లో అప్‌లోడ్ చేయాలని, ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి ఐన తదుపరి సంబంధిత దరఖాస్తును ప్రింట్ తీసి, దానితో పాటు అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లు, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డు ప్రతులు, ఆయా మండలాలకు సంబంధించిన ప్రెస్ క్లిప్పింగులు జత చేసి పాడేరు కలక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో దరఖాస్తు చేసుకున్నవారు ఆయా జిల్లా, నియోజకవర్గం, మండల పరిధిలో నివాసం కలిగి ఉండాలన్నారు. దినపత్రికలు /పీరియాడికల్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో పాటు సర్క్యులేషన్‌కు సంబంధించి ఏబీసీ/ ఆర్ఎన్ఐ జారీ చేసిన సర్టిఫికేట్ ప్రతులు, నూతన పత్రికలకు ఐతే ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ అయిన నాటి నుండి మూడు సంవత్సరాలలోపు వరకు సి.ఎ. సర్టిఫికేట్ జత చేయాలని స్పష్టం చేశారు. సంస్థ రెండేళ్ల క్రితం నుంచి ఐటీ రిటర్న్స్,ముద్రించిన, విక్రయించిన కాపీల ప్రచురణకర్త సర్టిఫికెట్, శాటిలైట్ చానెల్స్ సంస్థలు ఐబీ మంత్రిత్వ శాఖ ప్రసార లైసెన్స్, వార్షిక రిటర్న్స్ తాజా ప్రతులు, కేబుల్ టెలివిజన్ నెట్ వర్క్స్ నియంత్రణ చట్టం 1995 కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, వార్తా ఏజెన్సీలు షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను జతచేయాలని, స్వంతంగా రన్నింగ్ కేబుల్ లేని న్యూస్ ఛానల్స్ వారు 2021 సెప్టెంబర్‌కు ముందు ఎపి ఫైబర్ నెట్‌లో రిజిస్ట్రేషన్ పొందినవారు కూడా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## ఉపాధి హామీ పనులతో పేదరిక నిర్మూలన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు మే1,ప్రభాతవార్త

పేదరిక నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతీ రోజు లక్ష మంది కూలీలకు పనులు కల్పించాలని ఆదేశించారు. ప్రతీ మండలంలో లేబరెబలైజేషన్ పెరగాలన్నారు. సోమవారం ఎంపిడీఓలు, ఉపాధిహామీ అధికారులు, వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని పేర్కొన్నారు. పెదబయలు మండలం ఇంజరి, కిల్లంకోట, ముంచంగిపుట్టు మండలం రంగబయలు వంటి మారుమూల గ్రామాలకు పనులు గుర్తించి జాబ్ కార్డు కలిగిన ప్రతీ లబ్ధిదారునికి పనులు కల్పించాలని చెప్పారు. ఆధార్ సీడింగ్ చేయాలన్నారు. ఆధార్ కార్డులు లేని వారికి మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆధార్ కార్డులు అందించాలన్నారు. ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలకు నిధులు విడుదలయ్యాయని ప్రభుత్వ ప్రాధన్యాతా భవన నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. పాఠశాల పిల్లలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేయాలని అన్నారు. 0-5 ఏళ్ల పిల్లలకు ఆధార్ కార్డు కోసం అవసరమైన జనన ధృవీకరణ పత్రాలు జారీకి ప్రతిపాదలను పంపిస్తే వెంటనే అనుమతులు జారీ చేస్తామని చెప్పారు. అదేవిధంగ గర్భవతులకు ఆర్సిహెచ్ ఐడిని రూపొందించి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అందిచాలన్నారు. రైతులందరికి రైతు భరోసా అందించే విధంగా వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తామని దానికి అవసరమై దస్త్రం సిద్ధం చేయాలని జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, డ్వామా పిడి రమేష్ రామన్, డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ సంద్, ఉపాధిహామీ ఎపిడి జె. గిరిబాబు, 22 మండలాల ఎంపిడి ఓలు, ఎపి ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## 840 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం

### నలుగురు అరెస్టు -టాటా సఫారీ, ఒక షిఫ్ట్ డిజైర్ కారు సీజ్

పాడేరు, మే 1, ప్రభాతవార్త



సోమవారం ఉదయం అల్లూరి సీతారాముల జిల్లా ముంచంగిపుట్టు మండలం సుత్తిగుడ గ్రామం వద్ద 840 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నా మని ఎస్ఈబి పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. గంజాయితో పాటు ఒక టాటా సఫారీ, ఒక షిఫ్ట్ డిజైర్ కారును సీజ్ చేశామని సిఐ తెలిపారు. ఈ గంజాయి అక్రమ రవాణ చేస్తున్న నలుగురు స్మగ్లర్లును అరెస్టు చేశామన్నారు. పలాస విజయ్, గిలియా మాంగో, వికాస్ ధారాసింగ్ జాదవ్, రాజేష్ నాందేవ్ మహతి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ సంతోష్ తెలిపారు.

## డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 16 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగరంలో ప్రజలకు ఎవరికైనా అన్యాయం జరిగితే నేరుగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌తో ముఖాముఖి మాట్లాడే అవకాశం పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ కల్పించారు. సోమవారం కమిషనరేట్‌లో ఉదయం 11గం.ల నుండి 12గం.ల వరకూ నిర్వహించిన కార్యక్రమానికి 16 మంది కాలర్స్ ఫోన్ చేసి ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు సీపీ కలర్స్ సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. కాలర్స్ ఇచ్చిన ఫిర్యాధులలో భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, సివిల్ కేసులు, వ్యాపారం కోసం నగదు ఇచ్చి మోసపోయిన వారు, నగర ట్రాఫిక్ సమస్యలు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా మీ సమస్యలనునగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమవర్మకి తెలియజేయవచ్చు. అదేవిధంగా సిపికి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చు, అలాగే ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.విద్యాసాగర్ నాయుడు, డి.సి.పి-01 (ఎల్ అండ్ ఓ), డి.గంగాధరం, ఏ.డి.సి.పి (ఎస్.బి), పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 38 ఫిర్యాదులు

### స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డా.సీఎం.త్రివిక్రమ వర్మస్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో క్రైమ్స్ డి.సి.పి నాగన్నతో కలిసి సీపీ త్రివిక్రమ వర్మ నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 38 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

### హార్బర్ సబ్ డివిజన్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన మోసెస్ పాల్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



హార్బర్ సబ్ డివిజన్ ఏసీపీగా బి.మోసెస్ పాల్ సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఏసీపీశిరీష పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ నెల్లూరుకు బదిలీపై వెళ్లారు. 1991 బ్యాచ్ చెందిన మోసెస్ పాల్ గతంలో ఒంగోలు, గుంటూరు జిల్లాలలో పలు స్టేషన్లలోను సీఐడీ విభాగంలోని పని చేశారు. ప్రస్తుతం గుంటూరు నేర విభాగం నుంచి బదిలీపై నగరానికి వచ్చారు. విశాఖ పట్నం సిటీపై అవగాహన తెచ్చుకొని సీపీ త్రివిక్రమ్ వర్మ ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా అమలు చేస్తానన్నారు. రౌడీ కార్యకలాపాలు, గంజాయి మోసాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. హార్బర్ సబ్ డివిజన్ సీఐలు 1 టౌన్, హార్బర్, న్యూ పోర్ట్, మల్కాపురంలు, ఎస్సైలు ఆయనను కలిసి అభినందించారు.

## శభాష్.. ఆరిలోవ పోలీస్!

### పోయిన బ్యాగును బాధితులకు అప్పగించిన పోలీసులు -సిబ్బందిని అభినందించిన ఉన్నతాధికారులు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)



పోయిందనుకున్న బ్యాగును కనిపెట్టి బాధితులకు అప్పగించి ఆరిలోవ పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. గత నెల 15న రాజేష్ అనే వ్యక్తి తన అమ్మ వర లక్ష్మిలతో కలిసి రుషికొండ వద్ద వున్న వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్లారు. గుడి నుండి తిరిగి వెళ్ళే సమయంలో వర లక్ష్మి తనతో పాటు తెచ్చిన బ్యాగ్ పోగొట్టుకోంది. దీంతో గుడిలో వెతకగా దొరకకపోవడంతో ఆరిలోవ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఆ బ్యాగులో 20 గ్రాముల బంగారం చైన్, 5000 నగదు ఉన్నా యని తెలిపారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా బ్యాగ్ కనుగొని సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో డీసీపీ క్రైమ్స్ జి.నాగన్న బాధితులకు అందజేశారు. బ్యాగ్ కనిపెట్టడంలో ప్రతిభ కనబర్చిన ఆరిలోవ పోలీసు సిబ్బందిని అభినందించారు.

## ఉద్యోగ విరమణ చేసిన ఏఎస్సైను సత్కరించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఉద్యోగ విరమణ చేసిన ఏ.ఎస్.ఐ ఆర్.శివ రామచంద్రరావును నగర పోలీస్ కమిషనర్ సి.ఎం.త్రివిక్రమ వర్మ శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. శివ రామచంద్రరావు 1984న స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులలో చేరారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2020లో ఏ.ఎస్.ఐగా ప్రమోషన్‌తో పాటు పలు క్యాష్ రివార్డులు పొందారు. ఈ సందర్భంగా సి.పి సదరు ఏ.ఎస్.ఐతో పాటుగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోలీస్ శాఖలో 38 ఏళ్ళ సుదీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు ఉధృతం చేస్తాం : సిఐటియు

అరకులోయ, మే 1, ప్రభాతవార్త



కార్మిక హక్కులు, చట్టాలు, కనీస వేతనం అమలుకై కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో పోరాటం ఉధృతం చేయాలని అరకులోయలో సిఐటియు అధ్యక్షులు ఎస్.ప్రభుదాస్ ఆధ్వర్యంలో జరిగిన మే డే కార్యక్రమం లో సిఐటియు నాయకులు పిలుపు నిచ్చారు. దీనిలో భాగంగా సిఐటియు సీనియర్ నాయకులు పాడి కొండలరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పొద్దు బాలదేవ్, కొండలరావు మాట్లాడుతూ కార్మిక రక్తతర్పణతో 8గం.ల పని దినానికై కార్మిక హక్కులు చట్టాలకై జరిగిన మహత్తర పోరాటం మే డేఅని అన్నారు. ఆ స్ఫూర్తితో కార్మికులు పోరాటాన్ని ఉధృతం చేయాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మికులు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, చట్టాలు, రక్షణకై నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కనీస వేతనం జీవో జారీ చేయాలని గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యం కల్పించాలని జిసిసి సోక్యూట్ పునరుద్ధరణ చేసి కార్మికులకు పని కల్పించాలని, అంగన్వాడీ ఆశ మిడ్ డే మీల్స్ వివోఏలకు ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని హెచ్ఎంటీసీ గిరిజన మ్యూజియం కార్మికులకు వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా టూరిజం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈ సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం పెద్దఎత్తున పోరాటంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను పరిష్కారం చేయాల్సిన బిజెపి వైసిపి ప్రభు త్వాలు యజమానుల సేవలో తరిస్తూ కార్మిక హక్కులు చట్టాలను కాలరాస్తూ పోరాడుతున్న కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని అన్నారు. ఇకపై ఈ ఆటలు చెల్లవని కార్మిక వర్గం ప్రజలతో కలిసి ఐక్య పోరాటం నిర్మిస్తారని తెలిపారు. మండలంలో పద్మపురం గార్డెన్, కొత్తవలస గార్డెన్, ప్రభుత్వా ఆసుపత్రి, చొంపి, ఎండపల్లివలస, జిసిసి సోప్ యూనిట్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సింహాద్రి, రాజు, గోవిందరావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి లక్ష్మి, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ నాయకులు పండు, మురళి, రాజు, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు దాస్ బాబు, ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు రఘు, బాలన్న పాల్గొన్నారు.

## జడ్పీ చైర్ పర్సన్, జిసిసి చైర్మన్‌లకు శ్రీ వెంకన్న ఉత్సవ కమిటీ ఘన సన్మానం

అరకులోయ, మే 1, ప్రభాతవార్త



అరకులోయలో వేంచేసి ఉన్న శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని విశాఖ ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ జల్లి సుభద్ర, జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణిలు దర్శించు కున్నారు. అరకులోయలో స్థానిక శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ నేతృత్వంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలకు ఆలయ, ఉత్సవ కమిటీల ఆహ్వాన మేరకు అరకులోయకు విచ్చేసిన వారు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకన్న ఆలయ, ఉత్సవ కమిటీల చైర్మన్లు సమర్థి రఘునాథ్, శీలం అప్పలరాం, మాజీ చైర్మన్ కాపుగంటి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి చందు పాడి, ఉత్సవ కమిటీ కోశాధికారి కొర్రా రామారావు, వర్తక సంఘం పెద్దలు బేతా రాజారావు, ఉత్సవ కమిటీ పెద్దలు లకే బొంజుబాబు, పాంగి మోహనరావు, ఎల్ పైడిరాజు, గెమ్మెలి బాబూరావు, అప్పు, కాపుగంటి హరి బాబు తదితరులు జిల్లా పరిషత్ చైర్మన్ జల్లి సుభద్ర, జిసిసి చైర్మన్‌లను ఘనంగా సన్మానించారు. అంతకుముందు స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులకు ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకన్న ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు దేవాలయం ప్రాంగణాన్ని జడ్పీ చైర్మన్ జల్లి సుభద్ర ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న విజయనగరం డి.ఎస్.పి

అరకులోయ, మే 1, ప్రభాతవార్త



అరకులోయలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం విజయనగరం ఏసీబీ డీఎస్పీ రామచంద్రరావు దంపతులు దర్శించుకున్నారు. అరకులోయలో శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు జరుగుతున్న విషయాన్ని డి.ఎస్.పి రామచందర్రావు దంపతులు దేవాలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం ఆలయ ఉత్సవ కమిటీ డీఎస్పీ దంపతులకు ఘన స్వాగతం పలికారు. అలాగే దేవాలయ ప్రధాన అర్చకులు బాల గణేష్ డి.ఎస్.పి దంపతులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న సిహెచ్ రుద్ర శేఖర్, ఆర్.సంతోష్ ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకన్న పెండ్లి మాటలు

అరకులోయ, మే 1 ప్రభాతవార్త



అరకులోయ పట్టణంలో అరకు శాసనసభ్యులు శెట్టి పాల్గుణ నేతృత్వంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక బంగారు షాప్ యజమాని నర్సింగరావు (బుజ్జి) దంపతుల ఇంటి వద్ద స్వామి వారి పెండ్లి మాటలు ఘనంగా జరిగాయి. శ్రీ వెంకన్న దేవాలయం నుండి ఆలయ, ఉత్సవ కమిటీ నాయకులు కమిటీ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా ఆడ పెళ్లి వారి ఇంటి వద్దకు వెళ్లి పెండ్లి మాటలు జరిపారు. కన్నుల పండుగ గా జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి పెండ్లి మాటల కార్యక్రమంలో అరకులోయ ఎండపల్లి వలస తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్లు సమర్థి రఘునాథ్, శీలం అప్పలరాం, మాజీ ఆలయ, ఉత్సవ కమిటీ చైర్మన్‌లు కాపు గంటి కృష్ణారావు, కొల్లా రమేష్, దేవ భక్తుల వెంకటరావు, కమిటీ ప్రధాన కార్యదర్శి చందు పాడి, కోశాధికారి కొర్రా రామారావు, వెలగా సుబ్రహ్మణ్య గుప్తా, పాంగి మోహనరావు, అప్పు, పైడిరాజు, హరిబాబు, బొంజుబాబు, సురేష్ పాల్గొన్నారు.

## అరకులోయలో కన్నుల పండుగగా శ్రీవెంకన్న కళ్యాణం

అరకులోయ, మే 1 ప్రభాతవార్త

పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ పట్టణంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకన్న స్వామి కళ్యాణం సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున వెంకన్న స్వామి కళ్యాణం జరపడం ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది కూడా స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ నేతృత్వంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా వెంకన్న కళ్యాణ మహోత్సవాలు జరపడానికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మర ఏర్పాట్లు చేయడంతో వెంకన్న కళ్యాణోత్సవానికి అరకులోయ, అరకు సొంత బయలు, ఎండపల్లి వలస, సుంకరమెట్ట, కొత్తవలస పప్పుడు వలస, పద్మాపురం తదితర గ్రామాల నుండే కాకుండా మండలంలోని 14 పంచాయతీలకు చెందిన గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వెంకన్న స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు ప్రత్యక్షంగా తిలకించి పులకించిపోయారు. సాయంత్రం వరకు వాతావరణం అనుకూలించక ఎడతెరిపి లేకుండా వర్షం కురిసినప్పటికీ స్వామి వారి కళ్యాణం మహోత్సవ సమయానికి ఎటువంటి వర్షం లేకపోవడం, వాతావరణం పూర్తిగా మారిపోవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి కల్యాణ మహోత్సవం తిలకించడానికి తరలి వచ్చారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో దంపతులు కూర్చొని స్వయంగా కళ్యాణ మహోత్సవాలను నిర్వహిం చారు. వెంకన్న స్వామి కళ్యాణ మహోత్సవాల ప్రారంభానికి ముందు అరకులోయ శాసనసభ్యులు శెట్టి పాల్గొన స్వామి వారికి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ, ఉత్సవ కమిటీ ప్రతి నిధులు ఎమ్మెల్యే పాల్గొనను ఆహ్వానించి ఆలయ సాంప్రదాయ ప్రకారం దేవాలయంలోకి తీసుకువెళ్లి శాస్త్రోక్తకంగా పూజ కార్యక్రమాలు జరిపించారు. మహోత్సవం కమనియంగానే కాకుండా, రమణీ యంగా జరగడంతో భక్తులు ఉప్పొంగి పోయారు. కళ్యాణ మహోత్సవాల అనంతరం భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ శ్రీనివాసుని కళ్యాణం కన్నుల పండుగ జరగడంతో ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులును భక్తులు ప్రశంసలతో ముంచెత్తారు. కళ్యాణ మహో త్సవం అనంతరం ఆలయం వద్ద టపాసులు కాల్చారు. కళ్యాణ ఉత్సవానికి వచ్చిన భక్తులు బాణాసంచా వెలిగించే కార్యక్రమాన్ని స్వయంగా తిలకించి ఆనందానుభూతులకు లోనయ్యారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాన్ని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్లు సమర్థి రఘునాథ్, ఎస్. అప్పల రామ్, మాజీ చైర్మన్లు కాపు గంటి కృష్ణారావు, కొల్లా రమేష్, దేవ భక్తులు వెంకట్రావు, పాడి గణేష్ చందు, కొర్రా రామారావు, పాంగి మోహన్‌రావు, ఎల్ పైడి రాజు, కె.హరిబాబు, అప్పు, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం గుప్తా, లక్ష్మణరావు, వరద తిరుపతి, పబ్లిక్ వార్త అంటిపర్తి కొండలరావు తదితరులు పర్యవేక్షించారు. కళ్యాణ మహోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



## మజ్జిగ పంపిణి

పీఎం పాలెం, మే 1 ప్రభాతవార్త
పౌర సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో నాగోతి సింగన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పౌర సంక్షేమ సంఘ అధ్యక్షులు నాగోతి సూరిప్రకాష్ చలివేంద్ర కార్యక్రమం పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చంద్రంపల్లి హైస్కూల్ వద్ద బస్ స్టాప్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎల్.ఎన్. నాయుడు చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్, పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్, బెల్లపు పాపారావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, ఎన్.బాబ్జి, బ్రిక్స్ శ్రీనివాస్, టి.మోహన్‌రావు, కాకి నాగేశ్వరరావు, ఆశాజ్యోతి, టి.ఆషాస్వరూప్, బి.సతీష్, డా.బి.ఎన్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆసుపత్రులకు అనుమతులు తప్పని సరి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, మే1 ప్రభాతవార్త
జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, విశాఖపట్నం మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల నందు నడుపబడుచున్న ఆసుపత్రులు, క్లినిక్లు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ కేంద్రాలు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2002/2007 ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం (ఆన్లైన్) నందు రిజిస్టర్ చేసుకొనవలసిందిగా కోరడమైనదని రిజిస్ట్రేషన్‌లేని ఆసుపత్రులు, క్లినిక్లు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలు, ఫెర్టిలిటీ కేంద్రాలు మొదలైన వాటిపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2002/2007 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును. కనుక రిజిస్ట్రేషన్ లేని వారందరు వెంటనే ఆసుపత్రులు, క్లినిక్లు, ల్యాబ్‌ల వాళ్ళందరూ ఆన్లైన్‌లో హెట్‌టిటిపిఎస్:// క్లినిక్ఎలస్టాక్.ఏపి.జిఓవి.ఇన్/ స్కానింగ్ కేంద్రాలు కొరకు ఆన్‌లైన్‌లో హెటిటిపిఎస్://పిసిపిఎన్‌డిటి.ఏపి.జివోవి.ఇన్/ రిజిస్టర్ చేసుకోవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు తెలిపారు. రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులు/నర్సింగ్ హెూమ్స్ ఆన్‌లైన్‌లో ఈ నెల 10 లోగా నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులు/నర్సింగ్ హెూమ్స్ మీద చట్ట రీత్యా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2002/2007 ప్రకారం చర్య తీసుకొనబడునని ఆసుపత్రులు/నర్సింగ్ హెూమ్స్ నందు అసాంఘిక కార్యకలాపాలు గాని, మానవ అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు గాని, అనుమతులు లేకుండా జరిపిన యెడల ఆ ఆసుపత్రులను వెంటనే సీజ్ చేయబడునని తెలిపారు.

## మేడే దినోత్సవం సిపిఐ ఎఐటియుసి ఆధ్వర్యంలో సంబరాలు



చోడవరం, మే1 ప్రభాతవార్త
చోడవరం భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐటి యుసి ఆధ్వర్యంలో కళాశాల సంఘం రిక్షా కార్మిక సంఘం మోటార్ కార్మిక సంఘం ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో చోడవరం పాత బస్టాండ్ మోటర్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ వద్ద ఏఐటీ యూసీ జెండాను కామ్రేడ్ కామిరెడ్డి సత్యనారాయణ చేత ఆవిష్కరించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ కలిపి భారతదేశంలో ఉన్న కార్మిక చట్టాలను కాలరాస్తుందని కార్మిక హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని రానున్న కాలంలో బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుకన్ను రద్దు చేసే వరకు కార్మికులు ఏకతాటిపై ఉద్యమించవలసిన అవసరం ఉందని అప్పుడే మన హక్కుల్ని కాపాడు కోగలమని కేంద్రంలో బిజెపికి రాష్ట్రంలో అధికారంలోఉన్న వైసిపి గవర్నమెంట్, ప్రతి పక్షంలో ఉన్న టిడిపి పార్టీ, జనసేన పార్టీలు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని తప్పితే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రజలు శ్రేయస్సు గురించి ఆలోచన చేసే పరిస్థితి లేదని రానున్న ఎలక్షన్‌లో కేంద్రంలో ఉన్న బిజెపికి రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి జనసేనకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి ఈశ్వరరావు చొక్కా శ్రీకాంత్ రెడ్డప్పారావు కిల్లి లక్ష్మయ్య ఎడ్ల శ్రీను గోవాడ శంకర్ సీతహరిబాబు సానిబోయిన అప్పారావు నేమల నారిసింగరావు పాల్గొన్నారు.

## చోడవరంలో విజయవంతంగా జరిగిన మేడే సభ



చోడవరం, మే1, ప్రభాతవార్త
ఎఐఎఫ్‌టియు రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో రైతు కూలీ, భవన నిర్మాణ కార్మికులు, కళాసీల, పట్టణ పేదల మధ్య స్ఫూర్తి దాయకంగా జరిగిన మేడే జెండా ఆవిష్కరణలు చేశారు. ప్రపంచ కార్మిక పోరాట దీక్షా దినం 138 వ మే డే సందర్భంగా చోడవరం, గోవాడ, వెంకన్న పాలెం, చౌడువాడ, పాచిలివానిపాలెం, వీరవల్లి అగ్రహారం గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు, కళాసీలు, పట్టణ పేదలు, రైతుకూలీలతో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా జరిగాయి. భారీ వర్షంలో సైతం కార్మికులు, రైతులు పాల్గొని మేడే అమరవీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం చోడవరంలోని బానయ్య కోనేరు వీధిలో సభ జరిగింది. ఎఐఎఫ్‌టియు నాయకులు లిఅయితిరెడ్డి అప్పలనాయుడు సభకు అధ్యక్షత వహించగా, జన సాహితి సభ్యులు ఏ రవిశంకర్ మాట్లాడుతూ, ప్రపంచ కార్మిక పోరాట దీక్షా దినం మే డే చారిత్రాత్మకమైన రోజు అని, కార్మికుల పోరాటాలతోనే తమ హక్కులు సాధించుకున్నారని మేడే ప్రాధాన్యతను వివరించారు. కష్టజీవుల శ్రమతోనే ప్రపంచంలో ఏ వస్తువైనా తయారవుతుందని, తిండిగింజలు పండుతున్నాయని, కానీ ఆ శ్రమకు తగిన ఫలితం కార్మికులకు, పండిన పంటల గిట్టుబాటు ధరలు రైతులకు దక్కట్లేదన్నారు. బ్రిటిష్ కాలం నుండి కార్మికుల పోరాట సాధించుకున్న చట్టాలను, హక్కులను, కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం వలన జరిగే నష్టాన్ని తెలియజేశారు. పాలకుల విధానాలు దేశ సంపదలను కార్పొరేట్లకు దోచి పెడుతూ, సామాన్యులపై, పేద ప్రజలపై పన్నుల భారాలను వేస్తూ అసమానతలను తీవ్రం చేస్తున్నాయన్నారు. ఓపి డియర్ నాయకులు కే.గౌరీ శంకర్ మాట్లాడుతూ దేశంలో నూటికి 95% కార్మికులు ఎటువంటి హక్కులు లేకుండానే దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారని, తమ హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాడటమే మేడే ఇస్తున్న సందేశం అన్నారు. ఇంకా ఈ సభలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ.లక్ష్మీ కుమారి, రైతు కూలీ సంఘం సభ్యులు పైలా రమేష్, పిడిఎస్ఓ జిల్లా నాయకులు ఎస్.రుద్రి సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి చౌడువాడ రైతు కూలీ సంఘం, కార్మిక సంఘాల నాయకులు కొమార అప్పలకొండ, కెంబూరి కల్పన, కొట్యాడ వెంకటలక్ష్మి, పిల్లల రవణమ్మ, ఒమ్మి గణేష్, గడ్డం దశరథ్ తదితరులు నాయకత్వం వహించారు. భవనిర్మాణ కార్మికులు, టైల్స్ కళాసిలు, రైతు కూలీలు జెండా ఆవిష్కరణలలో పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు




యలమంచిలి, మే 1 ప్రభాతవార్త
యలమంచిలి పట్టణంలో సోమవారం సన్యాసమ్మ చెరువు వద్ద గల ఆంజనేయ స్వామి తాపీమేస్త్రి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జెండాను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు ఆవిష్కరించారు. మేడే వేడుకలు సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాపాడుకోవడానికి పోరాటాలే తప్ప మరే మార్గం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై.నూకరాజు సిహెచ్ వెంకటరమణ జి.రమణ డి.మహేష్ వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 91వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్



యలమంచిలి, మే1 ప్రభాతవార్త
యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 91వ రోజు చేరుకుంది. యలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి టిడిపి ఎన్ఆర్ఐ మహిళా విభాగం వారి ఆర్థిక సహాయంతో ప్రగడ నాగేశ్వరరావు కృషితో మాజీ పార్లమెంట్ సభ్యులు సూచనలతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని కార్యకర్తలు తెలియజేశారు. సోమవారం అన్న క్యాంటీన్ జిల్లా టిడిపి అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వర్ రావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీపార్లమెంట్ సభ్యుల పప్పల చలపతిరావు యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ తొలగించారు. ఐదు రూపాయలకే తిన్నంత భోజనం పెట్టడం ఎంతో అదృష్టమని అలాంటి పథకాన్ని కూడా ఆపివేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దగ్గుతుందని అన్నారు. పేదవాడి ఆకలిని కూడా జీర్ణించుకోలేని వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పండుగకు అందరూ సహకరించాలి : సీఐ నారాయణరావు



ఎస్.రాయవరం, మే 1, ప్రభాతవార్త
ఈ నెల 9న రేవుపోలవరం గ్రామంలో జరిగే బంగారమ్మ తల్లి పండుగ సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పండుగను ఒక స్నేహపూరిత వాతావరణంలో జరిగేలా గ్రామస్తులు సహకరించాలని స్థానిక సీఐ నారాయణరావు కోరారు. జాతర సందర్బంగా ఎటువంటి గొడవలు, కొట్లాటలు లేకుండా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రతీ ఒక్కరు సహకరించాలని, ఈ జాతరను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి రాజకీయ దురుద్దేశ్యాలు లేకుండా గ్రామస్తులు అందరూ సహృదయ వాతావరణంలో పండుగ జరుపుకోవాలని తెలిపారు. ఎవరైనా గొడవలు సృష్టించాలనుకున్నా, మితిమీరి ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగను జరుపుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి, ప్రాంతాల నుండి అనేకమంది వస్తుంటారని, ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, గ్రామంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ శ్యామ్ కుమార్, ఎంపిడివో శ్రీరామ చంద్రమూర్తి, ఎస్.ఐ ప్రసాద రావు, గ్రామ సర్పంచ్ మల్లె లోవరాజు, ఎంపిటిసి చోడిపల్లి అప్పలరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, పలు రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగనాసుర రక్తచరిత్ర ర్యాలీ సమావేశం



యలమంచిలి, మే1 ప్రభాతవార్త
యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగనాసుర రక్తచరిత్ర ర్యాలీ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలను వేడుకుంటే అవకాశం ఇచ్చినందుకు అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని నాశనం చేశారని కోడి కత్తి వ్యవహారంలో చంద్రబాబు నాయుడు చేయించాడని ప్రజలను నమ్మబలికి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి అంటూ ఏమీ లేకుండా పోయిందని, మద్యాన్ని నిషేధిస్తానంటూ మద్యం ధరలు అమాంతంగా పెంచేశారని అన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తిరిగి ప్రజలే ఎన్నుకుంటారని ప్రజలు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అందులో భాగంగానే యలమంచిలి పట్టణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టినప్పటి నుండి ప్రతిపక్షాల మీదే తన ఆక్రోసం వెళ్లగొక్కుతున్నారు. తప్ప రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి దశలో తీసుకెళ్లాలో ఒక్కసారి కూడా ఆలోచించలేదని అన్నారు. అక్రమ సంపాదనలో ప్రపంచంలోనే జగన్మోహన్ రెడ్డికి తిరుగులేదని అన్నారు. తన తండ్రి మరణాన్ని వాడుకుని ఓదార్పు అనే పేరుతో 2014 ఎన్నికల ముందు రాజకీయంగా అధికారం ప్రయత్నించారని 2019 ఎన్నికలు వచ్చేసరికి సొంత బాబాయిని హత మార్చి మరి తన సంకల్ప యాత్రకు నాంది పలికి రాజకీయాలలో ఉన్న నేర్పును మరోసారి బయట పెట్టారని తన స్వార్ధ ప్రయోజనాల కోసం కుటుంబాన్ని సైతం బలి చేస్తాడని వివేకానంద రెడ్డి కేసులో నిందితులే దీనికి ఉదాహరణమని అన్నారు. సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పప్పలు చలపతిరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రజలు ఐదు సంవత్సరాలు అవకాశం ఇచ్చారని కానీ అదే ప్రజలు తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకునేందుకు ఉత్సాహం చూపించటం లేదని కారణం ఈ ఐదు సంవత్సరాలలో ఎక్కడ అభివృద్ధి అనేది లేదని రోడ్లు వేసిన కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించడం లేదని ఉద్యోగస్తులకు నరం ఒకటో తారీఖున జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో పంచాయతీలన్నీ బస్టుపరిచారని కనీసం బ్లీచింగ్ కొనలేని పరిస్థితుల్లో ఉన్నాయని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల శివన్నారాయణ సెక్రటరీ ఆడారి రమణబాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కొట్టారు. సాంబశివరావు, కాస్త ఇన్‌చార్జ్ ఆడారి ఆదిమూర్తి, ఎంద్ర అప్పల నాయుడు మామిడి శివ అప్పారావు వద్దకు రమణ దెబ్బపాలెం ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు మాజీ ఎంపీటీసీ లాలం రాజు యూనిట్ ఇన్‌చార్జిలో భీశెట్టి చిన్నారావు లాలం సురేష్ ఐటిడిపి ఇన్‌చార్జ్ వెయ్యల రామకృష్ణ సీనియర్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యలమంచిలి పట్టణ ఎస్సై పాపి నాయుడు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వర్ రావు రాంబిల్లి ఎస్ఐ తమ సిబ్బందితో పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.

## ఏపీ సీఎం కప్ హాకీ టోర్నమెంట్‌కు ఆరుగురి క్రీడాకారుల ఎంపిక



యలమంచిలి, మే1 ప్రభాతవార్త
నేటి నుండి ఐదు రోజులపాటు తిరుపతిలో జరిగిన ఏపీ సీఎం కప్ హాకీ టోర్నమెంట్‌కు సమైక్య విశాఖ జిల్లా టీంకు యలమంచిలి హాకీ క్రీడాకారులు ఆరుగురు ఎంపికైన సందర్భంగా వారికి యలమంచిలి హాకీ అసోసియేషన్ సెక్రెటరీ నరేష్ తెలియజేశారు. ఎంపికైన వారిలో లొట్ల మేరీ లొట్ల కృష్ణసాయి సంధ్య శిరీష కుసుమ మహేశ్వరి ఎంపికైనట్లు యలమంచిలి అసోసియేషన్ సెక్రటరీ కొట్టారు నరేష్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు యలమంచిలి హాకీ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులు పట్టివేత



మాధవధార, మే 1 ప్రభాతవార్త
గత రెండు రోజులుగా కంచరపాలెం మెట్టు, బుర్మా జంక్షన్, టీసీపాలెం ఎన్ఎస్‌టిఎల్ ఏరియాలలో త్రాగి వాహనాలు నడుపుతున్న 25 మందిని ప్రత్యేక డ్రైవ్ ద్వారా కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు పట్టుకొని వారి వాహ నాలు సీజ్ చెసి వారిపై కేసులు నమోదు చేశారు. వారిని ఈరోజు విశాఖపట్నం 3వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గణపతిరావు ముందు హాజరు పరచగా వారికి రూ.51వేలు జరిమానాగా విధించడం జరిగినది. ప్రత్యేక తనిఖీలు ప్రతిరోజూ వేరు వేరు ప్రదేశాలలో, వేరువేరు సమయాలలో జరుగుతుందని త్రాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని సీఐ చెప్పారు.

## ఘనంగా మేడే వేడుకలు... వాడవాడలో ఎగిరిన ఎర్రెర్రని జెండా



వి.ఆర్.పురం, మే 1, ప్రభాతవార్త
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను ఆదివారం కార్మిక, కర్షకులు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వి.ఆర్.పురం మండలంలోని గ్రామ గ్రామాన సిపిఎం, సిఐటియు వాటి అనుభంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమర వీరుల స్మారక స్థూపాలపై ఎర్రెర్రని జెండాలను ఎగురవేశారు. చికాగో అమర వీరుల త్యాగాలను నెమరవేసు కొని, అమర వీరులకు లాల్ సలాంలు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు మాట్లాడారు. చికాగో అమర వీరుల రక్త తర్పణం, వారి ప్రాణత్యాగ ఫలితమే నేడు 8గం.ల పనిదినాలని నేతలు పునరుద్ఘాటించారు. చికాకో అమర వీరులకు కార్మిక, కర్షకలోకం ఎంతో ఋణపడి ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధేయంగా తుదిశ్వాస వరకు పోరాడి ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్ఫూర్తిగా తీసుకొని, ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సత్యనారాయణ, చిన్నబాబులు పిలుపు నిచ్చారు.

**స్మారక స్థూపాలపై ఎగిరిన ఎర్రెర్రని జండాలు....**

మండలంలోని వివిధ ప్రాంతాల్లో గల అమర వీరుల స్మారక స్థూపాలపై ఎర్రెర్రని జండాలు రెపరెపలాడాయి. జీడిగుప్ప జంక్షన్ రోడ్‌లోని అమర వీరుల భారీ స్థూపం వద్ద సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనం (సిపిఎం కార్యాలయం) వద్ద సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, పోచవరం జంక్షన్ వద్ద సిఐటియు జిల్లా నాయకురాలు సుజాత, ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకురాలు సున్నం రంగమ్మలు ఎర్ర జండాలను ఎగురవేశారు. ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, పొడిఎం శ్రీరామూర్తి, నాళ్ళవరం ప్రకాష్ రావు, కుంజా కన్నయ్య, సోడి మల్లయ్య, వీర్ల నాగేశ్వరావు, పులి సంతోష్ కుమార్, గూటాల శ్రీనివాస్ రావు, గుండిపుడి లక్ష్మణ్ రావు, ముసలి సత్యనారాయణ, మాజీ కో. అప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం తదితర నాయకులు, కార్యాకర్తలు, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సృష్టిలో చదువుకు మించిన స్థిర సంపద మరొక్కటి లేదు

### ఎఎస్‌డిఎస్ డైరెక్టర్ వి.గాంధీబాబు



వి.ఆర్.పురం, మే 1, ప్రభాతవార్త
చదువుకు మించిన స్థిర సంపద ఈ సృష్టిలో మరొక్కటి లేదని, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు, ఎఎస్ డిఎస్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రం రేఖపల్లిలోని ఎఎస్‌డిఎస్ స్వచ్ఛంధ సంస్థ కార్యాలయంలో, ఎఎస్‌డిఎస్, సేవాపథం సంస్థల ఆధ్వర్యంలో గాంధీబాబు అధ్యక్షతన ఉన్నత చదువులు, విద్యార్థుల భవిషత్, ఉన్నత చదువుల మార్గాలు, వాటి ఫలితాలు అనే అం శంపై సదస్సు జరిగింది. సదస్సులో మండల పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొ న్నారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు రాజు, జ్ఞాపికలు శిక్షణ ఇచ్చారు. వారికి ఉన్నత చదువులపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఎఎస్‌డిఎస్ డైరెక్టర్ గాంధీబాబు, సేవాపథం సంస్థ డైరెక్టర్ శివలు మాట్లాడారు. విద్యార్థుల కొరకు మున్ముందు మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించి, వారికి బంగారు భవిషత్ కల్పించేందుకు కృషిచేస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో పెంటయ్య, నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 2022-2023 విద్యా సంవత్సరంలో డైట్ బిల్లులు మంజూరు నిర్లక్ష్యం తగదు

### హాస్టల్లను నడిపేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డెన్లు

గూడెంకొత్తవీధి, మే1 ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో 2022 జూలై నుండి ఈ సంవత్సరం ఏప్రిల్ నెల వరకు హాస్టల్ నిర్వాహకులకు డైట్ బిల్లులు మంజూరు కాకపోవటంతో వార్డెన్లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. సుమారు పది నెలలు డైట్ బిల్లులు ఇవ్వకపోవడంతో వార్డెన్లు అప్పులు చేసి ఆశ్రమ హాస్టల్ల నిర్వహణ చేయటం జరుగుతుంది. బిల్లులు చెల్లించకపోవడంతో కొన్ని ఆశ్రమ పాఠశాలలకు గ్యాస్ డీలర్లు గ్యాస్ పంపిణీ నిలుపుదల చేశారు. వార్డెన్లు కట్టెలు కోని వంట చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మెనూ ప్రకారం విద్యార్థులకు కోడి మాంసం అందించేందుకు కోడి మాంసం దుకాణదారులకు అప్పులు చేసి నెలకు వేలాది రూపాయలు చెల్లించాల్సి ఉందని వార్డెన్లు వాపోయారు. కొంతమంది వార్డెన్లు కిరాణా, కూరగాయలు, మాంసం దుకాణదారులకు లక్షల్లో అప్పు ఉన్నట్టు విశ్వాసనీయ సమాచారం. ప్రభుత్వం స్పందించి బిల్లులు మంజూరు చేస్తే అప్పులు చెల్లించే అవకాశం ఉంటుందని ఆశ్రమ నిర్వాహకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆశ్రమ నిర్వాహకుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి 2022- 23 విద్యా సంవత్సరానికి గాను డైట్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి 8వ ఆలయ వార్షికోత్సవం



చింతపల్లి, మే1, ప్రభాతవార్త
మండలం కేంద్రంలో ఉన్న ముత్యాలమ్మవారి ఆలయ వార్షికోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించారు. సోమవారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పసుపులేటి బాలరాజు దంపతులు, సోదరులు ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి ఉదయం నుంచి హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెట్టబంగళా, రామాలయం వీధి, సాయి నగర్, పెద్ద పైపు వీధికి, నెయ్యిల వీధికి చెందిన పెద్దలు, మహిళలు ముత్యాలమ్మ తల్లికి సారె సమర్పించారు. మధ్యాహ్నం కార్యక్రమంలో అన్న సమాదారన్ని కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ నూర్ సాహెబ్, వర్తక సంఘం నాయకులు, బెతాలుడు రమేష్, ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఘనంగా మే డే పతాకావిష్కరణలు



కూనవరం, మే 1, ప్రభాతవార్త
కూనవరం మండలంలో ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నందు వివిధ కూడల్ల నందు మండలంలోని వివిధ గ్రామాల నందు పతాకావిష్కరణలు జరిగాయి. ఈ పతాకావిష్కరణలో మండల నాయకులు మేకల నాగేశ్వరరావు, కొమరం పెంటయ్య, ఆవుల ఉపేంద్ర, తదితరులు పతాకావిష్కరణలు చేశారు. అలాగే సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నందు కొండ్రాజుపేట గ్రామంలో మండల కార్యదర్శి గుజ్జా మోహనరావు, కన్నారావు, తదితరులు పతాకావిష్కరణలు చేశారు. అలాగే టేకులబోరు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో పతాకావిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కిచ్చుల కల్పన తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్ట్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం



నర్సీపట్నం, మే 1, ప్రభాతవార్త
అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి అధ్వర్యంలో నర్సీపట్నం మినీ స్టేడియంలో పిడి దేవి నిర్వహిస్తున్న వెయిట్ లిఫ్ట్ సమ్మర్ క్యాంపు సోమవారం నుండి ప్రారంభమైంది. ఈ క్యాంపును వెలగా నారాయణరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుండి 8గం.ల వరకు, సాయంత్రం 4గం. ల నుండి 7గం.ల వరకు శిక్షణ ఉంటుందని పిడి దేవి తెలిపారు. ప్రతి సంవత్సరం ఇచ్చే డైట్ గుడ్లు, రొట్టె పండ్లు వంటివి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా మేడే వేడుకలు



నర్సీపట్నం, మే 1, ప్రభాతవార్త
మేడేను పురస్కరించుకొని నర్సీపట్నం ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డిఎల్ రాజు అధ్యక్షతన మేడే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేడేను ఎందుకు జరుపుకుంటున్నామనే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి డిపో సీనియర్ నాయకులు, ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సహాయ కార్యదర్శి వై. రామంజెండా ఎగురవేశారు. విశిష్ట అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎలివి. రమణ హాజరై మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలో తొక్కే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎల్ఐసి యూనియన్ నాయకులు పడాల్ మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ బి.శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం మేడే సందర్భంగా వేరే అసోసియేషన్ నుండి నలుగురు సభ్యులు ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు.

## దేవాదాయశాఖలో 41వేల ఎకరాల భూముల మాయం : మాజీ మంత్రి అయ్యన్న



నర్సీపట్నం, మే 1, ప్రభాతవార్త
రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయశాఖలో 41 వేల ఎకరాల భూముల మాయం కావడం ఏంటిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. రెండేళ్ల క్రితం వరకూ రాష్ట్రంలో అన్ని దేవాలయాలకు కలిపి 4,21,941 ఎకరాల భూమి ఉందని లెక్కల్లో చూపించేవారని, ఆ శాఖ రికార్డుల్లో కూడా ఇదే లెక్క చూపించేవారు. 41,340 ఎకరాలు తగ్గిపోయాయని రెండు వారాల క్రితం దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించడం ఏంటన్నారు. మొన్నటి వరకూ రికార్డుల్లో ఉన్న భూమి ఎలా తగ్గిందో ఎవ్వరికీ అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో చాలా మంది స్వామీజీలు ఉన్నారని, ఇంత ఆక్రమణ జరుగుతున్నా ప్రజల్ని ఎందుకు చైతన్యం చేయడం లేదన్నారు. మనలాంటి వాళ్లకి ఆపద వస్తే దేవుడుకి చెప్పుకుంటామని, అలాంటిది దేవుడు భూములకే ఆపద వస్తే పరిస్థితి ఏంటిన్నారు. దీనిపై మొక్కుబడిగా విచారణ జరపకుండా, న్యాయపరమైన విచారణ జరిపించి, ఆక్రమణదారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మ్యూటేషన్ల ప్రక్రియ జాప్యం చేయకండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు మే1,ప్రభాతవార్త
మ్యుటేషన్ల ప్రక్రియ జాప్యం చేయకుండా ఈనెల 3వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం తరువాత మ్యూటేషన్లు పెండింగ్ ఉంటే ఉపేక్షించనని హెచ్చరించారు. సోమవారం 22 మండలాల రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీసర్వే, మ్యుటేషన్లు, పివిటిజి ఓటర్ల నమోదు, ఫారం 6 సేకరణ, ఎస్సైన్మెంట్ భూముల నివేదికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పౌరలకు సత్వర సేవలందించాలని ఆదేశించారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు, భూముల మ్యుటేషన్ల ప్రక్రి య వేగంగా పూర్తి చేయాలని సూచించారు. రీ సర్వే లక్ష్యాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయా లని చెప్పారు. వెక్టరైజేషన్ ఏ మేరకు పూర్తి చేసారో విఆర్‌ఓలు, సర్వేయర్లతో తహశీల్దార్లు సమీక్షించాలని స్పష్టం చేశారు. విఆర్‌ఓలు రీ సర్వే డేటా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. డిజి టల్ అసిస్టెంట్లు, విఆర్ ఓలు పనితీరు మెరుగుపడాలన్నారు. ఉదాసీనంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రీసర్వే, మ్యుటేషన్ల ప్రక్రియలో నాణ్యతలు పాటించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లు ప్రతీ రోజు తహశీల్దారుతో సమావేశ మవ్వాలన్నారు. ఎస్సైన్మెంటు భూముల సేకరణ నివేదికలను స్థానిక శాసన సభ్యులకు అందజేసి వివరించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు, రంపచోడవరం ఐటిడిఏ పి.ఓలు వి.అభిషేక్, సూరజ్ గనోరే, డిఆర్ఓ పి.అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, సర్వే ఇన్స్పెక్టర్ ఎస్.నాగేశ్వరరావు, 22 మండలాల తహశీల్దారులు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకన్న కళ్యాణోత్సవం



మాడుగుల, మే 1, ప్రభాతవార్త
మాడుగుల వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. గత నెల 30న స్వామివారి కల్యాణోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 6వ తేదీతో ఈ ఉత్సవాలు ముగిస్తాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులు సహకారంతో స్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం ధ్వజారోహణం ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు రాత్రి పాలకుర్తి సురేష్ కుమార్ దంపతులతో పాటు సుమారు 15 మంది దంపతులచే స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈనెల రెండో తేదీన తిరువీది ఉత్సవము ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రధాన అర్చకులు అరవెల్లి రఘునాథ చార్యులు ఆధ్వర్యంలో నున్న శ్రీనివాస చార్యులు బృందం పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



**సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2023 ఈస్ట్‌కోస్ట్ రైల్వే వుమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ ప్రెసిడెంట్ పారిజాత సత్పతి (విశాఖపట్నం - ప్రభాతవార్త)**

## వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం



టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

**నెల్లిమర్ల, మే 1 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి,నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సిఎం జగన్మోహనరెడ్డి పది తలల బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. మద్య నిషేదం గాలికొదిలేశారని, దానితో పాటు కల్తీ మద్యం, నాసిరకం మద్యం అమ్మకం చేసి మందుబాబుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, నిత్యావసర ధరలు, పెట్రోలు, డీజిల్, ఆర్‌టిసి, విద్యుత్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షేమంలేని పాలన సాగుతోందన్నారు. భోగాపురంలో గత ప్రభుత్వ హయాంలో సిఎం చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసినా గత నాలుగేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా తిరిగి అదే ప్రాంతంలో శంకుస్థాపనకు సిఎం వస్తుండడం హాస్యాస్పదంగా ఉందని బంగార్రాజు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాదరావు,భోగాపురం, పూసపాటిరేగ మండల కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు,రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజపన్న, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి చీకటి సుహాసిని, మహిళావిభాగం జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్, పసుపులేటి గోపి, ఇజ్జురోతు ఈశ్వరరావు,రెడ్డి వేణు,మహిళా విభాగం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కోట్ల సునీత,గురాన చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి నిరంతర స్ఫూర్తి మేడే



**సాలూరు, మే 1 ప్రభాతవార్త :** సాలూరు అర్బన్ ఐసిడిఎస్ కార్యక్రమంలో దగ్గర మేడే సందర్భంగా సోమవారం ఉదయం అంగన్వాడీ అధ్యక్షురాలు బలగ రాధ చేతులు మీదుగా సిఐటియు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ మేడే అంటే ఎంతో మంది పోరాటం చేసి చిందించే రక్తం తో సాదించుకున్నదని వారి శ్రమ ఫలితాన్ని మేడే జరు పుకుంటున్నమని స్పష్టం చేసారు. రాధ మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన జీఓ ప్రకారం కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఫీ.ఎఫ్, ఫెన్షన్, గ్రాడ్యుయేట్ అలాగే జీతాలు సకాలంలో చెల్లించాలన్నారు.యాప్ ల భారాన్ని తగ్గించాలని, రాజకీయ వేధింపులు,అధికారుల వత్తిడిల నుండి అంగన్వాడీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సెక్టార్ లీడర్లు వరలక్ష్మి, శ్యామల,విజయ, సత్యసూర్యకళ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థిలో క్రీడాకారుడు ఉన్నాడు



### – ఎమ్మెల్సీ రఘురాజు

**శృంగవరపుకోట, మే 1 ప్రభాతవార్త :** ప్రతీ విద్యార్థిలో క్రీడాకారుడు ఉన్నాడని చదువు తోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.సోమవారం మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన షటిల్ బాడ్మింటన్ వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు.ప్రతీ విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని తెలిపారు.ఈశిక్షణా శిబిరంలో ప్రతీ ఒక్కరూ తమ ప్రతిభను కనబరచాలని ఆయన తెలిపారు. ఈశిక్షణా శిబిరం మే1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయన్నారు. శిబిరంలో మొత్తం 70 మంది క్రీడాకారులు, బాలురు, బాలికలు పాల్గొంటారని తెలిపారు. దాతల సహాయంతో శిబిరం కొనసాగుతోందని ప్రతీరోజు ఉదయం క్రీడాకారులకు పాలు, గుడ్లు, దుస్తులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో గెలుపొందిన క్రీడాకారులకు 15వేల రూపాయల విలువ గల షీల్డ్‌ను అందజేస్తామని తెలిపారు. శిక్షణా శిబిరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో జరగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్‌ఎంపీపీ ఇందుకూరి సుధారాజు,ఎంపిటిసి కనకమహలక్ష్మీ,స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక ఉద్యోగ హక్కులకై ఉద్యమిద్దాం



**కురుపాం, మే 1 (ప్రభాతవార్త) :** కార్మిక కర్షక ఉద్యోగుల ఐక్య పోరాటాలు నడపాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న అన్నారు. సోమవారం మేడే సందర్భంగా కురుపాం సిపిఐ పార్టీ కార్యాలయం ముందు కార్యకర్తల సందడి మధ్య పార్టీ కార్యవర్గ సభ్యులు లింగరాజు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తోటజీవన్న మాట్లాడుతూ 1886 సంవత్సరంలో ఎనిమిది గంటల పని దినాల కోసం మే నెలలో చికాగో నగరంలో కార్మిక పోరాటం పెద్ద ఎత్తున జరిగి ప్రసిద్ధికి ఎక్కిందని ఇలాంటి పోరాటాల ఫలితంగా ఈరోజు ఎనిమిది గంటల పని రోజులతో పాటు ఇతర హక్కులను సాధించుకునే పరిస్థితి ఉందన్నారు. హక్కులను ఈరోజు కేంద్ర రాష్ట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం రాబోయే రోజుల్లో ఎంతైనా ఉందన్నారు. తరతరాలుగా వచ్చిన కార్మికుల చట్టాలు ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా ఇష్టాను సారంగా చట్టాలు తెచ్చి కార్మికుల పొట్టలు కొట్టే పరిస్థితి ఉందన్నారు. వేధింపులు ఆపాలని, ఈ సమస్యల పైన రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, మోహనరావు, సింగన్న, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రామిక దినోత్సవ వేడుకలు



**మక్కువ, మే1 ప్రభాతవార్త :** అంతర్జాతీయ శ్రామిక పోరాట దీక్ష దినం మేడే వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు మూలవలస, దుగ్గేరు, పెద్దఊటగెడ్డ గ్రామాలలో ఆయా గ్రామాల పెద్దలు వరుసగా పీడిక అప్పారావు, కొర్ర గంగులు, బలియార్ సింగ్ తౌడు జెండాను ఆవిష్కరించారు. అనంతరం మేడే స్ఫూర్తిని స్వీకరించి కార్మిక కర్షక ఐక్యతతో పోరాడాలని ఆదివాసీల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## నరవలో ఘనంగా మేడే వేడుకలు



**గంట్యాడ, మే 1 ప్రభాతవార్త :** గంట్యాడ మండలం నరవ గ్రామంలో సోమవారము సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కాళ్ల కృష్ణ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మేడే విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన బాధ్యత అందరికీ ఉందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు ప్రభుత్వాలు హరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పోరాటాలు వర్ధిల్లాలి అనే నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. చికాగోలో జరిగిన ఉద్యమ పోరాట ఫలితంగానే రోజులో ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆది నారాయణ బి.నరసయ్య బుగత శ్రీను, ఎన్.బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

### మోడీ తెచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయకపోతే

## మరో చికాగో పోరాటం తప్పదు

### మేడే వేడుకల్లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరిక




**విజయనగరం, మే1 (ప్రభాత వార్త) :** మోడీ తెచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయకపోతే మరో చికాగో పోరాటం తప్పదని మేడే వేడుకల్లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు. సిపిఐ, ఏఐటీయూసీ విజయనగరం జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో స్థానిక మర్ఫ్ని నగర్ ( బుచ్చెన్న కోనేరు) శాఖలో 3 చోట్ల, బలిజివీధి శాఖలో 2 చోట్ల, శాంతినగర్ శాఖలో 1 చోట, విజయనగరం కాల్ గ్యాస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్.వి.ఆర్,గ్యాస్ ఏజెన్సీ దగ్గర 1 చోట, విజయనగరం పి.డబ్ల్యు మార్కెట్ ఎంప్లాయిస్ అండ్ ముఠా వర్కర్స్ యూనియన్ శాఖలో 5 చోట్ల, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లో ఫ్లోర్ మిల్లు దగ్గర పార్టీ జిల్లా కార్యాలయం మేడ మీద, మహారాజా, ఘోషా ఆసుపత్రిల దగ్గర మొత్తం 16 చోట్ల సోమవారం 137వ మేడే దినోత్సవ వేడుకలు సిపిఐ, ఏఐటీయూసీ జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీలో 137వ మేడే వర్ధిల్లాలని, ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, 8 గంటల పని గంటల హక్కుని రక్షించుకుంటామని, కార్మికులను యజమానులు దగ్గర బానిసలుగా చేయడానికి మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కొడ్లను రద్దు చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను ప్రైవేటీకరణ ఆపాలని నినాదాలు చేశారు. అనంతరం బుగత అశోక్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సంపద సృష్టికర్తలు కార్మికులకు, దేశప్రజలికి అన్నం పెడుతున్న కర్షకులకి 137వ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవంగా మేడేను 137 ఏళ్లుగా శ్రామికజన సంఘీభావ చిహ్నంగా, కార్మిక పర్వదినంగా మేడేను జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుగత పావని, పార్టీ శాఖా కార్యదర్శులు, యూనియన్ నాయకులు పి.మనోహర్, కె.సూర్యనారాయణ, ఎన్.పాపునాయుడు, ఎం.చిన్న, పి.శ్రీను, సి.హెచ్.శ్రీను, డి.కృష్ణ, దేవుడు, మురళి, సురేష్, అప్పురుబోతు జగన్నాధం, చిల్లా చిట్టిబాబు, పొందూరు అప్పలరాజు, పొందూరు రాంబాబు, ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు బూర వాసు, వడ్డాది కొండలరావు, కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ పశు వైద్యాధికారిగా గణపతిరావు



**గరుగుబిల్లి, మే 1 ప్రభాతవార్త :** గరుగుబిల్లి కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న డాక్టర్ బి.గణపతిరావు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పశుసంవర్ధక శాఖ అధికారిగా ఎంపిక కావడంతోరాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ మేరకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎస్.ఎస్.కే. ఫౌండేషన్ వారు పశు వైద్యాధికారులకు రాష్ట్రస్థాయి అవార్డులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గణపతిరావుకు ప్రశంసపత్రంతో పాటు జ్ఞాపికను గోల్డ్ మెడల్‌ను పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ అప్పలరాజు చేతుల మీదుగా అందజేశారు. గత 30 సంవత్సరాల నుంచి పశుసంవర్తికశాఖలో నిర్వహించిన సేవలకుగాను గణపతిరావుకు అవార్డు దక్కింది. అదేవిధంగా గతంలో పశుసంవర్ధక శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా స్థాయిలో ఉన్నతాధికారుల నుంచి అవార్డులను అందుకున్నారు. గణపతిరావుకు రాష్ట్రస్థాయి ఉత్తమఅవార్డురావడంపట్ల ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.సురేష్ కుమార్ తోపాటు సిబ్బంది మంత్రబుద్ధి శ్రీరాములు నాయుడు, ఎ.వెంకటి, దత్తి క్రాంతి, చింతల మురళి, హర్షం వ్యక్తం చేశారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**గజపతినగరం, మే 1 ప్రభాతవార్త :** గజపతినగరంలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు ఆధ్వర్యంలో గజపతినగరం ,పురిటిపెంట పంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మాజీ నాయకులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎనిమిది గంటల పని దినం కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాల ఫలితమే కార్మికులకు హక్కులు సాధించుకోగలిగామన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కలను హరించి వేస్తుందన్నారు. తద్వారా కార్మికులు అన్ని సౌకర్యాలు కోల్పోతున్నారన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక పక్షాన నిలబడకుండా, కార్మిక వినాశకర విధానాలను అమలు చేస్తున్నదని విమర్శించారు. కనీస వేతనాలు ఇవ్వక, రెగ్యులరైజేషన్ చేయక, చాలా ఇబ్బందులు పెడుతున్నదని ఆయన పేర్కొన్నారు. మేడే స్ఫూర్తితో దేశభక్తి యుతంగా పోరాటాలను కొనసాగించాలని, హక్కుల సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శర్మ, అప్పలరాజు, కృష్ణ, కనకరాజు, గోవిందు, యేసు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాత బొడ్డేపల్లిని అభినందించిన అవనాపు విక్రమ్



**విజయనగరం, మే 1 ప్రభాతవార్త :** 175వ సారి రక్తదానం చేసి జాతీయ స్థాయి రక్తదాన రికార్డును నెలకొల్పిన బొడ్డేపల్లి రామకృష్ణారావుని అభినందిస్తూ సైనిక సంక్షేమ శాఖ, యువజన సర్వీసు క్రీడల శాఖ, నెహ్రూ యువకేంద్రం, జిల్లా స్వచ్ఛంద సంస్థలు సమైక్యంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిధిగా శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్ గారు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అవనాపు విక్రమ్ గారు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎందరికో ప్రాణదానం చేసిన బొడ్డేపల్లి రామకృష్ణారావు 175వ సారి రక్తదానం చేసి, రికార్డును సృష్టంచడం అభినందనీయమని అన్నారు. రామకృష్ణ రక్తదాతలకే రోల్ మోడల్ అని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి శాసన మండలి సభ్యులు డాక్టర్ పెనుమత్స సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) మాట్లాడుతూ రక్తదాత బొడ్డేపల్లి రామకృష్ణారావు సమాజానికి అందిస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో జిల్లాలో వివిధ స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంవీజీఆర్ 25వ వార్షిక దినోత్సవ వేడుకలు




**విజయనగరం, మే1 (ప్రభాత వార్త) :** ఎమ్.వి.జి.ఆర్.కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎ) 25వ వార్షిక దినోత్సవ వేడుకలను మానస్ తరంగ్ పేరుతో సోమవారం ఘనంగా నిర్వహించారు. డా. పి.వి.జి.రాజు శతజయంతి (99వ జయంతి) క్షణాల్లో అడుగుపెట్టిన సందర్భంగా ఎమ్.వి.జి.ఆర్. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ రోటరీ క్లబ్ విజయనగరం, విజయనగరం రోటరీ పార్వతీదేవి అంచలియా స్వచ్ఛంద రక్త కేంద్రం సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. సాయంత్రం వేడుకలకు మాన్సాస్ చైర్మన్ పి.అశోక్‌గజపతి రాజు ముఖ్య అతిథిగా జెఎన్‌టియుజివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకట సుబ్బయ్య, ఎంవిజిఆర్ పూర్వ విద్యార్థుల అతిథి ఎస్‌విఎన్ సురేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ విద్యకు ఒక ఉద్దేశ్యం ఉందని, అది నెరవేరాలని, అది విద్యార్థుల గుణనిర్మాణానికి దోహదపడుతుందన్నారు. తన తండ్రి డా.పి.వి.జి.రాజు మాటలను స్మరించుకొని, స్వయం ఆలోచన, ఆరాధనలు మనం పనులు సక్రమంగా చేయడానికి సహాయపడతాయని చెప్పారు. ప్రొఫెసర్ కె.వెంకట సుబ్బయ్య ఉత్తర కోస్తా ఆంధ్రకు విద్యా సౌకర్యాలను అందించినందుకు మాన్సాస్ ట్రస్ట్‌ను ప్రశంసించారు. ముఖ్యఅతిథి, ప్రొఫెసర్ కె.వెంకట సుబ్బయ్య విద్యార్థులకు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులను అందజేసి భవిష్యత్ కెరీర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కెవిఎల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్స్, వివిధ డీన్లు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 02 మే 2023

## మానవత్వం లేని చోటే సమస్యలెక్కువ

### కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు





**విజయనగరంటౌన్, మే1 (ప్రభాత వార్త) :** మానవత్వం లేని చోట సమస్యలెక్కువగా ఉంటాయని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు. ఈ సమస్యలను అధిగమించాలంటే మనమంతా కలిసి కట్టుగా మానవత్వాన్ని నిలబెట్టాలన్నారు. అందుకోసం మంచి పనులు చేయాలి, మంచిని ప్రోత్సహించాలన్నారు. అటువంటి పనులు చేయడానికి అందరికీ సమయం ఉండకపోవచ్చును కానీ సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. స్వాతంత్ర్య దేశంలో ప్రతి ఒక్కరూ స్వతంత్ర భావాలతో జీవిస్తూ మానవత్వాన్ని బ్రతికించడానికే తమ తండ్రి స్వర్గీయ పీవీజీ రాజు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేలా ఈరోజు క్షత్రియ పరిషత్ పని చేయడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. సోమవారం స్వర్గీయ డాక్టర్ పీవీజీ రాజు 99వ జయంతోత్సవం సందర్భంగా క్షత్రియ పరిషత్ విజయనగరం ఆధ్వర్యంలో స్థానిక బాబామెట్టలో గల ఏటికే వెలుగు అనాధ వృద్ధ ఆశ్రమంలో మంచాలు, వస్త్రాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పాకలపాటి రఘు వర్మ పాల్గొన్నారు. ఏటికే వెలుగు అనాధ వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు ఖలీల్ బాబు మాట్లాడుతూ పీవీజీ జయంతిని ఆశ్రమంలో జరపడం అనాధలకు మనం ఇచ్చే గౌరవం, భరోసా అన్నారు. క్షత్రియ పరిషత్ సభ్యుల ఉదారతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పరిషత్ సభ్యులని, గౌరవ అతిధులని ఖలీల్ బాబు ఉచిత రీతిన సత్కరించారు. క్షత్రియ పరిషత్ కార్యదర్శి సీతారామ రాజ్ మాట్లాడుతూ పీవీజీ రాజు, శత జయంతి ఉత్సవాలు వచ్చే ఏడాది చాలా ఘనంగా చేయడానికి నుండే ప్రణాళికలు సిద్ధం చేశామని దానికి తొలి కార్యక్రమం ఈ మంచాల పంపిణి అని తెలిపారు. ఇక నుండి ప్రతీ నెల ఒక సేవ కార్యక్రమాన్ని పీవీజీ పేరుతో ఏడాది పొడుగునా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎన్.ఎస్.ఎన్.రాజు, జాయింట్ సెక్రటరి సాగి శివాజీ రాజు, యూత్ పరిషత్ కార్యదర్శి కొప్పెర్ల లక్ష్మీపతి వర్మ, మహిళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు లలిత రాజు, సుధా రాజులతో పాటు రాజేష్ వర్మ, ఐవీపీ రాజు, జి.రామరాజు, కె.ఆర్.కె.రాజు, పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాక్ విత్ కెవిఆర్ ఆరోగ్య ప్రోగ్రాం ప్రారంభం





**బొబ్బిలి, మే 1 (ప్రభాతవార్త) :** వాక్‌విత్ కేవిఆర్ ఆరోగ్య ప్రోగ్రాంను బొబ్బిలి ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం రంగరాయిపురం గ్రామం వద్ద రియల్ ఎస్టేట్స్‌యజమాని, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరమణ, మండల పార్టీ నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో వాక్‌విత్ కెవిఆర్ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సుమారు రెండువందల మంది వాకర్స్, క్రీడాకారులు హాజరయ్యారు. వీరితోపాటు డాక్టర్ కె.వి.అప్పారావు, ఏఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, కెవిఆర్‌గ్రూప్ ప్రతినిధి రామకృష్ణ(ఆర్‌కె) సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ కెవిఆర్ గ్రూప్స్ వ్యాపారమే కాదు సామాజిక సేవే లక్ష్యంగా ప్రతీ సంవత్సరం మంచి కార్యక్రమాలు చేసి యువతకు ప్రోత్సాహం అందజేస్తున్నారన్నారు.

## గరివిడిలో ఘనంగా మేడే వేడుకలు



**గరివిడి, మే 1 ప్రభాతవార్త :** కార్మికదినోత్సవ వేడుకలు సోమవారం సిటు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఫేకర్ అల్లాయిస్ పరిశ్రమ డిఎఫ్ఎస్ ప్రాంతాల్లో మేడే సందర్భంగా జెండాను సిటునేత ఎ.గౌరినాయుడు, ఆయిల్‌ఫాం వర్కర్స్ యూనియన్ నాయకులు కరణం శ్రీను, మైన్స్ నాయకుడు సన్యాసినాయుడు, వీరభద్రం, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఓ.ఎస్.ఎన్.మూర్తి, యు.ప్రకాష్, బంగార్రాజు తదితరులు ఆవిష్కరించి కార్మిక ఐక్యతి వర్ధిల్లాలి, కార్మిక దినోత్సవం జిందాబాద్ అంటూ నినదించారు. కార్మికుల పోరాటాల స్ఫూర్తితో ప్రతీ కార్మికుడు ఉద్యమించాలని, ఎందరో శ్రమజీవుల పోరాటాల ఫలితమే కార్మిక దినోత్సవ అంటూ కార్మిక నేతలు స్పష్టం చేశారు.

## అటిట్యూడ్, బీహేవియర్ మార్చుకోండి!

### ప్రజలతో మర్యాదగా వ్యవహరించండి!!

### వార్డు సచివాలయాల సెక్రటరీలకు కమిషనర్ దిశా నిర్దేశం!!!



**విజయనగరం కార్పొరేషన్, మే 1 ప్రభాతవార్త :** ఆటిట్యూడ్, బిహేవియర్ మార్చుకోవాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు అన్నారు. వార్డు సచివాలయాలకు వచ్చే ప్రజలకు సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. మీ బిహేవియర్, మీరు చేస్తున్న పనుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని వార్డు సచివాలయ సెక్రటరీలకు చురకలు అంటించారు. నగరపాలక సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం సెక్రటరీల ప్రవర్తన, నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వానికి,అధికారులకు చెడ్డపేరు వస్తుందన్నారు. తమ ప్రవర్తనలో మార్పు రాకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నగరంలో 37 మంది వార్డు సచివాలయాల సెక్రటరీలపై ఫిర్యాదులు వచ్చాయని, ఇందులో 16 మంది వెల్ఫేర్ సెక్రటరీలే ఉన్నారన్నారు. ప్రజలతో సత్సంబంధాలు లేకపోవడంతో పాటు కేవలం తమ ప్రవర్తనలో మార్పు రాకపోవడం వల్లే ఫిర్యాదులు వస్తున్నాయనే విషయాన్ని గుర్తించాలని సెక్రటరీలకు ఆయన సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, విధుల పట్ల అలసత్వం వహించడం తదితర వాటిపై ఫిర్యాదులు వస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. విఆర్‌ఒలు తప్పనిసరిగా స్పందన కార్యక్రమానికి హాజరవ్వాలని చెప్పారు. బాధ్యతల నిర్వహణలో రాజీలేని సూత్రాలు పాటించాలని చెప్పారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి వరకు 500 గ్రీవెన్స్‌లు వచ్చాయని ఇందులో 146 పబ్లిక్ హెల్త్, 137 టౌన్ ప్లానింగ్, 49 వాటర్‌వర్క్స్, వీధిదీపాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ప్రతీరోజూ ఉదయం 10 గంటలకు విధులకు హాజరు కావాలని సెక్రటరీలకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, ఈఈ కె.శ్రీనివాసరావు, డీఈ ఎస్.అప్పారావు, అసిస్టెంట్ సిటీప్లానర్ సి.హెచ్.మధుసూధనరావు, టీపీఆర్ఒ సింహాచలం, సీనియర్ అసిస్టెంట్ ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

### – సిఐటియు నాయకులు సూర్యనారాయణ పిలుపు



**వంగర, మే 1 ప్రభాతవార్త :**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు స్థానిక మండల కేంద్రంలో సిఐ టియు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం జిల్లా సిఐటియు సీనియర్ నాయకులు తమ్మి నేని సూర్యనారాయణ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులు తరతరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై కేంద్రంలో గల బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుందని ఈ దాడిని తిప్పుకొట్టేందుకు మే డే స్ఫూర్తితో కార్మిక, కర్షక వర్గమంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వల్ల భారతదేశ ప్రజానీకానికి తీవ్రమైన హాని జరుగుతుందన్నారు. దేశంలో 639 వ స్థానంలో ఉన్న ఆదానిని ఒకటి, రెండు స్థానాలను తీసుకురావడమే నిదర్శనమన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 40 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా విభజించడం అన్యాయం అన్నారు. ఇలాంటి అన్యాయాలను ఎదిరించేందుకు కార్మికులు కర్షకులు ఉద్యోగులు ప్రజల పక్షాన పోరాడేందుకు సిఐ టియు అండగా ఉంటుందని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు మజ్జి గణపతి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తు వులు ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.రాంబాబు, సిఐటియు నాయకులు విశ్వనాథం త్రినాధరావు రూపవతి, కుమారి మరియమ్మ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## జీడి మామిడికి మద్దతు ధర కల్పించాలి

### – జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ అడ్డాకులు చిన్నారావు

**గుమ్మలక్ష్మీపురం, మే 1 (ప్రభాతవార్త) :**

పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరిజన జీడి రైతులు విరివిగా పండిస్తున్న జీడి మామిడి పంటకు మద్దతు ధర కల్పిం చేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మన్యం జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ అడ్డాకుల చిన్నారావు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత సీజన్లో గిరిజన రైతులు సేకరిస్తున్న జీడిపిక్కలకు కిలోకి 110 రూపాయలు గరిష్ట దరగా నిర్ణయించే కొనుగోలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యాపారస్తులు వ్యవధి రోజుల్లోనే ధరలు తగ్గిస్తూ ప్రస్తుతం కిలోకి 90 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో తూనికల్లో సైతం అక్రమాలకు జీడి రైతులు బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణంగా సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ కానరావడం లేదని ఆయన ప్రకటనలో ఆరోపించారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



**రామభద్రపురం, మే 1 ప్రభాతవార్త :**

మేడే సదర్భంగా రామభద్రపురం ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర జెండా ఎగురవేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరసనగా, కార్మిక వర్గం ప్రాణ త్యాగాలతో సాధించు కున్న ఎనిమిది గంటల పని దినం నేడు మోడీ ప్రభుత్వం 12 గంటకు మారుస్తూ జీవో ఇచ్చారు. కార్మిక వ్యతరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని రైతు వ్యతిరేక చట్టాలను వెనుకకు తీసుకోవలని ప్రభుత్వరంగ సమస్యలను ప్రైవేటీకరణ ఆపాలని,దానికి నిరసనగా ర్యాలీ జరిగింది. అంగన్వాడీ బకాయిలు ఉన్న జీతాలు చెల్లించాలని సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు, గ్రాట్యుటీ అమలు చేయాలని సీఐటీయూ నాయకులు బలస శ్రీను డిమాండ్ చేశారు. గ్రీన్ అంబస్టీన్ ల 15 నేలల బకాయి ఉన్న జీతాలు చెల్లించాలని హెల్త్ ఇన్సూరెన్స్‌లు చేయాలని, పంచాయితి కార్మికుల జీతాల వ్యత్యాసం ఉంది. దానిని సరిచేయలని కనీస వేతనం అమలు చేయాని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకురాలు అరుణ, అంగన్వాడీ ప్రెసిడెంట్ సత్యవతి, రాధ, కృష్ణ, భవాని పాల్గొన్నారు.

## ఘనంగా పీవీజీ రాజు జయంతి వేడుకలు



**విజయనగరం, మే 1 ప్రభాతవార్త :**

విద్యావేత్త, రాజసాహెబ్ డాక్టర్ పీవీజీ రాజు జయంతి కార్యక్రమం సందర్భంగా సోమవారం ప్రసాదుల ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో దాసన్నపేట, నవాబు పేట జంక్షన్‌లోని పీవీజీ రాజు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, టీడీపీ అర్బన్ అధ్యక్షులు, కార్య దర్శులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, విజయనగరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గంటా రవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐవీపీ రాజు మాట్లాడుతూ తమ సొంత ఆస్తులని విద్యా సంస్థలకి ఇచ్చి విద్యా వ్యాప్తికి ఎంతో కృషి చేసారన్నారు. ప్రజాప్రతినిధిగా ఆయన ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమించరన్నారు. ప్రతి ఏటా ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఆ మహనీయుని సేవలు గుర్తుకు తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు నరసింహమూర్తి, బుచ్చి నాగరాజు, బెపల గంగ రాజు, సురేష్, పూసర్ల లక్ష్మి, సాగి సాయిరాజు, తేజ, పీవీజీ అభిమానులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**విజయనగరం, మే1 (ప్రభాత వార్త) :**

విజయనగరం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి సోమవారం ఆత్మహత్యకు ప్రయత్నించారు. వాచ్‌మెన్ అప్రమత్తంగా వ్యవహరించడంతో 108 వాహనంలో స్థానిక సర్వజన ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్టు సమాచారం. పోలీసులు, జిల్లా కలెక్టరేట్ అధికారుల కథనం ప్రకారం... ఒడిశా రాష్ట్రం రాయగడకు సమీపంలోని బిలంగపదర్ గ్రామానికి చెందిన వీర్‌కుమార్ ఉదయం 8:30 గంటల ప్రాతంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఔట్‌గేట్‌కు ఎదురుగావున్న కలెక్టరేట్ భవనం అంచున గాజుపెంకుతో గొంతు కోసుకున్నాడు. అప్రమత్తమైన వాచ్‌మెన్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారులు వెంటనే 108 వాహనాన్ని రప్పించి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర విభాగంలో చేర్పించి వైద్యసేవలు అందించారు. కొన్ని గంటల వ్యవధిలో తేరుకున్న క్షతగాత్రుడు ఆసుపత్రి నుంచి బయటకు వచ్చి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు తిరిగి ఆసుపత్రి లోపలికి తీసుకొచ్చి చికిత్సను కొనసాగించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి మతిస్థిమితం లేదని వైద్యులు, అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తరపున డిఆర్ఓ గణపతిరావు కూడా ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్‌లో జరుగుతున్న స్పందన కార్యక్రమానికి వచ్చిన వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసినట్టుగా వచ్చిన వార్తలను ఖండించారు. స్పందన కార్యక్రమంతో బాధితుడికి ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

## కూలిన విద్యుత్ స్తంభం.. వినియోగదారులు ఇక్కట్లు



**వేపాడ మే 1 ప్రభాతవార్త:**

విద్యుత్ స్తంభం కూలి రెండు రోజులు కావస్తున్నా ట్రాన్స్కో అధికారులు పట్టించుకోక పోవడంతో వినియోగ దారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వేపాడ మండలం నీలకంఠ రాజపురం గ్రామం ఎస్టీ కాలనీ సమీపంలో రహ దారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం కూలి సరఫరా నిలిచిపోయి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని వంటాకు పైడితల్లి, దేముడు, బోజంకి అప్పలనాయుడు, సింహాద్రప్పుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మధ్యాహ్నం ప్రమాదకరమైన మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారును తప్పించే ప్రయత్నంలో ట్రాక్టర్ డ్రైవర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ పరిస్థితుల్లో స్థానిక ఎలక్ట్రిషన్ సహకారంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా విద్యుత్ వైర్లను సరి చేశారు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో సోమవారం విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ సోమవారం సాయంత్రం వరకు ఎటువంటి పనులు చేపట్టకపోవడంతో స్థానికులు తీవ్ర సంతృప్తిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో వృద్ధులు, పిల్లలతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతా ధికారులు స్పందించి తక్షణమే విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

## గిరిజన గ్రామాలలో గడప గడపకు కార్యక్రమం

### డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం పలికిన ప్రజలు



**సాలూరు, మే 1 (ప్రభాతవార్త) :**

సాలూరు మండలంలో ఉన్న పట్టు చెన్నూరు, పగులు చెన్నురు గిరిజన గ్రామాలలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. సోమ వారం ఉదయం ఉప ముఖ్యమంత్రి అక్కడికి చేరుకొనగా గిరిజన ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన వైయస్సార్ పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదా అని ఆరా తీసారు. వైసీపీ ప్రభుత్వంలోనే గిరిజన గ్రా మాల అభివృద్ధి చెందాయని రాబోవు కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమంలో చేపడతామని వారికి భరోసా కల్పించారు. మళ్లీ జగన్‌ను సీఎంగా దీవించాలని కోరారు. ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, దండి శ్రీనివాసరావు, సువ్వాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక హక్కుల దినం



**పాచిపెంట, మే 1 ప్రభాతవార్త :**

కార్మిక హక్కుల దీక్షా దినం మేడే పాచిపెంట మండల కేంద్రంలో శ్రామిక మహిళా నేత సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు టి.ప్రభావతి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. విద్యుత్, ఆయిల్, గ్యాస్, రోడ్డు రవాణా, రైల్వే వాడరేవులు విమానాశ్రయాలు ప్రభుత్వ రంగ మౌలిక సౌకర్యాలు అన్నింటిని అధికారులు అంబానీ వంటి పెట్టుబడిదారులకు అమ్మకానికి పెడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించే సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేటీకరణ సరళీకరణ విధానాలు తీవ్రంగా అమలవుతున్న నేపథ్యంలో పోరాడి సాధించుకున్న హక్కులపై పాలకవర్గాలు దాడి చేస్తున్నాయన్నారు. సమ్మె యూనియన్ ఏర్పాటుకు ఉమ్మడి బారసారాలు వేతనాలు సామాజిక భద్రతల హక్కులను కుదిరించబడుతున్నాయన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు స్థానంలో భద్రతలేని ఉద్యోగాలను నియమిస్తోందన్నారు. కార్మికులను అపరిమితంగా తొలగించే అధికారాలు చెత్త సభలో ఆమోదం పొందాయని, మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడి చేయడంలో ముందంజలో ఉన్నారన్నారు. త్యాగాలతో కూడుకున్న మేడే స్ఫూర్తితో కార్మిక వర్గమంతా ఐక్యంగా నిలబడి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ శ్రామిక మహిళ కార్యకర్తలు సత్యవతి బేగం, పి.జయలక్ష్మి రైతు సంఘం నాయకులు బి.గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు



**సంతకవిటి, మే 1 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలు మేరకు జడ్పీహెచ్ స్కూల్ సిరిపురం పాఠశాల గ్రౌండ్‌లో మే నెల 1 నుండి 31 వరకు జరుగు వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించడం (అథ్లెటిక్స్), యోగా, వాలీబాల్ క్రీడాంసములలో) జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేసారు. ఈ క్రీడా శిక్షణకు 8 నుండి 16 సంవత్సరాల బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ డోల తిరుపతిరావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కర్రి రాఘేంద్ర, శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వజ్జ వెంకటరావు, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు మహాలక్ష్మయ్య, వెంకటరావు, నారాయణబాబు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, అప్పల రాజు, శ్రీనివాసం, వెంకటరమణ, స్వామి, రామమూర్తి, వసంతలక్ష్మి, సునీల, ఈశ్వరమ్మ, శ్రీవల్లి, రంగమ్మ, కల్యాణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుపు ఎక్కిన బొబ్బిలి




**బొబ్బిలి, మే 1 ప్రభాతవార్త :**

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాలతో బొబ్బిలి పట్టణం ఎరుపెక్కింది. సోమవారం బొబ్బిలి పట్టణ కళాసీలు కార్మికులు మేడే నినాదాలతో ఎక్కడ చూసిన ఎర్ర జెండాలతో ఎరుపెక్కింది. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులు కాపాడుతామని బొబ్బిలి కళాసీల సంఘం ఆఫీసు వద్ద కళాసీలసంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు బోగాది అప్పలస్వామి, దంతులూరి వర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో పలువీదులు గుండా ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ పలు కళాసీ సంఘాలు, రైతుకూలీ సంఘాలు, కార్మిక సంఘాలు మేడే వర్ధిల్లాలని నినాదాలతో ప్రధాన వీధులు ఎర్రజెండాతో ఎరుపెక్కింది. డి.వర్మ ఆధర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1886 సంవత్సరంలో చికాగో కార్మికులు 18 గంటల శ్రమ దోపిడి జరపడంపై పోరాటం ప్రపంచదేశాలలో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. రైతుకూలీ రాష్ట్ర అద్యక్షులు కామ్రేడ్ ఎస్ ఝాన్సీ మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు స్వదేశీయ, విదేశాలు బడాబాబుల కబంద హస్తాలతో పరిపాలన చేస్తూన్నారని కాప్పోరేటు వస్తాసు పలుకుతున్నారన్నారు. ఈ కార్యాక్రమంలో పట్టణ కళాసీ సంఘం అధ్యక్షులు బోగాది అప్పలస్వామి, రైతుకూలీ సంఘం జిల్లా అధక్షులు ఊయక ముత్యాలు సభలో పాల్గొని ప్రసంగించారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




**గరుగుబిల్లి, మే 1 ప్రభాతవార్త :**

ప్రపంచ కార్మికదినం అయిన మేడే సందర్భంగా సోమవారం గరుగుబిల్లి, నాగూరు, గ్రామాల్లో సిఐటియు జెండాలను ఎగురవేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో సిఐటియు జిల్లాకార్యదర్శి బి.వి.రమణ మాట్లాడుతూ కార్మికవర్గ పోరాటాల ఆవశ్యకతను,కార్మికులకు వివరించారు. కార్మికుల హక్కులు పరిరక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ దేశాల్లో సైతం కార్మికవర్గ పోరాటాలు ఇటీవల కాలంలో పెరిగాయని పెట్టుబడుదారులు, కార్పొరేట్ సంస్థలు తమ లాభాల కోసం కార్మికుల హక్కులను హరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కనీస వేతనాల సాధనకు, ఉద్యోగ భద్రతకు, రిటైర్మెంట్ బెనిఫిట్ లసాధనకు భవిష్యత్తులో ఐక్య పోరాటాలకి సిద్ధంకావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరణం రవీంద్ర, రెడ్డి సూర్యనారాయణ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గౌరి, ప్రసాదు, రాములు, ఈశ్వరరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు కృష్ణవేణి, స్వాతి, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు శంకరరావు, బాబురావు, జగ్గారావు, పకీరు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరూ ఐక్యమత్యంతో పోరాడాలి



**దత్తిరాజేరు, మే 1 ప్రభాతవార్త :**

కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ధారధాతం చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి అన్నారు. మండలంలో కోమటిపల్లి ఆటో స్టాండ్, ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్ వద్ద జిల్లా కమిటీ సభ్యులు పి.జ్యోతి అప్పల నాయుడు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లక్ష్మి మాట్లాడుతూ 8 గంటల పనిదినం కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాల ఫలితమే కార్మికులకు హక్కులు సాధించ బడ్డాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం సంఘటిత పడింది పెన్షన్ పిఎఫ్ వంటి సౌకర్యాలు పొందారన్నారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి లోను ఉత్పత్తిలోనూ శ్రమ చేసింది అలాంటి కార్మిక వర్గం మరింత బాధ్యతగా ఐక్యం కావాలని పోరాటాలు నిర్వహిస్తున్నది అందులో భాగంగా భారతదేశంలో కూడా పోరాటాలు చేస్తున్నాం అయితే పరిపాలిస్తున్న బీజేపీ కార్మిక హక్కుల హరించి వేసే విధంగా కార్మిక కోడ్లు తేదవడంతో కార్మికులు అన్ని సౌకర్యాలు కోల్పోతారన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక పక్షం నిలబడకుండా కార్మిక వినాస్కర విధానాలను అమలు చేస్తుందని కనీస వేతనాలు ఇవ్వక రెగ్యులరైజేషన్ చేయక చాలా ఇబ్బందులు పెడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పద్మ, అధ్యక్షులు మూర్తి, గౌరీ శంకర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రగతిశీల మార్గం చూపిన మహనీయులు పీవీజీ

### –మాజీ ఎంపీ డివిజి శంకరరావు – ఘనంగా పి.వి.జి.శత జయంతి ఉత్సవాలు




**విజయనగరంటౌన్, మే1 (ప్రభాత వార్త) :**

బడుగు బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ ప్రజలకు ప్రగతిశీల మార్గాన్ని అందించిన మహనీయుడు స్వర్గీయ పి.వి.జి.రాజు అని మాజీ ఎంపీ డి.వి.జి. శంకరరావు అన్నారు. డాక్టర్ పి.వి.జి. రాజు కళా వేదిక ఆధ్వర్యంలో సోమవారం గురజాడ పబ్లిక్ స్కూల్‌లో జరిగి పి.వి.జి.శత జయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభిస్తూ ముందుగా పి.వి.జి.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు పార్లమెంట్ సభ్యుడుగా 5 పర్యాయాలు శాసనసభ సభ్యుడిగా దేశానికి రాష్టానికి అద్భుతమైన సేవలను అందించారని కొనియాడారు. విలువలు కలిగిన సమాజం కోసం అలుపెరుగని పోరాటం పి.వి.జి.చేసారని రాజా సాహెబ్ ఆఫ్ విజయనగరంగా మహోన్నత వ్యక్తిగా విశిష్టతను ప్రజల ముందుకు తెచ్చిన గొప్ప రాజర్షి పి.వి.జి. అని నేటి తరం ప్రజలు పి.వి.జి.జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లా సెట్విజ్ సీఈఓ రాంగోపాల్ మాట్లాడుతూ 1958లో మానశాస్ సంస్థను స్థాపించి తన కోటను వేల ఎకరాల భూమిని ప్రజలకు విద్యాను అందించడం కోసం దానం చేసిన అపర దానకర్ణుడు పి.వి.జి.అని, మహారాజుల వంశంలో చివరి పట్టాభిషేకం జరిగిన మహారాజుగా ఉండి ప్రజా సమస్యలపై గొంతు విప్పే నాయకుడిగా సోషలిస్టుగా మారి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారిన మహా మనిషి పి.వి.జి.ఒక్కరేనన్నారు. 104 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా విశేష సేవలు అందించారని, తన జీవితాన్ని చివరి సమయం వరకు అత్యంత సామాన్యంగా గడిపారన్నారు, వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పి.వి.జి.జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో ప్రముఖులకు పురస్కారాలు అందిస్తున్నామని, ఈ సంవత్సరం కూడ కొప్పర మంగాదేవి (రంగస్థలం), డాక్టర్ ఎస్.ఎల్.రావు(వైద్య రంగం), మాచేపల్లి ఆశా జ్యోతి (ద్వారకామాయి అంధుల పాఠశాల), ఖలీల్ బాబు(ఏ.ట్.కె.వెలుగు,వృద్ధాశ్రమం), ఎస్.వి.ఎన్.గురుప్రసాద్ (సీనియర్ పాత్రికేయుడు, రచయిత), పెంకి చిట్టిబాబు డి.బి.ఎస్.యూ,(రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), డాక్టర్ జక్కు రామకృష్ణ, భాషా ప్రవీణ (తెలుగు,సంస్కృతం) గంద్రేటి శ్రీనివాసరావు (డప్పు శ్రీను రచయిత, గాయకుడు), డాక్టర్ మండపాక రవి,(ప్రముఖ మృదంగం విద్వంసుడు) ఎస్.ఎస్.ఎస్.ఎస్.వి.ఆర్.ఎమ్.రాజు (ప్రముఖ న్యాయవాది), దవడ మీనా (హెల్పింగ్ హ్యాండ్స్ ఇజ్రాస్ అధ్యక్షురాలు) ఎం.భీస్మా రావు(సంగీత దర్శకుడు), కోటంశెట్టి శ్రీనివాసరావు(సాయి గ్యాస్ ఏజెన్సీ), డాక్టర్ భేరి రాధికా రాణి (డైరెక్టర్ నర్తన శాల డాన్స్ అకాడమీ), తాడేపల్లి నాగేశ్వరరావు(ఎన్.వి.ఎన్.బ్లడ్ బ్యాంక్), దాసరి నాగేంద్ర (శ్రీ లక్ష్మి జ్యువెలరీ)లకు అందజేయడం తమ సంస్థకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడు కె.ఆర్.డి.ప్రసాద్, నీటి పారుదల శాఖ విశ్రాంత జిల్లా అధికారి ఎమ్.వి.ఎన్.వెంకటరావు, సంస్థ ప్రతినిధులు భాను రాజా, కార్యదర్శి కొత్త సునీల్, పి.ప్రభాకంరావు, జె.రామచంద్ర రాజు, బి.ఏ.రావు, దవడ కొండబాబు, ప్రముఖ గాయకులు మజ్జి దేవి ప్రసాద్, జానకిరామ్, ఆదాడ మోహన్, డాక్టర్ పి.వి.రమణ, బుంగ భానుమూర్తి, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘ అధ్యక్షుడు జంగం జోషి, గెద్ద చిరంజీవి, మమ్ముల తిరుపతి రావు, కందాల సాయిబాబా, జయారాజ్, బసవమూర్తి, శివ, అనీల్, వివిధరంగాల ప్రముఖులు పాల్గొన్నారు. గాయకులు అద్భుతమైన పాటలను అలపించి ఆహుతులను అలరించారు.

## టైంపాస్‌కైతే రావొద్దు : ఐటీడీఏ పీఓ



**సీతంపేట, మే 1 ప్రభాతవార్త :**

ప్రతి వారంలో సోమవారం ఐటీడీఏలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి హాజ రయ్యే అధికారులు ఏదో టైంపాస్ కోసం అయితే రావొద్దని ఐటీడీఏ పిఓ కల్పన కుమారి అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక ఐటీడిఎ కార్యాల యంలో పిఓ కల్పనాకుమారి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. ఇకపై రెండు జిల్లాలకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు ఐటీడీఏ స్పందనకు హాజరయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని ఎపిఓ రోస్‌రెడ్డిని ఆదేశించారు.

**స్పందనకు 24 వినతులు :**

ఇంటిస్థలం ఇప్పించాలని హడ్డుబంగి గ్రామానికి చెందిన మృదుల కోరారు. బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని కడుమసింగి గ్రామానికి ఆరిక జాను కోరారు. కొత్త జాబ్‌కార్డు ఇప్పించాలని మాణిక్యం కోరగా, జూయమణుగూడ గ్రామానికి గ్రావెల్‌రోడ్డు నిర్మించాలని కోరారు.

## సచివాలయాలకు అడ్మినే బాస్!

### – అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు స్పష్టీకరణ



**విజయనగరం కార్పొరేషన్, మే 1 ప్రభాతవార్త :**

వార్డు సచివాలయాలకు అడ్మిన్ సెక్రటరీయే బాస్ అని, అడ్మిన్ ఆధ్వ ర్యంలో మిగతా సెక్రటరీలు పని చేయా ల్సిందేనని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సెక్రటరీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరూ బాధ్యతగా పని చేయాలని, ప్రతీరోజూ తాము చేసే కార్యక్రమాల గురించి అడ్మిన్‌కు రిపోర్ట్ చేయాలని చెప్పారు. ప్రతీరోజూ ఉదయం 10 గంటలకు విధిగా హాజరు కావాలని, 10 నుంచి 10.30 గంటల మధ్య ఫీల్డ్ విజిట్ చేయాలని చెప్పారు. ప్రతీరోజూ మద్యాహ్నం 3 నుంచి 5 గంటల మధ్యలో వార్డు సచివాలయంలో ప్రజలకు అందు బాటులో ఉండాలని, ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరించాలని చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. కొంతమంది సెక్రటరీలు సక్రమంగా పని చేయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన సెక్రటరీలపై ఉన్నతాధికారులకు నివేదించకపోతే అడ్మిన్ కార్యదర్శులపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పౌరసేవలను అందించాలని ఆయన తెలిపారు. ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. హెల్త్‌సెక్రటరీలు ఉదయం 5గంటల నుంచే తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ఈఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమినిటి సెక్రటరీలు మంచినీటి సరఫరా, పైపులైన్ లీకేజిలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. నగరంలో అనధికార భవన నిర్మాణాలు, అక్రమణలపై తగు చర్యలు చేపట్టాలని ప్లానింగ్ సెక్రటరీలను అసిస్టెంట్ సిటీ ప్లానర్ సి.హెచ్.మధుసూధనరావు ఆదేశించారు.

## గ్రామ సర్పంచ్‌ను పట్టించుకోని అధికారులు

### ఎస్.పెద్దవలస సర్పంచ్ ఆవేదన





**మక్కువ, మే 1 ప్రభాతవార్త :**

ఉద్యానవన గ్రామస్థాయి అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారి తీరుపై ఎస్.పెద్దవలస సర్పంచ్ పూడి రవణమ్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పలు కార్యక్రమాలకు తమ ప్రమేయం లేకుండానే మాట ఊసుకు కూడా వ్యవసాయ యంత్రాల విషయములో గాని పంట నష్టపరిహారాలలో గాని కమ్యూనిటీ హియరింగ్ సెంటర్ ఏర్పాటు విషయంలో గాని సర్పంచ్ ప్రమేయం లేకుండానే అధికారులు తీసుకున్న నిర్ణయాలపై సర్పంచ్ తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. పంట నష్ట పరిహారాలు జాబితా తయారీలో గతంలో చేతివాటం ప్రదర్శించారని ఉద్యాన శాఖ గ్రామస్థాయి అధికారిపై ఆరోపణ ఉన్నప్పటికీ మరల అదే రీతిలో గ్రామస్థాయి అధికారి వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే తగు ఎంక్వయిరీ వేసి చర్యలు చేపట్టాలని సర్పంచ్ కోరుతున్నారు.

**ఎలాంటి ఫిర్యాదులు మా దృష్టికి రాలేదు:**

ఉద్యాన శాఖ అధికారిని ప్రత్యూష భాను విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థాయి ఉద్యాన శాఖ అధికారిపై మాకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని ఏ విధమైన ఫిర్యాదులు వచ్చినా విచారించి వెంటనే తల చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

**అంతా పారదర్శకంగానే జరిగింది :**

మండల వ్యవసాయ శాఖ అధికారి బొత్స శ్రీనివాసరావు కమ్యూనిటీ హియరింగ్ సెంటర్ విషయంలో పలుమార్లు సర్పంచ్ కు చెప్పడం జరిగిందని స్పందించనందున వేరొక గ్రూపుకు ఎంపిక చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి ప్రభాతవార్తకు తెలిపారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన ఉత్తరాంధ్ర గౌడ్ సంఘం సభ్యులు



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఉత్త రాంధ్ర జిల్లాల గౌడ్ సంఘం అధ్యక్షులు మార్గని రామారావు వర్కింగ్ ప్రెసిడెంట్ మేరువ గణేష్ గౌడ్ ఇతర సంగం సభ్యులతో కలవడం జరిగింది. ఉత్తరాంధ్రలో గౌడ్‌లకు తగిన ప్రాధాన్యత కల్పించుట లేదని అని తెలిపారు. నిన్న ప్రకటించిన శాసనమండలి జాబితాలో గౌడ్‌లకు చోటు కల్పించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఒక్కసారి పునరాలోచన చేసి తగిన న్యాయం చేయవలసిందిగా కోరారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కామన్ సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రలో గౌడ్‌ల జనాభా భారీగా వున్నా తగిన ప్రాముఖ్యత లభించడం లేదని తెలియపరిచారు. సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించి ఈ విషయం తక్షణం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మర్గాన చిన్నబాబు విజయ్‌కుమార్ అమర్నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామివారి దేవాలయంలో 5న మన్యుసూక్తహోమం



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

విశాఖ పూర్ణామార్కెట్ దరి మెయిన్ రోడ్డు నందు వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో ఈనెల 5వ తేదీ శుక్రవారం పౌర్ణమినాడు ఉదయం 9 గంటలకు మన్యుసూక్త హోమం జరుగునని ఈ పూజా రుసుము 516 రూపాయలుగాను ఈ మన్యుసూక్త హోమం వలన ఫలితం నరఘోష, శత్రుఘోష, రుణ బాధ నివారణ గృహ దోష శాంతి, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ ఆదివారం హనుమత్ జయంతి సందర్భంగా ఉదయం 5.30కు ప్రత్యేక పూజ జరుగును. ఈ పూజకు రుసుము 216 రూపాయాలు గాను ఈ పూజలో పాల్గొనే భక్తులకు లడ్డు పులిహోర ప్రసాదం, సింధూరం ఇవ్వబడునని దేవాలయం ఈఓ అల్లు జగన్నాధరావు తెలిపారు.

## సిబిసిటి పరిజ్ఞానంపై గీతం దంత కళాశాల వర్క్‌షాప్




రుషికొండ, మే 1, ప్రభాతవార్త

తల మరియు మెడ ప్రాంతంలో తలెత్తే సమస్యలు, దంత వైద్య విధానంలో అవసరమైన డయాగ్నస్టిక్ పరిశీలనపై గీతం దంత వైద్య కళాశాల మరియు అసుపత్రి ఆధ్వర్యంలో కోన్ బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫీ (సిబిసిటి) పై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. దంత కళాశాల ఒరల్ మెడిసిన్ మరియు రేడియాలజీ విభాగం నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌నకు దేశంలోనే వివిధ ప్రాంతాల నుంచి వంద మందికి పైగా వైద్యులు హాజరయ్యారు. ఈ వర్ క్షాప్‌ను జిమ్‌సర్ ఇఎన్‌టి విభాగం అధిపతి డాక్టర్ జి యుగంధర్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఆగ్రాకు చెందిన 3డి ఇమేజింగ్ సెంటర్ నిపుణులు డాక్టర్ వైభవ్‌గార్గ్, డాక్టర్ మయూరి గార్గ్ రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. సిబిసిటి సాఫ్ట్ వేర్‌ల ఆధారంగా వైద్య పరీక్షలు నిర్ధారణ ఏవిధంగా చేయవచ్చో వివరించారు. కార్యక్రమంలో గీతం వైద్యులు డాక్టర్ పి సురేష్‌కుమార్ డాక్టర్ వై పవన్‌కుమార్ పాల్గొని సిబిసిటీ ప్రాధాన్యతను వివరించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న వైద్యలకు సర్టిఫికేట్‌లు అందజేశారు.

## కిక్ బాక్సింగ్ పోటీలు



ఆరిలోవ, మే 1, ప్రభాతవార్త

ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్చుతరావు ప్రోత్సహంతో డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు రాంబో బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పేద క్రీడాకారులకు కాంపిటేషన్‌లో ఎటువంటి అవసరం వచ్చినా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాంబో బాక్సింగ్ అకాడమీ అసోషియేషన్ అధ్యక్షులు కనకారావు, బాక్సింగ్ హెడ్ కోచ్ నర్సింగ్ యాదవ్, డి ఎం ఎం ఏ అకాడమీ సోంబాబు, ఉపకార్ ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగ, రాము ధనరాజ్, వినోద్ పాల్గొన్నారు.


## ధర్మశాస్త్ర జ్ఞానాశ్రయంకు సౌండ్ సిస్టమ్ వితరణ



ఆరిలోవ, మే 1, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా గార మండలం దీపావళి గ్రామంలో వెలిసిన శ్రీధర్మశాస్త్ర జ్ఞానాశ్రయం (సన్నిదానం)కు ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు సోమవారం ఆరిలోవలో ఉన్న ట్రస్ట్ కార్యలయంలో సౌండ్ సిస్టమ్ (మైక్ సెట్)ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మశాస్త్ర జానాశ్రయం సభ్యులు శ్రీరంగం మధుసూదన్‌రావు, రమణమూర్తి, ఉపకార్ చారిట్రబుల్ ట్రస్ట్ ఇంచార్జు సుధీర్ కుమార్, కార్యదర్శి నాగరాజు, ధనరాజు, నాని, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల గాయకుడు నారాయణరావుకు స్వర నివాళి అర్పించిన గాయనీ గాయకులు




జగదాంబ, మే 1, ప్రభాతవార్త

వైశాఖి మ్యూజికల్ ఎంటర్‌టైనర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఘంటసాల గాయకుడు, లెక్చరర్ వీరగంట నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో స్వర నీరాజనం పేరిట ఏర్పాటు చేసిన సినీ సంగీత విభావరి ఎసిటిఒ నాగేశ్వరరావు పాడిన జన్మమెత్తితిరా, ప్రభాకర్, ఎన్.రాజేశ్వరి పాడిన చందురిని మించు, మెలోడీ సత్యనారాయణ పాడిన దేవుడే ఇచ్చాడు, ఎంవిఆర్ పాడిన తలచినదే జరిగినదా, ఫణిభూషణ్ ఆలపించిన ఈ జీవన తరంగాలులో... ఫణిభూషణ్, జ్యోతి ఆలపించిన అటు చల్లని వెన్నెల, అమ్మాజీరావు, కందర్పరాధ పాడిన పిలిచిన పలుకవు, గంటి నాగేశ్వరరావు, సూర్యప్రభ పాడిన మధురాతి మధురం, కదలి, జ్యోతి పాడినప్రియతమా నను పలుకరించు హృదయమా..., ఎమ్మెస్ మాధవ్, సివి రాజేశ్వరి పాడిన అందానికి అందానివై, పుండరీకుమార్, సివిఆర్ పాడిన చిగురులు వేసిన వంటి గీతాల ఆలపించి నారాయణరావుకు ఘన నివాళులర్పించారు. తొలుత విశాఖ కళాసంఘాల గౌరవాధ్యక్షులు కొణతాలరాజు, ఎసిటిఒ నాగేశ్వరావు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విచ్చేసిన సభికులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు.రాధారాణి వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో కళారంగ ప్రతినిధులు సిహెచ్.వి.సత్యనారాయణ, చెన్నా తిరుమలరావు, జెఎంఆర్ నెహ్రూ,ఫణిస్వామి, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, మిండి ఇజ్రాయిల్, సన్‌మూర్తి, వెంకటేష్ మాస్టార్, ఉషావీరాల, నారాయణరావుగారి సతీమణి వి.సుశీల, కుమారులు వంశీకృష్ణ, శరత్‌చంద్ర, కుమార్తె విజయశాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సినీసంగీత విభావరికి సోమేష్ బృందం వాద్యసహకారం అందించగా, రాక్ సౌండ్ సిస్టమ్‌తో సహకరించారు.

## ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

ఈనెల 3వ తేదీన జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరు జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్, జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మలతో కలసి జిల్లా అధికారులతో ఈనెల 3వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హిల్ నెంబర్ 4పై శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాటు గావించాలని విఎంఆర్‌డిఏ అధికారులను ఆదేశించారు. శంఖుస్థాపన ఫలకాన్ని సిద్దం గావించాలని ఎల్ఇడిస్క్రీన్, ఇంటర్నెట్ ఏర్పాట్లును గావించాలని ఎన్ఐసి అధికారులను ఆదేశించారు కార్యక్రమానికి హాజరుతున్న ప్రజాప్రతినిధులకు అధికారులకు సిటింగ్ ప్రజేంటేషన్ ఏర్పాట్లును గావించాలన్నారు విద్యుత్తు అంతరాయము లేకుండా అవసరమైన జనరేటర్లు ఏర్పాటు గావించాలన్నారు. వాహనాలకు పార్కింగ్ ఏరియాను సిద్ధం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద నిబంధనల ప్రకారం అవసరమైన ఏర్పాట్లు గావించాలన్నారు. అంబులెన్స్‌ను అవసరమైన వైద్యులు సిబ్బందిని ఏర్పాటు గావించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి ఆర్‌ఢిఓ హూసేన్ సాహెబ్ విఎంఆర్‌డిఏ జిల్లా వైద్యాదికారి రవాణా శాఖ అధికారు, ఎపిఇపిడిసిఎల్ ఇంజనీర్లు, ఎస్ఇఆర్అండ్ బి తదితరులు హాజరయ్యారు.

## ఎడుస్కిల్స్‌తో గీతం అవగాహన ఒప్పందం




రుషికొండ, మే 1, ప్రభాతవార్త

ఇండస్ట్రీ-4.0 అవసరాలకు తగిన విధంగా ఇంజనీరింగ్ యువతలో డిజిటల్ నైపుణ్యాలను పెంచడానికి ప్రముఖ శిక్షణ సంస్థ ఎడుస్కిల్స్ ఫౌండేషన్‌తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం ఎకడమిక్ ప్రొ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్, ఇద్యుస్కిల్స్ పౌండేషన్ ఛీప్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సత్యరంజన్ బిస్వాల్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గీతం ఎకడమిక్ ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్ ఇ వారియర్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలను గురించి అందుకు తగిన విధంగా నైపుణ్యాలను పెంచే ఉద్దేశ్యంలో గీతం ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తోందని వెల్లడించారు. ఉడుస్కిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సత్యరంజన్ బిస్వాల్ మాట్లాడుతూ ప్రపంచ పస్రిద్ధ కార్పొరేటర్ సంస్థలు జునిపర్ నెట్‌వర్క్ సెలోనిస్, యూపాత్, బ్లూప్రిజమ్, పాలోఆల్టో, మైక్రోచిప్, అల్టిక్స్‌లతో గీతంకు అనుబంధం ఏర్పడుతుందని విద్యార్థులకు నైపుణ్యాల పెంపునకు అది దోహదపడగలదన్నారు. పరిశ్రమలలో క్లౌడ్ కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీ రోబోటిక్ ప్రొసెస్స్ ఆటోమేషన్ కృత్రియ మేధ, మిషన్‌లెర్నింగ్‌లపై గీతం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు లభిస్తాయన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ఎస్ వంశీకిరణ్ మాట్లాడుతూ అవగాహన ఒప్పందం ద్వారా గీతం అధ్యాపకులకు శిక్షణ, పరిశ్రమలతో కలిసి కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు లభించగలవన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు పాల్గొన్నారు.

## డయాలిసస్ పేషంట్‌కు పెన్షన్ అందజేసిన మేయర్



ఆరిలోవ, మే 1, ప్రభాతవార్త

డయాలిసస్ పేషంట్‌కు మేయర్ గొలగాని హారివెంకటకుమారి సోమవారం ప్రభుత్వ పెన్షన్‌ను అందజేశారు. స్థానిక 13వ వార్డు వివేకా నందనగర్‌లో నివాసముంటున్న వైకుంటరావు అనే వ్యక్తి గత కొన్నళ్ళుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. బాధితుడు ప్రభుత్వ ఫెన్షన్ అర్జి పెట్టుకున్న 10 రోజుల్లో ఆమోదం పొందడంతో సోమవారం మేయర్ క్యాంపు కార్యలయం వద్ద నూతన పెన్షన్‌ను మేయర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్ సెక్రటరీ అప్పలనాయుడు, ఏఎన్ఎం రాధ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై సకాలంలో జవాబులు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



అనకాపల్లి, మే 1, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులై సకాలంలో స్పందించి అర్జీదారులకు జవాబులు ఇవ్వాలని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కూడా దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పందన దరఖాస్తులపై జిల్లాలో శాఖల పనితీరు మరింత మెరుగుపరచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ డిఆర్‌డిఎ శాఖలు స్పందన అర్జీలు పరిష్కారంలో సంతృప్తికర శాతం ఎక్కువగా ఉన్నందుకు వారిని అభినందించారు. అదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా సంతృప్తికర సమాధానాలు, పరిష్కారాలు అందజేయాలని చెప్పారు. స్పందన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ రోజు స్పందనకు 82 అర్జీలు వచ్చాయి.

## వేడుకగా శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం



జగదాంబ, మే 1, ప్రభాతవార్త

అల్లిపురం వెంకటేశ్వరమెట్ట దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీబల్లిగిరి ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారిదేవస్థానంలో ఆలయ ఇఒ జిరమాభాయి సారధ్యంలో వార్షిక కళ్యాణమహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేదమంత్రాలతో అన్నమచార్య సంకీర్తనలతో శ్రీపాంచరాత్ర ఆగమ శాస్త్రసాంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు జి.వారరాఘవాచార్యులు వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ ఆలయ సిబ్బంది స్థానిక భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యానోత్సవం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణంలో పాల్గొన్న దంపతకులకు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి శ్రీవారి ప్రసాదం అందజేశారు.

## ఐదు రికార్డులు సాధించిన గాయకుడు మహమ్మద్‌ఖాన్



జగదాంబ, మే 1, ప్రభాతవార్త

విశాఖ నగర ప్రముఖ గాయకులు మహమ్మద్‌ఖాన్ సంగీత సంస్థ గీత్-సంగీత్ ఆధ్వర్యంలో పది గంటల పాటు, ఐదు భాషలలో తెలుగు హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో పదిహేను మంది మహిళా గాయనీల గళాల సహకారంతో 160 పాటలను ఉదయం 8.32 గంటల నుంచి సాయంత్రం 6.32 నిమిషాల వరకు నిర్విరామంగా ఆలపించి లిమ్కాబుక్‌ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్‌ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్‌ఆఫ్ రికార్డ్స్, సరికొత్త రికార్డునెలకొల్పి గాయకుడు మహమ్మద్‌ఖాన్ సంగీత ప్రపంచంలో సుస్థిరస్థానాన్ని సాధించారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ కోరుకొండ రంగారావు, తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ వేముల భాస్కరాచారి, మహమ్మద్‌ఖాన్‌కు రికార్డ్ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ మహమ్మద్‌ఖాన్ చేపట్టిన ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని అభినందించారు. లైవ్ ఆర్కెస్ట్రాతో జరిగిన ఈ కార్యక్రమానికి సోమేశ్ బృందం వాయిద్య సహకారాన్ని అందజేసింది. ఈ కార్యక్రమంలో రైటర్స్ అకాడమి వ్యవస్థాపకుడు వివి రమణమూర్తి, కళాసంఘాల గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు, ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, మెలోడి క్రియేటర్స్ సంగీత సంస్థ అధ్యక్షుడు సిహెచ్‌వి.సత్యనారాయణ, నాంచారయ్య, ఎంఎం ప్రసాద్, సన్‌మూర్తి, యస్‌యస్‌యన్ రాజు, యాదకుమార్, రాధోగణేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

జిల్లాలో ప్రజల నుంచి వచ్చే స్పందన వితనులకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున సంబందిత శాఖల ఆధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదుల నుంచి జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాధన్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రిచే ప్రారంభించు జగనన్నకు చెబుదాం కార్యక్రమం యొక్క వివరాలు అధికారులందరూ ముందుగానే తెలుసుకొని సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను మరింత నాణ్యతగా పారదర్శకంగా పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అధికారులందరూ అత్యంత ప్రాధాన్యత కల్పించి అర్జీలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.

**రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి:**

ఈనెల మూడవ తేదీన జిల్లాలో జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనబోవు ఉద్యోగులు యొక్క వివరాలు కలెక్టరేట్ కార్యాలయానికి ముందుగానే సమర్పించి పాసులు తీసుకోవాలని అన్నారు. పాసులు లేకుండా ఎవరికి అనుమతి లేదని చెప్పారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు సోమవారం స్పందన కార్యక్రమంలో 49 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాధన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి జీవీఎంసీ అడిషనర్ కమిషనర్ వర్మ పోలీస్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మీ ఆశల, ఆకాంక్షల సౌదాలకు పునాదులు తల్లిదండ్రులే

### - ఏయూ ఇంజనీరింగ్‌లో 1001 మందికి 1597 ఉద్యోగాలు

### : ఒకే వేదికపై విద్యార్థులకు అందించిన వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి



విశాఖపట్నం, మే 1 ప్రభాతవార్త

విద్యార్థుల ఆశల, ఆకాంక్షల సౌదాలకు పునాదులు తల్లిదండ్రులేని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. మీ అభ్యున్నతి కోసం తల్లిదండ్రులు చేసిన త్యాగాలను వారి కష్టాన్ని మరువ రాదన్నారు. సోమవారం ఉదయం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎచీవర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. 1597 ఉద్యోగాలు సాధించిన 1001 విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి వారికి విద్యార్థులతో సన్మానం చేసి తల్లిదండ్రుల పాదాలకు విద్యార్థులు నమస్కరించి ఆశీసు స్లు తీసుకునే విధంగా వినూత్నంగా కార్యక్రమం నిర్వహించార. అనంతరం విద్యార్థులకు ఉద్యోగ నియామక ప త్రాలను వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి స్వయంగా అందజేసి అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి వీసీ ఆచార్య పివిజిడిప్రసాదరెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి మనం అందించే నిజమైన ఆస్థి విద్యా అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇదే వేదికపై నుంచి చెప్పిన మాటలు మరువలేదన్నారు. వర్సిటీలో చదివిన ప్రతీ విద్యార్థి ఉద్యోగం పొందడం ఉద్యోగం ఇచ్చే స్థాయికి తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వర్సిటీ పనిచేస్తోందన్నారు. అంతర్జాతీ విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో మౌళిక వసతులను తీర్చిదిద్దా మన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యోగిగా మారే ప్రయాణంలో ఎన్నో సవాళ్లు వస్తాయని వాటిని స్వీకరించడం సాధించి చూపడం అలవాటు చేసుకోవాలన్నారు. మీ భవిష్యత్తు జీవితాన్ని మీ ప్రవర్తన,లక్షణాలు ఎంతగానో ప్రభావితం చేస్తాయని వీటిని నిరంతరం మెరుగుపరచుకోవాలని సూచించారు. అభివృద్ధి కేంద్రంగా ఏయూ విద్యార్థులు నిలుస్తారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. నేను చేయగలను అనే భావన మీమై మీరు నమ్మకం కలిగి ఉండటం మిమ్మల్ని ఉన్నతంగా నడిపిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. మైదానాలను అభివృద్ధి చేసిన విధానం వర్సిటీ స్వయం సంవృద్ధి సాధించే దిశగా ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను వివరించారు. ఈ బ్యాచ్ విద్యార్థులు కోవిడ్ పరిస్థితులను ఆన్‌లైన్ బోధనను ఆఫ్‌లైన్ పరీక్షలు వంటి ఎన్నో సవాళ్లును ధైర్యంగా ఎదుర్కొని నేడు విజయవంతం గా వెళుతున్నారని వీరికి సహకారం అందించిన తల్లిదండ్రులను అభినందించారు. వర్సిటీ అభివృద్ధికి విద్యార్థుల ప్రగతికి ఏయూ అధికారులు తీసుకున్న ప్రతీ నిర్ణయానిన స్వాగతించి ప్రొత్సహించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా వర్సిటీ పై ఇదే విధమైన ప్రేమను అభిమానాన్ని అందించాని సూచించారు. కోవిడ్ పరిస్థితులు ఉన్నా సకాలంలో పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించిన ఏకైక విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి శశిభూషణ్‌రావు, రెక్టార్ ఆచార్య కె సమత, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ కె భట్టి, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, ప్లేస్ మెంట్ విభాగం డైరెక్టర్ జీవిఆర్ మూర్తి, ఆచార్యులు పెద్దసంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘ నిధుల ప్రాజెక్టు పనులకు పరిశీలించిన కమిషనర్



విశాఖపట్నం, మే 1, ప్రభాతవార్త

విశాఖ నగరంలో నగరపాలక సంస్థ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పలు రోడ్ల అభివృద్ధి పనులను పూర్తి కావల్సిన పనులను జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ పనుల పరిశీలనలో ముందుగా కమిషనర్ సంపత్ వినాయగర్ టెంపుల్ రోడ్డు జీవీఎంసీ మెయిన్ ఆఫీసు నుంచి పాత జైలు జంక్షన్ జగదాంబ జంక్షన్ నుంచి వయా వైజాగ్ సెంట్రల్ జంక్షన్ పూర్ణమార్కెట్ కురుపాం మార్కెట్ పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లను పుట్‌పాత్‌లనను పరిశీలించారు అనంతరం ద్వారకా నగర్ జంక్షన్ నుంచి గురుద్వారా జంక్షన్ శంకరమఠం రోడ్డు మాధవదార మెయిన్ రోడ్డు ఎన్ఎస్టిఎల్ గేట నుంచి పిఎఫ్ ఆఫీస్ వరకు రోడ్లను పరిశీలించారు. పూర్తి కావాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి వెంకటేశ్వరరావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో గురుద్వారా జంక్షన్ సమీపంలో రోడ్లుపై టిఫిన్ బండితో వ్యాపారం చేస్తున్న వ్యాపారిని మందలించి ఇకపై రోడ్డుపై వ్యాపారాలు చేయకూడదని మీషాపులలో మాత్రమే వ్యాపారం చేసుకోవాని కమిషనర్ సూచించారు. ఈ పరిశీలనలో ప్రాజెక్ట్స ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి వెంకటేశ్వరరావు, డీఈఈజి శ్రీనివాసరాజు, ఏఈలు ఈశ్వర్‌గుప్తా, శివ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌కు 14వేల మంది విద్యార్థులు

ఆరిలోవ, మే 1, ప్రభాతవార్త

జేఈఈ, నీట్ పరీక్షలకు సిద్ధమయ్యే ఎంతో మంది విద్యార్థుల ఆకాంక్షలను తీర్చిన అన్ అకాడమీ తాజాగా ప్రకటించిన జేఈఈ అర్హత పరీక్షల్లోనూ సత్తా చాటిందని మీడియా ప్రతినిధి తెలిపారు. అన్ అకాడమీలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ పాఠాలు నేర్చుకున్న దాదాపు 14వేల మంది విద్యార్థులు జేఈఈ మెయిన్, 2023 పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారన్నారు. ఇషాన్ ఖండేవాల్ (ఆల్ ఇండియా ర్యాంక్ 11), దేషాంక్ ప్రతాప్ సింగ్ (ఆలిండియా ర్యాంకు 12), నిపున్ గోయల్ (ఆలిండియా ర్యాంకు 13) ఉన్నారు. దాదాపు 145కిపైగా విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించారు. 120 మందికి పైగా విద్యార్థులు 99.9 శాతానికి పైగా మార్కులు సాధించారు.


**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 8500297996

## విద్యార్థి దిశ నిర్దేశంపై అవగాహన సదస్సు



విద్యార్థి దిశనిర్దేశంపై ఆర్క్ స్వచ్ఛంద సంస్థ, ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యంలో ఆర్క్ ఈడి డిఎస్ ప్రసాద్ అధ్యక్షతన సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విశ్రాంత ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు, అతిథులుగా రిటైర్ ఆర్‌జెడి తిరుపతిరావు, ప్రేమసమాజం ప్రసాద్‌రాజు, సమరసితా సేవ ఫౌండేషన్ ప్రతినిధి నరసింహ చారీ, అధ్యాపకులు, గోతి రెడ్డి రాంబాబు, ఆడమ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటరావు, తదితరుల తోపాటు టివి రమణ రిటైర్డ్ హెడ్ మాస్టర్, గోవింద్ మాస్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ త్రినాథ్ రాజు, కొం దల రావు తెలుగు పండితులు కృష్ణ, సత్యన్నారాయణ టీచర్, గుడిమెట్ల సత్యన్నారాయణ మాస్టర్, బొబ్బిలి నాయుడు, విజయ్, కిరణ్ ఖండి వరంబీ శ్రీరామ్ మూర్తి సిరిజాం, సత్యం మాస్టర్ రిటైర్డ్ ఏంఈఓ బీ.సూరిగోవింద, పైడి నాయుడు, అప్పలరాజు, బుజ్జి వేచలం, ఈశ్వరరావు, కృష్ణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థి దిశ నిర్దేశం అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, ప్రస్తుతం సమాజంలో విద్యార్థుల పోకడలు వంటి వివిధ అంశాలపై లోతుగా చర్చలు జరిగాయి. ప్రతీ రెండు నెలలకు ఒకసారి ఈ వేదికలో కలవాలనీ వేదిక మరింత మంది సామాజిక వేత్తలతో కార్యక్రమాలతో పెంచి బలంగా ముందుకు వెళ్లాలని, తల్లిదండ్రులు, టీచర్స్, సంస్థ సభ్యులతో పాఠశాల, కేంద్రంగా గ్రామాల్లో కన్వర్జెన్స్ సమావేశాలు ఏర్పాటు చేయాలని, కరపత్రాలు, కళాజాతాలు ద్వారా సమాజంలో చైతన్యం కలిగించాలనీ, అమ్మఒడి, గురువు, బడి, దైవం గుడి, కాన్సెప్ట్, ముఖ్యంగా గర్భిణులుగా ఉన్నప్పుడు నుండే శిశువుకు సంబంధిన విద్య తల్లికి సంస్కార కేంద్రాలు ద్వారా అందించాలనీ తీర్మానించారు. బిహేవియరల్ కౌన్సిలింగ్ అతి ముఖ్యమైన అంశం అని టీచర్స్‌ను కూడా కౌన్సెలింగ్‌లో ప్రధాన మైన భాగస్వామిగా చేయాలనీ, వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజం, దేశం నిర్మాణం జరగాలి, పిల్లలని సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచాలనీ, విద్యా విన యం, చదువు సంస్కారంపై ఫోకస్‌గా విద్యార్థులను అడ్రెస్ చేయడం ద్వారా ప్రేరణ కల్పించి పరివర్తన మార్పుకి ప్రయత్నం చేయాలనీ నిర్ణయించారు. యువత ద్వారా భారత్ నిర్మాణం శక్తి వంతంగా జరగాలనీ, అందుకు యువతను స్కిల్స్ ద్వారా, నాలెడ్జ్ ద్వారా, మంచి వ్యక్తిత్వం పెంపొందించి యువ భారత్ నిర్మిద్దామన్నారు. విలువైన భాగ స్వామ్యం, లోతైన చర్చలు, సంపూర్ణ దేశభక్తి కలిగిన సంస్కార వేదిక సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## మాడుగుల మండలంలో కొత్త పెన్షన్ల పంపిణీ

మాడుగుల, మే 1, ప్రభాతవార్త



ఈ నెల నుంచి అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పెన్షన్లను సోమవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఎంపీడీవో పీ.మీనా కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.రామధర్మజ ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలో మొత్తం 129 పెన్షన్లు మంజురవగా వాటిలో 28 పెన్షన్లు మాడుగుల గ్రామానికి మంజూరయ్యాయని ఎంపీపీ చెప్పారు. వీటిని ఆయా లబ్దిదారులకు అందజేస్తూ పెన్షన్లను సద్వినియోగ పరుచుకోవాలని జగ నన్నకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సర్పంచు ఎడ్ల కళావతి, ఉప సర్పం చ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పి.విజయలక్ష్మి కే.మహేశ్వరి, వార్డు సభ్యులు ఎస్.జగన్, ఎస్.జ్యోతి, వై.హేమంత్, ఎస్.సత్తిబాబు, ఎన్.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## భర్త హత్య కేసులో భార్య ప్రియుడు తండ్రి, స్నేహితుల అరెస్టు



మృతుడు హరి విజయ్

చోడవరం, మే 1, ప్రభాతవార్త

భర్తను హత్య చేసిన కేసులో మృతుని భార్యతో పాటు భార్య తండ్రి, ప్రియుడు, సహకరించిన మిత్రులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ తర త లించినట్టు చోడవరం ఎస్‌ఐ అప్పలనాయుడు విలేకరులకు తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం చోడవరం మండలంలోని మారుతీ నగర్‌లో సామిరెడ్డి ప్రీతి తన భర్త ఉద్రాక్ష హరి విజయ్ నివాసముంటున్నారు. అయితే తన భర్త ప్రతీ రోజు త్రాగి వచ్చి ప్రీతీకు అతని వెనుక ఇంటిలో మారుతీనగర్‌లో వున్న ప్రణయకుమార్‌తో అక్రమ సంబంధం ఉన్నట్లు ప్రతి రోజు మాటలతో, చేతలతో మానసికంగా శారీరకంగా వేధిస్తున్నట్లు భార్య చెప్పింది. అందువల్ల అతని బాధలు భరించలేక తన భర్తను చంపి తన ప్రియుడు అయిన ప్రణయ్‌తో కలిసి జీవితంను పంచుకోవాలని నిర్ణయించు కున్నానని తెలిపింది. దీంతో తన భర్తను చంపాలనే ఉద్దేశ్యంతో ఏప్రిల్ 18వ తేదీ 2 గంటలకు ఆమె తండ్రి అయిన ముంచంగిపుట్టు మండలం చివుకు చింత గ్రామానికి చెందిన సమరెడ్డి శంకరరావు, చోడవరం మారుతినగర్‌కు చెందిన ప్రియుడు బలయాది సింహసాయి ప్రణయ్, అచ్చుతాపురం మండలం చోడపల్లి గ్రామానికి చెందిన ప్రీతీ స్నేహితులు లావేటి లలిన్ కుమార్, కర్రి రాము, అనకాపల్లికి చెందిన పిట్ల కొండరాజు ఏ బషేర సాయి కలిసి మారుతీ నగర్‌లో ప్రీతీ ఇంటిలో తన భర్త మద్యం మత్తులో నిద్రపోతూ ఉండగా పై వారందరూ ఇంటిలో ఉన్న దుప్పటి, తలగడ సహాయంతో అతనిని ఊపిరి ఆడకుండా చేసి చంపివేసామన్నారు. తదుపరి కారులో తన భర్త శవాన్ని తీసుకొని పాడేరు గవర్నమెంట్ హాస్పిటల్‌కు ప్రీతి తీసుకువెళ్ళి తన భర్తకు గుండెపోటు వచ్చిందని అక్కడ చేర్పించినట్లు, కాని అప్పటికే తన భర్త చనిపోయాడని అక్కడ డాక్టర్ చెప్పినట్లు చెప్పారన్నారు. కాని తన భర్త బంధువులు అనుమానం వ్యక్తం చేయగా పాడేరు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారన్నారు. ఇందులో సదరు ప్రీతి తండ్రి అయిన సమరెడ్డి శంకరరావు పాడేరు పోలీస్ వారికి లొంగిపోయి జరిగిన నేరం గురించి చెప్పగా, వెంటనే వారు మర్డర్ కేసుగా రిజిస్టర్ చేసి ప్రీతి తండ్రి శంకర రావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించి, కేసును చోడవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయడం జరిగిందన్నారు. దీంతో ఈ కేసు దర్యాప్తు అధికారి సీఐ బి.శ్రీనివాస రావు గత నెల 30న మృతుని భార్య ప్రీతి, ప్రియుడు బలయాది సింహసాయి ప్రణయ్, మిత్రులు లావేటి లలిన్ కుమార్, కర్రి రాము, పిట్ల కొండరాజు బషేర్‌లను అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై చెప్పారు.

## కేజీ పురంలో ఘనంగా మోదమ్మ పుట్టినరోజు వేడుకలు

మాడుగుల, మే 1, ప్రభాతవార్త

మాడుగుల మండలం కస్పా జగన్నాథపురం గ్రామస్తుల ఆరాధ్య దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు సోమవారం అమ్మవారి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుంచి అమ్మవారికి ఉదయం నుంచి కుంకుమ పూజలు, అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు చావల్ల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే అమ్మవారి ఆలయంలో భక్తుల అధ్వర్యంలో సాయంత్రం 6గం.లు నుంచి భజన (ఏకాహం) కార్యక్రమం నిర్వహించినట్టు ఆలయ కమిటీ తెలిపింది. గ్రామస్తుడు సహకారంతో ఆలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యార్థిని అభినందించిన డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

మాడుగుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



దేవరపల్లి మండలంలోని బోయిల కింతాడ గ్రామానికి చెందిన పడిదడికల పవన్ కుమార్ జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటాడు. ఏప్రిల్ 13న జరిగిన సెక్షన్ 2 స్పెషల్ మెయిన్స్‌లో 90% టైల్స్‌లో పవన్ ఉత్తీర్ణత సాధించాడు. ఉన్నత విద్యకు ఉచిత సీటు సాధించుకోవడం పట్ల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్‌ను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సోమవారం సత్కరించి, మరింత ఉన్నత విజయాలు సాధించాలని అభినందించారు.

## ముక్కాకు సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

చోడవరం, మే 1, ప్రభాతవార్త

రావికమతం మండలానికి చెందిన ముక్క మహాలక్ష్మి నాయుడుకి 5 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ సోమవారం అందజేశారు. ఇటీవల మహా లక్ష్మి నాయుడు ఆరోగ్య సమస్యలతో బాధ పడటంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే ధర్మశ్రీ కృషితో నిధులు మంజూరు అవడంతో ఆ చెక్కును సోమవారం అందజేసి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు.

## పాండ్రంగి శ్రీ శ్రీ శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారి సిరిమాను రథచక్రాలకు ప్రత్యేక పూజలు

పద్మనాభం, మే 1, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారి సిరిమాను రథచక్రాలకు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ ఎస్‌సి ఎల్.సన్యాసిరాజు (దేవుడు బాబు) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. 2న జరగవలసిన అమ్మవారి సిరిమానోత్సవంకు సిరిమాను రథ చక్రాలు ను సిద్ధం చేసిన పాండ్రంగి గ్రామ భోజరాజు కుటుంబ సభ్యులు సిరిమాను ఉత్సవం కొన్ని కారణాలు వలన అమ్మ వారి పండుగ ఆగినా నేడు రథ చక్రాలు పాండ్రంగి గ్రామానికి తీసుకోని వచ్చి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్‌ఎస్‌డిపి అప్పలనరసింహారాజు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్‌ఎస్‌సిఎల్ సన్యాసిరాజు (దేముడు బాబు) సాగి ప్రశాంత్ రాజు, సాగి సన్యాసి రాజు, ఆర్‌ఎస్ రవికుమార్, కోసర అప్పలనాయుడు, భోజరాజు స్వామినాయుడు పిన్నింటి సారధి. బి.కామరాజు, మహంతి అప్పలరమణ, పి.రామకృష్ణ, రైతులు కుటుంబాలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరైనారు. 2న మంగళవారం జట్లమ్మ తల్లి అమ్మ వారికి పసుపు కుంకుమ ఇచ్చే కార్యక్రమం భారీగా జరుగునని ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలందరు పాల్గొని శ్రీ జట్లమ్మ తల్లి అమ్మ వారి ఆశీస్సులు పొందగలరు అని శ్రీ జట్లమ్మ తల్లి అమ్మవారి ఆలయ చైర్మన్ ఆర్‌ఎస్‌సిఎల్ సన్యాసిరాజు (దేముడుబాబు) తెలిపారు

## జూన్ 6న మాడుగుల మోదకొండమ్మ జాతర



మాడుగుల, మే 1, ప్రభాతవార్త

ఈ ప్రాంత ఇలవేల్పు మాడుగుల అమ్మవారి జాతర మహోత్సవం జూన్ 6న నిర్వహించ నున్నట్టు ఆలయ కమిటీ సోమవారం తెలిపారు. ఇందుకు సంబంధించి ఈనెల మూడవ తేదీ ఉదయం శతకం పుట్టు వద్ద అమ్మవారి కొలువురాట వేయడం జరుగు తుందని కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పల రాజు విలేకరులకు తెలిపారు. అలాగే ఈ నెల 7న గ్రామంలో అమ్మవారి జాతర చాటింపు వేయడం జరుగుతుందని, 9వ తేదీ ఉదయం కొలువు శతకం పట్టు వద్ద ఏర్పాటు చేస్తామని చెప్పారు. జూన్ 6న అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కాబట్టి పురప్రజలు దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆదిరెడ్డి వాసు అరెస్టు అక్రమం

మాడుగుల, మే 1, ప్రభాతవార్త



దివంగత తెలుగుదేశం నేత కింజరాపు ఎర్రంనాయుడు కుమార్తె, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త టిడిపి నేత ఆదిరెడ్డి వాసు అరెస్టు అక్రమమని మాడుగుల టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చిట్ ఫండ్ వ్యవహారాల్లో జగన్ రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసమే బీసీ నేతలైన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును, రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త ఆదిరెడ్డి వాసును సిఐడి పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో గళం విప్పుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ఆదిరెడ్డి కుటుంబంపై కక్ష కట్టడం దారుణమని అన్నారు. ఓవైపు వివేకానంద రెడ్డి కేసులో సిబిఐ దూకుడు పెంచుతున్న క్రమంలో కేవలం ప్రజల దృష్టి మరల్చడానికే బీసీ నేతలను టార్గెట్ చేశారని అన్నారు. ఉత్తరాంధ్రలో మంచి రాజకీయ పలుకుబడి వున్న వర్గానికి చెందిన ఆడబిడ్డ భవానిని మానసిక క్షోభకు గురిచేయడాన్ని జీర్ణించుకోలేని పరిస్థితి వుందని అన్నారు. ఈ తరహా చర్యలు వల్ల జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించే సమయం దగ్గరపడిందని పైలా అన్నారు.

## జగన్నాసుర పాలనకు అంతం..

### టీడీపీకే సాధ్యం : భీమిలి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, మే 1, ప్రభాత వార్త



దుర్గామాత చేతిలో నరకాసురుడు అంతం అయినట్లు, నేడు ఆంధ్ర ప్రజలను పట్టి పీడిస్తున్న జగన్నాసురిని చిత్తు చిత్తుగా ఓడించుటకు ఆంధ్ర ప్రజలు మమేకం కావాలని తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన జగన్నాసుర కార్యక్రమంలో భాగంగా కోరాడ రాజబాబు మాట్లాడారు. వైకాపాకు చెందిన సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డిని నమ్మడం లేదని అన్నారు. ఇక రాష్ట్ర ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవడానికి ప్రజల సానుభూతిని పొందుటకు సొంత చిన్నాన్ననే హతం చేసిన వ్యక్తి రాష్ట్రానికి ఏమి న్యాయం చేస్తారని నిలదీశారు. ప్రజలకు ముఖ్యమంత్రి మీద నమ్మకం లేదని తెలిసే నా నమ్మకం నీవే జగన్ అనే కొత్త నాటకానికి తెరతీశారని అన్నారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా లాంటి ఎన్నో అరాచకాలతో రాష్ట్రం ఎ 1గా ఉందని దుయ్యబట్టారు. జగన్నాసుర రాష్ట్ర పాలనకు నూకలు చల్లే రోజులు దగ్గర పడ్డాయని, దీనికి నిదర్శనం మంత్రులు, ఎమ్మెల్యేలు గడప గడపకు కార్యక్రమానికి వెళితే అక్కడ ప్రజల తిరుగుబాటే ఒక ఉదాహరణ అని అన్నారు. మరలా ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండగలరని అన్నారు. మహిళలు, యువత, విద్యా వంతులు, మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా..? అని ఎదురు చూస్తున్నారని, జగన్నాసుర పాలనకు అంతం దగ్గర పడిందని చెప్తూ జగనాసుర వాల్ పోస్టర్లను చించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లా వెంకట్రావు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓనరాశి అప్పలరాజు, రాష్ట్ర టిఎన్టియుసి జనరల్ సెక్రెటరీ నాగోతి శివాజీ, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మీసాల సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గన్రెడ్డి రమేష్, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు బొద్దాపు శ్రీనివాస, పద్మనాభం మండల పార్టీ ప్రెసిడెంట్ కోరాడ రమణ, విశాఖ పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి జోగా ముత్యాలు, నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్, జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ, చిలక నర్సింగరావు, గరే సదానంద, ఆరో వార్డ్ జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు మామిడిలో ఒక సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు, చంటి టిఎన్టియుసి అధ్యక్షులు నరవ రామారావు షినగం శివ మారోజు సంజీవ్ కుమార్ వాసుపల్లి వంశీ తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త



హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నూతన రాష్ట్ర కార్యవర్గ మొదటి సమావేశం భీమిలిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం లో ముందుగా నూతన కార్యవర్గాన్ని సభ్యులకు పరిచయం చేశారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా పోలు మహంతి జగన్మోహన్‌రావు, ఉపాధ్యక్షురాలిగా మాధవిగణపతి, రాష్ట్ర కార్యదర్శిగా మంత్రి శ్యామ్ ప్రసాద్, కోశాధికారిగా కనుగుల దుర్గా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా వైకుంఠ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రావాడ నాయుడు, కార్యనిర్వాహణ సభ్యులుగా వెంకట రమణ, సూర్యశ్రీనివాస్ ముసునూరి, ప్రసాద్, ప్రశాంత్, చక్రవర్తిలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పోలుమహంతి జగన్మోహన్ రావు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సేవలు మరింత విస్తృతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఎక్కడైనా సరే మానవ హక్కులకు భంగం కలిగితే తమ సభ్యులను సంప్రదించవచ్చని, బాధితులకు సరైన న్యాయం చేయడానికి తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఉపాధ్యక్షురాలు మాధవి గణపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ను విస్తరిస్తామని, అక్కడి ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించే విధంగా తరగతులు నిర్వహిస్తామని అన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌ను 1999లో ప్రారంభించి, ఇప్పటిదాకా ఎన్నో కేసులలో బాధితులకు న్యాయం చేశామని, ఇక ముందు కొత్త కార్యవర్గం సహకారంతో మరింతగా మానవ హక్కుల పరిరక్షణకు పాటుపడతామని చెప్పారు. రాష్ట్ర కొత్త కార్యవర్గాన్ని ఈ సందర్భంగా సన్మానించారు. నూతన కార్యవర్గ సభ్యులతో పాటు, భీమిలి ప్రాంత హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు సన్నీ కాళ్ళ, కంచర్ల శ్రీరామచంద్ర మూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ కార్మికుల మేడే

భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త





శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ కార్మికుల మేడే దినోత్సవ వేడుకలలో భాగంగా మాజీ అధ్యక్షులు కనిమల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ నియామకంతో పాటు మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.కోసూరు మూర్తి, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీనివాస రెడ్డి, సింగిడి అప్పారావు హాజరయ్యారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కోసూరు సత్యనారాయణా చారి, ఉపాధ్యక్షులుగా గిడిజాల బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శిగా యడ్లపల్లి రాంబాబు, ఉప కార్యదర్శిగా చెల్లా చిన్నారెడ్డి, కోశాధికారిగా కనిమల్ల రాము, ఉప కోశాధికారిగా తమ్మిన అప్పారావు, గౌరవ అధ్యక్షులుగా జోగుపల్లి వెంకటరమణను ఎన్నుకోవడం జరిగిందన్నారు. భవన నిర్మాణ కార్మికులలో అర్హులైన వారికి సకాలంలో బీమా పాలసీ అందించాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా చేతి వృత్తుల వారికి పనిముట్లు సహాయం చేయాలని ప్రభుత్వమును సంఘం కోరడం జరిగింది.

## మార్షల్ ఆర్ట్స్ వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-విద్యార్థులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పిలుపు**

భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త



మార్షల్ ఆర్ట్స్ ద్వారా మానసిక ఉల్లాసం, ఫిజికల్ ఫిట్‌నెస్ మెరుగు పడుతుందని, దీని ద్వారా పిల్లల్లో నైపుణ్యత పెంపొంది ఉజ్వల భవిష్యత్‌కు నాంది పలుకుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. వివి రెమో లయన్స్ (డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్) అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిధిలుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు, అసోసియేషన్ అధ్యక్షులు వరహాలు హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ద్వారా పిల్లల్లో వ్యక్తిగత నైపుణ్యం వృద్ధి చెందటానికి ఉపయోగ పడుతుందని అన్నారు. కోచ్, ఫౌండర్ రెమో యాదవ్ ముందుకు వచ్చి వేసవిలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన చాలా గొప్పదని అన్నారు. దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు వరహాలు మాట్లాడుతూ క్రీడలు, మార్షల్ ఆర్ట్స్, కరాటే లాంటివి నేర్చుకోవడం వలన ఎంతో ఉపయోగం ఉందని అన్నారు. కోచ్ రెమో యాదవ్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 6గం.ల నుండి 8గం.ల వరకు ది సిడార్ పాఠశాలలో, సాయంత్రం 6గం.ల నుండి 8 గం. ల వరకు ఎన్టీఆర్ మినీ స్టేడియం, తగరపువలస అక్కరమాని వెంకటరావు ఇంటి సమీపంలో ఈ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ వేసవి శిబిరాలు పూర్తిగా ఉచితంగా ఏర్పాటు చేయడం అయిందని అన్నారు. కావున భీమిలి, తగరపువలస ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పీతల రమణ, అన్నారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమానికి ఆరు అర్జీలు

భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త



జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-1, ఇంజనీరింగ్ విభాగానికి-1, యూసీడీ విభాగానికి-1, రెవెన్యూ విభాగం-3 వచ్చాయి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

## అత్యంత వైభవంగా కుంతీ మాధవస్వామి పంచామృత అభిషేకం



పద్మనాభం, మే 1, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో వెలిసిన కుంతి మాధవ స్వామికి సోమవారం అత్యంత వైభవంగా పంచామృత అభిషేకం జరిగింది. వైశాఖ మాస శుద్ధ ఏకాదశి మోహిని ఏకాదశి సందర్భంగా సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు మాధవ స్వామి సన్నిధిలో వేదమంత్రాలతో శాస్త్రోత్తంగా దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి పంచామృత అభిషేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు దంపతులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో భక్తులు ఈ పంచామృత అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించుట జరిగింది.

## భీమిలి టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పద్మనాభ మండల టిడిపి నాయకులు

పద్మనాభం, మే 1, ప్రభాతవార్త

భీమిలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబుకు సోమవారం పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో పద్మనాభ మండల నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే నాయకులు రాజబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండి రానున్న రోజులలో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ ఎంపీపీ కె.లీలావతి, మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు, వెంకటాపురం సర్పంచ్ కర్రిరమణ శుభాకాంక్షలు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో పేదవాడి ఇల్లు కల నెరవేరింది

ఆనందపురం, మే 1, ప్రభాతవార్త

ఆనందపురం మండలం, వేములవలస గ్రామపంచాయితీలో సోమవారం నవరత్నాల్లో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన పేదవాడి సొంత ఇంటి కల ప్రతి ఒక్కరికి ఇల్లు



ఉండాలని సంకల్పంతో ఘనంగా ఇళ్ల పట్టాలు భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ బేధం లేకుండా అన్ని పార్టీలవారికి అందించే విధంగా జగన్మోహన్ రెడ్డి తలపట్టారని అందరికీ అందేలా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లోకవరపు రామారావు మాట్లాడుతూ వేములవలస రెవెన్యూలో గతంలో 459 ఇళ్ల స్థలాలు కేటాయించామని అందులో బీపీ కల్లాలు 82, ప్రస్తుతం వేములవలసలో ప్రస్తుతం లబ్ధిదారులకు 270 మందికి ప్లాట్స్ ను లాటరీ పద్ధతి ద్వారా రెండు మూడు రోజుల్లో మొత్తం పట్టాలు పంపిణీ చేస్తామని ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే వారు కూడా సచివాలయంలో అప్లై చేసుకోవచ్చు అని 90 రోజుల్లో పట్టాలు ఇస్తామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్మెంట్ స్థలాన్ని ఫిల్టర్ చేసి ఈ లబ్ధిదారులకు ఫ్లాట్స్ కేటాయించామని తెలిపారు. జడ్పిటిసి కోరాడ వెంకటరావు మాట్లాడుతూ గత 30సం.ల్లో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఇళ్ల పట్టాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపార. ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకుఅందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మాధవి, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఎంపీపీ శారద ప్రియాంక, ఎంపీ వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : జడ్పీటిసి కోరాడ వెంకటరావు

ఆనందపురం, మే 1, ప్రభాతవార్త

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని కాబట్టి విద్యార్థులు విద్యలో రాణించి ఉన్న స్థాయికి ఎదగాలని జడ్పిటిసి కోరాడ వెంకటరావు అన్నారు.ఆదివారం మండలంలోని గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు పెద్దపీట వేసినట్లు ఆయన చెప్పారు. విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వచ్చి నూతన అధ్యయనానికి నాంది పలికారని ఆయన అన్నారు. నాడు నేడు



పథకంలో భాగంగా పాఠశాలలో అన్ని వసతులు మెరుగుపరిచినట్లు ఆయన వివరించారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, అమ్మ ఒడి అనేక పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్నట్లు తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగ పరచుకొని విద్యలో రాణించాలని తద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గొట్టిపల్లి హైస్కూల్‌ను భవిష్యత్తులో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తాను కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన అతిథులను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు భీమిలి నియోజకవర్గం వైఎస్సార్సీపి యూత్ అధ్యక్షులు ఇల్లాపు వెంకట్ జగన్ నగదు ప్రోత్సాహన్నందించి వారిని ఉత్తేజపరిచారు. పాఠశాల హెచ్‌ఎం రుత్తల సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకలలో స్థానిక సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, భీమిలి నియోజకవర్గం వైఎస్సార్సీపి యూత్ అధ్యక్షులు ఇల్లాపు వెంకట జగన్, స్కూల్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు చేపట్టిన అధికారులకు ధన్యవాదాలు : పిట్ట సురేష్



భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం తగరపువలస హైవేకి ఆనుకొని ఉన్న చిట్టివలస ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ముందర మురుగునీరు రోడ్డుపై నిలిచి ఉండడం కారణంగా చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేసినందుకు ప్రతిగా నేడు స్పందించి నా జోనల్ కమిషనర్‌కి, ఇంజనీరింగ్ అధికారులకు, పబ్లిక్ హెల్త్ అధికారులకు, సహకరించిన ఇతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు పిట్టా సురేష్ తెలిపారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

భీమునిపట్నం, మే 1, ప్రభాతవార్త





సిఐటియు భీమిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు భీమిలి, తగరపువలస, పద్మనాభం, ఆనందపురం, సొంటాం నేల కుండీలు ప్రాంతాల్లో జెండాలు ఆవిష్కరణ జరిగాయి. ఆటో ముఠా అంగన్వాడీ ఎండిఎం, తోపుడు బండ్లు, భవన నిర్మాణ కార్మికులు, పలు రంగాలు ఈ మేడే ఉత్సవాల్లో ఘనంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మే డే విశిష్టత గురించి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నశించాలని, కార్మికు హక్కులు చట్టాలు మే డే స్ఫూర్తితో కాపాడుకోవాలని, స్టీల్‌ప్లాంట్ పరిరక్షించుకోవాలని, అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి, కార్యదర్శి రవ్వ నర్సింగరావు, జోన్ కమిటీ నాయకులు ఎస్.అప్పలనాయుడు, కే.నాగరాణి, నాగరాజు, ఆటో యూనియన్ నాయకులు నీలాతి రాము, పెంటరాజు, నమ్మ నాయుడు, పంపాను సూర్యనారాయణ, దామోదరం బాబాజీ, భాగంలక్ష్మి, సోం వెంకట్, ఇంటి రాంబాబు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కర్ణాటక ఓటర్లకు బిజెపి హామీల కుమ్మరింత

● నిరుపేద కుటుంబాలకు సాలీనా మూడు సిలిండర్లు ఉచితం ● 30వేల కోట్లతో అగ్రిఫండ్, 3వేల కోట్లతో నదులు, చెరువుల్లో పూడికతీత ● మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా

**బెంగళూరు,మే 1:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. బెంగళూరులో జరిగిన పార్టీ కార్యక్రమంలో భారీ ఎత్తున హామీలు కుమ్మరించింది. నిరుపేదలందరికీ మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందచేస్తామని వెల్లడించింది. విజన్ డాక్యుమెంట్ పేరిట బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఈ మేనిఫెస్టోను విడుదలచేసారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పల సమక్షంలో మేనిఫెస్టో విడుదలయింది. మొత్తం 16 వాగ్దానాలు ఇచ్చిన బిజెపి ప్రతి నిరుపేద కుటుం బానికి అరలీటరు నందిని పాలు, ఐదు కిలోల శ్రీ అన్నశ్రీ ధాన్య అంటే చిరుధాన్యాలు నెలవారీ రేషన్‌కిట్లు అందచేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి పోషణ పేరు పెట్టింది. కర్ణాటక మిల్క్ సమాఖ్యను అమూల్‌తో విలీనం చేయడంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు వెల్లువెత్తించిన తర్వాత బిజెపి నందిని పాలగురించి ప్రకటించింది. ఉగాది, గణేశ హబ్బ, దీపావళి పండుగలకు అందరు నిరుపేద కుటుంబాలకు బిపిఎల్‌కార్డు దారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీచేస్తామని వెల్లడించింది. ప్రతి వార్డులోను అటల్ ఆహార కేంద్రాలను ప్రారంభిస్తామని అందుబాటు ధరల్లో అందరికీ ఆహార ఉత్పత్తులు సరఫరాచేస్తామని వెల్లడించింది. ఆటో, క్యాబ్‌డ్రైవర్లతోపాటు ఉత్పత్తుల డెలివరీ వ్యక్తులకు కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. హెల్త్‌కేర్‌పరంగా బిజెపి ప్రభుత్వరంగ మౌలికవనరులను మరింత పటిష్టంచేస్తామని, మిషన్ స్వాస్థ్య కర్ణాటక ద్వారా నమ్మక్లినిక్‌లు ఏర్పాటుచేస్తామని, వాటన్నింటిలోనూ దయాగ్నస్టిక్ సౌకర్యాలుంటాయన్నారు. ప్రతి వార్డులోను నమ్మక్లినిక్‌లుంటాయన్నారు. సీనియర్ సిటిజన్లకు వార్షిక హెల్త్‌చెకప్‌లుఏర్పాటుచేసామన్నారు. రాష్ట్ర రాజధాని ప్రాంతంగా బెంగళూరును అభివృద్ధిచేస్తామని టెక్నాలజీ వృద్ధి ఉన్న నగరంగా మరింత తీర్చిదిద్దుతామని వివరించారు. సులభతరజీవనశైలి, రవాణా నెట్‌వర్క్‌లతో బెంగళూరును డిజిటల్ ఇన్నొవేషన్ డిజిటల్ హబ్‌గా మారుస్తామని బజిఎపి ప్రకటించింది. రైతులకు రెట్టింపు రాబడులు తెస్తామని ప్రకటించిన బిజెపి వెయ్యికిపైగా కొత్త ఉత్పత్తి సంఘాలను ఏర్పాటుచేస్తామని, వాటిలో 200వరకూ మత్స్యశాఖలో ఏర్పాటుచేస్తామన్నారు. ఐదు అగ్రికల్చర్ పరిశ్రమలను ఏర్పాటుచేస్తామని, మూడు ఆహార శుద్ధి పార్కులను రాష్ట్రంలోప్రారంభిస్తామని వెల్లడించింది. మూడువేల కోట్లతో 17 నదుల్లో పూడికతీత, 500 చెరువుల్లో పూడికతీత చేపడతామని వివరించిన బిజెపి రైతులకు ఈ చర్యలు ఎంతోమేలుచేస్తాయన్నారు. 30వేల కోట్లరూపాయలు అగ్రిఫండ్ ఏర్పాటుచేసి కర్ణాటకలోని వివిధప్రాంతాల్లో మైక్రోస్టోరేజి సౌకర్యాలను వృద్ధిచేస్తామని వెల్లడించింది.




ప్రభుత్వరంగంలో నూరుశాతం ఉద్యోగాల భర్తీ, బిఎంటిసి బస్సులను విద్యుత్ బస్సులుగా మార్చి ఐవి ఛార్జింగ్‌స్టేషన్ల ఏర్పాటు. 1500 కోట్లతో కల్యాణ్ కర్ణాటక అభివృద్ధి, ఉమ్మడి పౌరస్మృతి అమలు, నిర్వాశ్రయులకు పదిలక్షల ఇళ్లస్థలాలు, కర్ణాటక రెసిడెంట్ వెల్ఫేర్ కన్సల్టేటివ్‌కమిటీని ఏర్పాటు, విశ్వేశ్వరయ్య విద్యాస్కీం ప్రారంభం, 2025 నాటికి 5జి ఇంటర్నెట్ అమలు తెస్తామని, 1800 కోట్లతో వరదనియంత్రణ ప్రణాళిక, కర్ణాటక చిత్రపరిశ్రమకు ఇండస్ట్రీహోదా, మతఛాంధస్సుల అరికట్టేందుకు కర్ణాటక పోలీస్‌శాఖలో ప్రత్యేక విభాగం వంటి వాటిని అమలుచేస్తామని బిజెపి హామీ ఇచ్చింది.



## పరాగ్వే అధ్యక్ష ఎన్నికల్లో శాంటియాగోపే విజయం

**శాన్‌నియాగ్(పరాగ్వే), మే 1:** పరాగ్వేకు నిర్వహించిన అధ్యక్ష ఎన్నికల్లో కన్జర్వేటివ్ కొలరాడో పార్టీ విజయం సాధించింది. ఓట్లలో అన్ని బ్యాలెట్లను లెక్కించిన తర్వాత శాంటియాగోకే పెనా ఎన్నికయ్యారు. 42శాతం ఓట్లను సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఆర్థికవేత్తగా పేరున్న శాంటియాగోపేకు ప్రజల్లో మంచి ఆదరణ లభించింది. జాతీయ సంకీర్ణ కూటమి అభ్యర్థిగా పోటీచేసిన ఎఫ్రెయిన్ అలెగ్రేకు 28శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో ఆయన ఓటమిని అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణ అమెరికా దేశంలో సుమారు 70 ఏళ్లపాటు కొనసాగిన రాజకీయ చిత్రాన్ని మొత్తం కొలరాడోపార్టీ మార్చివేసింది. అధికార అధ్యక్ష ఎన్నికల విజేతను ఒకే రౌండ్ ఓట్ల లెక్కింపులో నిర్ణారణ అయింది. 44 ఏళ్ల పెనా మాట్లాడుతూ కొలరాడో విజయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం పరాగ్వే ప్రజల విజయంగా చెప్పారు. భవిష్యత్తులో మనం ఎంతోదయాళ్ళే ఉంది, ఆర్థికవ్యవస్థపతనంను అధిగమించాలని, ఆర్థికలోటును భర్తీచేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఏ ఒక్క వ్యక్తివల్లనో లేదా ఒక పార్టీ వల్లనోసాధ్యం కాదని, సమిష్టికృషితోనే సాధ్యమని తెలిపారు. వివక్షనేతగా ఉన్న అలెగ్రేమాట్లాడుతూ ప్రజల అభ్యున్నతికి మా కూటమి ఎంతోచేసింది, అయితే ఎన్నికల ఫలితాలు ఈకృషి చాలదని తేటతెల్లం చేసాయన్నారు. పెరుగుతున్నఆర్థికలోటుభర్తీకి ఆయన ప్రచారంలో అనేక కొత్త ప్కారాలను కూడా సూచించారు.అంతేకాకుండా అవినీతిని సమూలంగా నిర్మూలిస్తామని హామీలు ఇచ్చారు. తైవాన్‌తో ఉన్న సుదీర్ఘ సంబంధాలను కటిపేసుకుని చైనాతో ముందుకుపోతామని ప్రకటించారు. తైవాన్‌తో సంబంధాలున్న 14 దేశాల్లో పరాగ్వే కూడా ఒకటిగా ఉంది. ప్రస్తుతం ఎన్నికైన కొలరాడోపార్టీ తైవాన్, ఇజ్రాయిల్‌దేశాలతో సంబంధాలు కొనసాగించాలని నిర్ణయించింది.

# కర్ణాటక ఎన్నికలు మోడీ కోసం కాదు

## కన్నడ ప్రజల భవిష్యత్తు, శ్రేయస్సుకోసం: తుమకూరు ర్యాలీలో రాహుల్ గాంధీ

**బెంగళూరు,మే 1:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ప్రధాని మోడీ కోసం కాదని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాని తన ఎన్నికల ప్రసంగాల్లో 91సార్లు తనను నిందించారన్న వ్యాఖ్యలపై రాహుల్ స్పందిస్తూ కర్ణాటకలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ప్రధాని మోడీ కోసం కాదని ప్రజలకు సుస్థిర పాలన అందించే ప్రభుత్వం కోసమని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కర్ణాటక భవిష్యత్తు కార్యాచరణను ప్రశ్నించిన రాహుల్ ఎన్నికలు ప్రధాని మోడీ కోసమా లేక ప్రజలకు సుస్థిరపాలన అందించడంకోసమా అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంకోసం కర్ణాటకలో పర్యటిస్తూ కర్ణాటక శ్రేయస్సు,అభివృద్ధి గురించి మాట్లాడటం మాని కేవలం తన వ్యక్తిగతంపై మాట్లాడటం మోడీ అనుసరించిన రాజనీతికి నిదర్శనమని ఎద్దేవా చేసారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకకు మీరేం చేసారన్నది చెప్పాలన్నారు. వచ్చే ఐదేళ్లకాలంలో మీరు ఏంచేస్తారన్న అంశాలను స్పష్టంచేయాలని, యువత, విద్య, ఆరోగ్యం రంగాలకు ఏమేమి చేస్తారో చెప్పాలని, అవినీతినిరోధానికి చర్యలు ఏమిటన్నది వివరించాలని రాహుల్ పట్టుబట్టారు. తుముకూరు జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో రాహుల్ మాట్లాడుతూ ఈఎన్నికలు మీకోసం కాదు. కర్ణాటకప్రజల భవిష్యత్తు, శ్రేయస్సు కోసమని, కాంగ్రెస్ మిమ్మల్ని 91 సార్లు తిట్టిందని చెప్పారని, కానీ మీరు ఎప్పుడూ కర్ణాటకకు ఏంచేసారో చెప్పలేదని అన్నారు. మీ తదుపరి ప్రసంగాల్లో అయినా కర్ణాటకకు మీరేంచేస్తారన్నది చెప్పాలన్నారు. కర్ణాటకకు ఎప్పుడు పర్యటనకు వచ్చినా మా పార్టీ నాయకులు సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు వారిపనిపైనే మాట్లాడతారని, మా నేతలందరి పేర్లను వల్లిస్తారని, కానీ మీ ప్రసంగాల్లో ఎప్పుడూ మీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పల పేర్లు ఎందుకు ప్రస్తావించరని ప్రశ్నించారు. ఒకటిరెండుసార్లు మీరు వారిపేర్లను ప్రస్తావిస్తే వారుసైతం సంతోషిస్తారన్నారు. కర్ణాటక ఎన్నికలు ఏ ఒక్క వ్యక్తి కోసమో కాదని, నరేంద్రమోడీ కోసమో కాదని కర్ణాటక ప్రజల భవిష్యత్తు శ్రేయస్సు కోసమని రాహుల్ వెల్లడించారు. 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, మహిళలకు గృహలక్ష్మికింద నెలవారీ రెండువేల ఆర్థికసాయం, పదికిలోల బియ్యం ఉచిత పంపిణీ నిరుద్యోగ పట్టభద్రులకు నెలవారీ మూడువేలు, డిప్లొమా హోల్డర్లకు 1500 చొప్పున ఇస్తామని, 25 ఏళ్లలోపు వారికి ఈ నిధి అందుతుందని, మహిళలకు ప్రభుత్వ రంగ రవాణాలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, సఖిపేరిట ఈ సదుపాయం అందుతుందన్నారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకలో భారీ ఎత్తున అవినీతిచోటు చేసుకుంటున్నదని, అన్ని ప్రభుత్వ పనుల్లోను 40శాతం కమీషన్ డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు.



ప్రజాశ్రేయస్సును మరిచారని, నేతలు తమ శ్రేయస్సును చూసుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. సామాన్య మానవుల జేబునుంచే ఇవన్నీ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానికి ఈ 40శాతం కమీషన్ గురించి తెలియనిది కాదని, అన్నీ ఆయనకు అవగాహన ఉందని, మూడేళ్లపాటు జరిగిన ఈ లూటీపై మీరెందుకు చర్యలు తీసుకోవడంలేదని, మీరు కర్ణాటక ప్రజలకు జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేసారు.

## టోక్యో వర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్‌గా జాక్‌మా



**టోక్యో,మే 1:** చైనా ఇకామర్స్ దిగ్గజం ఆలిబాబా గ్రూప్ సహవ్యవస్థాపకుడు జాక్‌మా టోక్యోకళాశాలలో ప్రొఫెసర్ అవతారం ఎత్తారు. టోక్యో వర్సిటీ పర్యవేక్షణలో నడుస్తున్న కళాశాల పరిశోధన సంస్థలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొనసాగేందుకు నిర్ణయించారు.సుస్థిరవ్యవసాయం, ఆహార ఉత్పత్తిరంగంలో జాక్‌మా పరిశోధనలకు నాయకత్వం వహిస్తారని టోక్యో వర్సిటీ ప్రకటించింది. జాక్‌మాకు సొంతంగా జాక్‌మా ఫౌండేషన్‌కూడా ఉంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వాణిజ్య, వ్యాపార, పారిశ్రామికరంగాల్లో తన అనుభవాలను వివరించడంతోపాటు వారిని ఉన్నతస్థాయి ఇతీర్చిదిద్దడంలో తన వంతు కృషిచేయడం కూడా ఇష్టమని పేర్కొన్నారు. అంతేకాకుండా కార్పొరేట్ యాజమాన్యం, సృజనాత్మక ఒరవడులను కూడా విద్యార్థులకు బోధిస్తారు. ఇటీవలి టెక్నాలజీ, ఇంటర్నెట్ కంపెనీలపై వేసిన ఉక్కుపాదం పరంగా జాక్‌మాపైనా చైనా ప్రభుత్వం ఉగ్రరూపం ప్రదర్శిస్తోంది. ఆలిబాబా ఫైనాన్షియల్ అనుబంధ సంస్థ యాంట్‌గ్రూప్ భారీ ఐపిఒకు సైతం బ్రేకులు వేసింది. దానితో చైనా ప్రభుత్వ నియంత్రణ సంస్థల తీరుతెన్నులపై ఆయన విమర్శలుచేసారు. షాంఘైలో జరిగిన ఒక సదస్సులోప్రసంగిస్తూ ఆర్థికవ్యవస్థల లోపాలను ఎత్తిచూపించారు. దీనితో ఆంక్షలు వెల్లువెత్తడంతో అత్యంత నిరాడంబరంగా కొన్నేళ్లపాటుకొనసాగారు. చైనాకు వచ్చేముందు విదేశాల్లోనే ఎక్కువ కాలం గడిపారు. ఇపుడు తాజాగా టోక్యో వర్సిటీకి విజిటింగ్‌ప్రొఫెసర్‌గా నియమిస్తున్నట్లు ఆయన నియామకం అక్టోబరు చివరినుంచి అమలుకు వచ్చినా సోమవారంనుంచే ఆయన బాధ్యతలు చేపడతారని వెల్లడించింది. 2019లో స్థాపించిన టోక్యోకళాశాల టోక్యో వర్సిటీకి అనుబంధంగాపనిచేస్తోంది. పరిశోధకులు, విదేశీ సంస్థలు అనుబంధంగా ఉంటాయి. కాలేజ్ డి ఫ్రాన్స్‌కూడా టోక్యో కళాశాలతోకలిసి పనిచేస్తుంది. డిజిటల్ విప్లవంపైనా దేశంలోను, బయటిప్రాంతంలోను ఉన్న తీరుతెన్నులపై అధ్యనం చేస్తుంది. 2050నాటికి జీవనశైలిలో వచ్చే మార్పులపైనా కూడా పరిశోధనలను జాక్‌మా పర్యవేక్షిస్తారని టోక్యో వర్సిటీ ప్రకటించింది.

## ఏప్రిల్ జిఎస్టీ వసూళ్లు 1.87 లక్షల కోట్లు



**న్యూఢిల్లీ, మే 1:** జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్‌నెలలో 12శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిన వృద్ధిచెంది ఏప్రిల్‌నెల వసూళ్లు 1,85,035 కోట్లువరకూ వచ్చాయని కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. మొట్టమొదటిసారిగా జిఎస్‌టి స్థూల వసూళ్లు 1.75 లక్షలకోట్ల మార్క్‌ను దాటేసాయి. స్థూల జిఎస్‌టి రాబడులు ఏప్రిల్ నెలలో చూస్తే సిజిఎస్‌టి 38,440 కోట్లు, ఎస్‌జిఎస్‌టి 47,412 కోట్లు, ఐజిఎస్‌టి 89,158 కోట్ల వరకూ వసూలయ్యాయని తెలిపింది. ఐజిఎస్‌టిలో 34,972 కోట్లరూపాయలు దిగుమతి ఉత్పత్తులపైనే వచ్చిందని, సెస్‌రూపంలో 12,025 కోట్లువచ్చిందని ఆర్థికశాఖ వివరించింది. దిగుమతులపైనా సుంకాలరూపంలో 901 కోట్లు వసూలు చేసినట్లు వివరించింది. గత ఏడాది ఇదే నెలలో వచ్చిన వసూళ్లకంటే 12శాతంపెరిగాయని పరోక్షపన్నులబోర్డు వివరించింది. దేశీయ లావాదేవీలు కూడా 16 శాతం పెరిగాయి. వరుసగా రెండోసారి కూడా వసూళ్లుపెరిగాయి. కేంద్రం ఫిబ్రవరిలో 1.49లక్షలకోట్లు వసూలుచేస్తే 1.60 లక్షలకోట్లు మార్చి నెలలో వసూలు చేసింది. తాజాగా 1.87 లక్షలకోట్ల రూపాయలు జిఎస్టీరూపంలో వసూళ్లు చేసిందని ఆర్థికశాఖ వివరించింది.

# ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్‌ను హతమార్చాం

## టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్



**అంకారా, మే 1:**సిరియాలోని ఐఎస్ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్ అల్‌ఖురేషీని తాము హతమార్చామని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ ప్రకటించారు. తుర్కిష్ నేషనల్ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఆపరేషన్‌లో ఇస్లామిక్ స్టేట్ చీఫ్ చనిపోయాడని ఎర్డోగాన్ తెలిపారు. తమ ఇంటెలిజెన్స్ అతని కోసం ఎంతోకాలంగా వెతుకుతోందని ఆయన పేర్కొన్నారు. ఐఎస్ చీఫ్ హతమైన విషయాన్ని సిరియాలోని స్థానిక ప్రభుత్వ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. ఉత్తర సిరియాలోని జందారిస్ పట్టణంలో చేపట్టిన ఆపరేషన్‌లో ఐఎస్ చీఫ్‌ను టర్కీ దళాలు మట్టుబెట్టాయని తెలుస్తోంది. టర్కీ నేతృత్వంలోని రెబెల్స్ ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ యేడాది ఫిబ్రవరి 6న వచ్చిన భూకంపంలో ఆ ప్రాంతం తీవ్రంగా దెబ్బతిన్నది. అయితే, ఐఎస్ చీఫ్ హత్యపై సిరియన్ నేషనల్ ఆర్మీ ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. నేషనల్ ఆర్మీకి రష్యా,ఇరాన్ మద్దతు ఇస్తున్నాయి. సిరియాపై ఆధిపత్యం కోసం నేషనల్ ఆర్మీ ఓవైపు, టర్కీ నేతృత్వంలోని రెబెల్స్ మరోవైపు, ఐఎస్ఐఎస్ ఇంకో వైపున ఇప్పటివరకూ పోరాడుతూ వచ్చాయి. జందారిస్‌లో టర్కీ చేపట్టిన ఆపరేషన్ సందర్భంగా దాదాపు గంటసేపు ఏకధాటిగా కాల్పులు జరిగాయని, ఆ తర్వాత ఓ పెద్ద పేలుడుజరిగిందని స్థానికులు తెలిపారు. ఆ ప్రాంతాన్ని టర్కీదళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ దాడిలో ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్ అల్‌ఖురేషీ చనిపోయినట్లు తేలింది.అయితే, అతడు తనను తాను ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. **సిరియాలో ఐఎస్ పాత్ర:** అబుహుస్సేన్ అల్‌ఖురేషీ 2022నవంబర్‌లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థ బాధ్యతలు చేపట్టాడు. అప్పటివరకు ఆ స్థానంలో ఉన్న అబుహాసన్ అల్‌హాస్మీ అల్‌ఖురేషీని దక్షిణసిరియాలో చేపట్టిన ఓ ఆపరేషన్‌లో అమెరికా మట్టుపెట్టింది.2014లో అబుబకర్ అల్‌బాగ్దాదీ నేతృత్వంలోని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థ ఇరాక్, సిరియాల్లోని కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత అమెరికా చేపట్టిన ఆపరేషన్‌లో భారీగా నష్టపోయింది. మిగిలిన కొద్దిపాటి ఉగ్రవాదులు చెల్లాచెదురయ్యారు. మరోవైపు రష్యా మద్దతుతో సిరియా ప్రభుత్వదళాలు కూడా ఐఎస్ ఉగ్రవాదుల్ని మట్టుపెట్టాయి.

## పోస్టర్లు, ఫ్లెక్సీలు పెడితే ముఖ్యమంత్రి కాలేరు!

### అజిత్‌పవార్ పోస్టర్లపై సిఎం ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, మే 1:** పోస్టర్లు, ఫ్లెక్సీలు భారీ ఎత్తున ఏర్పాటుచేసినంతమాత్రాన ఎవ్వరూ ముఖ్యమంత్రి కాలేరని, ఎవరు సిఎం కావాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే పేర్కొన్నారు. తాము ప్రజలకు సేవలకులమని చెపుతూ విపక్షంలో సీఎం పదవికోసం పోటీ మొదలైందని, తమను తట్టుకోవడం వారివల్ల కాదని ఏక్‌నాథ్‌షిండే సెటైర్లువేసారు. మహారాష్ట్రలో తాజా రాజకీయాల నేపథ్యంలో ప్రకంపనలు కొనసాగుతున్నాయి. రాన్నున కాలంలో ఎన్‌సిపి నాయకుడే మహారాష్ట్ర ముఖ్యమంత్రి అవుతాడని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్ వ్యాఖ్యలుచేయడం ఆపై వివిధప్రాంతాల్లో అజిత్‌పవార్ ముఖ్యమంత్రికావాలని కోరుతూ పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు పోస్టర్లను ఆయన మద్దతు దారులుఏర్పాటుచేయడం జరిగాయి. వీటిపైనే షిండే స్పందిస్తూ పోస్టర్లు, ఫ్లెక్సీలతో ముఖ్యమంత్రి అయితే ఇప్పటికే చాలామంది నేతలు అయ్యేవారన్నారు. అజిత్‌పవార్ బిజెపి హైకమాండ్‌తో చర్చలు జరిపారని, ఎన్‌సిపి రానున్న కాలంలో అతిపెద్ద పార్టీగా అవతరించబోతున్నదని, మహారాష్ట్రను పాలించేది ఎన్‌సిపి నాయకుడేనని, ఎన్‌సిపినుంచే ముఖ్యమంత్రి అవుతారన్న జయంత్‌పాటిల్ వ్యాఖ్యలు ఇపుడు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. శరద్‌పవార్ నేతృత్వంలో ఎమ్మెల్యేలంతా ఏకం అయ్యారని సిఎం పదవి తమ పార్టీకే ఖాయమని ఆయన వ్యాఖ్యలు చేసారు. అయితే తాను ఎట్టిపరిస్థితుల్లోను పార్టీని మారడం లేదని అజిత్‌పవార్ ఈ పుకార్లను కొట్టివేసారు.

## మ్యూజిక్ మ్యాస్ట్రో రెహామాన్ కచేరి నిలిపివేత



**పూణె, మే 1:** ఆస్కార్ విజేత సంగీతకారుడు ఎఆర్‌రెహామాన్ సంగీత కచేరిని నిబంధనలకు అనుగుణంగా లేదని మహారాష్ట్ర పూణె నగరంలో నిలిపివేసారు. పదిగంటలు తర్వాత ఈ కచేరి నిర్వహించడానికి వీలులేదని ముందుగానే పోలీసులు ఉత్తర్వులు జారీచేసారు. ముందురోజు నిర్వహించిన ఈ కచేరి వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఒక పోలీస్ అధికారి వేదికపైకి వెళ్లి రహమాన్ ఇతర కళాకారులు, నిర్వాహకులను మ్యూజిక్ షో వెంటనే నిలిపివేయాలని, పది గంటలు దాటినతర్వాత అనుమతులు లేవని స్పష్టంచేయడం విడియోల్లో కనిపించింది. మ్యూజిక్‌మ్యాస్ట్రో రెహామాన్ కచేరికి హాజర య్యేందుకు వేలాదిగా అభిమానులు వచ్చారు. పూణెలోని రాజ్ బహద్దూర్ మిల్స్ ఆవరణలో ఈకచేరిని ఏర్పాటు చేసారు. రాత్రి పది గంటలు దాటినందున నిబంధనలమేరకు షో కొనసాగించవద్దని మేం కోరామని పోలీసులు తెలిపారు. మేం సూచించిన నిబంధనలమేరకే వారు కచేరిని నిలిపివేసారని పోలీస్ అధికారులు తెలిపారు. బందర్‌గార్డెన్‌పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌పాటిల్ మాట్లాడుతూ ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, మేం చేసిన విజ్ఞప్తి మేరకు రెహామాన్ షోను నిలిపివేసారని తెలిపారు.

## రాజద్రోహ చట్టంపై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

### కేంద్రం అభ్యర్థనతో నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 1:** రాజద్రోహ చట్టంపై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు రెండో వారానికి వాయిదావేసింది. ఈ చట్టం పునఃపరిశీలన కీలకదశలో ఉన్నదని, పూర్తి చేయడానికి మరింత గడువు కావాలని కేంద్రం కోరడంతో అందుకు అంగీకరించింది. భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి)లోని సెక్షన్ 124ఎ నిబంధనపై కేంద్రం పున:సమీక్ష ప్రక్రియ ప్రారంభించిందని కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రస్తుతం దీనిపై నిపుణులతో చర్చలు కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అవి పూర్తయిన తర్వాత నివేదికను పార్లమెంట్‌కు పంపించనున్నట్లు తెలిపారు. అందువల్ల ఈకేసుపై విచారణను పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తర్వాత చేపట్టాలని అటార్నీ జనరల్ కోరారు. కేంద్ర అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఈ అంశంపై విచారణను ఆగస్టు రెండో వారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలంనాటి ఈ రాజద్రోహ చట్టం అమలును నిలిపివేస్తూ గతేడాది మే 11న సుప్రీంకోర్టు చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ చట్టంపై కేంద్రం పునఃసమీక్ష జరిపి తదుపరి నిర్ణయంతీసుకునేంతవరకు అమలును నిలిపివేస్తున్నట్లు పేర్కొంది.అప్పటివరకు సెక్షన్ 124ఎ కింద కొత్త కేసులు నమోదు చేయొద్దని ఆదేశించింది. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లు నమోదైన కేసుల్లోనూ కఠిన చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ అంశంపై ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ కోరగా..సుప్రీంకోర్టు తిరస్కరించింది. దానికన్నా ముందు ఈ అంశంపై ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించాల్సి ఉందని తెలిపింది.

# ఢిల్లీ రెజ్లర్ల దీక్షకు నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ మద్దతు

**న్యూఢిల్లీ,మే 1:** బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకుడు మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ డిమాండ్‌చేసారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రెజ్లర్లకు మద్దతు తెలిపిన సిద్దూ బ్రిజ్‌భూషణ్ ఏ తప్పు చేయకపోతే ధైర్యంగా ఎందుకు విచారణ ఎదుర్కొనడంలేదని ప్రశ్నించారు. చట్టం పెద్ద వ్యక్తులకు చుట్టంగా మారుతుందా అని సిద్దూ ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ ఎందుకు ఆలశ్యం అయింది, ఎఫ్ఐఆర్‌ను ఎందుకు బయటపెట్టడంలేదు,అసలు ఫిర్యాదును పోలీసులు పట్టించుకున్నా బ్రిజ్‌భూషణ్‌ను రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.సోమవారం ఆయన దీక్షాశిబిరాన్ని సందర్శించి రెజ్లర్లకు సంపూర్ణ మద్దతుప్రకటించారు. వారి డిమాండ్లు న్యాయబద్ధ మైనవని వాటిని పరిష్కరించడంలో ఎందుకు తాత్సారం జరుగుతోం దన్నారు. పోక్సో చట్టంకింద నమోదయిన కేసులు నాన్‌బెయిలబుల్ అని అయినా ఇప్పటివరకూ ఎందుకు అరెస్టులుచేయలేదన్నారు. పెద్దవారికి ఒకన్యాయం, బాధితులకుమరో న్యాయమా అని నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ ప్రశ్నించారు. వారం రోజులుగా రెజ్లర్ల సమాఖ్య చీఫ్‌ను అరెస్టు చేయాలని, ఆయన్ను పదవినుంచి తొలగించాలని భారీ ఎత్తున డిమాండ్లు వివిన్న రంగాలనుంచి వస్తున్నా పాలకపక్షం ఎంపి అయినందువల్లనే ఆతడిని అరెస్టు చేయడం లేదని సిద్దూ ఆరోపించారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 4276, మృతులు 8

### దేశంలో మొత్తం బాధితులు 4,49,49,671

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4276 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,49,671కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,70,878 మంది కోలుకోగా 47,246 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,547చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.

## వివాదాస్పద ఫ్యాక్టరీల చట్టం ఉపసంహారణ

### మేడే వేడుకల్లో సిఎం స్టాలిన్ వెల్లడి


**చెన్నై, మే 1:** వివాదాస్పదంగా మారిన పనిగంటల సవరింపు చట్టాలను ఉపసంహరించుకునేందుకు తమిళనాడు డిఎంకె ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యాక్టరీల సవరణ బిల్లు 2023ను ఉపసంహరిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వెల్లడించారు. గతనెల 24వ తేదీ ముఖ్య మంత్రి ఈ బిల్లును పెండింగ్‌లో ఉంచారు. రాజకీయ పార్టీలనుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. డిఎంకె మిత్రపక్షాలు సైతం ఈ బిల్లును వ్యతిరేకించాయి. అన్ని ట్రేడ్‌యూనియన్లు కూడా ఈ బిల్లును వెంటనే ఉపసంహరింపచేయాలని డిమాండ్‌చేసాయి. మేడే వేడుకల సందర్భంగా ఈ వివాదాస్పదంగా భావిస్తున్న పనిగంటల సవరణకోసం తెచ్చిన ఫ్యాక్టరీలచట్టం సవరణ బిల్లును ఉపసంహరిస్తున్నట్లుప్రకటించారు. ఈ బిల్లు కేవలం ఒక విభాగానికి చెందిన పరిశ్రమలకోసమే తెచ్చామని, అన్ని రంగాలకోసం కానేకాదన్నారు. అయితే ఈబిల్లును వివిధ రాజకీయపక్షాలు, ట్రేడ్‌యూనియన్లు వ్యక్తంచేసిన ఆందోళనలమేరకు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ బిల్లు ఉపసంహారణ సమాచారం అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావు కార్యాలయం నుంచి నిర్దేశిత సమయంలో ఎమ్మెల్యేలందరికీ పంపిణీచేయడం జరుగుతుందని సిఎం స్టాలిన్ వెల్లడించారు.



# ప్రపంచదేశాల్లో 68.71 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.63 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లోను ద్వీపకల్పదేశాల్లోను వెలుగులోకి వస్తున్న కరోనా ఉప వేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఆదేశాలప్రజలను మరింత కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 68.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.63 లక్షలమంది చనిపోయారు. మరో 39,303 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 65.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.88 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.51 లక్షలమంది చనిపో యారు. మరో 6415 మందిపరిస్థితి విషమించింది. రవకిరీలు 24.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.27 లక్షలమంది చనిపోయారు. మరో 6537 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.92 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తూనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.65కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,572 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,142 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,752 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,719 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,792 మందిపరిస్థితి ఇప్ప టికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే మొత్తం 1.41కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 27,243 మంది చనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,544 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనక రంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులి టెన్లు విడుదల చేసాయి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మునిసిపల్ పాలన మరియు పట్టణాభివృద్ధి (A1) విభాగము
నెం.02/2023-24/AEE/ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 28.04.2023
పని పేరు: శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస చింతాడ లేఅవుట్ వద్ద ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంక్‌లకు, ఇరిగేషన్ ట్యాంక్ నుండి 90 mm దయా HDPE పైప్‌లైన్ తాత్కాలిక నీటి సరఫరా నిమిత్తం ఏర్పాటు. అంచనా విలువ: రూ.9,50,000/- స్వీకరణకు చివరి తేది: 06.05.2023 సా.4.30 గం. వద్ద. డౌన్‌లోడ్ ప్రారంభం: 29.04.2023 ఉ.11.00 గం. వద్ద. సంబంధిత అధికారి పేరు, చిరునామా: EE, PH డివిజన్, సర్వీస్ రిజర్వాయర్ కాంపౌండ్, ASN కాలనీ, శ్రీకాకుళం-532001. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (PH) శ్రీకాకుళం
DIPR.No.9338/CL/Advt/1/1/2022-23, తేది: 01.05.2023


న్యూ ఫొటో లుక్: అషూరెడ్డి

# బాలకృష్ణ సినిమాతోనే మోక్షజ్ఞ అరంగేట్రం



'నందమూరి' నట వారసుడు మోక్షజ్ఞ. ఎంట్రీ కోసం అభిమానులో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే విదేశాల్లో నటన పై కోర్సులు చేస్తున్నారట ఆయన.. కాగా మోక్షజ్ఞ తొలి చిత్రానికి ముహూర్తం కుదిరిందని టాక్.. ఈచిత్రానికి బోయపాటి శ్రీను దర్శకుడు అంటున్నారు.. ఈచిత్రం లో మోక్షజ్ఞ మెయిర్ లీడ్ కాద.. త్వరలో బాలయ్య తో బోయపాటి శ్రీను చేయబోయే సినిమా నవంబర్ నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.. అఖండ2గా రాబోతున్న ఈచిత్రంలో మోక్షజ్ఞకు కూడ స్పెషల్ రోల్ రాశారని తెలిసింది. బోయపాటితో అయితేనే మోక్షజ్ఞ ఎంట్రీ ఓ రేంజ్‌లో ఉంటుందని బాలకృష్ణ భావిస్తున్నారని తెలిసింది.. అదే జరిగితే ఫ్యాన్స్‌కు పండగే ఇది.. మరో వైపు బాలయ్య సినిమాతోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఉంటే బాగుంటుందని నందమూరి ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తంచేస్తూ ఆనందంలోఉన్నారు.

# 'మోసగాళ్లకు మోసగాడు' రీరిలీజ్

సూపర్‌స్టార్ కృష్ణ జయంతి పురస్కరించుకుని మే 31న అభిమానుల కోరిక మేరకు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని మళ్లీ విడుదల చేస్తున్నామని ప్రముఖనిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు తెలిపారు.. పద్మాలయ సంస్థకు పునాది మోసగాళ్లకు మోసగాడు.. చిత్రం... ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీసినప్పటికీ మాకుఎప్పటికీ గుర్తుండిపోయేలా చిత్రం అన్నారు. అభిమానుల కోరిక మేకరకు కృష్ణగారి జయంతిని పురస్కరించుకుని మే 31న ఈచిత్రాన్ని అన్ని హంగులతో 4కేలో మళ్లీ విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈమేరకు సోమవారం మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ఆ రోజుల్లో ఈసినిమాను తీయటానికి మాకు స్ఫూర్తి ఎన్టీఆర్‌గారే అన్నారు. అయన ఎన్ఏటి ద్వారా ఎన్నో విజయవంతంమై చిత్రాలు తీశారన్నారు. మనం కూడ సంస్థను




స్థాపించి చిత్రాలు తీయాలనే కోరికతో స్థాపించబడ్డ సంస్థ పద్మాలయ అన్నారు. మోసగాళ్లకు మోసగాడు తర్వాత పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు, పాడిపంటలు, చిత్రాలు జూబ్లీలు ఆడాయన్నారు. కృష్ణగారి జయంతి సందర్భంగా మే31న మోసగాళ్లకు మోసగాడు చిత్రాన్ని ఎంచుకోవటానికి కారణం కృష్ణగారి అభిమానులు అన్నారు. మళ్లీ థియేటర్‌లో విడుదల చేయమని కోరారని తెలిపారు.. అభిమానుల కోరిక మేరకు కృష్ణగారికి ఘనమైన నివాళిగా ఈచిత్రాన్ని మళ్లీ విడుదల చేయనున్నామని తెలిపారు.. అదే విధంగా కృష్ణగారు నటించిన అల్లూరి సీతారామరాజు విడుదలై నేటికి 49 ఏళ్లు పూర్తయిందన్నారు. వచ్చే ఏడాది 50 ఏళ్లు పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

# 'భోళాశంకర్' వింటేజ్ మాస్ లుక్

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, అనిల్ సుంకర మెగా మాసివ్ మూవీ భోళాశంకర్. నుంచి చిరంజీవి వింటేజ్ లుక్ పోస్టర్లను తాజాగా విడుదల చేశారు... మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో హై అక్టేస్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను పూర్తిచేశారు. దీంతో 80శాతం షూటింగ్ పూర్తయింది... మేడే సందర్భంగా చిరంజీవి వింటేజ్ మాస్ లుక్‌లో కన్పించే మూడు కొత్త పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మెగాస్టార్ గ్రే కలర్ యూనిఫాంలో టాక్సీడ్రైవర్‌గా కన్పిస్తున్నారు.. ఓ పోస్టర్‌లో టీ




టైమ్‌ని ఆస్వాదిస్తూ కన్పించారు. చార్మింగ్ స్టైల్‌తో యంగ్ అండ్ డైనమిక్‌గా కన్పిస్తున్నారు మెగాస్టార్.. చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్, వెన్నెల కిశోర్ ఇతరులతో కూడిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్న ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ కోల్‌కతాలో ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత చిరంజీవి తమన్నాపై ఓ పాటను చిత్రీకరించేందుకు యూరప్ వెళ్లనున్నారు.. మహతి స్వరసాగతర్ రాకింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. యూరప్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొంత టాకీ పార్ట్ క్లైమాక్స్ షూట్, భారీ సెట్ సాంగ్ చిత్రీకరిస్తారు. దీంతో జూన్ నెలాఖరుకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు యాక్షన్ సముపాళ్లలో ఉండనున్నాయి..తమన్నా హీరోయిన్‌గా, కీర్తిసురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తున్నారు.. సుశాంత్ ఈసినిమాలో లవర్‌బాయ్ పాత్రలో కన్పించనున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'రామబాణం' గ్యారెంటీ హిట్: గోపీచంద్

లక్ష్యం, లౌక్యం వంటి హిట్ సినిమాల తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. గోపీచంద్ మాట్లాడుతూ, ఇంత మంచి కథను అందించిన భూపతిరాజాగారికి ధన్యవాదాలు అన్నారు. కమర్షియల్ ఫార్మాట్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషన్ ఉంటే ఎంత బాగుంటుందో ఈ కథ అంత బాగుంటుందన్నారు. ఈ కథను వాసు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. మా గత చిత్ర లక్ష్యం, లౌక్యం మాదిరిగానే ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఉంటాయన్నారు. డింపుల్ హాయతి బాగా చేసిందని, ఆమెకు మంచి




భవిష్యత్ ఉంటుందన్నారు. ఖుష్బుగారితో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా మే5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. అందరినీ కచ్చితంగా అలరిస్తుందని అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఈసంస్థ నిర్మాతలు, హీరో ఎపుడూ పాజిటివ్‌గా ఉంటారని అన్నారు. భూపతిరాజాగారు మంచి కథను అందించారన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మరో మంచి విజయం దక్కాలని కోరుకుం టున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ డింపుల్ హాయతి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, రచయిత, నిర్మాత కోన వెంకట్, దర్శకుడు మారుతి, దర్శకుడు సంపత్‌నంది, నటుడు ఆలీ, సప్తగిరి, భూపతిరాజా, స్క్రీన్ ప్లే రచయిత అబ్బూరి రవి, రచయిత మధు, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి, గీత రచయిత భాస్కరభట్ల మాట్లాడారు.

# రాజ్‌తరుణ్ 'పురుషోత్తముడు'

రాజ్‌తరుణ్ హీరోగా శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థ 'పురుషోత్తముడు' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మేడే రోజున ఘనంగా ప్రారంభించారు.. రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి రామ్ భీమన దర్శకత్వం వహిస్తున్నారు. ముంబైకు చెందిన హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, స్వామినాయుడు, రాజా రవీంద్ర, సూర్యకిరణ్, చేతన్ చీను, దాసరి కిరణ్‌కమార్, మధు మాదాసు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దర్శకుడు రామ్ బీమన మాట్లాడుతూ, కోవిడ్ తర్వాత సమయం తీసుకుని మంచి స్పాన్ ఉన్న




కథను రాసుకున్నానని తెలిపారు. ఆకతాయి చిత్రం తర్వాత చేస్తున్న సినిమా మంచి కథ కుదిరిందన్నారు. ముంబైలో సెటిల్ అయిన తెలుగువారైన నిర్మాత రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నేను చెప్పిన కథను విని మన మూలాలను మర్చిపోకుండా కథను అంగీకరించా రన్నారు.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, రాజమండ్రి, కేరళలో ఓ పాటను విదేశాల్లో తీయబోతున్నామని తెలిపారు జూన్ 1 నుంచి రెగ్యులర్ సూటింగ్ జరుగుతుందని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, దర్శకుడు కథ చెప్పగానే కొత్తగా అన్పించిందన్నారు. చక్కటి ఫ్యామిలీ డ్రామా, అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు గోపీసుందర్, నిర్మాత రమేష్ తేజావత్, మరో నిర్మాత ప్రకాష్ తేజావత్, హీరోయిన్ హాసిని, సినిమాటోగ్రాఫర్ పిజి విందా మాట్లాడారు.

# శరవేగంగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' పనులు



గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ మరో మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం చేతులు కలిపారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఈ చిత్ర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైంది.. పది రోజులపాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు మొదటి షెడ్యూల్‌కు సంబంధించిన ఎడిటింగ్ పనులు కూడ ఇప్పటికే మొదలయ్యాయి. తాజాగా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడ మొదలవ్వటం విశేషం..పవన్, హరీశ్‌శంకర్ కలయిలో గబ్బర్‌సింగ్ ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే.. కాగా ఉస్తాద్ భగత్‌సింగ్ మ్యూజిక్ సిట్టింగ్స్ మొదలయ్యాయని తెలుపుతూ మేకర్స్ తాజాగా ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో దేవిశ్రీ, హరీశ్‌శంకర్ ఎంతో హుషారుగా కన్పించారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామి మేకర్స్ తెలిపారు.

# 'సెల్ఫిష్' కోసం కొత్తగా ప్రయత్నిస్తున్నాం: దిల్‌రాజు

యంగ్ హీరో ఆశిష్, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్‌తో రాబోతున్నారు. పోస్టర్‌లో ఆశిష్ మాస్ క్యారెక్టర్, నిర్లక్ష్య ధోరణి వైఖరిని మనం ఇప్పటికే చూశాం.. సోమవారం ఫస్ట్‌సింగిల్‌ను లాంచ్ చేశారు. ఇది హీరో పాత్ర తాలూకా మరోకోణం చూపుతుంది.. ఇది సెల్ఫిష్ దిల్ కా ఫస్ట్ బీట్ ,.దిల్ ఖుష్ అనే పాటలో హీరోయిన్ పాత్ర పోషించిన ఇవానాని ఆరాధించే హీరో ఆనం దాన్ని




ప్రజెంట్ చేస్తుంది. పాటను తెలుగు, హిందీ పదాల అందమైన అల్లికతో రామజోగయ్య శాస్త్రి రాశారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందించారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరూ కష్టపడి మంచి సాంగ్ చేశారన్నారు.కొత్తదనంతో తీసిన చిత్రాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయన్నారు.కొత్తదనం లేకపోతే చూడటానికి ప్రేక్షకులు రెడీగా లేరన్నారు..ఆశిష్, విశాల్ కాశీ, రామజోగయ్యశాస్త్రి మాట్లాడారు. హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రానికి అశోక్ బంద్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

# 'బలగం' సంగీత దర్శకుడికి ఫాల్కే పురస్కారం



సూపర్‌డూపర్ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సినిమా బలగం.. బంధాలు, బంధుత్వాల గురించి మనసులను తాకి మరీ చెప్పిన చిత్రమిది.. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు.. హర్షిత్‌రెడ్డి, హన్షిత ఫ్యాషన్‌తో నిర్మించారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈసినిమాను సమర్పిం చారు. కుటుంబ కథాచిత్రంగా ప్రేక్షులను ఆకట్టుకుంది.. తెలంగాణ ఆత్మ, తెలంగాణ సంస్కృతి, తెలంగాణలో బంధాలు, బంధుత్వాలు, విలువలు మట్టివాసనను చెప్పిన బలగం చిత్రాన్ని ఎన్నో అవార్డులు వచ్చాయి.. తాజాగా 13వ దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ సినిమా పేరు మార్మోగుతోంది.. బలగం సంగీత దర్శకుడు భీమ్స్‌సిసిరోలియోకు ఉత్తమ సంగీత దర్శకుడిగా ఈవేదిక మీద అవార్డు దక్కింది. టీమ్‌తోపాటు నిర్మాత హర్షిత్‌రెడ్డి కూడ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. దాదాపు 780పైగా సినిమాలు ఈపోటీలో పాల్గొన్నాయి. 81 దేశాల నుంచి సంగీత దర్శఉకలు పోటీపడ్డారు.బలగం సంగీత దర్శకుడు బీమ్స్‌ను వరించింది.. ప్రియదర్శి పులికొండ హీరోగా నటించారు.. కావ్య కల్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది..

# 'విమానం'లో అనసూయ లుక్



విలక్షణ నటుడు దర్శక, రచయిత సముద్రఖని ప్రధాన పాత్రలో వస్తున్న చిత్రం 'విమానం'.. అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా భార్య లేకపోయినా కొడుకుని అల్లారు ముద్దుగా పెంచే తండ్రి వీరయ్య పాత్రలో సముద్రఖని నటిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధం ఆ కుమారుడి విమానం ఎక్కాలన్న కోరిక చుట్టూ సినిమా సాగుతుంది.. ఈచిత్రంలో అనసూయ భరధ్వాజ్ పాత్ర ప్రత్యేకంగా ఉండబోతున్నట్టు తెలిసింది. తాజాగా విమానం చిత్రం మేకర్స్ మేడే సందర్భంగా అనసూయ భరద్వాజ్ లుక్‌తోకూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో అనసూయ చీర ధరించి కన్పించింది.. ఈ లుక్‌న చూస్తుంటే ఆమెపాత్ర ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రం జూనన 9న విడుదల కాబోతోందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.

# 'మామా మశ్చీంద్ర' ఫస్ట్ సింగిల్



నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్ర. లో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు మంచి స్పందన వచ్చింది.. తాజా గా మొదటి సింగిల్ 'గాలుల్లోన...' లిరికల్ వీడియోను మే 4న విడుదల చేయను న్నారు. చైతన్ భరద్వాజ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తు న్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సుధీర్‌బాబు, దుర్గా, డిజే గెటప్స్‌లో కన్పించారు.. మిర్నాలిని రవి డీజే వైపుచూస్తూ ఉండగా, ఈషారెబ్బా చేతిలో బర్గర్ పట్టుకున్న దుర్గాతో సెల్ఫీ తీసుకుంటుంది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.

# లవ్, సైకలాజికల్ థ్రిల్లర్ 'అన్వేషి'



ఓ యువకుడు డిటెక్టివ్ అవ్వాలనుకుంటాడు. అదే సమయంలో ప్రేమలో పడతాడు.. నచ్చిన అమ్మా యితో సంతోషంగా ఉంటాడు. అయితే అనుకోకుండా అతని జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది..మా కథకు ఉన్న సంబంధం ఏంటినేది తెలియాలంటే అన్వేషి సినిమా చూడాల్సిందే అంటున్నారు నిర్మాత టి.గణపతిరెడ్డి.. విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరో యిన్లుగా రూపొందుతున్న లవ్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్ అన్వేషి... రుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. టీజర్ సోమవారంప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు.

# ఘనంగా మేడే కార్యక్రమం




**గార, మే 1 ప్రభాతవార్త**

గార మండల కేంద్రంలో సోమవారం ఘనంగా మేడే కార్యక్రమం జరిగింది. తొలుత సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లు మహాలక్ష్మి జెండా ఎగురవేశారు. ఆ తర్వాత జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1996లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పనిదినం కార్మికుల హక్కుల కోసం పోరాటం జరిగిందని ఫలితంగా కార్మికుల హక్కులు సాధించారు. మోడీ ప్రభుత్వం 46 కార్మిక చట్టాలను, 4 లేబర్‌కోడ్‌లుగా మార్చి నిర్వీర్యం చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి రైతులను నిర్వీర్యం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన భవన, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, రమణమ్మ, నీలవేణి, జగన్, రాము పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

**శ్రీకాకుళం, మే 1 ప్రభాతవార్త**



స్థానిక బొంపాడవీధి అరసవిల్లి జంక్షన్‌లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు అనుబంధం దుర్గాభవాని యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో భాగంగా కార్మికుల పోరాటాలు, విజయాలు హక్కుల సాధన తదితర అంశాలపై యూనియన్ నాయకులు ప్రసంగించారు. మేడే స్ఫూర్తితో కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేలా పాలకుల విధానాలను ప్రశ్నిస్తూ నిరంతర పోరాటాలకు సన్నద్ధం కావాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కోవిడ్ సమయంలో విశిష్ట సేవలందించి కార్మికులకు అన్ని విధాలుగా వైద్యసహకారం అందించిన పిఎంపి వైద్యులు ఇంజరాపు మోహనరావు సేవలకు కార్మికులు కొని యాడుతూ ఆత్మీయసత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో కె.సంతోష్, వై.అప్పారావు, నాగరాజు, ప్రసాద్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## జగనాసుర పాలనను అంతం చేయాలి : టీడీపీ నేతల పిలుపు



**పలాస, మే 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి రావణాసుర పాలన కొనసాగిస్తున్నారని పలాస టీడీపీ కార్యాలయం ఆగ్రహంవ్యక్తం చేస్తూ పత్రిక సమావేశం నిర్వహించారు. పలాస మున్సిపాలిటీలో తెలుగుదేశం కార్యాలయంలో పది తలలతో ఉన్న జగన్మోహన్‌రెడ్డి ప్రతులను తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు ముక్కలుగా చింపివేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు వజ్జ బాబూరావు, పీరికట్ల విఠల్, గాలి కృష్ణారావు, లొడగల కామేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ప్రజలందరూ రావణాసుర రాజ్యం పోయి, రామరాజ్యం రావాలంటే చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో లిక్కర్‌మాఫియా, ఇసుకమాఫియా, మైనింగ్ మాఫియా, మద్యం మాఫియాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఆర్థిక నేరగాడైన జగన్మోహన్‌రెడ్డి సిఎంగా ఉండటం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అని ఆర్థిక నేరగాడైన సీఎంను మంత్రులు, ఎమ్మెల్యేలు ఫాలో అవుతూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరూ చంద్రబాబునాయుడు నాయత్వాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఎదురుతిరిగి ప్రశ్నించేందుకు ప్రయత్నించినా, ఎవరైనా బెదిరించడం, అణగదొక్కడం లేదా అరెస్ట్ చేయడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జ బాబూరావు, లోడగల కామేష్, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్,జోగ మల్లి, గురిటి సూర్యనారాయణ, బి.రాజు, చక్రధర్, రవిశంకర్, శంకర్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో అపార నష్టం

**గార, మే 1 ప్రభాతవార్త**

ఆది, సోమవారాల్లో కురిసిన అకాల వర్షంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పత్తికాలు,పొట్టజొన్న, మిరప పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఆరుగాలం కష్టం బూడిదైంది. ఈ నష్టం ప్రభుత్వం భరించాలని రైతులు కోరుతున్నారు.

## భేతాళపురం పంచాయతీలో హెూరెత్తిన మా నమ్మకం నువ్వే జగనన్న



**మందస, మే 1 ప్రభాతవార్త**

మండలంలో బేతాళపురం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గడపగడపకు వెళ్లి వాళ్లు అనుమతితో స్టిక్కర్లు అతికించి ప్రజామద్ధతు కోరడం జరిగింది. వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన కార్యక్రమాల్ని ప్రతిగడపగడపకు క్షుణ్ణంగా వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి అప్పలరాజును అఖండ విజయంతో గెలిపించాలని జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దానయ్య, సర్పంచ్ సింహాద్రి, ఎంపీటీసీ వాసు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, కన్వీనర్లు జుత్తు పాపారావు, తాడల దామోదర్, గ్రామ పార్టీ అధ్యక్షుడుజుత్తు నారాయణ, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు గుంటూ లింగరాజు,గృహసారధులు మరియు పార్టీ ముఖ్యనాయకులు రూపారావు, కపిల్, మోహనరావు,రుషి, అప్పలస్వామి,సూరి, గణేస్,రామారావు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం

**ఆమదాలవలస, మే 1 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతంలో రైతులు తమ భూములు చౌడుబార కుండా,ఆరోగ్యంగా ఉండేందుకు మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. అతిగా ఎరువులు, క్రిమిసంహారక మందులు ఉపయోగించకుండా, పాతపద్ధతిలో పెంటగెత్తం, పశువులపేడ, వర్మీకంపోస్టు తదితర నేలకు సారవంతమైన పద్ధతుల్లో కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ విధానం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, చిరుధాన్యాల సాగు పద్ధతులను అవలంభిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మండల పరిధిలో కొత్తవలస గ్రామసంఘం మహిళలతో సోమవారం నవధాన్యాల సాగు-నేలతల్లికి బాగు అను నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు విఓఏ గురుగుబెల్లి భారతి, క్లస్టర్ కోఆర్డినేటర్స్ రమణ, చంద్రరావు, రాప్పడుతో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల కోఆర్డినేటర్ నక్క చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ జెసిబిలు, ట్రాక్టర్లుపై చర్యలేవి?



**ఆమదాలవలస, మే 1 ప్రభాతవార్త**

ఆమదాలవలస మున్సిపాలిటీలో ఉన్న చెరువులను అక్రమార్కులు వదలడం లేదు. రాత్రనక,పగలనక నిరంతరం గృహ అవసరాలకు ఇటుకల బట్టీలకు,ఎన్‌హెచ్5 రోడ్డు విస్తరణ పనులకు ఎర్రమట్టి, కంకరమట్టిని తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.ఈ మట్టికి అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి కొంత ఆదాయం వచ్చేది కాని ఎటువంటి అనుమతులు లేకుండా ఈ అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ తతంగం అంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి చూసి చూడనట్లు అక్రమార్కుల పట్ల ఉదాసీనత చూపుతున్నారని పట్టణ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ గ్రావెల్ మట్టి, ఎర్రమట్టి, కంకర మట్టి ట్రాక్టర్లు ప్రధాన రహదారి గుండా స్పీడుగా వెళ్లడం వల్ల ప్రయాణీకుల కళ్లల్లో మట్టి పడడంవల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే ప్రధాన రహదారి గుండా వెళ్లినప్పటికి ఏ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎందు కంటే అధికారపార్టీ నాయకులు కాబట్టి చర్యలు లేవని పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పట్టణానికి అనుసరించి సుమారు 10 చెరువులు ఉన్నాయి. ఆ చెరువులో 10అడుగులు లోతు వరకు తవ్వేస్తున్నారు. ఇప్పటికే చెరువు గర్భాలన్నీ రూపురేఖలు లేకుండా చేశారు. రానున్న రోజుల్లో కొండలు కూడా తవ్వి చెరువులు గర్భాల వలే చదును చేసే ప్రయత్నంలో అక్రమార్కులు ఉన్నారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆమదాలవలసలో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అంతెందుకు ఇటీవల లక్ష్మిడిపేట ఎర్రయ్య చెరువులో సచివాలయ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారికి పట్టుబడ్డ జెసిబి, ట్రాక్టర్లు పట్టుబడ్డాయి.స్వయంగా జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా జెసిబిలపై, ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయాలని తహశీల్దార్ ఆదేశాలు ఇచ్చినప్పటికి చర్యలు శూన్యమని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇక్కడ జరుగుతున్న మట్టి మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ఆమదాలవలస ప్రజలు కోరుతున్నారు.

## కిడ్నీ బాధితురాలకు పింఛను పంపిణీ

**సంతబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం పంచాయతీ పరిధిలోని సుగ్గువానిపేట గ్రామానికి చెందిన సుగ్గు భారతమ్మ అనే కిడ్నీ బాధితురాలుకి ప్రభుత్వం పింఛను మంజూరు చేసింది. ఈ మేరకు సర్పంచ్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి చేతుల మీదుగా సోమవారం పింఛను కింద 10వేల రూపాయలు ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## లబ్బలో 23వ వారం వైఎస్సార్ పొలంబడి నిర్వహణ



**కొత్తూరు, మే 1 ప్రభాతవార్త**

కొత్తూరు మండలం మారుమూల గిరిజన గ్రామమైన లబ్బలో 23వవారం పొలంబడి నిర్వహించినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రధానంగా నవధాన్యాలు సాగు విధానంపై ప్రకృతివ్యవసాయ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రమైన కొత్తూరు రైతు భరోసా కేంద్రం వద్ద ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2023కు సంబంధించిన ఆరు రకాల పోస్టర్లను ఎడిఏ బొడ్డేపల్లి రాజగోపాల్ పంపిణీ చేసినట్లు తెలియజేశారు. రానున్న ఖరీఫ్ కాలంలో రాగులు కొర్రలు తదితర పంటలపై రైతులకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. అలాగే గట్లుపైన కంది కూరగాయలు వంటి విత్తనాలను సబ్సిడీ ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు ఎడిఏ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలియజేశారన్నారు. కార్యక్రమంలో ఎడిఏ బొడ్డేపల్లి రాజగోపాల్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఎస్‌డిఏ బాబాజీ,సంజీవరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఉమామల్లేశ్వర స్వామి కళ్యాణం

**సంతబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త**

మండలంలోని ఆకాశలక్కవరం గ్రామంలో శ్రీఉమామల్లేశ్వరస్వామి కళ్యాణం సోమవారం కన్నుల పండుగగాజరిగింది. గ్రామస్తులు, భక్తులు సహకారంతో ప్రతి ఏటా ఈ కళ్యాణం నిర్వహిస్తుంటారు. వేద పండితులు మల్లేశ్వరస్వామి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో పంచాయతీ పరిధిలోని వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈకళ్యాణం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఓండ్రుజోల డీలర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన తహశీల్దార్



**కొత్తూరు, మే 1 ప్రభాతవార్త**

కొత్తూరుమండలం ఓండ్రుజోల గ్రామపంచాయతీలో సుమారు 120 మంది లబ్ధిదారుల రేషన్ బియ్యం అందలేదన్న జేసీకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తూరు తహశీల్దార్ పి.బాల సోమవారం గ్రామాన్ని సందర్శించినట్లు సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర స్థానిక విలేకర్లకు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఇటీవల ఓండ్రుజోల డీలర్ రేగాన తిరుపతిరావు గ్రామానికి చెందిన 120 మంది లబ్ధిదారుల రేషన్ సుమారు 20 క్వింటాలు బియ్యం అందజేయలేదని పలువురు లబ్ధిదారులు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తూరు తహశీల్దార్ పి.బాల సోమవారం గ్రామాన్ని సందర్శించి పలువురు రేషన్ లబ్ధిదారులు కలిసి వివరాలు సేకరించారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి ముందస్తుగా వేలిముద్రలు వేయించుకుని బియ్యం ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఫిర్యాదుతో డీలర్ తీరుపై తహశీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అనంతరం లబ్ధిదారులందరికీ తహశీల్దార్ సర్ది చెప్పి తప్పకుండా ఫిబ్రవరి నెల బియ్యంఅందజేస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకుని అమాయక ప్రజలను మోసగించి బియ్యం అందజేయని డీలర్‌పై ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తహశీల్దార్ తెలిపినట్లు తెలిసింది. తహశీల్దార్ పరిశీలన ఉందని తెలుసుకున్న డీలర్ గ్రామంలో అందుబాటులో లేకపోవడం విశేషం.

## చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్న కలమట

**పాతపట్నం, మే 1 ప్రభాతవార్త**

టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మే నెల 10వ తేదీన పాతపట్నంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం పాతపట్నం టీడీపీ శ్రేణులతో కలిసి చంద్రబాబుసభకు సంబంధించి స్థలాన్ని పలు ప్రాంతాల్లో పరిశీలించారు.

# వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం



**కొత్తూరు, మే 1 ప్రభాతవార్త**

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలాస, కాశీబుగ్గలో వేసవి శిక్షణ శిబిరాలు సోమవారం ప్రారంభమయ్యాయి. పలాస మైదానంలో టెన్నికాయిట్, ఖోఖో, కాశీబుగ్గ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో బ్యాడ్మింటన్ శిబిరాలు నెల రోజుల పాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో అతిథులుగా కౌన్సిలర్ జి.జోగారావు, ప్రధానోపాధ్యాయుడు డి.తులసీరావు, క్రీడా ప్రోత్సాహకులు మల్లా భద్రయ్య, బద్రి గోపాల్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎల్.శ్రీనివాసరావు, బ్యాడ్మింటన్ సంఘ ప్రతినిధులు మూల మల్లిఖార్జునరావు, చల్లా రమేష్, రైల్వే ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి జి.ఎల్.కె.రెడ్డి, శిక్షకులు పి.తవిటయ్య(టెన్నికాయిట్), షేక్ మహమ్మద్ (బ్యాడ్మింటన్), వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రామారావు, సిహెచ్.పద్మలోచనం, పి.గజేంద్ర, ఎస్.చంద్రశేఖర్, జాతీయ క్రీడాకారులు కె.రామారావు, ఎం.దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంతో బంధువుల ఆందోళన



**పాతపట్నం, మే 1 ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి మృతదేహం రోడ్డుపై ఉంచి మృతుని బంధువులు ధర్నా చేశారు. గంటసేపు వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌తో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. బైక్‌ను ఢీకొట్టిపరారైన వ్యక్తిని తెచ్చి అరెస్ట్ చేసేంత వరకు కదలమని తెగేసి చెప్పిన బంధువులు. అంత వరకు శవాన్ని తీసుకు వెళ్లే ప్రసక్తే లేదని వర్షంలో సైతం బైఠాయించిన బంధువులు. పోలీసులు డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. మృతి చెందిన వ్యక్తి పర్లాఖిమిడి పట్టణంలోని ఫ్రెండ్స్ కాలనీలో నివాసం ఉంటున్న బి.వేణుగోపాలరావు (36)గా గుర్తించారు. ద్విచక్ర వాహనంపై పాతపట్నం నుంచి పర్లాఖిమిడి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు పర్లాఖిమిడి జిల్లా ముఖ్య ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ఒడిశా పట్టణంలోని గజపతి క్రీడామైదానం ప్రాంతంలో మెకానిక్ షాపు యజమానిగా పని చేస్తున్నాడు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలానికి డిఎస్పీ చేరుకుని నిందితులను తెచ్చి అరెస్ట్ చేస్తామని బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని చీపుర్లపాడు గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వంలో అమలవుతున్న అనేక పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వపరంగా అందిన లబ్ధిని వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అందుకోసం జగనన్నకు మనందరం అండగా నిలవాలని ఆయన కోరారు. సాయంకాలం కన్నేవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి చిన్నమ్ముడు, అప్పలస్వామి, ఎంపిటిసి బొడ్డు అప్పన్న, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల కన్వీనర్ నూక సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ గెడ్డవలస నాగభూషణరావు, కన్నేవలస పంచాయతీ ఇన్‌చార్జ్ హనుమంతు దాలయ్య, ఉపసర్పంచ్ ఎండువాడు, అక్కురాడ సురేష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ హెూదాల్లో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**కోటబొమ్మాళి, మే 1 ప్రభాతవార్త**

మండలంలోని చినబమ్మిడి ఎంపియుపి పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. రాత్రి 10 గంటల వరకు కార్యక్రమాలు కొనసాగాయి. విద్యార్థులు ఆంగ్లంలో మాటలు, బుర్రకథ, లవకుశ, రామాంజనేయ యుద్ధం, నృత్యాలు, పిరమిడ్స్, తదితర కార్యక్రమాలు ప్రదర్శించారు. 220 మంది విద్యార్థులు ఉన్నందున 9వ తరగతిని ఈ సంవత్సరానికి అనుమతులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ తిరుమల చైతన్య తెలియజేశారు. అలాగే విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆయన అభినందించారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై పోరాడుదాం

**పలాస, మే 1 ప్రభాతవార్త**

ప్రభుత్వ విధానాలు కారణంగా హరించుకుపోతున్న కార్మికహక్కుల రక్షణకై పోరాడుదామని పలువురు వక్తలు అన్నారు. కార్మిక హక్కుల దినం సందర్భంగా కాశీబుగ్గ పాతబస్టాండ్ వద్ద జరిగిన కార్మికపతాక ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో యూటిఎఫ్ నాయకులు బి.చిట్టిబాబు, ఎస్.వి.రమణ, సిఐటియు జిల్లాకార్యదర్శి ఎన్.గణపతి మాట్లాడుతూ 1887లో చికాగో నగరంలో జరిగిన పోరాటం 8 గంటల పని దినంతో పాటు అనేక హక్కులు సాధనకు మూలం అయ్యిందని అన్నారు. నేడు మన దేశంలో పాలకులు ఆహక్కులు అన్ని రద్దుచేసి కార్పోరేట్లుకు కార్మికులను తాకట్టు పెట్టేస్తున్నారని విమర్శించారు. ప్రపంచ కార్మిక వర్గం నిలిచినరోజు మేడే అనితెలిపారు. ఈ మేడే స్ఫూర్తితో కార్మికహక్కుల రక్షణకై పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటియు సంఘాల నాయకులు కె.ఆనంద్, కె.దేవరాజు,సురేష్, అప్పారావు, ఎస్.అప్పారావు, ఎన్.ఢిల్లేశ్వరి, జె.భాగ్యలక్ష్మి, కె.మహాలక్ష్మి, లలిత, సునీత, తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

## సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




**కొత్తూరు, మే 1 ప్రభాతవార్త**

మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కండి అంటూ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. మేడే వేడుకల సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కొత్తూరు మండల కేంద్రంలో కార్మిక ప్రదర్శన, అనంతరం సిఐటియు జెండాను సిఐటియు నాయకులు ఎస్.గౌరమ్మ ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ 1886 మే నెలలో చికాగో నగరంలో పనిదినాల కోసం జరిగే కార్మికుల పోరాటంలో ప్రసిద్ధికెక్కిందని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో కార్మిక వర్గం 8 గంటల పని దినాన్ని సాధించి ఇతరహక్కులు కూడా సాధించుకున్నదని పాలకులు, కార్మికులు వ్యతిరేక విధానాలు కారణంగా హక్కుల నిలుపుకునే దానికి మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. ప్రైవేటీకరణ విధానాలు తీవ్రతరం అమలవుతున్న నేపథ్యంలో పోరాటంతో సాధించుకున్న హక్కులపై కేంద్ర ప్రభుత్వం దాడిచేస్తున్నాయని,సమ్మె హక్కు, యూనియన్ ఏర్పాటు, ఉమ్మడి బేరసారాలు, వేతనాలు, సామాజిక భద్రత హక్కులు కుదించబడుతున్నాయని తెలిపారు. కార్మిక వర్గం ఐక్యం కాకుండా చూడటానికి మతతత్వాన్ని నూరిపోస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కుపరిశ్రమలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నాయని అధిక ధరలు, నిరుద్యోగం రోజురోజుకి పెరిగిపోతుందని, దీంతో పాటు పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే కార్పోరేట్ విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక, ఉద్యోగ, ప్రజాసంఘాలు నాయకులు నిమ్మక అప్పన్న, కె.జ్యోత్స్న, జయలక్ష్మి, వెంకటమ్మ, ధనలక్ష్మి, జలజాక్షి, నిర్మల, శాంతమ్మ రామకృష్ణ, అప్పన్న, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# రట్టి యువకులకు సెల్యూట్

**మందస, మే 1ప్రభాతవార్త**



మందస మండలం బేతాళపురం పంచాయతీలో గల రట్టి గ్రామస్తులు యావన్మంది సహకారంతో రట్టియువకుల నిరంతర కృషితో రామలింగేశ్వర సముద్ర తీరాన నేడు శ్రీకాకుళం జిల్లా తీర ప్రాంతంలో అతిపెద్ద క్రికెట్ మైదానంను తయారు చేసి నేటి తరం యువకులకు అంకితం చేస్తూ రట్టి క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ ఆర్‌సిజి అభివృద్ధి కోసం సుమారు 4 ఎకరాల భూమిని చదును చేస్తూ గత 3 సంవత్సరాల నిరంతర ప్రక్రియతో బేతాళపురం పంచాయతీ సర్పంచ్ మామిడి సింహాద్రి ప్రత్యేక దృష్టి సారించి రట్టి గ్రామస్తులు ఆర్థిక సహాయం, వివేకానంద యువజన సేవా సంఘం, రట్టి యువకులు ఆర్థికసాయంతో సుమారు 10లక్షల రూపాయలు ఖర్చు చేసి ఉద్దానం ప్రాంతానికి వన్నె తెచ్చిన రట్టి క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. కార్యక్రమంలో సర్పంచ్ సింహాద్రి,ఎంపీటీసీ వాసు, డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, రట్టి గ్రామ అధ్యక్షుడు రాంజోగయ్య, యువజన సంఘం అధ్యక్షుడు రట్టి వైకుంఠం, ఉపసర్పంచ్ చీకటి మోహన్, పంచాయతీ వార్డు మెంబర్లు, సీనియర్ క్రికెట్ ఆటగాళ్లు కీలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




**ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త**

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఎడ్ల గోపాల్ బృందం సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటిక ప్రదర్శన నిర్వహించారు. 2వ వరోజు ముళ్లపుడి రామచంద్రరావు సీతా స్వయంవరం పౌరాణిక నాటకం ప్రదర్శించారు. తొలుత సంబరాల సాంస్కృతిక కార్యక్రమాల కళావేదికను ప్రారంభించారు. అనంతరం స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు నృత్య ప్రదర్శనతో ప్రారంభమైంది. కాంతార పాటకు నృత్యం చేసి అలరించారు. నృత్యప్రదర్శనచేసిన చిన్నారులను నాటక ప్రదర్శనలో పాల్గొన్న వ్యక్తులను ఆలయ అభివృద్ధి కమిటీ ఘనంగా సత్కరించింది.

# రూరల్ ఎస్సైగా రమేష్

**ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త**



ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా టి.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు పని చేసిన ఎస్సై కొల్లి రామకృష్ణను ఇటీవల పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడంతో ఆయన స్థానంలో రమేష్ బాధ్యతలు స్వీకరించారు.

## రత్తకన్న క్వారీరోడ్డు మరమ్మతు పనులు



**ఇచ్ఛాపురం, మే 1 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధి రత్తకన్నలో సుధీర్ఘ కాలం తర్వాత క్వారీ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. 18, 19, 20 వార్డుల పరిధిలో రోడ్డుపై మట్టి నిండి ఉండడంతో కాలువలకు ఇబ్బందిగా మారింది. కమిషనర్ ఎన్.రమేష్ ఆదేశాలతో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో చదును చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జెఇ కామేష్,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

2-5Pg10:Layout 1 5/2/23 12:55 AM Page 1



# ఐపిఎల్ సగం పూర్తయినా రాణింపులేని క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభం అయి సగం రోజులు గడిచి ముగింపుదశకు వచ్చేస్తున్నా ఇప్పటికీ జూలు విదల్చని క్రికెటర్లు ఉన్నారు. వీరిని కోట్లు ఖర్చుచేసి ఫ్రాంచైజీలు కొనుగోలుచేసినా ఆస్థాయిలో వీరు రాణించకపోవడం గమనార్హం. కెకెఆర్ క్రికెటర్ ఆండ్రూ రస్సెల్ ఈసీజన్‌లో దారుణమైన ఆటతీరుతో ఉన్నాడు. ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో కేవలం 142 పరుగులుచేసాడు. విజేతగా నిలిపే ఇన్నింగ్సస ఒక్కటీ లేదు. బౌలింగ్‌లోకూడా రాణించలేదు. పృథ్వీషా టీమ్ ఇండియాలోకి ఆతడిని ఎందుకు తీసుకోడంలేదు అనే ప్రశ్నకు ధీటుగా ఈసీజన్‌లో ఆరుమ్యాచ్‌లు ఆడిన పృథ్వీ కేవలం 47 పరుగులే చేసాడు. పేలవమైన ఫామ్ వల్లనే టీమిండియాలోకి రాలేకపోతున్నట్లు ఫ్యాన్స్ చెపుతున్నాడు. పృథ్వీ కేవలం ఎనిమిది బౌండరీలు చేసాడు. స్ట్రైక్‌రేట్ కూడా గొప్పగాలేదు. ఇక సెకండ్‌డౌన్‌లో బ్యాటింగ్‌కువచ్చే మొయిన్ ఆలీ ఆటతీరు కూడా అంతంతమాత్రంగానే ఉంది. సిఎస్కేలో ఓపెనర్లు రుతురాజ్ డేవన్‌కాన్వేతోపాటు దూబె ఆడుతుండటంతో మొయిన్ ఆలీ రాణించకపోయినా నడుస్తోంది.

ఇక సిస్కే మరో ఆటగాడు అంబటిరాయుడకి ఈ సీజన్ డిజాస్టర్ అనే చెప్పాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ జట్టులోకి వచ్చినా తన ప్రభావం లేదు. తొమ్మిది మ్యాచ్‌ల్లో ఏడు ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌చేసి 83 పరుగులే చేసాడు. గతసీజన్‌లో సూపర్‌ఫినిషర్ అయిన దినేశ్‌కార్తీక్ పేలవమైన ఫామ్‌తో ఉన్నాడు. ఆర్సీబీ నమ్మకం ఉంచినా నిలబెట్టుకోలేక పోతున్నాడు. మ్యాచ్‌లు ముగించాల్సిన సమయంలో ఔట్ అయి నిరాశకు గురిచేస్తున్నాడు.

కోల్‌కత్తా జట్టులో సునీల్‌నరైన్ బ్యాటింగ్ బౌలింగ్ విభాగాల్లోకూడా ఫెయిల్ అవుతున్నాడు. ఇప్పటివరకూ కేవలం 13 పరుగులేచేసాడు. అలాగే రాజస్థాన్ జట్టులో రియాన్‌పరాగ్ కూడా ఘోరంగా ఉన్నాడు. కేవలం 54 పరుగులేచేసాడు. వింతచేష్టలతో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యే ఈ క్రికెటర్ ఈ ఐపిఎల్‌లో ఘోరంగా విఫలం అవుతున్నాడు. 13.25 కోట్లను వెచ్చించి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు. మిగిలినవాటిలో దారుణంగా ఫెయిల్ అయ్యాడు. ఏడు మ్యాచ్‌ల్లో 63 పరుగులుమాత్రమేచేసాడు. ఒక్క మ్యాచ్‌లోమాత్రమే సెంచరీ సాధించాడు.

ఇక రాహుల్‌త్రిపాఠి, మయాంక్ అగర్వాల్, ఐదెన్ మార్‌క్రమ్ నుంచి కూడా మంచి ప్రదర్శనను ఆశించలేకపోయారు ఫ్యాన్స్. వృద్ధిమాన సాహా గత ఏడాది ఓపెనర్‌గా వీర విహారంచేసాడు. ఈసారి ఆజోరుకు కళ్లెంవేసినట్లుగా ఆడుతున్నాడు.

శుభమన్‌గిల్ దూకుడుగా ఆడుతుంటే సాహా వెనుకబడి పోయాడు. వీరంతా విశేష కృషిచేయకపోతే వీరి ఫ్రాంచైజీలకు ట్రోఫీపై ఆశలు చచ్చి పోతాయనడంలో సందేహంలేదు.



## గుజరాత్ టైటాన్స్‌తో ఢిల్లీ కేపిటల్స్ ఢీ

### నేడు అహ్మదాబాద్ స్టేడియంలో 44వ ఐపిఎల్ మ్యాచ్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసవిజయాలతో జోరుమీదున్న గుజరాత్ టైటాన్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. మంగళవారం అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియంలో ఢిల్లీకేపిటల్స్‌తో తలపడుతోంది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరుమ్యాచ్‌లు గెలిచి ప్లేఆఫ్స్‌కు అడుగుదూరంలో గుజరాత్ టైటాన్స్ నిలవగా ఎనిమిది మ్యాచ్‌ల్లో రెండుమాత్రమే గెలిచిన ఢిల్లీకేపిటల్స్ పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో ఉంది. టేబుల్‌టాపర్, లాస్ట్‌ప్లేస్‌టీమ్ మధ్య జరుగుతున్న ఈమ్యాచ్‌పై ఆసక్తి పెరుగుతోంది. గుజరాత్ టైటాన్స్‌ప్రస్తుతంపైచేయిలో ఉంది. ఢిల్లీ కేపిటల్స్ జీటీతో ఏమేరకు పోరాడుతుందన్నది ఆసక్తిగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్‌లో పటిష్టంగా ఉన్న గుజరాత్ టైటాన్స్ సమిష్టిగా రాణిస్తూ విజయాలందుకుంటున్నది. ఏ ఒక్కరిపైనా ఆధారపడకుండా మ్యాచ్‌కు ఒకరు విన్నర్‌గా నిలుస్తుండటంతో ఆజట్టుకు తిరుగులేదు. మోహిత్‌శర్మ గాయపడటంతో ఆతడు ఫిట్‌గా లేకుంటేనే శివమ్ మావిని బరిలోకి దించుతుంది. ఓపెనర్లు వృద్ధిమాన్ సాహా, శుభమన్‌గిల్ అదిరిపోయే బోణీచేస్తారు. హార్థిక్ పాండ్యా, విజయ్‌శంకర్ మిడిలార్డరులో సత్తాచాటుతున్నారు. ఫినిషర్లుగా డేవిడ్‌మిల్లిర్, రాహుల్ తెవాటియాకు తిరుగులేదు. స్పిన్నర్ రషీద్‌ఖాన్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ జట్టుకు అండగా ఉన్నాడు. మహ్మద్‌షమీ, మోహిత్‌శర్మ, జోష్ లిటిల్‌పేస్ బాధ్యతలుమోస్తున్నారు. నూర్ అహ్మద్ స్పెషలిస్టు స్పిన్నర్‌గా సత్తా చూపిస్తాడని అంచనా. శ్రీలంక ప్లేయర్ దసన్ షనక, వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ ఈమ్యాచ్‌కు బెంచ్‌కే పరిమితం అవుతారని చెపుతున్నారు. ఢిల్లీకేపిటల్స్‌తో ఆడే గుజరాత్ టైటాన్స్ తుదిజట్టులో వృద్ధిమాన్‌సాహా, శుభమన్‌గిల్, హార్థిక్ పాండ్యా, విజయ్‌శంకర్, డేవిడ్ మిల్లర్, రాహుల్ తేవాటియా, రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్, మహ్మద్ షమీ,మోహిత్‌వర్మ, శివమ్‌మావి, జోషువా లిటిల్ వంటివాళ్లు రెడీ అవుతున్నారు.


## ధోనీకి రిటైర్మెంట్ ఆలోచన లేదు!

### సిఎస్కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసులో ఉంది. కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీ నాయకత్వంలో సిఎస్కేముందుకు సాగుతోంది. ఈక్రమంలో ప్రతి ఒక్కరికీ తలెత్తే అనుమానం వచ్చే సీజన్‌లో ధోనీ ఆడతాడాలేడా అన్నదే ఇపుడు ఉత్కంఠగా ఉంది. ప్రస్తుత సీజన్‌లో మోకాలి నొప్పితో బాధపడుతూనే జట్టునునడిపిస్తున్నాడు. ఎలాగైనా టైటిల్‌నెగ్గి ముంబయితో సమంగా ఐదుసార్లు ఛాంపియన్‌గా సిఎస్కేను నిలపాలన్న తాపత్రయంలో ఉన్నాడు. సిఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ దోనీ నిష్క్రమణంపై స్పందించాడు. పంజాబ్‌చేతిలో చివరి బంతికి ఓటమి పాలయిన అనంతరం ఫ్లెమింగ్‌మాట్లాడుతూ ధోనీ ఎప్పుడూ రిటైర్మెంట్‌పై ప్రత్యేకించి చెప్పలేదన్నాడు. ఇదే చివరి సీజన్ అని ధోనీ ఎప్పుడూ చెప్పలేదు. ఆ ఆలోచనకూడా ప్రస్తుతానికి లేదు. ఈసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంపైనే దృష్టిపెట్టామని స్టీఫెన్ ఫ్లెమింగ్ చెప్పాడు. అయితే కోల్‌కత్తా మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తన ఐపిఎల్ కెరీర్ చివరిదశలో ఉందని, ఇక్కడకు వచ్చినవారంతా వీడ్కోలు పలికేందుకు వచ్చినట్లుగా ఉందని చెప్పాడు. గత సీజన్‌లోకూడా ధోనీ ఇలాగే వ్యాఖ్యలుచేయడంపై సందేహాలు వచ్చినా ఈసీజన్‌లో సీఎస్కేను నడిపించాడు. ఈక్రమంలో తన హోంగ్రౌండ్‌లోనే ఐపిఎల్‌కు వీడ్కోలుపలుకుతానని గతంలో చెప్పిన ధోనీ ఇపుడు తన అంతరంగాన్ని బయటపెట్టడంలేదు.

## అనుష్కకు కోహ్లీ పుట్టినరోజు ట్వీట్ వైరల్!



**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ సతీమణి బాలివుడ్‌నటి అనుష్కశర్మ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంది. ఇప్పటివరకూ ఎవ్వరికీ తెలియని ఫోటోలను కోహ్లీ తన సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. వీటితోపాటు తన ప్రియమైన భార్యకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పాడు. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అనుష్క 35వ ఏట అడుగు పెట్టింది. అన్ని కష్టాలు,సుఖాలు అన్నింటిలో నిన్ను ప్రేమిస్తూనే ఉంటా. నా అన్నీ అయిన నీకు హ్యాపీ బర్త్‌డే అని పోస్టుపెట్టాడు. ఇద్దరూ 2017 డిసెంబరులో పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. కోహ్లీ ఫామ్ కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నపుడు అనుష్క ఆతని వెన్నంటి నిలిచింది. కోహ్లీ పలు సందర్భాల్లోకూడా బయటపెట్టాడు. టెస్టు కెప్టెన్సీకి వీడ్కోలు పలికినపుడు అనుష్క ఎమోషనల్ పోస్టు పెట్టింది.

కోహ్లీ మళ్లీ ఫామ్ అందుకున్న తర్వాత తను బాదిన సెంచరీలను సెలబ్రేట్ చేసుకునే సమయంలో తన పెళ్లి ఉంగరాన్ని ముద్దాడిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఐపిఎల్ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లకు కోహ్లీతోపాటు అనుష్క కూడా హాజరవుతోంది. ఆర్సీబీకి మద్దతు తెలుపుతోంది. గ్రీన్‌డ్రెస్‌లో ఆర్సీబీ మ్యాచ్ గెలిచిన తర్వాత కోహ్లీ ఆమెకు గాల్లో ముద్దులుపంపించిన ఫోటోలు తెగవైరల్ అయ్యాయి.

## పంత్ నేర్చుకున్న క్రికెట్‌క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసులు

**డెహ్రాడూన్:** టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌కు క్రికెట్ పాఠాలు నేర్పిన క్లబ్‌కు తొలగింపు నోటీసులు అందాయి. ఈ వార్త విన్న రిషబ్‌పంత్ ఎంతో బాధపడ్డాడు. న్యూఢిల్లీలోని వెంకటేశ్వర కళాశాలలో సోనెట్‌క్లబ్ ఉంది. ద్రోణాచార్య అవార్డుగ్రహీత అయిన తారక్ సిన్హా ఈక్లబ్‌లో యువతకు క్రికెట్‌పాఠాలు నేర్పేవారు. ఇప్పటి వరకూ ఈ క్లబ్‌లో 12 మంది భారత క్రికెటర్లు ఓనామాలు నేర్చుకున్నారు. వీరిలో పంత్‌కూడాఒకడు. ఈ క్రమంలోనే తొలగింపుల వార్తపై పంత్ స్పందించాడు. ఎంతోమంది అంతర్జాతీయ క్రికెటర్లను తయారుచేసిన చేస్తున్న నా క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసు అందినట్లు తెలిసి ఎంతో బాధపడినట్లు చెప్పాడు. నా క్రికెట్ కెరీర్‌కు ఈక్లబ్ ఎంతో కీలకపాత్రపోషించిందని, నావంటివారు ఎందరికో ఈ క్లబ్ ఎంతోచేసిందని, మా అందరికీ ఇది ఇల్లువంటి క్లబ్ అని పేర్కొన్నారు. 1969లో ఈక్లబ్‌ను తారక్‌సిన్హా ప్రారంభించారని, కాలేజికన్నా ముందు ఈ క్లబ్, బిర్లాస్కూల్, అజ్మల్ ఖాన్ పార్కు, డిసిఎం గ్రౌండ్, పిజిడిఎవి కాలేజి, రాజధాని కాలేజ్ పిక్నిక్ హబ్‌వంటి ప్రాంతాల్లో నడిచింది. ప్రస్తుతం కాలేజిమేనేజ్‌మెంట్ చేతులుమారడంతో కొత్తగా వచ్చిన మేనేజ్‌మెంట్ 22 ఏళ్లుగా కాలేజిలో ఉన్న క్లబ్‌ను తమ క్యాంపస్‌నుంచి తీసేయాలని ఎవిక్షన్ నోటీసులు పంపించింది. ఈనిర్ణయాన్ని మరోసారి పునరాలోచన చేయాలని రిషబ్‌పంత్ యాజమాన్యాన్ని కోరాడు.

## నాకు ఆ క్రికెటర్ అంటే వల్లమాలిన పిచ్చి

### తన ఫేవరెట్ క్రికెటర్ పేరుచెప్పిన రష్మిక



**న్యూఢిల్లీ:** సౌతిండియా స్టార్ హీరోయిన్ పాన్‌ఇండియా బ్యూటీ రష్మిక మందన్న తన ఫేవరెట్ క్రికెటర్‌పై మనసు పారేసుకుంది. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అంటే తనకు పిచ్చి అని వెల్లడించింది. స్టార్ స్పోర్ట్స్‌తో చిట్‌చాట్‌చేసిన రష్మిక కోహ్లీ దూకుడు, బ్యాటింగ్‌శైలి తనకు చాలా నచ్చుతాయన్నది. బెంగళూరు అమ్మాయిగా ఆర్సీబీజట్టునే అభిమానిస్తానని వెల్లడించింది. నేను బెంగళూరు వాసిని. కర్ణాటక అమ్మాయిని, మాకు ఈసాకప్ నమ్దేస్లోగన్ ఉంది దీనిగురించి ప్రత్యేకించి చెప్పాల్సింది లేదు. ఈసారి ఆర్సీబీఫైనల్‌కు వెళుతుందని భావిస్తున్నానని తెలిపింది. కోహ్లీ బ్యాటింగ్, దూకుడు నచ్చుతాయని రష్మిక తెలిపింది. పుష్ప మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపుసాధించిన రష్మిక పుష్ప2లోకూడా నటిస్తోంది.

# జెపి మోర్గాన్ అధీనంలోకి ఫస్ట్ రిపబ్లిక్




**కాలిఫోర్నియా, మే 1:** అమెరికాలోని ఫస్ట్‌రిపబ్లిక్ బ్యాంకును జెపిమోర్గాన్ బ్యాంకు తన అధీనంలోకి తెచ్చుకుంది. అమెరికాలో వరుసగామూడో బ్యాంకు కుప్పకూలిన తర్వాత అమెరికా రెగ్యులేటర్ ఈ బ్యాంకులను తమ అధీనంలోకి తెచ్చుకుంది. ఆ తర్వాత జెపిమోర్గాన్ ఛేజ్‌బ్యాంకు మొత్తం డిపాజిట్లన్నింటినీ తన అధీనంలోకి తీసుకుంది. బ్యాంకు మొత్తం ఆస్తులన్నింటినీ తమ పరిధిలోకి తీసుకున్నట్లు బ్యాంకు ప్రకటించింది. బీమా రహిత డిపాజిట్లను కూడా తాము హస్తగతంచేసుకున్నట్లుప్రకటించింది. ఫెడరల్ డిపాజిట్ బీమా సంస్థ బ్యాంకుకు రిసీవర్‌ను కూడాప్రకటించింది. కాలిఫోర్నియా ఆర్థికపరిరక్షణ సంస్థ సైతం బ్యాంకుపై అన్ని లావాదేవీలను జెపిమోర్గాన్‌కు అందించినట్లు ప్రనకటించింది. జెపిమోర్గాన్ బ్యాంకు ఆస్తులను మొత్తం కొనుగోలుచేసేందుకు ఎఫ్‌డిఐసి కూడా అనుమతినిచ్చింది. ఎఫ్‌డిఐసి కూడా బ్యాంకు మొత్తం ఆస్తులన్న జెపిమోర్గాన్‌కు వెళతాయని వెల్లడించింది. ఈ ఏడాదిలోనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుషేర్లు 97శాతం వరకూ క్షీణించాయి. దీనితో డిపాజిట్లలో కూడా తగ్గుదల భారీగా నమోదయింది. బ్యాంకు ఫెడరల్ రిజర్వునుంచి భారీ మొత్తం రుణం తీసుకుని కార్యకలాపాలను నిర్వహించడం కూడా బ్యాంకు నిర్వహణ వ్యయం పెరిగింది. తక్కువ మార్జిన్లకారణంగా బ్యాంకు పూర్తిగా నష్టాల్లో కూరుకుని పోయింది. బ్యాంకు షేర్లుపడిపోవడంతో బ్యాంకు సిఇఒ మిచేల్ రాఫ్లర్ కంపెనీ స్టాక్ భారీ స్థాయిలో దిగజారిందని కూడా ఈనెల 24వ తేదీ ప్రకటించారు. అలాగే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు సలహాదారులు కూడా అమెరికాలోని దిగ్గజ బ్యాంకుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బ్యాంకు యాజమాన్యానికి ఒక ప్రతిపాదనను కూడా అందించారు. ముందు మార్కెట్‌రేట్‌కంటే ఎక్కువకు ఫస్ట్ రిపబ్లిక్ బాండ్లను జారీచేయాలని, ఆ తర్వాత బ్యాంకు ప్రత్యామ్నాయ వనరులనుంచి నిధులు సమీకరించుకోవాలని సూచించారు. బ్యాంకు 30 బిలియన్ డాలర్ల డిపాజిట్ కూర్పును పక్కనపెడితే నిధుల సమీకరణపట్ల ఏకాభిప్రాయానికి రాలేదు. దీనితో బ్యాంకుల క్రమబద్ధీకరణ సంస్థ చర్యలు తీసుకుంది. దీనివల్లనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు 38ఏళ్ల అనుభవానికి గండిపడింది.

## వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గింపు

వాణిజ్యం

**న్యూఢిల్లీ, మే 1 :** వాణిజ్య వంటగ్యాస్‌ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. నగరాల్లో భౌగోళిక స్వరూపం ఆధారంగా సిలిండర్‌ధరలు 19 కిలోల సిలిండర్‌కు 171.50 రూపాయలుచొప్పున తగ్గాయి. వంటగ్యాస్ గృహావసరాలకోటాకు మాత్రం ఎలాంటి మార్పులు లేవు. కోల్‌కత్తాలో ఈ సిలిండర్‌ధర 1960.50 రూపాయలుకాగా ముంబయిలో 1808 రూపాయలుగా ఉంది. చెన్నైలో ఇపుడు 2021 రూపాయలుగా 19 కిలోల సిలిండర్‌ను పంపిణీ చేస్తారు. గడచిన రెండు నెలలుగా ముడిచమురు ధరలు గణనీయంగా తగ్గుతున్నాయి. దీనితో దేశీయ ఎల్‌పిజి సిలిండర్‌ధరలు కూడా తగ్గాయి. నిత్యావసరాల ధరలు పెరుగుతుండటంతో కొంతమేర గృహావసరాల బడ్జెట్ పెరుగుతూ వస్తోంది. అయితే దేశీయంగా కొన్ని ఆహార ఉత్పత్తులధరలు తగ్గడంతో కొంతమేరకస్టమర్లకు ఉపశమనం కలుగుతోంది. గత మార్చినెలలో వాణిజ్య సిలిండర్‌ధరలను 350.50చొప్పున పెంచాయి. గృహావసరాల సిలిండర్‌ను రూ.50 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే.



## ఎల్ఐసి ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి




**ముంబయి, మే 1:** కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగంలోని జీవితభీమా సంస్థకు ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతిని నియమించింది. 2024 జూన్ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఆ తర్వాత ఆయన కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా 2025 జూన్ ఏడవ తేదీ వరకూ కానీ లేదా 62 ఏళ్లు వచ్చేంత వరకూ కాని కొనసాగుతారు. లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేసేంతవరకూ ఆయనే పదవిలో ఉంటారు. 2025 జూన్ నాటికి మొహంతి సూపరా న్యుయేషన్ కాలానికి చేరుకుంటారు. ఆర్థికసేవల సంస్థల బ్యూరో గత మార్చిలోనే ఎంపికచేసిన అభ్యర్థుల్లో సిద్ధార్థ మొహంతిని జాబితా చేసింది. నిబంధనలప్రకారం ఛైర్మన్‌ను కంపెనీ నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లందరూ కలిసి ఎంపికచేయాలి. ప్రభుత్వం ఇందుకు సంబంధించి తుదినిర్ణయం తీసుకుంటుంది. అగదికూడా ఎఫ్ఎస్ఐబి సిఫారసులకు లోబడే ఉంటుంది.




## కోటక్ బ్యాంకు నికర లాభం 10,939 కోట్లు

**ముంబయి, మే 1:** ప్రైవేటు రంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు పనితీరు పటిష్టంగా ఉంది. నాలుగోత్రైమాసికంలో బ్యాంకు అంచ నాలను తిరగరాసింది. బ్యాంకు పన్నుల చెల్లింపుల అనంతరం నికరలాభం 10,939 కోట్లకు చేరింది. అంతకుముందు త్రైమాసికంలో 8573 కోట్లవరకే ఉన్న బ్యాంకు లాభాలు 28శాతం వార్షికపద్ధతిన పెరిగాయి. అలాగే నికరలాభాలుపెరగడంతో బ్యాంకు వాటాదారులకు డివిడెండ్‌ను కూడాప్రకటించింది. బ్యాంకు డైరెక్టర్లబోర్డు డివిడెండ్ పంపిణీకి ఆమోదం తెలిపింది. ప్రతి వాటాకు 1.50 రూపాయలుచొప్పున డివిడెండ్ పంపిణీచేయాలని నిర్ణయించారు. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 21,552 కోట్లుగా ఉంది. కంపెనీ వడ్డీ మార్జిన్ కూడా 5.33శాతంనుంచి 5.75శాతానికి పెరిగింది. నిర్వహణ లాభాలు కూడా 12,051 కోట్లనుంచి 14,848 కోట్లకుపెరిగాయి. వార్షిక పద్ధతిలో 23శాతం వృద్ధిని నమోదుచేసాయి. కస్టమర్ ఖాతాలపరంగా కోటక్‌బ్యాంకుకు ప్రస్తుతం 2.2 మిలియన్ల కొత్తకస్టమర్లుచేరినట్లు వెల్లడించింది. దీనితో బ్యాంకుపరిధిలో మొత్తం 41.2 మిలియన్ల మంది ఖాతాదారులున్నట్లు వెల్లడించింది. గత ఏడాది 32.7 మిలియన్లతోపోలిస్తే భారీ వృద్ధిననమోదుచేసింది. బ్యాంకు నికర ఆస్తులు మొత్తంగాచూస్తే 3,52,652 కోట్లుగా ఉన్నాయి. నికర అడ్వాన్సులు 18శాతంపెరిగి 3,19,861కోట్లువరకూ ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. కాసా నిష్పత్తి 52.8శాతంగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్ధక ఆస్తులు 1.78శాతంగా ఉన్నాయి. నికర నిరర్ధక ఆస్తులు 0.37శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది.బ్యాంకు మూలధన సమన్వయ నిష్పత్తిని చూస్తే ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి 21.8శాతంగా ఉంది. కోటక్ బ్యాంకుషేర్లుప్రస్తుతం 1937.70 రూపాయలుగా కొనసాగుతున్నాయి.1.48శాతం వృద్ధిననమోదుచేసింది. 52వారాల గరిష్టంలో 1997కి చేరిన షేరు 52 వారాల కనిష్టంలో 1630చొప్పున ట్రేడ్ అయింది. గడచిన ఏడాదికాలంగా షేర్లు 8.31శాతం వృద్ధిని నమోదుచేసాయి. మూడేళ్లలో 42.8శాతం వృద్ధిసాధించినట్లు బ్యాంకు సిఇఒ ఎండి వెల్లడించారు.

# ఐడిఎఫ్‌సి బ్యాంకు నికరలాభం రూ.803 కోట్లు




**ముంబయి, మే 1:** ఐడిఎఫ్‌సి బ్యాంకు మార్చిత్రైమాసికంలో నికరలాభాలు గణనీయంగాపెరిగాయి. 803 కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. గత ఏడాది ఇదేకాలంలో 343 కోట్లు మాత్రమే సాధించిన బ్యాంకు లాభాలు గణనీయంగాపెరిగాయి. 32.7శాతం వృద్ధిని నమోదుచేసింది. బ్యాంకు నికర వడ్డీ ఆదాయాలుకూడా గణనీయంగా 35శాతంపెరిగాయి. 3597 కోట్లకు చేరింది. గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 2669 కోట్లనుంచి 35శాతం వృద్ధినమోదుచేసింది. అదనంగా బ్యాంకు కీలక నిర్వహణ లాభాలు చెప్పుకోదగిన స్థాయిలోపెకరిగాయి. 1342 కోట్లు నమోదుచేసింది. దాదాపు 61శాతం వరకూ పెరిగినట్లు తేలింది. అలాగే నిరర్థక ఆస్తులుకూడా తగ్గాయని, 2.51శాతానికి చేరినట్లు తేలింది. అంతకుముందుత్రైమాసికంలో 2.96శాతం ఉన్న ఎన్‌పిఎలు ఇపుడు 2.51శాతానికి వచ్చాయి. అదే గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 3.70శాతంవరకూ ఉన్నట్లు తేలింది. బ్యాంకు నికర నిరర్ధక ఆస్తులు 0.86శాతంగా ఉనానయి. గతంలో 1.03శాతంగా ఉంటే ఇపుడు భారీ తగ్గుదల నమోదుచేయడంతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టిపెరిగింది. బ్యాంకు కేటాయింపులు పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను 46శాతానికి చేరి 1665కోట్లుగా వెల్లడించింది. రుణవ్యయం కూడా 1.16శాతంగా ఉంది. ఆర్బీఐ మార్గదర్శకాలు 1.5శాతానికంటే తక్కువగా ఉంది.

## కళ తప్పిన విదేశీ కరెన్సీ ఖజానా



**న్యూఢిల్లీ, మే 1:** భారత విదేశీ కరెన్సీ నిల్వలు 2.17 బిలియన్ డాలర్లు క్షీణించి 584.25 బిలియన్ డాలర్లకు చేరాయి. గడతనెల 21వ తేదీతో ముగిసిన వారానికిగాను ఆర్బీఐ కరోఎన్సీ వివరాలను వెల్లడించింది. రెండువారాలపాటు పెరిగిన కరెన్సీ నిల్వలు తదనంతరం క్షీణించాయి. మొత్తంగాచూస్తే విదేశీ కరెన్సీ ఆస్తులు, బంగారం నిల్వలు వంటి వాటితోపోలిస్తే 1.657 బిలియన్ డాలర్లు ఈ వారంలో కొంతమేర పెరిగాయి. తొమ్మిదినెలల గరిష్టానికి గత వారంలో 586.412 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలరేతర కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటి వాటి మారకం విలువల తేడాలు కూడా విదేశీ కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారు. విదేశీ కరెన్సీ ఆస్తులు 2.146 బిలియన్ డాలర్లు క్షీణించి 514.489 బిలియన్ డాలర్లకు చేరాయి. అదనంగా భారత పసిడినిల్వలు కూడా 24 మిలియన్ డాలర్ల విలువలు క్షీణించి మొత్తం 46.151 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్)లు 19 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద భారత రిజర్వు స్థాయి 14 మిలియన్ డాలర్లు క్షీణించి 5.176 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రపంచ స్థాయిలో ఎదురయిన ఆర్థిక పరిస్థితులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనిశ్చితి వంటివే విదేశీ కరెన్సీ క్షీణతకు కారణమని ఆర్బీఐ అభిప్రాయపడింది. దీనికి తోడు వినియోగ దారుని ధరలసూచీ రిటైల్ ద్రవ్యోల్బణంకూడా నాలుగో త్రైమాసికంలో 5.2 శాతంగా ఉంది. ఒకదశలో 7.8శాతానికి చేరిన ఈ ద్రవ్యోల్బణం ప్రస్తుతం 5.2శాతంగా ఉంది. అమెరికా డాలర్లకు విదేశీ మార్కెట్లలో పటిష్టమైన డిమాండ్ రావడం కూడా రూపాయి క్షీణతకు కారణం అవుతోంది. ప్రస్తుతం డాలరుతో రూపాయి చెలామణి 81.82 రూపాయలుగా ఉంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలోను, నగదు మార్కెట్లలోను నెలకొన్న అనిశ్చితి పరిస్థితులే రూపాయి క్షీణతకు కారణమని కరెన్సీ ట్రేడర్లు చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.